ఆర్య వైశ్యవ్యవస్థావివక్షణి

చెన్నపురం, 1926

Record no. 738

Āryavaiśyavyavasthāvivakṣaṇi

Cennanagaraṃ, 1926

Record no. 738

ఆర్య వైశ్యవ్యవస్థావివక్షణి / సంపాదకులు సామి వేంకటాచలం శ్రేష్ఠిగారు. - చెన్ననగరం : సామి వేంకటాచలం, 1926.

viii, 165, 156 p. : ports. ; 21 cm.

Record no. 738

Āryavaiśyavyavasthāvivakṣaṇi / sampādakulu Sāmi Vēṅkaṭācalaṃ Śrēṣṭigāru. - Cennanagaraṃ : Sāmi Vēṅkaṭācalaṃ, 1926.

viii, 165, 156 p. : ports. ; 21 cm.

Record no. 738

738

చరిత్ర

ఆర్థిక వ్యవస్థ ఉపక్రమణి

S. No. - 60

Ac. No. 3747

ఆర్య వైశ్య వ్యవస్థా విచక్షణి.

సంపాదకులు.

శ్రీయుత సామి - వేంకటాచలం శ్రేష్ఠిగారు.

చెన్ననగరము.

౧౯౨౬.

Established 1881. Phone No 3000.

G. CUNNIAH CHETTY & SON,

NO. 2, RATTAN BAZAAR ROAD,

MADRAS.

Our reputation is of over 4 Decades.

FOR
QUALITY
IN
SILKS, COTTONS
LINENS AND
WOOLLENS.



G. CUNNIAH CHETTY.

FOR
LADIES
GENTS AND
CHILDREN WEAR
BOTH
ENGLISH & INDIAN.

KINDLY VISIT OUR EXTENSIVE
SHOW ROOM.
COMPARE OUR MODERATE
PRICES
AND GOOD QUALITY

ప్రథమభాగము	పేజి	1	మొదలు	16	వరకు	జి. ఆర్. సి
,,		17	,,	166	,,	ఆనంద
ద్వితీయభాగము		1	,,	16	,,	జి. ఆర్. స
,,		17	,,	149	,,	ఆనంద
,,		150	,,	293	,,	కేసరి

ముద్రణాలయములందు ముద్రితము.

విజ్ఞాపన.

దాదాపు ఆరుసంవత్సరముల క్రితము ఆర్యవైశ్యుల చూవ ద్వీపములను సేకరించి యొకగ్రంథరూపకముగ ప్రకటింప దలంచితిని. కాని కారణాంతరములచేతను వైశ్యసంఘమువారి యాదరణలేమికతను, ఈవ్యవస్థావివత్తుణికి వలయు విషయసముచ్ఛయము సేకరించుటకు కాకపోయినది. ఇటీవల రెండుసంవత్సరములకు పూర్వము చెన్ననగరార్య వైశ్యధర్మ సంస్థానముల పరిపాలకులకును తదితర వైశ్యసంఘాభిమానులగు మామకమిత్రవర్యులకును నావాంఛితముల నెఱుకబఱప వారందులకు తగుయుత్సాహము కనుబఱచి సర్వవిధముల సహాయము చేసెదమనియు ఏతదుద్యమముపై తమకులగల యొప్పుదలం గనుబఱుప, నుత్సాహోన్మత్తుండనై కార్యభారమునకుం బూనితిని. ఇంతటి యుద్గ్రంథమును సంపాదించు కార్యభార మపారమయ్యును, ఇద్దాని నుచితరీతి కొనసాగింతునో లేదోయను సంశయము మనంబున దోచినప్పటికిని, శ్రీజగన్మాత శ్రీవాసవాంబాదేవినిభక్తి పురస్కృత పుష్పమంజరుల నలంకరింప అంజలిబద్ధుండనయి ఏతత్కార్యమునకుం గడంగితిని

సాధారణముగ మనవారియందనేకులు తమజీవితచారిత్రాంశముల నెఱుకపఱుపుడన్న తామొల్లమని చెప్పువారే విశేషముగ కలరు. అందునంజేసి ఒక్కొకచరిత్ర సంపాదించుట కష్టముగ నుండినది. ఇందనేకుల చరిత్రములు ప్రచురింపబడవలసియున్నను, సమగ్రముగ నట్టి ప్రచురణమును సముద్గతము కావించుట కేకొలది వత్సరములో పట్టునను భయముచే నీగ్రంథమును ప్రస్తుత మీ రూపమున ప్రకటించి

తిమి. ఇంతియగాక ముద్రణాప్రమాదములు మెండుగనున్నవి. వీటిన న్నింటిని రెండవప్రచురణమునందు సంస్కరించి, ఇంతకన్న గొప్పదగు గ్రంథమును ప్రకటింపవచ్చునను యూహతోడ నీరూపమున నిద్దానిని ప్రకటించినాడను. కావున ఇందలి లోపములను గమనింపక వైశ్య లోక మీ గ్రంథము నాదరింతురను నమ్మకముతోడ నిద్దానిని వైశ్య సంఘమున కొసంగుచున్నాడను.

ప్రప్రథమమునుండిగాకున్నను తుదిభాగమునందు గ్రంథమును త్వరితగతిని బహిర్గతము కావించుటకు తగుకార్యభారమూని పనిచేసిన మామిత్రులు శ్రీగోనుగుంట్ల వేంకట సుబ్రహ్మణ్యంగారికి నాకృతజ్ఞతా వందనముల నర్పించుచున్నాడను.

చెన్నపురి.
31. జూన్. 1926 }

విధేయుడు,
సామి వేంకటాచలం శ్రేష్ఠి.

విషయసూచిక.

ఆర్యవైశ్య డైరెక్టరీ

ప్రథమభాగము

డైరెక్టరీ ప్రకటనము.

ఉపోద్ఘాతము :—

ఆర్థిక రాజకీయవిషయంబుల ప్రస్తుతము ఔన్నత్య పదవిఁగాంచినవి ముఖ్యముగా ఐరోపా, అమెరికాఖండములు. ఈ దేశంబులందును, యిద్దేశములఁ బరిచయవిశేషముఁగలిగిన దేశంబులెల్లడలఁ డైరెక్టరీప్రకటనలు మెండు. వాటి ఆవశ్యకతయు విశేషము. రాజ్యాంగ, వ్యాపారక్రియల నిపుణతతో వ్యవహరించు విశేషజ్ఞులకు ముఖ్యము. దేశదేశాంతర విషయాంశంబులన్నియు సులభముగ కరతలామలకమయియుండు. పరిచయతలేని దేశాంతర స్థలంబులందు నొకవ్యవహారచిక్కు కలిగినఁ దనవ్యాపారవిశేషంబుల నెల్ల విడనాడి, త్యజించి, యిందులకు దేశాంతర వాసియగుట వల్లగాని, ప్రత్యేకప్రయాణములఁ దగులుకొనుటవల్లనేమి, ఎంతలోపము వ్యాపారదర్పమునఁ గాంచవలయు. అట్టివిషయములకు సూచికమైన డైరెక్టరీయొకటి యున్నయెడ ఇన్నిచిక్కులకు అవకాశములేదుగదా.

దేశములు ఒండొంటి, సామ్రాజ్యపదవినందేమి, వాణిజ్యలక్షణంబులనేమి, మించి, అధ్యక్షతకుపోరాడు పోరాటములయోచించి గమనించినచో సంఘాభివృద్ధికిఁ దోడ్పడుక్రియలవల్లను, పరిజ్ఞానమువల్లను, దేశదేశాంతరవ్యవహార పరిచయబాహుళ్యమువల్లనే దేశోద్ధారణక్రియాజ్ఞానులరమగుదుమనియు, దేశోద్ధారణతకు దగు క్రియాపరులగుదుముఁగాని లేకున్న మనకైన జ్ఞానపరిసమాప్తివల్లనేమి, నూతన విధాన

దేశోద్ధారణ సంఘోద్ధారణక్రియల నేమినారితేరిన స్వజనోద్ధారణ పరులైన వారితంత్రములకు లోనై పరతంత్రులమై సంఘోద్ధారణక్రియల నిరుపయోగులరమగుదుమను సందర్భము విశదమగును.

ఇట్టి పోరాటముల అనుభవ పరులైన పాశ్చిమాత్యులు ప్రపంచగోళాంతరంబున నెచ్చట నేసందర్భము తటస్థించినను, అట్టివిషయమునఁ బ్రతిమనుజుడును శక్తిపరుడై యుండవలయుననియు, ఆసక్తివిహీనతలు, పరాకు,తమ వినాశమునకుఁ కారణమనియు స్పష్టముగఁ దృఢాభిప్రాయులరై యున్నారు. వారివారిపనులు వారుజూచికొని, వారివారి చిల్లర వ్యాపారములేమి, గ్రామవ్యవహారములనేమి గమనించుటయే చాలుననుకొనుట వెఱ్ఱితనమనియు, యావత్ప్రపంచవ్యవహార ఆదర్శముల జీవితవిశేషతలకుఁ దామేఆదర్శులుగాను, ఆధ్యక్షులుగాను, నిర్ణయకర్తలుగాను యుండినఁదప్ప, వారె వెనుకఁ జిక్కిన వారనియు నమ్ముచున్నారు.

రాజ్యాంగవ్యవహారములనేమి, అందులకు ముఖ్యప్రాప్తుఅయిన వ్యాపారవాణిజ్య దక్షతలనేమి, యెన్నివిధాన ఉపవిధానములు, యెన్నిచోద్యములు, వీటినంతయుఁ ఒక కట్టుబాటుననిలిపి, నటన జరిపించఁగలుగు ఒకదక్షతకై యెంతయోఆదర్శప్రాయులై, శాస్త్రజ్ఞులు పాటుపడుచున్నారు.

ప్రపంచమంతయు నొకటేరాజ్యాంగమనియు, భూభాగము భాగాంతరముల వ్యాపారములకంతయు ఒకటే దక్షతయనియు, వేర్వేఱు అభిప్రాయములును, సంకేతనామములును కూడవనియు ఆందోళనల సల్పుచున్నారు. ఈయావేశములెంతయునేల, ప్రపంచతతియంతయు నేకముఖంబున విభేదవ్యత్యాసములు లేకుండుటకై ప్రయత్న

ములు. (ప్రస్తుత వైర్ లెస్ టెలిగ్రాఫ్) వీరి ఆవేశలక్షణములకు బాహ్యసూచనకాఁబోలు. దేశాదేశాంతరవిషయ లక్షణముల సులభముగఁ దెలిసికొనవలయునను ఆతురతకు నిదర్శనము.

పశ్చిమదేశంబులు యీవిధమున ఒండొంటివిషయాంశముల నవలీలదెలిసికొన నిట్టిఘన ప్రయత్నములఁ జేయుచుంట, అందులకైతగిన ఉపాయంబులఁ వెదుకుటకు యావజ్జీవశక్తుల నిపుణతల దారఁబోయుచుంట, డైరెక్టరీనొకటి వ్రాయబూనుటకు అది ఆవశ్యకమని నిరూపించుటకు క్షమాపణలుఁ గోరవలయునా !

అయినఁ ఇంతటితోఁ ఘనకార్యముఁజేసినట్టుఁదలుపఁబనిలేదు. ప్రపంచ లక్షణముల గుర్తెఱుగు ప్రథమప్రయత్నముగా దీని పాటించినఁ జాలును. నేటికి ఆదర్శ భావ క్రియల ముందెన్నియొ అంజలువేసిన పాశ్చిమాత్యదేశ నూతనవిధానముల, నవీనసంస్కరణాల, కాలపరిక్రమణాలదాడి మనమును అంటినడువవలసియున్నది. మనము వెనుకఁజిక్కకూడదు, యనుభావమును వెలిపుచ్చుసూచనగానీ ప్రయత్నంబుపూనితిమి. కాలగతులననుసరించి మనమును మెలకువ పడనలెను గాని, యింటగూర్చొని, సుఖవాసులమై యుండదలచుట స్థిరలాభమునుఁ జేకూర్చదనిదలఁచియు, ఇట్టిప్రయత్నంబులకు నిది ప్రథమశిక్షయనియు దీనిపూనితిమి. మనపరిస్థితులు ప్రస్తుతము యిట్టివని యిందుదెలిసికొనఁ బ్రయత్నించితిమేని, యితరసంఘజనంబులకును, మనసంఘంబునకునుండు వ్యత్యాసముల మనస్సునకుఁ దెచ్చికొని బుద్ధిమంతులు, కుశలాగ్రేసరులు, అనుభవ ఆర్యవైశ్య శిఖామణులు సంఘము ఔన్నత్యత గాంచుటకు విధానముల భావ్యాదర్శమున గాంచి,ఉపపాదించి,పాటుపడ గలుగుదురను నమ్మకమున నీయత్నంబుఁ బూనితిమి.

డైరెక్టరీయను పదము :—

ఇది ఆంగ్లభాషయందలి పదము. ప్రస్తుతము మన యాంధ్ర భాషయందు ఈ పదమునకుఁ గలయర్థమునుఁ జెప్పఁగల పర్యాయపదము ఉన్నట్టులుఁ గాన్పించుటఁ లేదు. ఈపదమును ఆంగ్లభాషయందు "ఏదైననొక జాతి పదార్థముయొక్క వి భేదములను, వి శేషములను మున్నగువానిని వివరించునట్టి గ్రంథము" అను నర్థమునందువాఁడుచున్నారు. ఆర్యవాఙ్మయ మనదగు సంస్కృతభాషలో నిట్టివికలవో లేవో చెప్పఁటకష్టమె కాని, బౌద్ధయుగమునందు "కోశములు" "పిటకము"లను పేరితో భౌద్ధమతప్రచారకులగు సన్యాసులు తాము మతప్రచారముఁ గావించిన స్థలములును, వాని చరిత్రములును, తమ శిష్యపరంపరను తెలుపు వివరణములును వ్రాసి యుంచుకొనుచున్నట్టులు తెలియుచున్నది.

డైరెక్టరీ యనఁగా ఏదేని ఒకదానికింజెందినవివరములను వివరించునట్టి గ్రంథమని చెప్పినటులున్నది. ఆర్యవైశ్యడైరెక్టరీ ప్రకృతము ఆర్యవైశ్యుల చరిత్రములను వారిలోఁగల ప్రముఖుల నివాసస్థానాధికములను, వారివృత్తులు అభివృద్ధిమున్నగువానినివివరింపనున్నది. ఇది ప్రకృతము కేవలమును చెన్నపురిలో నివసించునట్టి ఆర్యవైశ్యమహాజనులగుఱించినవిషయములే ఎక్కువగా వ్రాయబడినను, చెన్నపుర్యాంతర జిల్లాల యందుండు వైశ్యప్రముఖుల విషయములుఁగూడ మాకు నలవడి నంతవఱకుఁ తెలిపియున్నాము.

ఆర్యవైశ్య డైరెక్టరీ ప్రత్యేక వ్యవస్థ.

ఇట్టి డైరెక్టరీ యనేకవిషయముల సరిపాటిప్రచురములకు సామ్యము రాజాలదు. ఎప్పుడొకకులమువారికి నొక డైరెక్టరీ ప్రచురింపబూనితిమో, యట్టి డైరెక్టరీ తత్కులజన వ్యవస్థల కనుబంధంబుగా నుండవొపును. ఆర్థికసంపత్తివిషయానుక్రమణిక ననుసరించి యేమి, మతసంబంధ

విషయములనేమి, కులకట్టువైదిక విషయ ఆదర్శములనేమి, జాతీయ, విజాతీయ మత మతాంతరవ్యక్తీకరణైక, శిల్ప, ఇతర పారిశ్రామిక, జ్ఞాన విజ్ఞాన తత్పరత పాటవంబులనేమి యింతయేమి, యావద్భారత ఖండపు ఆర్యవైశ్యకోటియొక్క యావజ్జీవవ్యక్తి యాదర్శంబులు సర్వస్వము ఏకగ్రీవానురాగమున ప్రత్యేకవ్యవస్థ నెగడుగాన, ఆర్యవైశ్య ప్రపంచ శ్రుతిగ నెగడు నీగ్రంథంబు వారిజీవిత పరిక్రమణలకు అనుసరణీయంబు, దానంజేసి, దక్కుంగల ఆంగ్లేయ పాశ్చిమాత్యాదర్శ భావ లంభనా సంపుటంబులం బోలి సరిపాటిగా నుండ నేఱమి యొక్కొ అంత గాదని దోఁచెడి.

ఆర్యవైశ్యప్రాచీన చరిత్రము.

భరతఖండము నందలి బ్రాహ్మణాది వర్ణముల వారు విరాట్పురుషుని యంగభాగంబుల జనించిరని శ్రుతివాక్యము. ఆర్యవైశ్యులు విరాట్పురుషుని యూరువులనుండి జననము. యుగాంతరంబులలో వైశ్యులు అగ్రవర్ణములతోఁ బాటు శక్తివంతులై లోకయాత్రాప్రవర్తనమున కాదికారణులై ప్రసిద్ధికెక్కిరి. మనుధర్మశాస్త్ర రచన కాలమునఱకు ఆర్యవైశ్య, ఊరుజమున్నగు శబ్దములచే వ్యవహృతులగుచు, నామాంతమున జాతి సూచకముగా గుప్తసంజ్ఞను చేర్చి కొనుచుండిరి. తదనంతరము శ్రేష్ఠిశబ్దంబుచే వ్యవహృతులగుచువచ్చిరి. మనుస్మృతిమున్నగు గ్రంథములను, బృహత్కథాదులను పరికించ నిదంతయు స్పష్టమగును ఆర్యవైశ్య ఇతర ఉత్పన్న నామాంత్యములను విడిచి శ్రేష్ఠి పదసంయుక్తులయియుండి రానురాను కులాంతరులు సైతము ఆనామము ధరించుట చేతనొ లేక తమదిసంసృష్ట జీవిలో చేరినదిగాక, ప్రాచీన నామాంకితమని సూచించుటకో ఏమో ఆర్యవైశ్యపదంబు ప్రస్తుతము ఆచరణీయంబమైయున్నది.

ఆర్యవైశ్యులు కేవలము ధనార్జన పరాయణులనుట పొరబాటు. సామ్రాజ్యప్రతిష్ఠాపన దాతృత్వంబుల, కావ్యకలవాణిజ్య తంత్రమువైదుష్యము మున్నగు విషయములగణ్యులు. వైశ్యుల ప్రాచీనతను సూచింపజాలినవి ఎప్పటివో పురాణముల నాటివిగాక, మొన్న మొన్న శ్రీనాథమహాకవికాలము నాటివగు ఆర్యవైశ్య ప్రాభవకథలు అనేకములుఁ గలవు.

ఇతరజనంబువలెనే మనసంఘమునందును బాల్యవివాహములు అనవసరములగు వివాహపుఖర్చులు నూతనముగా నేర్పడి వానివలన అనేకములునష్టము లేర్పడుచున్నవి.

ద్రవ్యసంబంధాదులగు ప్రయాసములను లక్ష్యముచేయక పోయినను, ఈవివాహాదులవలన నొకవిధముగ శారీరిక మానసిక వ్యాధులుఁ దటస్థించి తన్మూలమున నెంతయోహాని కలుగుచున్నది. వారివారి వాడుకలంబట్టి ఇందునఁగూడ పల్లెటూరివారికిని, పట్టణములవారికిని,ఎంతయో వ్యత్యాసముగన్పట్టును. కావున మనము సాధ్యమైనంతవఱకును వీనిబారినుండి తప్పించుకొనినఁగాని జయించుట దుర్లభము. ఆర్యవైశ్యులిందులకై గాఢముగాఁ ప్రయత్నించెదరుగాక !

ఆర్యవైశ్యుల అధునాతన చరిత్రము.

సర్వవిధముల నత్యుత్తమ విభవముగాంచిన మనయార్యవైశ్య సంఘము భారతదేశమునందలి తక్కినసంఘములవలెనే నియతినియమితమగు హైన్యంబునొంద, వాణిజ్యము, పాండిత్యము, దేశోద్ధారణత్వబుద్ధి దాతృత్వము, అర్థవిభవము కాలగర్భమున లీనములైనవి. వానిస్థానమున సర్వత్రః జడత్వ ఆవహించినది.

ఆర్యవైశ్యులు ఏఏటను సభల సమావేశములను సమాజములను వార్తాపత్రిక ప్రకటనలును, సంఘములో ప్రస్ఫుతముగల లోపములును

వాకొని సంస్కరించుటలు పూనుచున్నారు. ఇటీవల నాగిపోవుట విచారమైనవిషయము. ఆర్యవైశ్యమహాసభ ఇన్ని సంవత్సరములనుండి సమావేశమగుచున్నను తృప్తికరమగు ఫలము చేకూరకుండుటకు సర్వసాధారణమగు సాధనసంపద లేకుండుటఁదప్ప ఇతర మేమియునుఁ గారణము కాజాలదు. సార్వజనీనమగు అంధ్యతతొలంగి విజ్ఞాన తేజఃపుంజము వైశ్యులలో ఆబాలవృద్ధమును వ్యాపించినఁగాని, మనము పూర్వపుటున్నతినిఁ బొందలేము. అందులకై మన సంఘములోని వారెల్లరును నాయకులతోఁ బాటు, నడుముగట్టి సంఘక్షేమమునకై పాటుఁబడవలసియున్నది. ఇయ్యది ప్రత్యేకమునొక వ్యక్తిపైని ఆధారపడియుండునట్టిదిగాదు. కనుక ఆర్యవైశ్యమహాజనులు ఎల్లరునుఁ గలిసి స్వసంఘోద్ధరణమునకై పూని ఇటుపైని వివరించురీతిని కార్యభారమును నిర్వహింపఁబూనుకొనెదరుఁగాక.

ఇటు ఆర్యవైశ్యులు సేయబూనుప్రయత్నంబులు దేశంబునందలి యితరజాతుల వారికి హానికరమగునని తలుపఁబనిలేదు.

స్వసంఘోద్ధరణ యన కేవలము స్వకార్య దురంధరులమగుటకే ప్రయత్నింపపలయునని తలుపఁబనిలేదు. దేహమునందలి ఒక యంగభాగము వ్యాధిపీడితంబగుడు తనవినాశమునకే కారణంబగుటఁగాక దేహంబునందలి యితర అంగంబులకుఁ గీడుదెచ్చునను నీతి యొక నూతనముఁ గాదు. వారివారి కడపయే వారు సలక్షణముగానుంచికొన సామర్థ్యములేనివారు ఇతరజనంబున కేటుల సహాయపరులుగా నుండఁగలుగుదురు. కాన వైశ్యులు వారి వృత్తి విధానసంస్కరణలఁ జక్కగ రక్షించుకొనంగజాల్రు క్రియాజ్ఞానులరుగాకున్న, వారికి వారే ఉపయోగములేదు. దేశమునకుకీడు. దేశము అంగవిహీనమగును. కాన వైశ్యేతరులకు సందేహమానసంబు లవశ్యములేదు.

స్వసంఘోద్ధరణవ్యక్తినిగ్రహములచే దేశోద్ధరణకు తగు దురంధరులగు
దురుఁగాని, స్వసంఘోద్ధరణంబుం గమనింపనిచో వ్యర్థు లగుదురు.
కాన నట్లు దేశోద్ధరణకుఁ దగుయోధులగుటకును, ఇతర జనంబునకు
నెల్లకాలము సహాయపరులగుటకునుఁగూడ విద్యావిషయంబునందును
వాణిజ్యవ్యాపారవివక్షుతల యందును, సంఘోద్ధారణ ఆదర్శంబులం
దును విశేషించి, అనుభవ జ్ఞానపరులుఁ గావలసి యున్నది.

ప్రస్తుత కర్తవ్యము.

ప్రస్తుతము మనవారు స్వసంఘోద్బోధనము నకై చేయఁద
గిన పనులు అనేకములున్నవి. కాలవశమున మనలో లోపించిన
పూర్వుల యుదారగుణముల ఇప్పటిమనవారికిఁజక్కఁగా మనసుపట్టు
నట్లుఁజేయుట మొదటిపని. మనవారిలోఁ బరస్పరము సహకారభావ
మును దృఢముగా నాటునట్లుచేసి, భిన్నమార్గగాములగువారిని ఏక
ముఖమునకుఁ గొనిరాఁ బ్రయత్నించుట రెండవది. మనవారికిఁగల
ఆర్థికనైతిక రాజకీయములందుఁగలప్రవీణతను, అట్టి ప్రవీణతల నల
వడుచుకొను విధానములు మున్నగులోకయాత్రా నిర్వహణసాధనము
లఁ జర్చించి ఆర్యవైశ్యులలో ఆబాలము ప్రచారపథమునకువచ్చు
నటుల ఏర్పాటులఁచేయుట మూఁడవది.

ఈమూఁడుపనులును సామాన్యజనమువలన నెఱవేరునట్టివికావు.
ఇందులకై మనపూర్వుల చరిత్రములుఁగల గ్రంథముల శాసనా
ద్యాధారముల విమర్శించి సత్యమగు చరిత్రముగఁ రచించుటకు
దోడ్పడఁగల బుద్ధిమంతులు వలయును. అట్టివారు రచించిన చరిత్రా
దికము ముద్రించి సర్వసాధారణముగా లభింపఁజేయఁగల ధనికులు
ను, పరస్పరము వాణిజ్యాది విషయములలో సహకారమునుఁ బెంపొం
దింపఁగలసరసులును, అర్థికాది విషయములందుఁ ప్రవీణతలఁ జేకూ
ర్చుటకై సమర్థులగు నాయకులునువారియాజమాన్యమునఁ బనిచేయఁ

గల సేవకయుపసంఘమును ఆవశ్యకమైయున్నది. అయినఁగొం
దఱు ఇందులకుఁ దగినవారు మనలో లేరేమి చేయ వచ్చునని ప్ర
శ్నింపవచ్చునుఁగాని ఓపికతోఁ బరికించినచో మనసంఘమునందును,
కవులుఁ గాయకులుఁ ఆర్థికశాస్త్రవేత్తలుఁ బండితులుఁ బ్రతిభాశాలులుఁ
దొరకకబోరు. కాన మనము ప్రస్తుతము ఆదరభావములో శ్రద్ధా
భక్తులతోఁ బాటుపడవలసియున్నది. పిమ్మట నన్నియును సిద్ధింపగ
లవు. మఱియునుఁ బైనిచెప్పిన విధులను నిర్వహించుటకు ముందు
మనలోఁగల ఆయావిషయములలో సమర్థుల పేర్లనువారి నివాసస్థాన
ముల మొదలగు నంశముల వివరముగాఁ దెలియవలసి యున్నది.
ఇందుకొరకై ప్రస్తుతము ఈ ఆర్యవైశ్య డైరెక్టరీ నిర్మితము అయినది.
ఈ డైరెక్టరీయందు ఆర్యవైశ్యుల విషయములను, వారి దానధర్మా
దులవివరమును, వారివర్తకపుసమాచారముల వివరింపఁబడును. కాని
తొలుదొలుతఁ చెన్నపురిలోఁ వసించుచున్న ఆర్యవైశ్య మహాజనుల
వాసస్థానాదులు వాణిజ్య వివరములు, గులగోత్రాదులు అధికారస్థా
నములు మున్నగు వానిని వివరించునట్లు ఈడైరెక్టరీని నిర్మించి
ప్రకటించుచున్నారము. ఇందుమూలమునఁ బరస్పర సహకారాదు
లెక్కుడయి సంఘాభివృద్ధికి సూచనలు కన్పట్టునేని ధన్యతఁజెందఁ
గలము. అటుపైనిఁ జెన్నరాజ్యమున కంతటికిని డైరెక్టరీని నిర్మింపగ
లము. కన్యకాదేవి పరిపూర్ణకటాక్ష వీక్షణమున మాయత్నములు
సఫలములై ఆర్యవైశ్యజనంబచిరకాలములోననే పూర్వపు టున్నతి
నొంది సుఖించుఁగాక.

1910వ సంవత్సరమున సమావేశమైన ఆర్యవైశ్యకాన్ఫరెన్సు వా
రును వారిఉద్దేశ్యముల వెలువడించుటయందు వైశ్యకులము, సాంఘిక
నీతిమత విద్యావిషయముల నభివృద్ధిగాంచుటయు, దేశము, కృషి
వాణిజ్యములందు బెంపుఁగాంచి ధనాభివృద్ధిఁగలిగి యుండుటయు,
కాన్ఫరెన్సుయొక్క యుద్దేశములని వ్రాక్రుచ్చియున్నారు. తద్విషయ

ములనెవరెవరు ఎట్టిగణ్యతఁగాంచియున్నారలో యదియంతయు గమనించి ప్రకటింపవలసినది డైరెక్టరియొక్క ముఖ్యకర్తవ్యము.

ఈ గ్రంథంబును ద్వివిధంబుగ విభజించుచున్నారము. ప్రథమభాగము మత, వైదిక, క్రమణికాదర్శము. ద్వితీయభాగము లౌకికవ్యవహారవాణిజ్య విషయానుక్రమణిక.

ప్రథమభాగము.

ఇది ముఖ్యముగ వైశ్యజనసంఘ అభినవ, ఆధునికవృత్తాంతంబంతయును, కులకట్టుమతమతాంతర మతోద్ధారణ, మతస్వీకరణభావోద్బోధనల లంఘనంబై దైవభక్తిప్రేరణోద్భాగంబులనుప్పతిల్లంగ విరాజిల్లనలయుననియు, అట్టివిధంబుగ ఆర్యవైశ్యజనమండలి హృదయారవిందములందలి నైజపరమభక్తి తత్పరతలకు నీగ్రంథభాగంబులనుగుణంబై, తత్సుగుణంబ విరాజిల్లఁజేయనలయుననియు నుత్సాహంబు మనంబునఁ బెంపుకొనియెడి.

ప్రథమ అంశము.

వాసవాంబ చరిత్రము.

వైశ్యవంశకులదేవతగాను స్వధర్మబోధకురాలుగను వైశ్యవంశమున వాసవియనుపేర నవతరించినట్లు గ్రంథంబులువాకొను జగన్మాతయగు బార్వతిచరిత్రము వర్ణింపకఁదీరదు. వాసవాంబచరిత్ర గ్రంథపఠనంబుననేమి స్తోత్రంబులచేనేమి, జన్మవృత్తాంతకథాశ్రవణము ననేమి, వైశ్యులకు సకలసంపదలునుఁ జేకూరును. పరమాత్మసన్నిధాన విధాన బుద్ధియుఁ జేకూరును.

శ్లో॥ "పుత్రార్థినాం పుత్రకరంధనార్థినాం ।
వసుప్రదం సౌఖ్యకరంసుఖార్థినాం ।
యశస్కరంశాశ్వతకీర్తిమిచ్ఛతాం ।
చరిత్రమేతద్వినయేనశృణ్వతామ్ ॥"

2-వ ప్రశంస:—

దశలింగములు:—

ఆర్యవైశ్యసిద్ధాంతములలో ముఖ్యము వారికులధర్మజీవిత మంతయువీనిననుసరించియుండు. ఈప్రశంసయంతయు వాసవాంబ అగ్నిప్రవేశంబుజేయు సమయంబున ఉపన్యసించె. ఈవివరంబుల నిందుఁజేర్చబూనినారము.

3-వ ప్రశంస:—

ఆర్యవైశ్యుల పూర్వప్రస్తుతచరిత్ర:—

యుగాదిగ ఆర్యవైశ్యులు భారతభూమియందు నెట్టిగణతఁగాంచియుండిరో, భారతజీవిత పరిక్రమణలలో వీరిగమ్యత పూర్వకాలంబులోను, ప్రస్తుతము ఎట్టిదో విచారించఁ గర్తవ్యముగాఁ దలఁచి, ఈయంశంబు నిందుఁజేర్చబూనితిమి.

4-వ ప్రశంస.

ద్విజులకందరికిని సంధ్యావందనమాచరించుటలు కర్మవిధి కాన సంధ్యావందనక్రమము వివరింపబడును.

గాయత్రీజపవిశేషత

ద్విజులకుఁగాయత్రీజపంబు సర్వవేదంబులకు ఉత్పన్నంబై, సకలవేదార్థసారమై, పరమాత్మా దర్శ పునర్జన్మనిర్వికారియై యున్నది. సర్వజపసిద్ధిసాధకమైన ప్రాణాయామంబుచే రేచకపూరక కుంభక కుండలిని సుషుమ్నపర్యవస్థలకు సాధనపూర్వకంబై, యమనియమాసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధి, యోగాదర్శములకు అధిదైవికమై, హఠయోగ రాజయోగసంఘటనలకు కార్యదర్శియై, పరమేశు సన్నిధి నైక్యంబు గడించువిద్యల్లే కేవలతాకుసుమమై విరాజిల్లుమంత్ర

రాజంబు నెవ్వారైన సత్క్రమసంప్రదాయానుష్ఠానమునం బఠింతురేని క్షీరాబ్ధినాథు నిర్హేతుక జాయమానకటాక్ష వీక్షణోదధినోలలాడఁ గలుగుదురను సత్యమొకవింతగాదు. కాన సంధ్యావందన క్రమంబు వివరించుచున్నాఁరము.

5-వ ప్రశంసః—

ఇందువెంటఁ దేవతార్చన సూక్తియైన మంత్రపుష్పము.

6 క్యాలండరు.

7 ముఖ్యముగా హిందువులు గమనించుపండుగలు.

8 ఆళ్వార్, నాయనార్ల తిరునక్షత్రములు.

9 వారశూల, బల్లిపతనము మొదలగు విషయములు.

ద్వితీయ భాగము.

ఇందుమేజేర్చఁబూనిన విషయంబులు.

(1) చెన్నపురి ఆర్యవైశ్యవాస్తవ్యులును, యితరస్థలంబునందలి ఆర్య వైశ్యజనావళియు.

(2) ఆర్యవైశ్యజన వివిధవాణిజ్యవ్యాపారాదులును.

(3) నవీనపద్ధతుల ననుసంచియుండు ఉద్యోగవిషయంబులును, న్యాయ వాది, వైద్య, ఇంజినీయర్ ఉద్యోగంబులు,
పట్టపరీక్షయందుఁ దేరిన వైశ్యుల జాబితాయును,

(4) సర్కారుఉద్యోగస్థులు,

(5) ఆర్యవైశ్య మహాసభ ఉపసంఘములయొక్క పరిస్థితులు.

(6) వైశ్యధర్మనిలయములు,

(7) వైశ్యజనోపయోగార్థము, వైశ్యశిఖామణులచేఁ బ్రతిష్ఠింపఁబడిన సభలును,

(8) వ్యాపార పరిస్థితులు,

(9) చెన్నపురి యితరస్థలంబులందలి వైశ్యప్రముఖుల ఛాయాపటములును, జీవచారిత్రములును, అదేవిధముగఁ ఆర్యవైశ్య మహాసభ అగ్రాసనాధిపతులును.

ఇయ్యావద్విషయ రచనాప్రసక్తి బహుజనానుమోదంబై, బహుజన సహాయ పురస్సరంబై, విశేషకాలపరిశ్రమ పట్టుదలలతోఁగూడికొని యున్నఁగాని విజయమగుట దుర్లభము.

ఆర్యవైశ్యజనావళి జాబితాయేర్పాటొనర్చుటపదిమంది పనిగాఁ బూనినఁగావలయు గాన వాలంటియర్ సంఘమునేర్పఱచి నవీన బాలభటసంఘము విధమున నొకటి ఆర్యవైశ్య జనసేవకును, దేశసేవయందు ముందంజవేసి నిలుచుటకును, నేర్పఱచుట ముఖ్యకర్తవ్యము. అట్టి బాలభట సంఘసహాయమున నెన్నిరెట్లో మేలుగా రచింపగలుగుదుమని

మాధృఢ నమ్మకము. ఇతరస్థలంబుల విషయము లన్ననో పరిచయవిహీనతవలనఁ జాలలోపంబు లేర్పడు ననుటకు సందియము లేదు.

2, 3, 4, 5 వైశ్యజనవృత్తివిషయంబులు.

ఇవ్విషయంబులఁగూడ కాలవ్యవధిలేనిలోపంబువలనను, పరిచయమువిశేషము లేమి జేసియును సంపూర్తిగ నుండనేరవు. సర్వజన ఆర్యవైశ్యకోటిని ఉద్ధరించుటకు విద్యావిషయంబున నాతితేరియోధులై భవిష్యత్ కాలమునకు వైశ్యులలోఁ బ్రముఖులుగా నుండఁగలిగినట్టి పట్టపరీక్షా దురంధరుల జాబితా యిందువెంటఁ జేర్చుచున్నారము.

అయిన నొకవిషయమునఁ దృప్తి. మేమిప్పుడుకృతీకరింపఁ బూనిన ఈ కూర్పు సంపూర్ణముగనుండక పోయినను, తదనంతరము ఆర్యవైశ్య జన శిఖామణులచే నిక రాబోవు కూర్పులకు నిది సహాయకారిగానుండుననుటయే.

వాణిజ్య వ్యాపారాదుల విషయమై 1914-15 సంవత్సరమునఁ సమావేశమైన ఆర్యవైశ్యకాన్ఫెరెన్సులో ఆర్యవైశ్యులు వ్యవహారముల జరుపుటలోను ధనధాన్యము సేకరించుటలోను, తదితరజాతులకన్న, మిగుల చమత్కారముగల వారయ్యును కాలానుసారముగ ఆంగ్లేయవిద్య నభ్యసించుటలో విశేషము వెనుకచిక్కి యున్నవారనియు వచించియున్నారు. ఆవిషయమును, వైశ్యుల పూర్వపు వ్యాపారపరిస్థితులును, ప్రస్తుత వ్యాపారపరిస్థితులను విచారింతము.

6-వ ప్రశంస

ధర్మప్రతిష్ఠాపనముల ప్రశంస:—

మదరాసు నందేమి, మదరాసు రాజదానియందేమి, అనేకముగా ధర్మములు ఆర్యవైశ్య ప్రముఖుల ప్రతిష్ఠాపనములు. వీరువారికుండు యావదాస్తి సర్వస్వము కొంచెమించుమించుగా ధర్మనిలయముల కర్పించుచున్నారు. పూర్వము ధర్మఫండుగా నేర్పఱచిన ధర్మ

సొత్తులు అనేకము సక్రమవినియోగములేకుండెడివి. ఇప్పుడు ధర్మధనము చక్కగ వినియోగపడుటకు ధనవంతులైనట్టియు ధర్మబుద్ధి విశారదులైనట్టియు లౌకిక వైదికవ్యవహార నిపుణులైనట్టి యోధుల ధర్మకర్తలగానియమించి,చక్కటి యేర్పాటులఁ జేసియున్నారు. ఇంతకుమాకుఁ దెలిసినంతవరకును పదమూడు ధర్మప్రతిష్ఠాపనల వృత్తాంతమిందు చేర్పఁబడియున్నది.

7-వ ప్రశంస.

ఆర్యవైశ్య మహాసభ ఉపసంఘములు. వాటియేర్పాటులు:—

1906వ సంవత్సరము మొదలునేటివఱకు ఆర్యవైశ్యప్రముఖులు కాన్ఫెరెన్సుల నేర్పాటుచేసి, ఆర్యవైశ్యకోటికి నావశ్యకత విషయంబులఁజర్చించుచు, అట్టి విషయంబులకుఁ దగు నుపాయంబుల నాలోచించి, తగు నేర్పాటులఁజేయుచున్నారు.

8-వ ప్రశంస.

తదుపరి వైశ్యప్రముఖు లేవిధముగఁ దత్కులజులనుపయోగార్థమై యేమేమిసంఘముల నేర్పఱచియున్నారో యావిషయములయోచింపఁబడును. ఇందు ముఖ్యసంఘము,ప్రస్తుతము దక్షిణ ఇండియాఆర్యవైశ్యసంఘము ఒకటియే.

9-వ ప్రశంస.

ప్రముఖులచాయాపటములును, జీవచరిత్రములును:—

ప్రముఖులు వీరని నిర్ణయించుటయందుఁ గొన్ని కష్టములుండినప్పటికిని, నేదియోయొక పతకము కుదరవలసినది ఆవశ్యముఁగాన ఈ క్రిందఉదహరించినరీతిని దీని నిర్ణయించితి.

1. ధర్మనిలయముల స్థాపించినవారును,
2. ధర్మనిలయములకు ధర్మకర్తలగానుండినవారును, ప్రస్తుతముండువారును.

(3) ఆర్యవైశ్యకాన్ఫరెన్సులకు అగ్రాసనాధిపతులును,
(4) జిల్లాబోర్డులకు ప్రెసిడెంటులును,
(5) మునిసిపాలిటీల చేర్మనులును,
(6) శాసన నిర్మాణసభ మెంబరులును,
(7) మదరాసు కార్పొరేషన్ మెంబరులును, మునిసిపాలిటిమెంబర్లును
(8) సర్కారువారిచే దివాన్ బహదూరు మొదలుగాఁగల బిరుదాంకితములతో గౌరవింపఁబడినవారును,
(9) సర్కారులో గొప్ప ఉద్యోగములలో హైకోర్టు న్యాయాధి పతులుఁగాను జిల్లాన్యాయాస్థానాధిపతులు గానుండువారును,
(10) సర్కారు ఉద్యోగములలో నున్నతదశఁగాంచినవారు కలక్టరు, డిప్టికలెక్టరు. ఇంజనీయర్, ప్రెసిడెన్సీమేజిస్ట్రేటులును,
(11) ఇతరఅపూర్వవిషయములఁ బ్రతిభగాంచినవారును,
(12) సంఘసేవవల్లను, విద్యానైపుణితివల్లను గరిమగాంచిన వైశ్యయువతీమణులును,

ఈ యంశమునకు దీనికొంటిమి.

ఈవిభజనఆద్యంతములు సర్వ ఆర్యవైశ్యజనాను మోదముగ నుండకుండునేమోయనుసందేహముఁగలదు. అయినను ఏదోయొక మార్గము అవలంభించవలసియున్నదిగాన యిదిక్రమమని ఈ విధం బవలంబించితిమి. ఈ ప్రశంసపూర్తిఁ జెందుటయే ముఖ్యకష్టముగా నున్నది. ఆర్యవైశ్యజనమునకు సహజసుగుణమైనట్టి తమఘనతపొగడు కొనుట నందలి అసహ్యత వలనిఁ గొన్నికష్టము లేర్పడెడి. అయిన నిదివారినిడాంభికులని చాటించుటకు యీ ప్రశంసపూనికొనలేదు. తదితరులకు మంచినడవడికకు నాదర్శముగానుండునని యీపూనిక పూనితిమి.

జీవితచారిత్రప్రశంస :—

జీవిత చారిత్రవ్రాయుటయందనేకవిధములుండుటలు చదువరుల కెల్లరకును విదితమే. పాశ్చాత్యదేశముల నటులనే యిద్దేశమునను వచనకావ్యరీతుల,గ్రంధములు పెక్కులుకలవు. కార్లైల్ వలెయాధ్యాత్మికతత్పరతఁగాని, బాస్వల్ వలె గుణవిశేషతలఁదెలుపు జీవితచారిత్రలోని ముఖ్యప్రశంసలఁగాని, యిటులప్రత్యేకవిధాయకముల వ్రాసినారముగాము. మాకెంతవఱకు నాయాప్రముఖులవల్లనేమి, ఇతరవిధముల నేమి తెలియఁగలిగెనో యంతటివిషయమె యిందుసూచింపఁగలిగితిమి. కాన నివ్విషయంబునను, సరిపాటి జీవచారిత్రములకుఁ బోల్పవీలులేదు. అయిననార్యవైశ్యజనకోటిలోఁ బ్రముఖుల దర్శింప, దర్శింప, వారిభగవద్భక్తియు, సానుభూతియు, నుదారత్వబుద్ధియును, సంఘసేవతత్పరతలును, మనంబున కెంతయొ సంతసంబుఁ గలిగించెడి. అట్టి జీవితచారిత్రరచనలందు, కార్లైల్ బాస్వల్ ఫ్రూడ్, బాణకవి మొదలగు మహామహులు రచించినతీరున రచించుటకు నెంతయోయర్హపాత్రములు వీరలలో కలరని తోచెడిని. అయినను గ్రంథవిస్తరభీతిఁ జేసియు, యావద్విషయంబాగతమాట కష్టసాధ్యంబగుటఁబట్టియు, పరిజ్ఞాననియమితులమగుటఁ జేసియు అట్లు రచింప వీలుకాకున్నది, కావ్యభాగమిట్టిదని యింతమాత్రము సూచింపఁగలిగితిమి. భూషణదూషణ తిరస్కారములకెంతయు మనంబునఁ దొట్రుపాటుపడక కార్యనిర్వాహణతకై ప్రయత్నంబు పూనుచున్నారము.

డైరక్టరీ ప్రకటన యార్యవైశ్యజన సంఘోద్ధారణాంశములలో నొండుగా నెంచి, గ్రంథరచనకు దనసహాయ్యం బొనర్చి ప్రోత్సాహత మనంబున కింపుమీరంగఁ జేకూర్ప నెదనెంచినట్టి యార్యవైశ్యశిఖామణులకు మేమెంతయొ కృతజ్ఞులమై యున్నారము. ఒక్కొకరిఁ బేర్కొని వందనంబులాచరించుటకు వసతిలేమికతన నట్టి ప్రోత్సాహపరులు ప్రత్యేక ప్రత్యేకము మావందనంబులఁగైకొని, మాయెడ నిటులనెన్నటికినిట్టి ప్రయత్నములలో సహాయ్యంబుపూనుదురని వార


ల నిదె ప్రార్థించుచున్నారము. ఇదియె మాకైకోలు. ముఖ్యముగఁ బ్రశంసాపాత్రులైనవారినిట పేర్కొనియెదము.

మ-రా-రా-శ్రీ వుప్పుటూరు ఆళ్వారుశ్రేష్ఠిగారు మాకుప్రధాన ప్రోత్సాహపరులు. వారు 250 రూప్యముల విరాళమొసంగిరి. మ-రా-రా-శ్రీ పప్పిశెట్టి రాఘవశ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనము వారు 200 లును, శ్రీకన్యకాపరమేశ్వరీ దేవస్థాన ప్రతిష్ఠాపనము వారు 200 లును, శ్రీమాధవశ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనమువారు రు 25 లును యొసంగిరి వీరలకొక్కొరికిని కృతజ్ఞతా సూచకముగ వందనము లర్పించుచున్నారము. ఈధర్మప్రతిష్ఠాపనములు కొన్నిపురాతనమున స్థాపించినవయినను కాలానుసరణముగ కాలపరిక్రమణల ననుసరించి నేటికి మాప్రయత్నము శ్లాఘ్యమనియెంచి మాకువిరాళము లొసంగఁబూనుటకును, ఈధర్మప్రతిష్ఠాపనోద్ధారకులెల్లరు నేటికిని ధర్మపరిపాలనందు మిక్కిలి కుతూహలులై యున్నారని గమనించుటకును కడుంగడు సంతసమయ్యెడిని. వీరలకెల్లరకు నేడు వందనపూర్వకముగ నమస్కారంబు లర్పించు చున్నారము.

పరిపరివిధముల మాకనేక విషయంబుల డైరక్టరీ ప్రకటనకై సాహాయ్యంబుఁబూనిన యార్యవైశ్య మిత్రులకెల్లరకును మనోల్లాసముసఁ గృతజ్ఞతాపూర్వకముగ వందనంబు లర్పించుచున్నారము.

అచ్చుకూటము వారికి వందనములు.

ఈడైరక్టరీప్రతి అచ్చువేయ తోడ్పడిన యచ్చుకూటములవారికి నికృతజ్ఞులము. ఇట్టి డైరక్టరీయుద్యమంబు నూతనంబుకాన నెన్నియో అసందర్భములు మాకుఁ గలుగఁ గష్టములకోర్చి విశ్వసించి యోపిక తోడ నీకార్యనిర్వాహకత కనుకూలపడిరి. ఆర్యవైశ్యజనసంఘపు కార్యంబుగదయిదియని మదినెంచి, స్వకులాభిమానతఁ జెన్నలరఁ గడుఁబరిశ్రమపడినందులకు మనఃపూర్వకముగ వారికిని వందనంబు లర్పించుచున్నారము.



[1] 18.

శ్రీరస్తు.

శ్రీ కన్యాకుమారీ చరిత్ర ప్రశంస.

చరిత్రకాలనిర్ణయము:—

శ్లో॥ "కల్యాద్యబ్దగణేఽష్టషేత్రరసదో। స్సంఖ్యాన్వితేవత్సరే
ప్రాప్తేఽథ ప్రభవేతపస్యపి। సితే పక్షే ద్వితీయే గురౌ
వైశ్యైర్భాస్కరపండితాది। ధరణీబృందారకేభ్యస్సహ
ప్రీత్యాష్టాదశ పట్టణాధిపతిభి। ర్దత్తం శుభం శాసనమ్॥"

ఇద్దానశాసన మనుసరింప నిచ్చారిత్రము హూణశకము 262 (క్రీ–పూ) సరియగు కలియుగాది 2639 సంవత్సరము నాటిదనియు, వైశ్యులు పదునెనిమిది పట్టణంబులఁ బ్రబలియుండిరనియు స్కాంద పురాణాంతర్భాగమగు కన్యాపురాణము వలనఁ దెలియుచున్నది.

క్రీ–పూ. 3–వ శతాబ్దపు దేశపరిస్థితులు :—

హిందూదేశ చరిత్రమున హూణశకము (క్రీ–పూ) మూఁడవశతాబ్ద మెట్టిదన 323 నందు గ్రీసుచక్రవర్తియగు నలెక్జాండరిద్దేశదండయాత్రోద్యమంబు విడనాడి తనరాజ్యమునకుఁబోవుచో కాలగతి చెందెను. ఉత్తరహిందూదేశ వాయవ్యభాగమున సిందూగ్రీకులును, తదితరులు అలెక్జాండరు సేనాధిపతులును, రాజ్యములు సేయుచుండిరి.

శ్లో. యద్యసౌ చంద్రకులజో రాజా ధార్మికసత్తమః।
ఇతి తస్మైదీయతే చే ద్వ్యాసవీ!త్వర్హి సంప్రతి॥
ఇతఃపరం భవిష్యన్తి దుర్మదా భూమిపాలకాః।
(1) పులిందా (2) బర్బరాః (3) శూరా (4) శ్శకా (5) యవన (6) సింహళాః॥
(7) గాంధారా (8) మద్రకా (9) మ్లేచ్ఛాః (10) కిరాతాః కేవలా అపి
అధర్మనిరతా నిత్యం పరద్రవ్యాప హారిణః॥

విదేశీయులు హిందూమతేతరులనేకులీదేశంబునఁ బ్రబలుచుండిరనియు, నీదేశ వర్ణాశ్రమ ధర్మపాటవంబులకు ముప్పు గలుగ నున్నదనియు, నీశ్లోకమునఁ దెలియఁగల యంశములలోఁ గొన్ని. కాలపరిస్థితులెట్టివన రామాయణ మహాభారత పౌరాణిక వంశంబు లంతరింపనయ్యెను. హిందూమత నియామకములు లోపములందినవి. చరిత్రకారులు పౌరాణికయుగంబుగా గమనించుకాలమున క్షత్రియులు రాజ్యాధిపతులుగా నుండెడివారు. చతుర్థవర్ణజులగు మౌర్యులు నందవంశజుల దిగనడిచి, వారు రాజ్యాధిపతులయిరి. బ్రాహ్మణవర్యుఁడగు చాణక్యుం డాధ్యాత్మికధ్యానపరిపాటవ నియమితుండు గాక, రాజ్యాంగ వ్యవహార విచక్షుణుఁడై అర్థ శాస్త్రవేత్తగఁ జెలఁగె. హిందూమత ప్రకరణములకేమి, కులముల కట్టుబాటులకేమి చేటుగలిగి నూతన మతోద్ధరణ క్రియాసక్తుల నాందోళనలు ప్రబలమగుచుండె. దేశంబునందెల్లడ విపర్యాసములు కలిగి, వాయవ్యదిశనుండి యన్యదేశీయులు దండయాత్రలఁ బూని, యిద్దేశంబునకుఁ దరలివచ్చుచుండిరి. దేశంబెల్ల సంక్షోభవృత్తి నెలఁగుచుండెను.

<u>కాలనిర్ణయప్రశంస :—</u>

1919 <u>దక్షిణయిండియా రీసర్చిపత్రికయందు</u> కన్యాపురాణప్రశంసలో నియ్యంశము పౌరాణికాంతము మాత్రమేయని తలఁపవలసినది లేదనియు, నివ్విషయంబు విశ్వసనీయమగుచరిత్రాంశముగ భావింపవలసినదనియు నామోదంబునఁ బల్కుచు, నొండు యంశము మాత్ర, మీపైనుదాహరించి యుండు శ్లోకమునందలి యభిప్రాయమునకు విభేదముగ నుడువఁబడి యున్నది. ఈశ్లోకమువల్లనేమి, కన్యాపురాణేతర ప్రశంసలవల్లనేమి, కన్యను వరించినరాజు చంద్రవంశజుఁడనియు క్రీ-వె. పదునొకండవశతాబ్ద మీచరిత్రకాలముకాఁజాలదనియుఁ దెలియుచున్నది. ప్రస్తావించిన దక్షిణయిండియారీసర్చి సంచికయందు,

తూర్పు చాళుక్య మండలాధి పతియగు "సర్వలోకాశ్రయవిష్ణువర్ధనమహారాజే" కన్యాపురాణంబందుఁ బ్రస్తావింపబడిన నృపాలుండని యభిప్రాయము సూచింపుచు, దానంజేసి కన్యాచరిత్రకాలము క్రీస్తువెనుక పదునొకండవ శతాబ్దమనియు సంచికకారుఁడు తనయభిప్రాయముగ నుడివియున్నాడు.

కన్యా పురాణాంతర్గత ప్రశంసల ననుసరించియే యిట్టివిషయములఁ దీర్మానింపవలసి యుండినచో నీయభిప్రాయము విశ్వసనీయ మనుటకు సాధ్యము కాకయున్నది. ఈప్రశంసవిమర్శనలు కథాక్రమమునకుఁ గాని, చరిత్రగుణ విశేషమునకుఁ గాని యావశ్యకములుగాఁ దోఁపనందున, కథాభాగమున నేదో యొకసందర్భమున సంక్షేపముగ వాని విమర్శించెదము. ప్రస్తుతము కథాక్రమంబు వివరింప నారంభించెదము.

<u>వైశ్యపురంబులు :—</u>

పైనుడివిన ప్రథమశ్లోకమునఁ బ్రశంసింపఁబడిన కన్యాచరిత్రకాలంబునందలి వైశ్యుల పదునెనిమిది పట్టణంబులేవి యనఁగా:—

శ్లో॥ జ్యేష్ఠశైల పురాఖ్యంచ (2) నిరవద్యక నామకం॥
(3) ఏలాపురంచ నగరం (4) వీరనారాయణాహ్వయం।
(5) విశాలాఖ్యం (6) శివపురం (7) ఆసంటా (8) నరసాహ్వయం॥
(9)ధనదాఖ్యం (10) ధర్మపురం (11) జగన్నాథం (12) కళింగకం॥
(13)పాంచాలాఖ్యం(14)పాలకుండం (15)త్రిగుణం (16)భీమనామకం॥
(17) ఘంటసాలం (18) పేరికాఖ్య మిత్యష్టాదశభూతలే।

ఈ నామంబులు సంస్కృతముననుండియు స్పష్టముగఁ దెలియుటవలన నాంధ్రమున వ్రాయుట చర్వితచర్వణము.

<u>"అద్రి దేశేషు రమ్యేషు గోదావర్యాస్తటే శుభే"</u>

ఈపట్టణంబులలో ననేకము గోదావరీ తటోపరి భాగ విలసితము లనియు, పర్వత ప్రాంత సీమల వెలయునవి యనియు, మనోహరత్వముఁ జాటించు ప్రదేశము లనియుఁ దెలియుచున్నది.

శ్లో. బృహద్భద్రిపురస్థానాం వైశ్యానాం వంశవర్ధనీ।
సంతతి స్సర్వతో దిక్షు ధర్మాచరణ తత్పరా॥

ఈశ్లోకముఁబట్టి వైశ్యులు వాసంబు లేర్పఱచు కొనిన యీస్థలములు బృహత్పర్వతప్రాంతము లనియు, ధర్మాచరణతత్పరులుగ వారు చెలఁగుచుండి రనియు, వంశవృద్ధికలిగి యుండిరనియుఁ దెలియవచ్చుచున్నది.

వైశ్యజనులయార్థిక సంపత్తి:—

ఈ పట్టణంబులు

"నానారత్నై స్సమృద్ధాని గృహైః పర్వతసన్నిభైః॥
కైలాస శిఖరా కారైః ప్రాసాదైర్మణి దంతురైః।
రథ్యాభి స్సువిశాలాభిః ప్రాకారైశ్చ మణీమయైః॥
బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైర్ద్విజాన స్తేమహాత్మభిః॥

ఈశ్లోకంబునందలి యుపమానోపమేయములనటుఁ ద్రోసియుంచినను రెండంశములు స్పష్టమగుచున్నవి. ఈవైశ్యపురంబులు సర్వసంపదల నొప్పి, లక్ష్మీనివాసస్థానములుగ నుండినవియనియు, నచ్చటిజనంబులు వర్ణాశ్రమధర్మపాటవముల దీక్షాపరులై యుండిరనియు, నిందుఁ దెలియఁగల యంశములు. నేఁటికిని గోదావరీ తటోపరిభాగంబులు, గోదావరీ లంకల ననేకముఁ గలిగి, యానీటి ప్రవాహ విశేషముఁ జేసి సస్యసమృద్ధిఁ జెన్నల రారుచుండుట యథాస్థితిగ నెల్లరు నెఱిఁగిన విషయంబు.

చరిత్ర కాలవిమర్శ:—

(1) అయిన 1127-1158 కాలములో రాజమహేంద్రవరమున కులోత్తుంగ చోళదేవుఁడగు చాళుక్యవంశజుఁడు రాజ్యపరిపాలనము సేయుచుండినది చరిత్రాంశము. పైనుడివిన నంచికలో రాజమహేంద్ర

శాసనము తేదీయగు 1145 సంవత్సరము తూర్పుచాళుక్య విష్ణువర్ధనమహారాజు రాజ్యకాలములో 21-వ సంవత్సరమని నుడువఁబడియున్నది. కాన నంచికననుసరించి రాజ్యారంభము 1124. ఈమూఁడుసంవత్సరములకాలవ్యత్యాసము మనకార్యభాగమునకు భంగము కలిగింపఁజాలదు. (2) అప్పటి చాళుక్యరాజ్యస్థితి యెట్టిదన నితనితండ్రియైన విక్రమచోడుఁడే వేగిరాజ్యము విడిచి చోళరాజ్యపరిపాలనకుఁ బూనుకొనినటులు నాంధ్రకవి జీవితచారిత్ర ప్రశంసల వలనఁ దెలియుచున్నది. (3) చాళుక్యులు చంద్రవంశరాజు లనియు, చోళులు సూర్యవంశరాజు లనియుఁ బేరుల వహించినటులుం దెలియనగు. ఆకారణమున రాజమహేంద్రచాళుక్య నృపాలుఁడే కన్యాపురాణ విష్ణువర్ధనుఁడని తీర్మానింతమాయన వీరి వంశవృక్షమునుఁ బరికించి తదనంతర మందులఁ జేసి యుపపాదింపఁగల యభిప్రాయమునుఁ దెల్లముచేయుట యుక్తముగాఁ దోఁచెడిని.

(4) వంశవృక్షము:—

శ్లో॥ తస్యా (1) భిమన్యోః పుత్రోఽభూత్ స్వస్రీయో మధుశాసితుః॥
(2) పరీక్షితంఽయశస్వంతం యః పుత్రం వ్యదపాదయత్॥
శ్లో॥ సోఽ జీజన త్సుతం నామ్నా (3) జనమేజయ ముత్తమం।
... ...
శ్లోః అజీజనత్స ధర్మాత్మా (4) శతానీకం మహీశ్వరం॥
పుత్రం లేభే సోఽజనయత్ (5) క్షేమనామాన మాత్మజం
సోఽమోచయ త్పితృఋణా దాత్మానం ధర్మశాలినా।
(6) విజయార్కేణ పుత్రేణ సలేభే (7) విష్ణువర్ధనం॥

పర్యవసానము:—


ఈ యన్వయమును విశ్వసింపఁ దలచితిమేని, దీనికిని 1127-1158 కాలపు చాళుక్యరాజ వంశవృక్షమునకు నేవిధమైన సామ్యముఁ దెలియదు. ఈక్షత్రియరాజుల కొక్కొకరికిని రాజ్యపరిపాలనకాలమెంక శతాబ్దముగ నెంచినను క్రీస్తువెనుక 11-వ శతాబ్దమునకు రాజా

లము. కానఁ జాళుక్య భూవరునకు నీకథాప్రసంబన్వయముఁ జేసి, యాకాలమునాటిది కన్యాచరిత్రమని యభిప్రాయపడుటకుఁదగు యాధారములు వలయును. దానఁజేసి కన్యాచరిత్రంపు విష్ణువర్ధనుఁడు, యభిమన్యువంశజుఁడైన విష్ణువర్ధనుఁడనియే. ఈ యభిప్రాయమును నిర్మూలముఁ జేయఁగల విశ్వసనీయములగు నితరాధారములు చిక్కునంత వఱకును నమ్మెదము.

జ్యేష్ఠశైలము-అక్కాలపు వైశ్యజనస్థితి:—

చాళుక్యవంశ చరిత్రకాలమగు (క్రీ-వె) 11-వ శతాబ్దపు శిలాశాసనముంబట్టి వైశ్యులక్కాలంబున గోదావరీనదీ తీరప్రదేశంబుల ననేకపట్టణంబుల వాణిజ్యదక్షతలఁ బ్రముఖులై యుండిరనియు విదితమగుచున్నది.

వారి పదునెనిమిది పట్టణంబులలో జ్యేష్ఠశైలమనునది తరుగని ప్రవాహంబుల నెల్లకాలంబొప్పుచుండు గోదావరీనదికి క్రోసెడు దూరంబున సస్యసమృద్ధినిఁ జెన్నలరి, యార్థికసంపత్తి విజృంభించి, వైశ్యప్రధానపురంబై తనరుచుండె. జ్యేష్ఠశైలమన్నను బృహత్పర్వతమన్నను, గొప్పకొండయనునర్థము తెలియుచున్నది పెనుఁగొండకే యీనామము లుండనగు. అతి వైభవంబునఁ దనరు నచటిసౌధసీమలును సభామందిరములును, ప్రాసాదములును సువర్ణమణిమయరాసులనొప్పి, వైశ్యజనముల ధనధాన్యనవరత్నాదులకలిమిని చాటుటయేకాక, స్వధర్మాచరణంబులకు నిలయములుఁగాగఁ జూపఱకు నచ్చెఱువు పుట్టించుచుండు. అచటి గోపురోన్నత దేవాలయముల పరమాత్మప్రబోధములకు నిలయములుగా నొనర్చి వైశ్యజనము ధర్మసంపన్నత వెలయుచుండెడివారు.



1. శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆశ్రమ ద్రాక్షారామ తోట.

బాలబాలికా బృందమునకు లేఁబ్రాయముననె యుక్తవిద్యలనెల్లఁ గఱపువారు. చిఱుతప్రాయముననె బాలురకెల్ల నుపనయనంబులఁ గావించి, వారిని యుత్కృష్ట విద్యాభ్యాసనియతులఁ జేయ, వైశ్యకుమారులు వేదవేదాంగ శాస్త్రపారీణత శ్రుతీపాఠకులునై వెలయువారు. లౌకిక విద్యాభ్యాసవిదితులై వాణిజ్య దక్షతలం జోద్యముగఁ గౌశలముఁ జూపువారు.

కుసుంభుఁడు:—

ఈపురంబున మేటివైశ్యుండు కుసుంభనాముఁడు. సర్వవిధముల నత్యుత్తముండు. అతఁడు నిలిచినచోట నెల్లకాలంబు ధనధాన్యములు నవరత్నములు దనరారుచుండు. ఆధ్యాత్మికపాటవంబులకు సిధియై యాతఁడు వెలయుచుండు. ఇట్లు సర్వలక్షణోపేతుఁడై యుండియు నొక కొఱఁతఁ జేసి యతఁడు వగఁగూరియుండె. అది సంతతివిహీనత. ఇందు లేమిడి యన్నివిషయముల లేమిడిగాఁ దోప, నాతడనుక్షణంబు మదిఁ గుందుచుండెను. ఎన్నియొ ఎన్నియొ వ్రతధర్మయాత్ర లాదిగఁ గల శ్రుతివిదితకర్మలఁ బూనికఁ జేసె. ఆశ నిరాశయై యుండుకాలంబున దైవ వరప్రసాదగరిమ, నాతండేకపుత్రికను ఒకపుత్రునిఁ బడసెను. అమందానందంబు నొంది, యాశిశువులకు నామకరణ మహోత్సవంబు నల్పెను. పుత్రికకు వాసవికుమారియనియు, పుత్రునకు విరూపాక్షుఁడనియుఁ బేరిడె.

వాసవికుమారి బాల్యము:—

శైశవంబు మీఱకమున్న, యాతండు వారల విద్యాభ్యాస నియతులఁ జేయ, బాలుఁడును బాలికయు వేదవేదాంగశాస్త్రకళలఁ బారీణు లగుగురువులు నేర్పగల విద్వత్తునంతయు, శీఘ్రకాలముననె గ్రహించిరి. వాసవియు విరూపాక్షుండును యొండొరులమించి విద్యాకౌశలములనాఱితేరినవారలైరి. వాసవికన్య వీణాగాన కౌశలంబులనేమి తర్కమీమాంసాది బహుశాస్త్రములనేమి మించినది. సహజధర్మశీల

తఁ దెలుఁగువారును, నిరతయోగ సమాధిపరులునగు తలిదండ్రులను బెంచి యయ్యనుజులిరువురును, పూర్వజన్మసుకృతంబుననో మఱియే కారణంబుననో స్వకులాభిమానత వెల్లడింపువారునై, స్వకులధర్మ విధాయకకర్మములఁ దప్పనివారు. నిరతభగవద్ధ్యానపరులు. ఇట్టి సంతతికలుగఁ దలిదండ్రు లెల్లకాలంబు నపరిమితానందమున బిడ్డల సౌందర్యముల, విద్యాకౌశలములఁ బొగడుకొనుచుండెడివారు.

పద్మశైలము–విష్ణువర్ధనుఁడు:—

“స్వరాజధాన్యామృద్ధాయాంరత్న ప్రాకార గోపురైః।
“ పద్మశైలసమాఖ్యాయాం ... ...”

ఇక్కాలమున రత్నప్రాకారగోపురములతో నొప్పి, పద్మశైల మనఁదనరు పురంబును రాజధానిగాఁ గలిగి, విష్ణువర్ధన నృపాలుండు రాజ్యపరిపాలనంబు సేయుచుండె నని తెలియుచున్నది.

ముందు ప్రస్తావంబుసేసిన దక్షిణయిండియారీసర్చి సంచిక గమనింపవలయు. క్రీ–వె 1145 సంవత్సరపు రాజమహేంద్రపుర శిలాశాసనముఁ బట్టి తూర్పుచాళుక్యవంశజుఁడగు “సర్వలోకాశ్రయవిష్ణువర్ధనమహారాజులే” ఇచ్చట రాజ్యముచేసెననియు, యాతండె కన్యాచరిత్రయందుఁ బ్రస్తావింపఁబడిన విష్ణువర్ధనుఁడనియు నుపపాదింపఁబడియున్నది. పద్మశైలపురము రాజమహేంద్రవరమని వీరు నిరూపణచేయఁబూనలేదు. ఆంధ్రకవుల చరిత్రంబునందునైనఁ దేటపడదు. క్రీ–పూ 3–వ శతాబ్దముగ నీకన్యాచరిత్రకాలంబు గమనించినంతనే విశ్వసనీయమగు చరిత్రాంశము కాకఁ బోవునను తలంపు యనావశ్యకము. రెండవశ్లోకమునందును ఆశ్లోకము దిగువ నుదహరించియుండు యంశములు గ్రంథభాగమున నయ్యెయెడల బ్రస్తావింపఁబడి యున్నవి. అక్కాలంపు దేశపరిస్థితులఁ జొక్కముగ నీగ్రంథంబు విమర్శింపుచుండ, వేయిసంవత్సరములముందు జరిగినవిషయముగ నీకథాభాగము గమనించినంతనె, చరిత్రాంశముకాదని యభిప్రాయపడవలసిన కారణంబు లేదు.

వైశ్యులింతటి పూర్వకాలమునందె యెక్కుడు ప్రతీతి కలిగియుండిన వారలాయను సందియము మఱియు హాస్యాస్పదము. వర్ణాశ్రమ ధర్మప్రతిష్ఠాపనలు నేటివికావు. క్రీస్తుశతాబ్దమునకు వెనుక కల్పింపంబడినవికావు. హిందూమతమే, కులకట్టులే ప్రాధాన్యముగ నుండిన హిందూయుగకాలములో వైశ్య జీవితములు మాత్రమెటుల చరిత్రాంశములుఁగాకుండునని సంశయపడవలయు.

విష్ణువర్ధన నృపాలుడు: —

“విజయార్కస్య పుత్రోఽ। భూద్యావ రాజ్యంచ లబ్ధవాన్
అధ్యగీష్టాఖిలాన్ వేదాన్ । సాంగాన్ శాస్త్రాణిషట్చసః
ధనుర్వేదంచ సకలాఃకలా సంప్రాప్త యౌవనః”

ఈ విజయవర్ధనుఁడు వేదాధ్యయనపరుఁడై షట్ఛాస్త్రపారగుఁడై, ధనుర్వేదమునందు దక్షుఁడై విలసిల్లి, యౌవరాజ్యాభిషిక్తుఁడయ్యెనని తెలియుచున్నది. చంద్రవంశంబునఁదాను జన్మించినకారణంబున, క్షత్రియోత్తమ గుణములకు నిధులైన, పాండవులప్రజ్ఞలఁ బలుమాఱు పలుకుచు, వారికీర్తికి సామ్యముగ యశస్సుగడింపవలయునని తలఁచుచుండు. భారతసామ్రాజ్య సార్వభౌమపదము కౌరవవంశ సహజవృత్తిగ నమ్మి, భారతమండలమును రణరంగమునఁగైకొని, క్షత్రియవీర్య ధర్మసంస్థాపనంబొనర్పఁ బూనె. అందులకై దిగ్విజయార్థియయ్యె.

దిగ్విజయము:—

“శ్లో॥ ఆత్మజంరాజరాజేంద్రం । చతురంగబలైస్సహ ।
శ్లో॥ చతురబ్ధీన్ పంకిలయన్ । సూర్యంతమ ఇవగ్రసన్ ॥
విష్ణువర్ధనభూపాల స్తదా । సన్నహ్యా కార్ముకమ్ ।
సజ్జంకృత్వ గుణాధానైః । సంవర్త స్తనితైరివ ॥

రోదసీ పూరయన్ భీమం । సింహనాదం విభజ్యచ ।
వవర్ష శరవర్షాణి । ప్రళయాంబుధరో యథా ॥

రథగజపదాతులు వేనవేలుగ వెంటనంటిరాఁగ, యోధాగ్రేసర పరివారయుతుఁడై యుండియు నొండొండుచోఁ దానొంటి యెదిరిసేనావళి యోధాధికుల బాణప్రయోగప్రకటనల మడియించుచు శత్రుగణములకు భీకరుఁడై దాడినడచె.

శ్లో॥ "తద్బలం తచ్ఛరాసారైః । క్రూరదంభోళి దుస్సహైః ।
భిన్నాశ్వం భిన్నమాతంగం । నిష్పిష్టరథమండలం ॥
శ్లో॥ నిషూదితమహావీరం । విభ్రష్టకవచోత్కరం ।
వికీర్ణ చామరచ్ఛత్రం । విద్రుతాఖిలరాజకం ॥
శ్లో॥ పలాయితమభూత్సద్య స్తత స్తే భీతమానసాః ॥"

ఇటుల బాణపరంపరల సంరంభంబుఁ గురిపించుచు,తనసామ్రాజ్యోన్నతికి భంగపాటొంచగల యవనీపతులనెల్లనోడించి, సామంతరాజులుగ నొడంబఱచి కప్పములఁగొనుచు, సార్వభౌమపదము చాటించుచు, నేకోద్ధతి, దేశపర్యటనముఁ గావించి, స్వపురికిం దరలెను.

జ్యేష్ఠశైలముఁ గాంచుట:—

గోదావరీనదీప్రాంత్యములఁ దరలివచ్చునెడ విశాల నిర్మలోదకతటముల నొప్పి స్వర్ణమయ కలశగోపురములఁ బ్రతిభమీఱి, యున్నత సౌధముల వన్నెదేఱి, వైభవమున మిన్నయై తనరారునట్టి, జ్యేష్ఠశైలముఁ గాంచి,పురింబ్రవేశింపఁ దలఁచెను. వైశ్యులు రాజాగమనమునకు సమ్మోదమంది, పురము నతిశోభనాకృతి నలంకరించి, రాజాహ్వాన దక్షత సంరంభులై, నగరగోపురద్వారసీమ వెలయుచుండిరి.

పురిబాహ్యాంతరసీమ:—

అచటి సరస్సులును, పురముఁజుట్టియుండు నగడ్తయు, దివ్యౌషధులఁ గలిగియుండుటఁ జేసి, సుగంధపరిమళాలవాలంబులై స్ఫటికము

లనఁదగు శుద్ధజలములచే పూరితములై భాసిల్లుచుండె. పరిఖగోడలయున్నతమును, కందక విశాలమ్మును, నందన వనములును, సంభ్రమ ప్రదములై యుండె. అచటి వనమ్ముల సంభ్రమేమన్న, గోదావరీప్రాంత్యపు రేగడ భూములై యుంటఁ జేసి, యచటి వృక్షజాతులు వివిధములును, అమూల్యములునై, ఫలభరితమునందనరెడు. అచట పొదరిండ్లు జాజి గులాబి, మల్లె, మొల్లె, మనోరంజన పుష్పగుచ్ఛములఁ దనరుచుండె. జంబుజంబీర నారింజ, దాడిమ, మామిడి,నారికేళము,పోకలు, పనసలు మొదలుగాఁగల వృక్షములు, పెచ్చుగాఁబెరిగి, ఫలభరములై యుండె. పూఁదోటల నొక్కొకయెడఁబోవుచో, వనాంతికవైచిత్ర్యమార్గముల నిరుఁగడలఁ బెచ్చుగఁ బుష్పించు పుష్పమంజరులు,వాడగాలియటునటు తాడనము సేయ, సమృద్ధమునఁ బుప్పొడివిదచల్లుచుండు. వనాంతికంబున విహారయోగ్యప్రదేశముల కనుగమ్యములైన మార్గములపొంత, లతావళు లొండొండుఁ దామొనసి, గుమురులుగాఁగఁ బూఁబొదరిండ్లునై తనరు. అచ్చటచ్చట లలితలతాంతవనమాలలరూపు లతావళులద్వారబంధములరీతి వాటముగఁదీర్చి, యాతీవియచపరంబులొప్ప, వివిధ వైచిత్ర్యవేషభాషామైత్రి సొంపుజొంపారు మార్గాంతిక కేళీనివేశంబులో యన రసవంతంబునఁదనరుచుండు.

వానిచెంత, చంద్రకాంతశిలల శిల్పితములగుఁ జిత్రంపుటాసనములఁగలిగియుండు. మరియు,నొండొండు ప్రదేశాంతిమమున, ఝర్ఝరీప్రవాహములై సెలయేటినీరములఁబోలిస్వచ్ఛంపుజలముల నింపులుఁ గులుకుచు,వనమెల్లనందందఁ బాఱుచుండు కాలువలఁ గలిగియుండె. మఱియు, లతావళుల సుప్రసిద్ధలతాంతసమృద్ధిఁ జేసి, యచటి పూఁబొదలు పరిమళంపు సువాసనలకు నికరములై మనోహరంబు వెల్లిగొల్పుచుండె. నిరత నిరాఘాట ఝర్ఝర నిర్ఝరములననొప్పు దివ్య


సలిలములఁ బూరితమగు గోదావరీతట విలసితములగుటఁ జేసి, యచటి భూములు, తాంబూలీలతావన సమృద్ధములై తనరుచుండె. పట్టణ వైభవోన్నతియు, నిర్మలోదకములును, వనములమనోహరమును యొండొంటిమించి ప్రతిభ మీఱఁ, గాంచి, నృపాలుఁ డచ్చెరువొందెను.

రాజాహ్వానము:—

ఉదధితరంగముల కల్లోలము నుప్పతింపు సేనాసమూహంపుజయ జీవేతిధ్వనులును, భేరీమృదంగాది వివిధరవములును, గజాశ్వోష్ట్రాదుల బృంహితంబులును హేషలాదిగాఁగల ధ్వనులును యొండొంటిమించి యతిసంకులవృత్తిఁబరగి, ప్రతిధ్వనుల భూమ్యాకాశము మీటుచుండ, సేనావళిమధ్యభాగమున రథారూఢుడై విచ్చేయు రాజునుఁగాంచి, దేవాంశ ప్రభల నొప్పు నాతని ముఖతేజంబును,శిరస్సునధరించిన రత్నఖచిత కిరీటమ్మును, పరాక్రమ ప్రకటిత భుజలతలును యాతనివైభవ మినుమడింప, పురిజనులు సంభ్రమంబొందిరి. వైశ్యశిఖామణులు రాజునకెదురు నడిచిరి. దివ్యరత్నాభరణంబులను, సురుచిరోత్తమ ఫలజాతులను, చీనిచీనాంబరములగుదుకూలముల, సువర్ణంపు పళ్లెరములనిడి యర్పించిరి. తనరాకఁగూర్చి సంభ్రమమొంది, యాహ్వానము సేయు వైశ్యులఁగాంచి వారుధరించిన యమూల్యాభరణములు దుకూలములు సంప్రదాయములు, వారియార్థిక సంపత్తియు మనోతత్వమును వెల్లడిఁబుచ్చ, యానందమొంది, వారియాదరణలమెచ్చి రాజు పురముఁ బ్రవేశింపఁగడంగె.

రాజాగమన సంరంభము:—

పచ్చతోరణంబులనింపులుఁగులుకుచుండు దివ్యోన్నత సోపానసౌధముల గృహాకవాటాంతర స్థలంబుల,జనంబులు విస్మితనయనులై వరుసందీరి, యానందోత్కర్షమున, నాబాలగోపాలంబుఁ గేళి సల్పుచుండిరి. యౌవన సుందరీమణులు దివ్యమాల్యాంభరములం ధరించి,"తళుకువజ్రం



2. శ్రీ కన్యకాపరమేశ్వరీ బాలుర పాఠశాల.

పురవలఁ బ్రభలఁ గులుకువిభూషణముల'' నలంకృతులయి, వాకిలి దిన్నెల, గవాక్షంబులఁ జెంత, సౌధోపరిసోపానభాగముల, నందంద, రాజాగమనవీక్షణార్థులై నిలువంబడియుండిరి. రాజరథంబు వీధినేతేర దివ్యమంగళవిగ్రహులును, చీనచీనాంబరధారిణీలును, సర్వాభరణభూషితలును, సౌకుమార్యసంపత్తి వెలయువారునయిన కన్యకాజాలంబు నృపాలుం జేరి, సంభ్రమమున నుత్ఫుల్లవదనలై' మంగళహారతులిడి, మదికింపులునింపుకలస్వనంబుతో మృదుమధుర గీతానినాదంబు నురిచిర పంచమషడ్జశయ్యమెరయ, గాంధర్వగాన విద్యాపారీణత కర్ణరంధ్రంబుల మనోజ్ఞమునకు విందులు సల్పిరి.

నృపాలుఁడు నప్పట్టణంబందలి దివ్యగేహంబుల, నావనితాజనసౌందర్యంబుల, హెచ్చువ్యాపార పరిస్థితుల వీక్షించి యామోదంబునడసెను.

వాసవి వైభవము:—

రాజవర్యుఁడు వీధినేతెంచునెడ, నొక్కదివ్యసౌధమున సౌధోన్నతసీమ నొండు యద్భుతముఁగాంచె. సౌధోపరిభాగసోపాన ప్రదేశములు మణిమయ విలసితములై రుచినికర సురస మనోహరమ్మునఁదనరుచుండె. అందు నొండుసోపానాంతరసీమ, వివిధ సురుచిరచ్ఛాయారాగములనొప్పి, రంగవల్లుల రంజిల్లుచుండు స్వర్ణపుష్పాలంకృత స్ఫటికఫలకముల నమరు గవాక్షమొండు- వైడూర్యాది నానారత్నస్నిగ్ధిత స్వర్ణభూషణాలంకృత మణిబంధంబ వెలుపలఁజాపి, డోరకుఁ దెఱచి యటనాహస్తమూని, మఱియొక కేలఁగటి ప్రదేశమునఁదాల్చి, సోయగమున తేజంపుమనోజ్ఞబింబాస్యయై, రాజాగమన సందర్శనాలాఘువ్రాత్సాహత, విమిశ్రితభావప్రోత్ప్రేక్షణాసక్తి, "ప్రతిమీఱు సంకల్పభవ కల్పలతిక వితమున నతులిత విభ్రమోన్నతిఁ'' దనరి, సరసదనంబింపు మీఱ, ఫుల్లాంభోరుహదైర్ఘ్యంపువదనంబున సంతతసుభగయై, నిలుచుండు నొక్కతన్వంగిని విష్ణువర్ధనుండుగాంచె.

దర్పణమునఁబట్టిన రవిబింబకిరణకాంతి రటిన్నిభ రజతపుష్ప దళగుంభిత గుచ్ఛమై యున్నతస్ఫూర్తి ప్రతిఫలించెడుభంగి, యాననపీ మలేనగవు సూర్యకిరణ ప్రసరణావ్యాలోలమై, ముఖారవిందంబు తేజంపు ప్రభలఁ బ్రతికళలఁ దేలింపనయ్యె. మేనఁదాల్చిన దివ్యధవళచేలము రవితేజఃకాంతి వనితయంగముల, యమరికల, సౌష్టవంబులఁ బ్రతికళల వన్నెలమీటుచుండ, తనువ్రొజ్వల విలాసవైఖరులు నొయ్యారంబు సోయగంబుల నినుమడింప, తమవ్రొజ్వలతఁబరీష్టింపు రత్నాంకిత సురుచిరహారంబులు కన్యకాలలామ తనువైభవంబు ప్రతిఘటింపుచుండ, "కెంపురాలనడుమ సొంపారుపసిడి సలాకవ్రాలె" ఉజ్జ్వలాంగినియై,పద్మినియుఁబోలె తటిన్నిభగాత్రవల్లరియునై వెలయు నాతరుణిం గాంచి, విష్ణువర్ధనుండు విస్మితమునవిహాసితుఁడై, విస్తృతవదనుఁడై, పులకాంకిత దేహుఁడయ్యె.

శ్లో॥ "వైశ్యవంశమహాంభోదా । స్త్రీరూప ప్రభవాంశుభాం ।
కుసుంభగర్భగగనే । రుచిరాంచంద్రమఃకళా ॥
కుసుంభరోహణగ్రావ । సముత్పన్నమహామణిం ।
విరూపాక్షమరుద్వృక్ష । మనుజాతాం లతాంశుభాం ॥

ముఖాబ్జ సౌరభ్యవిశేష విభ్రమ
న్యధోల్లస ద్బంబర డింభ సంఘూణ
కరారవిందేన నివారయస్త్రీం
దదర్శతాం వాసవిపూర్వకన్యాం ॥

శ్లో॥ ... ...
లోలలోచనమీనాంకం కంఠశంఖవిరాజితం ।

శ్లో॥ భ్రూలతాకార్ముకయుతం నాసాతూణీరశోభితం ।
ఏతస్యాశోభనమనోరథం భువనమోహనం ॥

శ్లో॥ లావణ్యాసారసర్వస్య లజ్జితస్మరసుందరీ"

నృపాలుఁడు నాకోమలాంగము గాంచె ! తిలకించె ! ఏకాగ్రతదృష్టిపఱచె ! యోచనాగతమైన మనమ్మునం బడె !

చ॥ "కను గవపూర్ణకామ మగుఁగన్గవ కన్నుపూర్ణ కామమై
మన మతిచిత్ర వృత్తియగు మానస వృత్తికి మున్నచిత్రమై
తనుపురసోత్తరంగ మగు దత్తనువైఖరికన్న సంభ్రమం
బెనసి రసోత్తరంగమగు నీప్సితంబు ... ..."

కస్తూరీతిలకాంచితమగు నారామముఖంబు మఱియు మఱియు నుపలక్షించి, సమంచితాంగవైభవమునకును, వినుతాంగ సౌకుమార్యములకును సోలి, యారమణ సరసగంభీరభావంబున నాకర్షమైన తనవీక్షణదృష్టిఁద్రిప్పలేమి విస్మృతి, నిశ్చలుఁడయ్యె.

వర్ణనాతీతంబగు నాకన్యలావణ్యావైభవంబును మనోరంగమునఁ బలుతెరంగులవర్ణించి, వర్ణించి వర్ణన కల్పనలఁదనివినొందక పరిణయోద్యమ యుత్సాహముల వేదనల నేమియుఁ దోపకయుండె. ఇంతలోన నగరజనముల జయజీవేతి ధ్వనులును పరివారంబుల పరాకులునుఁ జెవిసోక స్పృహతఁజెంది, నగరజనముల వీడ్కోలుపుల నంది స్వపురికిం దరలెను.

<u>రాజు స్వపురిం చేరుట;—</u>

నవకుసుమకామినియగు వాసవికుమారి విమోహబంధుర సుందరాంగమునె పలుతలపులఁ దలఁబోయుచుండె. కన్యకారత్నంబు చెల్వమునకు నచ్చెఱువొందుచుండె. ఆంతరవిస్మయమున మనఃనాంతరమెఱుఁగక విమోహభ్రాంతి, తొట్రుఁబాటులఁబొరలుచుండె,

పద్మశైలపురి సేరి సార్వభౌమతీవిఁదనరు తనరాజసౌధమున, నంతిపురమున శయ్యఁ జేరి, యెల్లప్రొద్దును తీరనియోచనల మ్రగ్గుచుండె.

విజయసింహుఁడను మంత్రి జ్యేష్ఠశైలమేతెంచుట:—

తనయిష్టుఁడగు విజయసింహామంత్రు రావించి వాసవికన్య లావణ్య విశేషమునుఁబలికి యా సుందరమూర్తిమంతంబు నాకలికి యందెయెనరెననితలఁబోసి, యట్టిసౌందర్యమపురూపమని మఱియు, మఱియుఁబలికి, యక్కన్య నుద్వాహంబు కావలయునని తెలిపి, వైశ్య జనుల మనోవిధంబు తెరంగెఱిఁగి రమ్మని యాతనిఁబనిచె.

ఆతఁడునుఁ బ్రయాణోద్యోగియై, యనుచరులంగలిసి, మరుదినమునఁ బ్రభాతకాలమునకుమున్నె, జ్యేష్ఠశైల పురోన్ముఖుఁడయ్యె.

జ్యేష్ఠశైలము, రాజమంత్రులు వైశ్యులు:—

విజయసింహుఁడును యనుచరులతోడ జ్యేష్ఠశైలపురము సేరె. వైశ్యులసన్మానముల వడసి వారల బ్రతిసన్మానముల బహూకరించె. రాజమంత్రులే వచ్చినారన్న కారణమున నాడు కొలువుకూటమున సమావేశమైయుండిన వైశ్యసభం జేరి, కుసుంభునియు, వైశ్యులను జేరి, విజయసింహుఁడు రాజకార్యోన్ముఖదక్షుఁడై యిట్లుపలికె.

“వైశ్యవరులార, రాజకార్యమెడ పరామరికం బూని మమ్ముప్రియవచనమ్ముల గారవించినందుల కెంతయు సంతస మందినారము.

మీపురము విడిచిన దాదిగ, రాజాహ్వాన కుతూహలులరై, మీరొసఁగిన సపర్యలఁ జేసి, సంభ్రమమానసవృత్తిఁ జెలగుచు, నృపాలుఁడు మిమ్ముల గారవమ్మున నెల్లప్రొద్దుఁ దలచుచుండు. క్ష్మాపాలుఁడు రణరంగభీముఁడై దిగ్విజయమున భారతమండలమంతయు జయించి, యేకచ్ఛత్రాధిపతియై

యుండుట మీరెఱింగిన విషయము కాన, క్ష్మాపాలు ప్రతాపవిక్రమములు విస్తారముగనే ప్రస్తావించుట యనావశ్యము. రారాజు ధరణి ధర్మ పరిపాలన కించిత్తైన కొఱంతలేక జనుల రక్షించుచుండు. వైశ్యసజ్జనావళియెడ నొక్కకార్యమర్థిమై కోఱి మమ్ము మీయెడఁబనిచె. మాయాశయములకనుగుణులై యశస్సంపన్నులగుదురని మిముఁ బ్రార్థించుచున్నారము. క్ష్మాపాలుఁడు జ్యేష్ఠశైలపురము విచ్చేసిన తరుణమున కుసుంభశ్రేష్ఠి పుత్రికారత్నమగు వాసవి కుమారిఁ గాంచెను. ఆతరుణి లావణ్యాతిశయములను, అప్రతిమ సుగుణసంపత్తియు విని, కని, నృపాలుఁడు మీతోడ వియ్యమంది, యిక్కన్యను పాణిగ్రహణమొనర్ప నభిలషించి యున్నవాఁడు. వైశ్యజనావళికిని చంద్రవంశమునకును నెయ్యంపు వియ్యంబు సమకూర్ప నాసక్తి మేము మీసదనమునకుఁ దరలివచ్చి యున్నారము.

వైశ్యులు:—

నావుఁడు వైశ్యప్రముఖు లిటు వలికిరి. “రాజ సచివోత్తములారా! మీపలుకులకు మే మెక్కుడు విస్మయహృదయుల మైతిమి. క్ష్మాపాలుఁ డుత్తమజన్ముఁడు, చంద్రవంశప్రదీపుఁడు. క్షత్రియుఁడు దేశమున వర్ణాశ్రమ ధర్మరక్షణమున దక్షుఁడై చెలగవలసియుండునెడ నట్టిధర్మంబుపోనాడి, నృపాలుఁడు మాతోడ వియ్యమాడఁదలచుటి దేమిచిత్రము. వైశ్యకన్యకల వర్ణాంతరులకొసంగి పాణిగ్రహణము దలచుటిదెటుల ధర్మము ? క్షత్రియ వీరుఁడైన విష్ణువర్ధన భూపాలుఁడు వాణిజ్యగోరక్షణములమెలగు మాతోడవియ్య మందఁదలచుట యుక్తమని పాటించి యిక్కార్యమునకు మీరుపూనుట వర్ణాశ్రమ ధర్మవిధానోపపాదకులుగ నొప్పు మీకుఁ దగునె! మీపలుకు లహితములు. కలలోకల్లలో నెఱుంగకున్నారము ”

రాజసచివుడు:—

అనవుఁడు విజయసింహుఁ డిట్టులనియె. "కలయట, కల్లయట, యహితమ్మట! కలయనంగఁ దగునే? వాసవికుమారి వినుతాంగ తరంగిత సౌకుమార్యము కలయే. ఆకన్నియప్రతిమ లావణ్యంబు సరుఁ దన్మయత విలోకనముల ముంచుట కలయగునే విభ్రమ కల్లోలలోల విమోహవ్యూహసంతతి హృదయవ్యూఢుఁడుగాఁడే! కల్లయట! వాసవికుమారి యఖిలసుగుణనిధి యాటకల్లయె! క్ష్మాపాలుకీర్తి కల్లయే! వైశ్యజనావళి నృపాలు కొసంగిన సపర్యలు కల్లలే! అహితమా? నృపాలుఁడు క్షత్రియధర్మసంస్థాపనాధీశుఁడై వెలయుట అహితమా! వైశ్యజనావళి నెయ్యంపు కూరిమిఁ బ్రోవఁ బూనుట అహితమా! చంద్రవంశప్రదీపుఁడై వెలసియు, క్షత్రియుఁడై చెలగియు, వైశ్యులెడ ననురాగంబుఁ జూప నెంచుట అహితమా!

"క్ష్మాపాలుని వైభవమెఱిగియు మీరిటు పలుకుట తగవు కాదు. మీయందలి ప్రియమున మీతోడ వియ్యమంది వైశ్యజనులకు గౌరవముఁ జూపవలయునని యెంచెఁ గాక. యుద్ధరంగమునం దాతని భూరివిక్రమప్రౌఢి మీ రెఱుఁగక యున్నారలె! కొలువుకూటమున రాజు సింహాసన మధివసించి రాజ్యాంగము నలుపుచో మీరలు గాంచిన మహత్త్వెల్ల మఱపాయెగా! విద్వజ్జనకవికుంజరులు శాస్త్రవిమర్శన సమస్యల నొక్కచోఁ బోరాడ నద్భుతంబుఁ గొల్పుఁ జూపఱకు. మరియు నర్థశాస్త్రనైపుణి రాజ్యాంగ శాస్త్ర తత్త్వవిచక్షణులు మఱియొండుచో తర్కవాదములఁ జెలరేగుచుండ సంభ్రమంబొదవు. సరసవిద్యాప్రౌఢలనగఁ దనరు వేశ్యాజనము మితిమీఱిన కౌశలమున నాట్యమాడ, వెక్కణంబుల రీతి నప్సరాంగనావిదిత కళాశాస్త్ర విజ్ఞానభాసురతం జేసి యభినయపారీణతల భరత శాస్త్రంబెల్ల వెల్లిగొల్పుచుందురు. సర్వలక్షణోపేతలౌ యువతీజనము వింజామర లుభయపార్శ్వములవీవ, సరసగంభీరభావమున సభా

స్థలిఁ దనరి, రారాజు మేటివాక్యముల సభావళి సమస్యలెల్ల నేమఱకఁ దీర్చుచుండు.

ఇట్టి వైభవమునఁ దనరు క్ష్మాపాలుఁడు వాసవికుమారికిఁ దగిన వరుఁడు కాడని యోచించెద రేల? వైశ్యులందలి యనురాగవశంబునను, వాసవికుమారి సుగుణ కౌశలముల నాదరించియు, క్షత్రియుండయ్యు మీతోడ వియ్యమందఁ దలచెగాక! నృపాలుఁ డిక్కన్యకాలలామం జేఁబట్టి, వాసవికుమారియు సుఖంబున మనుటం జేసి, రాజ్యాంగమును వన్నెగలదియైయుండుఁగాన, మాయభిలాషఁ దీర్చి, మీరును సుఖోపేతులరై చెలగవలయునని మాయాశయము."

వైశ్యులు:—

వైశ్యజనము క్షత్రియు దుర్వినీతియు మోహాంధమునుఁ బలువరించుకొని, రాజాగ్రహమును వైశ్యకులసంకరముఁ బలువిధములఁ దలఁపోసి, వారి మనోభావమిటులఁ దెల్పిరి.

వైశ్యులతీర్మానము:—

"జనుల బిడ్డలరీతిఁ బ్రోచి వర్ణాశ్రమ ధర్మసంరక్షణ పాడిగాఁగ నాధ్యాత్మిక నిరతపాటవములఁ బోషించి మనవలయుఁగాని రాజోత్తముఁడును, సచివులును యిటు దుర్మోహాంధప్రక్రియలఁ బూనుట తగవు కాదు. రాజేడ! మేమేడ! ఇది హితవని పాటించి యిట్టిదుర్బుద్ధి రాజున కెట్లు కల్పించితిరి? సజ్జనులకెట్టికైనఁ గలుగునె యిట్టి మోహాతిరేక ప్రక్రియాసక్తియు, సనాతన ధర్మవినాశ కుతూహలమును. ఇట్టి తలఁపుల విడనాడుడు. కానిచో మా ధనముల జీవితములఁ బాటిఁగొనుఁడు. మేమిట్టి వర్ణసాంకర్యమున నియ్యకొనము. కానలకైన నేగెదము. అగ్నిదగ్ధుల మయిన నయ్యేదము" అని వారలు పలుక, విజయసింహుఁడు వారలయుక్తి వాక్యముల మండలింపఁ దొడంగె.

విజయసింహుఁడు—

ప్రల్లదముల బాణపరంపరల వర్షింపఁబూనుట నిరుపయోగ మనియు, నాచంద్రార్కకీర్తియుతుఁడైన యానృపాలు విక్రమ తేజము వారలకుఁ బ్రత్యక్షమయ్యె నిటులఁ బ్రేలుట యుక్తిగాదనియు, రాజమనోభీష్టము సమకూర్ప వలంతులు కానిచో, భారత మండలమం తయు నొక్కకేలఁ గైకొనినఁ బ్రతాపపరాక్రమమునకు నిక్కన్యనుద్వా హమగుట యెంతమాత్రమనియు, నిట్టి బేడిదంపుంబలుకుల మానుడని యు వాక్రుచ్చి, పద్మశైలపురమునకుఁ దరలెను.

రాజస్వగృహము ('ఏకాంతము')

రాజటుమంత్రుల జ్యేష్ఠశైలపురంబున కనిచి, తానొండుయెడ నేకాంతమున వెతలఁగుందుచుండె. వాసవికన్య సౌందర్యమునె పలుతె రంగులఁ దలపుచుండె.

"సుగుణసమితిచరిత యీకన్య. సురసుతయొ, విధియొ, గిరిజయొ యిటునను వెతల వెలార్ప భువిసుతయై వెలిసెఁగాబోలు. ధీరోద్ధతతమం బైన నాక్షత్రియధీరమానసంబ నేడిటు ఘోల్లుం జేయుటిదేమి చిత్రము. చెల్వమునఁ జెలుల నెందరఁ జూచితి. ఇక్కన్య క్షణమాత్రమునఁ బేలవం పువివర్ణత నునుఁ బొరలించె. మోహాంధమున బంధపడితి. నేవెఱ్ఱినగు దు నే. క్షత్రియకన్య లెవ్వరిత్తన్వంగికి సాటి కలరు!

"శా॥ భళిరే! తీవెలసౌరు గేరుభుజముల్ వక్షంబుపంచాస్త్రుఁడిం
పలరంగొల్వగు పీఠమై యెనగెగా భర్మాంచితాంభోజ స
త్కళికల్ నవ్వునురోజముల్ నభమునాకారంబు నౌమధ్యముల్
బలునీలాహిహసించు నారుగలవిల్ వర్ణింపడే యెవ్వడేన్॥"

అయిననేమి సేయంగనోపుదు? మదీయవాంఛసమకూర్ప వైశ్యు లెటుఁదలంతురో? కన్యమనంబు తెరంగెట్టిదో? ఆశలువృథలౌనో? మే

లౌనో? మదనోజ్జ్వలంపుతను వ్రాజ్వలకాంతిభాసిల్లినంతనె, మదనోజ్జ్వలా క్రాంతమానసయనుటెటులఁదలతు! ఘనహాస ప్రవిలోలవీక్షణయగుచు ననువీక్షించినంతనె, నే చంచలమానసుఁడనైతిఁగాక విమోహాంబువ కలంగని ధార్ష్ట్యమానసయుత కాదటంచు కన్యను నేనెటులఁదలఁతు! విమోహబంధుర సుందరాంగయాటనే మోహాతిరేకమునఁ దపుండన యితిఁగాక, మోహాతిరేకమున యక్కన్య భిన్నయయ్యెనటంచుఁ దలప నోప! మదీయమానసం బనురాగాంబుధిఁ గ్రాలఁజేసెఁగాక. ఆయ నుంగుఁజెలి నాకు ఘటించునటంచు నేనదనెంచనోప.

ఇంద్రాద్యమరులకైన నిట్టిసౌకుమార్యతఁ గాంచివలచి, యభి నందించుభాగ్యము సమకూరునె. ఇత్తన్వంగినేఁ జేఁబట్టవలయు. ఈభా మపరిరంభము నేఁబడయవలయు. క్షత్రియుఁడఁగానె. దక్కించుకొ నఁగఁజాలనె!"

సచివబృందపురాక :—

ఇటు విష్ణువర్ధనుఁడు పలువెతలఁగుందుచుండ నింతలోన జ్యేష్ఠ శైలమునకేతెంచిన సచివబృందము, యాపురంబువిడిచి, క్రమ్మరిలి, పద్మశైలము సేరిరి. విజయవర్ధనుఁడు నృపాలుసదనమున కేతెంచి, వైశ్యులప్రతికూలమానసంబుల తెఱంగుసూచింప, నిట్టనిలువున నాతం డు ఢిగ్గున నిలువఁబడి, తనవాంఛలెల్ల నలజడిం బొరలనయ్యెనేమో యని, యలజడిచిత్తమునకలఁగి, యోరమోముఁ జేసి, తలవాంచి, వామ హస్తంబటునడుగుంటఁ జేర్చి, మఱియొండు కేల కంఠంబుదక్షిణపా ర్శ్వంబునఁగదియించి, యశ్రులడర నడలుచూడ్కి నోరవ్రావఁజూ చుచు, ఉనికి దీనతవాండె.

విష్ణువర్ధనుఁడు :—

"ముక్తాస్ఫోటికాంతరస్థిత విద్యుచ్ఛక్తేవ రాజిత మణిరంజనలతా వళినికుంజాతమోయన నొప్పునంత రాళయుతమై విరాజిల్లు స్ఫుటో


రుచిరతుళింపు స్ఫటికదీపికవోలె భాసిల్లఁగా నక్కాంత మోము! ఉదయ మార్తాండు కిరణజాలంబునకు దీప్తికలిగెఁగా ఉజ్జ్వలకాంతిమైభాసిల్లు యత్తనువుసోకంగ! ఆతనువుసోయగంబు మేనఁదాల్చినరత్నాంకితహారమునకు నప్రతిమవైభవముఁ గల్పించెఁగా! ఆ నెమ్మదుముతలంతునో! ఘనవేణికాభరము దలఁతునో! మీనాంకుర నేత్రయుగ్మంబు స్మరింతునో! ఆబాలసలాపవైఖరుల స్మరణంబు నెటువిశనాఁడుదు ! "

ఇట్టితలఁపులెల్ల మదిఁదలచి, వైశ్యులు తనకార్యమునకు నభిముఖులుఁగాకుండుటఁ జేసి కినిసి, తానెటులనయిన వాసవాంబరిణయ మాడ నిశ్చితుఁడయియుండువాఁడనని యూహించి, వైశ్యులందోడ్కొనిరా నియమించి పదియునిం... మరల వైశ్యపురంబున కనిచె.

వైశ్యాగ్రణులు పద్మశైలునకుఁ బోవుట :—

వైశ్యులు రాజమంత్రులెడ రాజాజ్ఞమన్నవారలై ... వచ్చెనే యనివగచుచు, నేమియుఁదోపక, దత్తరపడుచుండిరి. ఇంతలో ధన్వియను వైశ్యకుమారుఁడట నిలువఁబడి వైశ్యులకుఁ జేతులుజోడించి, నమస్కారములొనర్చి, రాజునకు కన్యనొసంగుట తగదనియు బాలనాగరులతోడఁ దాఁగలిసి, పద్మశైలము చేరి, యుపాయమునఁ గార్యనిర్వర్తనుఁడై తా మరలెదననియు పలికి, పద్మశైలమునకు వైశ్యకుమారుల తోడ ప్రయాణమయ్యెను.

రాజనగరముఁ జేర నృపాలుఁడే యాహ్వానముసేయ, మర్యాదలొసంగ, వానినంది, రాజు మూర్ఖుఁడై వర్తింపుచున్నవాఁడని యెరిఁగిరి. రాజు తత్క్షణంబె వివాహము కావలయునన్న ముహూర్తంబు పొందిక పడవలయునని పలికిరి. ఆమాసంబు పుష్యమాసంబగుటఁ జేసి, యుక్త లగ్నములు లేవనియు నలుమాసములు మాఘమున శుద్ధసప్తమీ తిథి, గురువాసరియు ... త్రిపురతిలంబున నేఁటినాలుగు ఘటికల



3. శ్రీ కన్యకాపరమేశ్వరీ ధర్మసత్రము.

నంతరంబు లగ్నము నిర్ణయించుకొనుట సలక్షణమైయున్నదనియుఁ బలికిరి. రాజును యాలగ్నమును కియ్యకొని వారిని బహూకరించి, స్వపురికిఁబోవ ననుజ్ఞయొసంగె.

వైశ్యకుమారులు స్వపురింజేరుట-పక్షవాదములు :—

వైశ్యకుమారులు స్వపురింజేరిరి. వైశ్యులకెల్ల నీయుదంతంబు తెలిపిరి. వైశ్యులలోఁ గొందరు రాజునకు వాసవినొసంగి వివాహము కావింప వలయునని యోచింపుచుండిరి. వైశ్యబృందంబులో నంతః కలహ వితర్కవాదంబు లుత్పన్నంబులయ్యె. రాజపక్షవాదు లిట్లనిరి.

“అఖండమండలాధీశ్వరుండగు విష్ణువివర్ధన భూపతియొక్క ప్రియంబుఁ దీర్పవలయు. రారాజు పరిగ్రహాయుక్తలగు క్షత్రియ కన్యలఁగాననివాఁడు కాఁడు. అయినను మనయదృష్టవశంబుననో మఱియేమియొ కారణము కుసుమఘపుత్రిలావణ్యమప్రతిమంబని తలంచియో,యిక్కన్యను వరించియున్నవాఁడు. నృపాలుతోడివియ్యము మనకు సమకూరుట, మన పూర్వజన్మ సుకృతఫలంబేమొ ! సర్వలక్షణోపేతుండగు విష్ణువర్ధన భూపాలునికి కన్యనొసంగి బంధుగులమయ్యెదమేని మన కేమి కొఱంతగలదు. పూర్వంబు యయాతిక్ష్మాపాలుండు శుక్రాచార్యపుత్రియగు దేవయానయను బ్రాహ్మణకన్యను వివాహమాడియుండలేదె! వైశ్యకన్యలనొసంగుటవలన వర్ణసంకర మెన్నటికినిఁ జేకూరదు. కాన గర్వాంధులమై చెడుటకన్న సర్వయశస్సు నిందుమూలమున సాధింపవలయును.”

స్వధర్మదీక్షంబూనిన వైశ్యోత్తములకు, నిట్టిపలుకులు చెవులకు ములుకులట్లుసోక. నందు ధన్విఁకొమరుఁ డిట్లుపలికె,

ధన్వికుమారుఁడు:—

వైశ్యాగ్రేసరులారా! మీపలుకులకు మేమెంతయు నివ్వెఱపాటు చెందినారము. క్ష్మాపాలుండుత్తమజన్ముఁడై, ఏకచ్ఛత్రాధిపతియై యుండ, మనతోడ వియ్యమాడఁదలఁచుటిదేమి? ఇవి యేటిమాటలు. వర్ణాశ్రమధర్మపరిపాలనసూక్తులా యివి! క్షత్రియవర్యుండు వైశ్యకన్యకల వివాహమాడతగవే? పురాణాంతరోపమానము లిక్కలికాలంబున సామ్యము లెట్టులగు?

నేఁడు చంద్రవంశం బుత్తమమని తలంచి, రాజునకు కన్యనియ్యకొనినచో, నందులఁజేసి సకలైశ్వర్యము లనుభవింపవలయు ననుకొన్నచో నికరాబోవు భూపాలకులెవ్వరు కన్యనడిగినను యొసంగనియ్యకొనవలసినదేకద! పుళింద, బర్బర, శూర, యవన, సింహళ, గాంధార, మద్రక మ్లేచ్ఛ, కిరాత జాతులు దేశమునందు ప్రబలుచున్నారు. చంద్రవంశ పరిపాలనకాలం బతీతంబయినది. వర్ణాశ్రమధర్మ పరిపాటవ ప్రవర్తనాధ్యక్షులైన నృపాలుండు మంత్రిగణంబును, వైశ్యవృద్ధులైన మీరును మోహాంధకార ప్రక్రియల కనుసరణీయంబగు మనంబున స్వకులధర్మవినాశభావంబెపుడు పూనితిరో, యిక చంద్రవంశము భూపతమేకద. ఎప్పుడిక్కార్యంబున కియ్యకొంటిమో ప్రస్తుతము దేశమునందుఁ బ్రబలువిజాతీయులు మనల సరకుఁజేయరు. మనయంగీకారము వడయు వఱకుఁ గాచుకొనియుండరు. వారు సహజవృత్తితతుల సధర్మనిరతులు. పరద్రవ్యాపహరణులు. మద్యపానరతులు తస్కర ప్రభువులు. పరదారాగమనకుతూహలులు

ఇంతకాలంబెదో భారతీయులు కొందఱు తప్పినను మఱికొందరైన స్వధర్మనిరతులై యుంటంజేసి, హిందూమతంబు వేదాంత తత్వములు సృష్టికిఁబూర్వముగాఁ దలంచియు, వేదవేదాంగ శాస్త్రతత్వంబులేమి, హఠయోగ రాజయోగాభ్యాసంబులేమి, వారలకగమ్యమై,

మనలకు నిత్యానుసరణీయంబులై యుంటంజేసి, యిందుల నెట్టి యాధ్యాత్మిక ధర్మమార్గము లెన్నియో నుండునను తలంపున, మనల గౌరవంబునఁ జూచుచున్నారుగాక! ఇట్టి గౌరవదృష్టికిఁ జేటుగ, స్వధర్మంబు పెడఁజేసి వికల్పబుద్ధులమయితిమో, అటుఁబైని మనకు గౌరవంబేది?

ఆ చంద్రార్కమై, ధనుర్బాణవిద్యల కీర్తనీయమైన క్షత్త్రియ చంద్రవంశంబె నశింపయుంట, మనము క్షత్రియులముగాము. అస్త్రవిద్య మనదికాకున్నది. వ్యాపారదర్పమే మనయది. క్షత్రియుఁడు నష్టాత్ముండై, మన వాణిజ్యార్జితధనము ముచ్చిలింపవలయునన్న, దేశసంక్షోభమునకు, మనధర్మవినాశమునకును నడ్డుసేయ నేర్తుమా, మనలఁగాపాడునట్టిదియేది. మన యుజ్జీవనమేది. మతగౌరవము. కులకట్టు. మనల నొండొరులఁజూచి నొక్కరును సరకుఁజేయరు. మతధర్మదక్షత మనకుఁ బ్రాపు. అటుఁగాక నిటు నధర్మప్రబోధల, విభేదాభిప్రాయములఁ బొరలితిమేని, కలికాలంబు విజృంభమాణమగుఁడు నానాసంకరయోని సంభవుల మగుదుము. ఇట్టి దాసపుత్ర, దురాచార పాపక్రూరకర్మబుద్ధి మనకుఁ దగదు.

విష్ణువర్ధనభూపతికి మనము కన్యనొసంగినయెడల సకలశ్రీలును మనకుఁ జేకూరునంటిరి. మనకిప్పుడు ధనధాన్యస్వర్ణరత్న సంపదలకు నేమైన కొఱఁతయున్నదే? వంశానుక్రమముగ నార్జితంబైన నీసంపత్తు నేటికి తరగకారణం బేమున్నది. ఇంతటి విశేషసంపత్తు మనకెట్టుల చేకూరె. నేడు మనయొండొండుగృహంబును లక్ష్మీనివాసంబునై విలసిల్లుచున్నదికద. కానఁ బూర్వాచారపరాయణత ప్రశంసార్హులైన మనపెద్దల నడవడిక మనకు అనుభవసిద్ధముగాదె. స్వధర్మదీక్షాపరులై యుంటువారికి నేమైన కష్టమువాటిల్లెనే! కానఁ గులధర్మవిషయంబు నందు వారలు పపాదించిన మార్గంబునే యనుగమింపవలయు

మనకు నేడుగలిగియుండు సంపదతోఁ దృప్తిఁబడవలయును. ఆశ కంతం బెక్కడిది.

“వ్యాప్తిం బొందక వగవక, ప్రాప్తంబగు లేశమైనఁ బదివే లనుచుం, దృప్తిం జెందనిమనుజుఁడు, సప్తద్వీపములనైనఁ జక్కంబడునే” యను సూక్తి పథ్యము కాదే?

అటుంగాక సర్వసామ్రాజ్యాధ్యక్షుని మున్నిడుకొని సర్వసంపద లనుభవింపవలయునన్నచో, సంపదలయుపయోగమేమి? మనసౌఖ్యమునుఁ జేకూర్చుకొనుటకై ధనమార్జింపవలయుఁగాదె! మన సౌఖ్యమునకుపయోగములేని ధనమేల? సౌఖ్యమన ధర్మవిదిత సౌఖ్యముగాని, కుల ధర్మ, గృహస్థధర్మ ఆధ్యాత్మిక సౌఖ్యముగాని, హేయమైన బాహ్యేంద్రియ తృప్తికాదు. ధనమార్జింపుమనుఁజుడు తనయాలుబిడ్డల రక్షణము ముఖ్యముగఁ బాటించును. వ్యతిరేకాభిప్రాయులైన వైశ్యజనంబుపపాదింపుమార్గము ధనార్జనకై గృహస్థధర్మము విడనాడవలయు ననియు, అన్నులమిన్నయైన మనవైశ్యకులరత్నంబ దురాశచే రాజున కమ్మి, భాగ్యరేఖ నొకట నొసట వ్రాయించుకొని అందులంజేసి సకల సౌఖ్యముల ననుభవింపవలయుననుటయే కదా!

శ్లో॥ “స్వధర్మ స్యానురోధేన సాధుపంచత్వ మవృత।
పరేషాం ధర్మమాశ్రిత్య జీవనాదపి భో విశః ॥”

ఉత్కృష్టస్వధర్మ పరిపాలనకువిరోధులు భువి వ్యాధిసములు. వాసవీ కన్యను వసుంధరామణిని వైశ్యకులతిలకమును, ఈశ్వర వరప్రసాదమున దేవాంశసంభవమై జనించిన యిక్కన్యను నృపాలుని కమ్మి, మానముపోనాడి రాజు మనకొసంగు కూలిధనంబున మనుట కియ్యకొనుట కన్న, శరీరమును త్యజించియైన స్వధర్మమును కాపాడుట ముఖ్యము. స్వకుల ధర్మరక్షకుల మేముండఁగ, నిట్టి దుష్కృత్య సాహసమునకు నెవరు పూనుదురు. వైశ్య పుత్రికం గొంపోయి కులధర్మ-దక్షతఁ బోనాడి

కులాంగనఁవిధముఁ దప్పి నిజసుతల నన్యాయత్తము సేయుటఁ బాడి గాదు. స్వధర్మపరిపాలనంబు నిమిత్తమై అగ్ని ప్రవేశంబుఁజేసి, ప్రాణంబులు విడిచెదము.” వీరిట్లన రాజపక్షవాదులు నేమియుఁ బలుకనేరక వీరల దూషించి, గ్రామాంతరములకు వెళ్లిరి.

వైశ్యజన మనోవికలత.

తక్కుంగల వైశ్యులు వెతలం గుందుచు పలుదలంపులం దలఁచుచుండిరి. “నృపాలుండు మననగరం బేల వీక్షింపదలప వలయు. తలఁచెఁబో వైశ్యధర్మ పుత్రిక యగు వాసవిఁగాంచునటుల విధి యేలఁ గూర్ప వలయు. కాంచినంతనె విమోహ బుద్ధియేల కలుగవలయు. కౌరవ వంశ నుగుణ సహజ సంపత్తి విరుద్ధంపు మన స్చాంచల్యంబు నీనృపాలునెడ నేలఁ బొడమవలయు. వర్ణాశ్రమ ధర్మసంరక్షణంబును, అతుల శీల స్వభావవిజ్ఞాన సరణిఁ జాతుర్వర్ణంబుల స్థిర శుభలీలఁ బ్రోచుట క్షత్రియ వంశ విధ్యుక్త ధర్మంబులు గద! పాండవులు చంద్రవంశజులు. నిరుపమధర్మమార్గ పరినిష్ఠితులు. సత్యాతి సద్గుణ ధర్మనిలయులు. అట్టి పవిత్రచరిత్రావలంబంబగు నీవంశంబున నిట్టి దుర్జనుండేల జన్మింపవలయు. జన్మించెబో శుద్ధ చరిత వైశ్య జనంబు నెడ నిట్టివిపత్తు నేలఁ దలఁప వలయు. ఆచంద్రార్క కీర్తి ప్రదమైన చంద్రవంశంబు నందిట్టి కళంకంబును, వైశ్యకులంబునకు ముప్పును నేడువాటిల్లె. మహిత దేహాభిమానమున హేయమైన విషయైక ఆశయముల నేడు బొరలుచుండు విష్ణువర్ధనుండు అతి బలాఢ్యుడు. భారతమండలి ఏకచ్ఛత్రాధిపతి. ఇతని నెదిరించుటెట్లు” యని యిట్టి వ్యథలఁ గుంది సర్వదుఃఖ శమనుఁడును కర్మవిపాకసంధాతయు నైనముక్కంటి యొక్కండే దిక్కనిదలంచి. నిశ్చల యోగమానసధారణమున నీశ్వరుఁ జింతించుచుండిరి.

కుసుంభుని వితాకు.

కొంతతడవునకు సర్వసుగుణనిధియు, నిరతసమాధిపరుండును నైన కుసుంభ వైశ్యకులావతంసుండు, డిగ్గున నిలువంబడి, వైశ్య జనంబులఁజేరి, బద్ధాంజలికృతఫాల భాగుండునై, వదనంబు విన్నవ

వల్లిగొల్పు నీముప్పు తనది మాత్రమే యనియు, తనగృహవిచ్ఛిద్రము
విధి పూర్వకంబై యుండ తా ననుభవింపక తీరదనియు, తనయిదు
వులకై వైశ్యజనంబునెల్ల మనంబుల సంతాపంబున బొరలింపుట
తగదనియు, తనగృహస్థధర్మముఁ బాటించి వంశనిజ కీర్తిరక్షణంబు
పాటించుట తనకుఁ దప్పనిదియనియు, వర్ణసంకర కుతూహలుండగు
నష్టాత్మునికి రాక్షస వివాహ వృత్తింబూని నిజసుతనప్పగింపననియు,
వేఱొండుమార్గంబు విధ్యుక్తము గాఁదోపకుండుటంజేసి అగ్నిశిఖల
లయంబగుటయే పరమేశ్వరవిధానసమాధియనియు, దృఢ ప్రకటిత చిత్తుం
డై దుఃఖవారాబ్ధితరంగాందోళనముల బలిమిస్ఫుటం బొందినధీరోక్తులఁ
దన మనోభావంబు వెల్లడిబుచ్చె.

వైశ్యజనవిద్యుక్త ధర్మనిర్ణయము.

వైశ్యులందరు నాపలుకుల నాలకించి, "యేమి మేమెల్ల జీవి
తేచ్ఛంజేసి మతివిహీనులమై చరించు అపభ్రంశవర్ణ సంకరోద్యోగుల
మని తలచితికాబోలు. వేదహితమైనట్టియు, సర్వఆధ్యాత్మికోజ్జీవ
ప్రదమైనట్టియు, నిజజన్మధర్మబంధురమైనట్టియు, అనుజన్మసంఘ రక్ష
దక్షమైనట్టియు, స్వధర్మమునుఁబోనాడి, స్వకులధర్మవంతులగు, పతి
వ్రతాతిలకముల విటకానికి బేరముఁజేసి, భూమిని జీవింపనెంచు నధ
ములమని నెన్నటికిని పాటింపవలవదు. ఆధ్యాత్మిక ఆధిదైవత దాన
క్రియాధురంధరత్వమునకు వ్యాపారవాణిజ్యాది క్రియార్జిత యిలా
వైభవ మనుకరణమని జీవితంబులఁ బాటించితిమి గాని, యేక్షణంబు
ప్రపంచకజీవితంబు అంతరాత్మవిధానాదర్శమునకు విభేదంబయ్యె
డునో, హేయమైన బాహ్యేంద్రియపరిపాటవంబులు జ్ఞానేంద్రియ ఆద
ర్శనిగమ గమ్యములకు వ్యతిరేకంబులుగ వర్తింపకవిధిలేదో, యంత
పాపభూయిష్ఠంబగు నీకాష్ఠవంబును నానాడె హోమాగ్ని శిఖాజా
లంబున నాక్రందనంబుఁజేయకఁ దప్పవలసిన దేమున్నది. భూమియం
దు వసియించుట కించుకేనియు మేము నొల్లము. కుసుంధవర్యా! నీవు

నిజపుత్రికిఁ దండ్రివై, ఆపామరత్వమున మాత్రానవె బొరలెద వని
చము. తల్లికైన తండ్రికైన, నిజపుత్రికైన, నిజపుత్రునికైన నిజభార్య
కైన, నిజానుజులకైన, నీకైన, మాకైన, సర్వబంధుసంఘతతి కైన
విలయమైనదియు, నిర్వికల్పమైనదియు, ప్రపంచక విషయాదర్శ నిమి
త్తము గానట్టిదియు, సృష్టినియమితముగానట్టిదియు కాలపరిక్రమణ
నిర్విచ్ఛేదమైనదియు, పరమాత్మనిరూపణమైనదియు నిత్య సమాధియో
గులకైన నలఘువైనట్టిదియు, ప్రకృతి హితంబును, అనిత్య పురుష
నిర్వికల్పమును నయి వేదవేదాంత ర్భాగమర్మమైనట్టియు, పరమతత్వ
స్వరూపంబయి ఆత్మాంతరవిభూతినిర్ణీతమగు స్వధర్మ పరిపాటవంబునుఁ
బూనియుంట, మాకు అంగ సౌష్టవసుఖంబులు ప్రపంచధనములు
హేయములు. అగ్నిదగ్ధంబగుటకుఁ దరలుదము రండు.

వైశ్యజనయగ్నిదగ్ధ నిశ్చయత.

నష్టాంతుండైన విజయవర్ధనుండు నేదినంబున నేలగ్నంబునవివా
హముహూర్తంబు నిశ్చయించియున్నవాఁడో, ఆదివంబున నాలగ్న సమ
యంబె, పురివైశ్యజనంబులెల్లను అగ్ని సమాధి నిర్వికల్పబుద్ధి నాసీను
లమై, హేయమైన నీకాష్టవంబును విడువవలయు"నని తీర్మానంబును
చేసికొని యిటులనిరి.

"తత్క్షణంబె నగరంబున వాసవీకన్యకు వివాహంబని చాటింపుడు.
పట్టణంబును సర్వవిధముల నలంకరింపుడు. అగ్ని కుండంబుల హోమా
గ్నిజ్వాలలఁ బ్రజ్వలింప నాయత్తంబుఁ గావింపుడు" అని దృఢమానస
చిత్తులై పలికిరి.

కుసుంభుని దుఃఖము—దుఃఖోపశమనము.

వైశ్యులెల్లరు అగ్నిప్రవేశ నిశ్చితులైరి. పదంపడి గుసుంభుండు
తనయనుంగుపుత్రికఁ జేకొని స్వగృహంబు సేరె. కొంత దడవునకుఁ
గుమారి తండ్రిగానక నాతనిఁ గాంచుటకై వెదకి, శయ్యా గృహంబుఁ

జేర, నచ్చట తనతండ్రి శయ్యాతల గతుండై, మోమున విన్నదనంబుఁ దోఁపఁ బరుండి యుండెను.

"సంతతిలేకున్న నొకటే దుఃఖంబుగదా. ఇపుడు సంతతి కలిగియు దుఃఖం బనుభవింపవలసి వచ్చె. ఇట్టి విపత్తు నాసించియా నోముల నోచితి? దేవతల నారాధించితి. యాగంబుల సల్పితి. రూప సౌందర్యముల యౌవన సౌభాగ్యముల నెంతయు గరిమ కల్ల నీ కన్యకారత్నంబు నాకుఁ దక్క, సుఖం బనుభవింపఁ దలంచియుంటి గాని యిటుల అగ్నిం ద్రోసి పుత్రీహంతకుఁడ నౌదు నటంచు నెన్నఁడుం దలంపనే. ఇట్టి అప్రతిమాన తేజోన్నతిం దనరు కన్యకు సమరూపయౌవనవంతుం డును, సకల గుణాభిరాముండును, సకల సంపత్సమేతుఁడును, విద్యావంతుఁ డైన వైశ్య కొమరుం డెటులఁ జిక్కు. ఎపు డట్టి కొమరునకు నిక్కన్యను దానమొసంగి పాణిగ్రహణ మహోత్సవంబు జరుపఁ గలుగుదు నని నే యోచింపుచుంటిఁ గాని యీ తెఱంగు నెపుడైనఁ దలంపనైతిని. ఏమి విధికృతము" యని పలువిధముల వగగుంది మసలుచుండెను.

వాసవికుమారి.


కీర్తికన్య తండ్రి డగ్గఱినిలువఁ, దనపుత్రి కోమల యౌవనముం దిలకించి, యామె సౌశీల్య గుణాభిరామమునుఁ బలువరించుకొని, నిట్టూర్పు విడిచెను. తండ్రి దీనవదనం బవలోకించి, లక్ష్మియుం బోలి, సురుచిరకాంతిప్రభలఁ జెన్నలరార మందస్మితవదనంబున నొప్పుచు నాతనివగకుఁ గారణంబారసి, మానవ గేహంబుయొక్క హేయంబును వివరించి, సంసార సాగరంపు బుద్బుద ప్రాయంబులగు కష్టసుఖంబుల వితర్కించి,యాధ్యాత్మిక తత్వముబోధించి,కులధర్మ సంరక్షణప్రాధాన్య తను దృఢముగఁ బ్రకటించి, యాతనికి ధైర్యంబు పురిగొల్పెను. ఇటు గతాగత గోచరజ్ఞాన యుక్తుండై, కుసుంభుండు పరితాపముఁ బోనాడి యుల్లాసమానసుం డయ్యె.

వాసవికన్యయు వైశ్యబృందము:—

మఱుదివసంబున వైశ్యజనంబెల్ల కృతస్నానులై ప్రాతఃకాల విధికృత్యంబు లెల్లదీర్చి, దివ్యధవళచేలంబులను ధరియించి నగరేశ్వర మంటపంబున సమావేశమయిరి. కుసుంభుండును, నాతని వామ పార్శ్వంబునఁ గుమారియు దివ్యాసనంబుల నధివసించి సభ్యావళి నవ లోకింపుచుండిరి. వైశ్యులు అగ్నిప్రవేశ సంసిద్ధులై యుండినను, మనంబునఁ దాలిమిలేనివారలై యుండిరి. పలుపలుయోచనలు వారల మానసంబుల డోలికలం జేయుచుండె. ఇంత వాసవియొక్క మనో నిశ్చయతఁ బరికింత మనుయోచన మనంబునం బొడమ యువతీ జనంబె సాధారణముగ దృఢచిత్తలుగారు, చంచల మానసలు. బాలయు, మఱియు లేఁబ్రాయంపుకన్యయగునీకుమారి అగ్నిప్రవేశసంసిద్ధయెటులఁ గాఁగలదు. ఈ యబల మనంబు బుద్బుద ప్రాయంబుగాక వేఱొం డుగాఁ దలంపనగునే. అగ్నిదగ్ధ నిశ్చయత తను తేజఃకాంతి సౌకు మార్యంబుల నత్యంతము కామినియగు నీ బాలయెడ నెటు లొప్పు నని, మనంబుల నమితంబైన విచారంబుల మ్రగ్గుచుండిరి. కొంత దడవునకుఁ దమ యోచనల మనంబునఁ దాపలేక కుమారి మానసవీథి తెరంగుఁ బరికింప యుక్తి ప్రశ్నల వితర్కింప నారంభించిరి.

వాసవియు వారి మానసడోలికల తెఱంగునకు హర్షించి, తన ధర్మశీలత సౌకుమార్యములు వెల్లిగొల్ప మందహాస బంధురమున ముద్దులుగుల్కు వదనము గలదియై, ఉల్లాస వీక్షణంబుల వారలఁ గల యంజూచి, దైవాంశసంభూతయని తన్నుఁ దా నెఱింగిన కతన ధైర్యం బున ప్రౌఢయై ప్రబోధం బొనర్ప, వైశ్యులును యాతన్వి శిరీష కుసుమ పేశల సుధామయోక్తులకు వ మంద్రానందమానసులై, సావధాను లైరి.

"వైశ్యాగ్రేసరులారా! కాంతలు అబలలుగా నెఱింగి, ధర్మనిరత పాటవంబుల స్థైర్యము లేనివారనియు, తూలనాడ యుక్తలైన చంచల మానసలనియు నెంతయు నెంచినారలు. పతివ్రతా ధర్మ వృత్తి అడకువ మడకువఁ బడసి, గృహధర్మ వేద్య నిమగ్నలంగా వారల నెఱుంగ, ఇతర ధర్మకార్యదక్షతలఁ బ్రశంసార్హలుఁ గార నియు, ధీరమానస విహీనలనియుఁ దలంపుట, సర్వావలోకనద క్షులయినఁ బురుషులకుఁ దగవే. అట్టియెడ నెట్టి కార్యంబులందునుఁ బతివ్రతాధర్మ దక్షత వాక్య స్ఫురణయందే గాక కార్యదక్షత భాగము నందు శోచనీయంబు గదా. భారతమండలి పతివ్రతా తిలక సము దయ సుశ్లోక చరిత్రాంశంబుల నెంతయుఁ బాటింపఁదగవు కాదను కొంటిరో. బ్రహ్మాదిసురలైన, ఋషిపుంగవులైన నేమి పతివ్రతామణు లకు విరోధంబుఁ దలంచి రేనివారల శాపాగ్నిఁ బొరలవలయుఁగదా. అట్టి చరిత్రాంశంబులు మీమనంబులకుఁ దోపవయ్యెగా. మనోధీరత్వంబు పురుషుల ప్రత్యేకవ్యక్తిగాదనియు, యువతీజనంబు అబలలయ్యు మన శ్చంచలంబులు పతివ్రతలకు సహజ గుణంబులు గావనియు గుర్తింపుఁ డు. నను రాక్షస వివాహంబున బరిణయంబొడఁగోరి, వర్ణధర్మనాశంబున కైన నుద్యుక్తుండైన యాక్షత్రియాధముండునే యగ్ని ప్రవేశంబుఁ జేయుఁ పిదప భావిమనుసటంచుఁదలతు రయ్యు. వైశ్యజనఅగ్నిదగ్ధవాక్యం బు చెవిసోకినంతన, యావార్త యాతనికి హృద్భేద్యమై, శిరస్సు, ప్ర య్యలుగాగభూపతంబున ద్రోసి మృత్యుపాలికింబుచ్చుగాక! విజయువర్ధన సీచా! మదీయశాపాగ్ని విగతప్రాణుండవుఁ గమ్ము" అని తీవ్రకోపావేశంబు ముఖంబునఁ బ్రకటింప, నిరంకుశ పటుత్వంబున, నాశాపంబున కెవ్వ రోర్తురనిపలికి వీరాగ్రగ వాతన ధీరలై నిలువ, వైశ్యులందఱు బాలవృద్ధ మానసంబెఱింగి, నిర్విణ్ణ హృదయులైరి. కొంతదడవునకు సదయ హృద



4. శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆయుర్వేద ధర్మవైద్యశాల.
మ-రా-రా-శ్రీ, కలవల తిరువేంగడత్తాను శ్రేష్ఠిగారి
బాలికాపాఠశాల.

ఘనస్వాంతమై సులలితమధురానురాగవచనంబుల వారల నందఱఁగలయఁ బలికి, అగ్నిప్రవేశంబునకు శీఘ్రంబుగఁ దరలుదుమనియె. వల్లీమతల్లియు, నవయౌవన సౌందర్యరుచినికరవతియు, సుశీలయు, రుచిరమధురసుధామృతవాణియు నగు, నాకుమారిఁ బలువిధములఁ బ్రస్తుతించిరి. అందఱు నగ్ని ప్రవేశంబునకుఁ దరల సంసిద్ధులైరి.

శ్వేతశైల పురంబు. శ్రీకల్యాబ్దే 2639 ప్రభవనామవర్షే మాఘమాసే శుక్లపక్షే పంచమీతిథౌ భృగువాసర యుక్తాయాం.—వైశ్యజనవైభవము.

అరుణోదయము.

అరుణోదయం బాదిగఁ జేసి వైశ్యనగరంబు కలకలంబునం జెలఁగుచున్నయది. ప్రభాతమునకు మున్నె, నానావిధ మంగళతూర్యనినదతమంబై పురంబు మిగుల సంకులవృత్తిఁ బరగెఁడు. శీతాంశుండు గగనంబువిడిచి విడువనిదాదిగ, తారకాసముదయంబు నాకసంబు విడువకమున్న, ప్రభాతదమంబు విరియక మున్నె, ప్రాఙ్మండలి రవిమండలము అరుణిమకాంతిపూర్ణాకృతి విడియక మున్నె, సరసదనంపు సరోవర శుద్ధోదకంబులు వెచ్చందనంబు విడనాడకయమున్నె, పురసతీసుతయావజ్జన సముదయంబు సుస్నాతులైరి. పరిమళసుగంధచందనంబుల మేనవలందిరి. ఆభరణముల ధరియించిరి. ఫాలభాగంబులఁ గస్తూరీతిలకంబుల దిద్దిరి. ఆరియారని శిరోజములసిగలఁ బుష్పంబులఁ బొదివి భాసిల్లిరి. వక్షస్స్థలోదర భుజలతామణిబంధ ముఖ కంఠభాగంబుల స్ఫటికకాంతి కెనయగువిభూతిపట్టెలఁ బదిలముగఁ దీర్చి ధరియింపనివైశ్యుండు కానఁబడడు.

వైశ్యజన యాధ్యాత్మిక విభూతి.

హోమములు హోమధూమములు నాక్కొకచో వెలయఁజేసి, దివ్యధవళ వస్త్రధారులును నై, వరుసలుదీరిన రుద్రాక్షమాల సరుల కంఠమునఁ దాల్చి వేదాధ్యయనమంత్రసుస్వరపఠనలఁ బ్రతిఘటనల

దివ్యఘోషల నొక్కొక్కచో నల్పుచు, మఱియొక్కొకచో మౌలి
కలగైఁ బూని, కూర్మాసనాసీనులై, నిమీలితనేత్రులై, భ్రుకుటిల
త్స్యద్యుతి దృష్టిపదంబు నాసాగ్రన్యాసవీధి తెరంగుఁ గడంగి, హృద
యాబ్జా న్వేషగతంబై పరగ, భ్రూమధ్యంబున సుషుమ్నావస్థ యామం
బులంఘించి, అంగన్యాస కరన్యాస పంచాక్షరీమంత్రో పాసన ధ్యానత
యోగమార్గులై, సనాతను ననుసంధింపుచుండిరి. మఱియొక్కొకచోఁ
జెచ్చురచ్చకూటముల గోపురాంతర స్థలంబుల ధర్మదానపరులై భూరి
దక్షిణలొసంగుచు, నాధ్యాత్మికవిజ్ఞాన నిర్ణీతతమంబగు నాత్మాంతరవి
భూతి విలోలసంరంభులై వెలయుచుండిరి.

తదనంతరము-అగ్నిప్రవేశ సంసిద్ధత.

బాలార్కబింబంబు తను తేజోమయకాంతి నరుణస్ఫూర్తి వీడి,
స్వచ్ఛంద తేజంబున వెలయుసరికి, పట్టణాలంకృతంబు లుద్దీపితంబులై
యతిస్ఫుటంబుగఁ బురంబ శోభనాకృతి నెగడఁజేసెఁడు. సౌధ
ములఁ గ్రొత్తసున్నంబు, వాకిలిదిన్నెలశోణమృత్తికయు, ద్వారమంది
రంబులందు బచ్చనిలేఁ జిగురుఁజూతపత్రంపు తోరణంబులును పట్ట
ణంబున మనోహరత వెల్లిగొల్పుచుండె. నగరగోపురద్వార బా
హ్యాంతర స్థలంబు నిష్కళంక శుద్ధ దివ్య ధామమై వెలయుచుండె.
అచ్చట నొక్కచో నగరదేవాలయంబు చెంత నొక విశాలప్రదేశంబు
పరిశుభ్రత నొప్పి, హోమభూమియై తనరుచుండె. వైశ్యజనంబెల్ల వ
ధూగణ పరివారయుక్తులై సమావేశమయి యుండిరి. నభోంతరా
ళంబు ముట్టఁగాంచు నగ్నిజ్వాలికాజాలంబుం జూచుచు నలుదెసల
బరగుచుండుమిణుగురులం గాంచుచు నుల్లసితమానసంబుల వైశ్య
జనంబులు నియతాత్మాభిరాములై వెలయుచుండిరి. ఆచమన ప్రాణా
యామధారణంబుల గృతకృత్యులై సనాతనంబైన పరమాత్మాదర్శ
మహాతత్వంబుల ననుసంధింపుచు నగ్నిప్రవేశంబునకు సంసిద్ధులై

యుండిరి. ఆబాల గోపాలంబు నగ్నిప్రవేశకుతూహలంబునఁ దనర
వృద్ధులైనవారు బాలురను వారించి, 102 గోత్రంబులలోన గోత్రంబున
కొక్కండు అగ్నిసమాధిం జేరవలసినటుల నొడంబఱిచిరి. ఇంతలో
వాసవీకుమారి,

వాసవి:—ధ్యానము.

అగ్నిహోత్రంబు దర్శించి, సాష్టాంగప్రణామం బిడి, బద్ధాం
జలియై నిటుల స్తుతించె. "భగవన్పావకవిభో, సర్వభూతాంతరాత్మక సుర
స్తుత్యుండవగు వైశ్వానరా! అగ్ని దేవ, అస్మాసు కరుణాం ధేహి! అనిత్యం
బస్థిరం బగు నీలోకంబుఁ బాయ ననుజ్ఞ నొసంగుము. ఆశారహితంబును,
పునరావృత్తిరహితం బగు విమలచిత్తంబు నాయెడఁ బ్రసాదింపుము.
మహీపతి మోహాంధమతియై, కులధర్మనాశంబును గణింపక వైశ్యక
న్యను, ఏదోషము నెఱుగను, నను కాంక్షించుచున్నాడు."

ప్రబోధ.

ఇట్లు పలికి నటు పైఁ గృతాంజలిబద్ధులై యగ్నిమ్రోల నిలువంబ
డియున్న వైశ్యజనంబు నవలోకించి, సువ్యక్తమ్మృదుమధుర వచనంబుల
నిట్టు లనియె. "అయ్యలారా! కిడు సన్నమయ్యెనే నేడు మీమనంబు
లు అగ్నిప్రవేశంబునకు సంసిద్ధమగుటకు వెఱతురేమొ. వలదు, వలదు.
తనువు హేయంబు. జీవుండు సనాతనుండు. పాపభూయిష్ఠంబును పాప
హేతువును నయిన యీతనువు నగ్నిదగ్ధంబగుట అంతరాత్మ తన యిష్ట
గోష్ఠియగు పరమాత్మను గనుటకు సాధకంబు. బాహ్యం బగు నీతనువు
నందు దురాశ యిడితిమేని ఆత్మవినాశనంబు వాటిల్లు. ఆత్మవినాశంబుఁ
జేసికొని భువి మనుట కెట్లు వలంతుల మగుదుము?

హితవు.

వైశ్యకులంబున జన్మించి నేడు నా జీవితంబు సార్థకంబయినదిగాఁ
జాటించెద. ఒక కన్యను స్వధర్మవృత్తిని రక్షింపఁబూని, తండ్రి

యుఁగాదు, తల్లియుఁగాక, సర్వవైశ్యజనంబెల్ల సజ్జనావళియై తనరి విముక్తజీవులై చెలఁగ నుద్యుక్తుల రైన మీధర్మదక్షతకు భగవంతుం డెట్టుల మిమ్ముల ననుగ్రహింపవలయు. పాపియై కామాస్త్ర హతస్వాంతుఁడై విష్ణువర్ధనుండు నిష్కామయగు నన్ను,కులధర్మరీతివిడనాడి వశపఱచుకొన యత్నించినాఁడు. కామాధారంబును, అధర్మ మూలంబును, వినాశబీజంబును, నరకకుండంబు నయినస్త్రీ యవయవాంగసౌఖ్యముల విలోలతఁ గాంక్షించి సపత్నుల జయింప యత్నింపువాఁడు, పదంపడి మాతృగామిదోషమున నశించును. క్షణకాలసుఖంబు చిరకాలదుఃఖకారణంబునగు. ధర్మిష్ఠుఁ డగునరుం డగమ్యాగమనంబు వాంఛింపఁడు. అధర్మంబున నిధనంబు గలుగుంగాని శుభంబుగలుగదు. అధర్మిష్ఠులకుఁ బరస్త్రీసంగమవాంఛ స్వాభావికంబు. పతివ్రతాముఖావలోకనంబుఁ జేసి మోహంబున వంచింప వాంఛింపునట్టివాఁడు దీపశిఖమీఁద బడినకీటంబుభంగి నశించును.

వైశ్యజనంబులెడ నామోదము.

అయ్యలారా! శ్రేయోధనులారా! నేనేమని విన్నవింతు ,దలంతునా సౌభాగ్యగరిమ. యువతులు పరాధీనలు కన్యను. నేను బాలను.అబలను. భగినీభాగ్య దౌర్భాగ్యమున సుప్తిఁబొందగనెంచి, కన్యాశుల్కంబు నాకంజేసి,పద్మశైలకిరాటకీచకునికి నన్ను కన్నెఱికంబునఁ గట్టడిజేసి, అంతఃపురమున నాపాపముఖుని అంగవిలోలత్వమునకు నన్నుగ్రమ్మఁజేసిన, నే జీవించియుండ నెట్లోర్తుని మిమ్ముల నేమనగనేర్తు. దోషరహితకన్యకనైన నాయెడ దుర్మతిఁదలచి రిత్తదూషించిన 612 గోత్రంబుల వైశ్యులసూక్తులఁ బాటింపక, నాతండ్రి కులధర్మసంస్థాపనాధీశుఁడై వెలయ, నే ధీరత్వంబున నగ్నిసంస్కారంబుచే పంచత్వమొందు భాగ్యంబు నేడునేకూరెఁగాని యపభ్రంశుండయి నన్ను దుర్గతిద్రోయనెంచిన నాకు వేఱొండు తెరువు నెట్లు గలిగియుండు. మనలఁబాసిపోయి దేశము

నఁగ్రుమ్మఱు వైశ్యులు భూరికీర్తిని దక్కుదురటయ్యా! పాపంపుభీతిఁ బాటింపని క్షత్రియాధముండు నిష్కారణంబున మనల నగ్నిద్రోసి మనునటయ్యా.

విధికూర్మి.

అయ్యా కుసుంభార్య, నేనెంతటిభాగ్యంబుఁజేసి భవద్గర్భావతంసనైతినో. నిరుపమగుణశాలి విరూపాక్షునకు ననుజనైతినో. కులమే ధర్మముగా, సత్యమే ప్రాణంబుగా పాటించిన నీ 102-గోత్రముల వైశ్యబృందములో నామోదంబున నేజెలగు భాగ్యమెట్లుసమకూరెనో. అయ్యా కుసుంభార్య, నను నన్నులమిన్నగఁదలఁచిన యయ్యా. ధర్మనిరత ప్రాయులగు వైశ్యజనంబులందు నే జనింప వైశ్యజనాళికెల్ల నీ ముప్పువాటిల్లెగా. జనించితిపో. నీదౌర్భాగ్య సాంకర్యంబు విధియేల నాయెడఁగూర్పవలయు ! కూర్చెఁబో క్షత్రియునిఁ జూడ నేనేల గవాక్షంబున నిలువవలయు! నిలువ నతండు చూచెంబో మనశ్చాంచల్య మేల కలుగవలయు?

నాతండ్రి కుసుంభుండు నన్ను బాలికలఁ జూచునట్టుఁగాక, వేదవేదాంగాద్యయనంబున కృతార్థురాలిఁ జేసినాఁడు. నేను తనకు సుఖదాయకముగ నుండుదునని యెంతయొదలచెను. తుదకు నతని కేమి ధర్మచింతనులైన వైశ్యజనంబులకెల్ల ముప్పునకుఁగారణమయితి నేమి యీవిధకృతము !

విజయవర్ధనునెడ తాపము.

సూర్యచంద్రతారకలార! దివ్యగణంబులారా! బ్రహ్మరుద్రవిష్ణుత్రిమూర్తులారా! నేను పూజోత్సవనిరతనేని, నిత్యయోగసమాధివ్రతనేని, ధర్మదానశౌచశీలనేని, పూజల గౌరీపదాంభోజహృదయనేని, కన్యాత్వంబున దృఢచిత్తనేని, నేనగ్నిదగ్ధనయిన వాక్యంబుకర్ణములసోకగనే రాజైన గీజైననేమి, భూపతితుడై మృతిబొందవలయునని తీవ్రకోపానలంబున వలికె.”

విరూపాక్షు సంబోధన.

కొంతదడవు మూరకయుండ, విరూపాక్షుండైన వాసవియనుంజుండు నిట్లనియె.

"సహోదరీ వాసవీ! అనుంగుచెల్లల వగునిన్ను విడనాడవలసి వచ్చె. వైశ్యులు, తల్లిదండ్రులు నేడు అగ్నిసంస్కారంబుఁ జేయవలసి వచ్చె. అయిన ధర్మసంస్థాపనకై నిటులఁ జేయుచుండ మనోవ్యాకులంబునకుఁ గారణము లేదు. మే మెల్లరము నగ్నిప్రవేశమునకు సంసిద్ధులమై యున్నాము. అయన మమ్ముల వారించుచున్నారలు. సుశీలవై, సధర్మచారిణివై, ఆగర్భయోగినివై వెలసి, తోడి వైశ్యకుమారులకైన ధీరత్వంబున అధ్యాత్మిక ధర్మ నిధియవై, సుశ్లోకవై అధ్యాత్మికయోగినివై అగ్నిదగ్ధదీక్షవెలయు నీయట్టి అనుంగుసోదరికి భ్రాత నై భువి జనించుట యెట్టివిశేషమని తలంతు. ఆత్మగౌరవసంరక్షణోన్ముఖదక్షత నీ యందింత వెలయ నయ్యెఁగద!"

ఉపసంహార పదములు.

అనవుఁడు కన్యకాకుమారి వైశ్యయువకులఁ గలయంగాంచి, "కులగోత్రంబుల వేదబ్రాహ్మణ దైవంబులం దతిభక్తిఁ జెలఁగుడయ్యా. వ్యాపారవాణిజ్య గోరక్షణంబులు స్వధర్మ పరిపాలనంబులుఁ గాగ మేటులై చరియింపుఁడయ్యా వాటి యందు. కలియుగ కుచ్ఛితంబులకు లోనై కులాచారధర్మంబుల విడనాడకుండయ్యా. అసత్యంబుల దుష్కృత్యముల కూటసాక్ష్యముల విడనాడి మనుడయ్యా. వైశ్యుండు ధర్మఘాతి యగుడు సజ్జనసంఘంబుం బ్రాణఘాతుకుఁడగు రాక్షసుడనినమ్ముఁడయ్యా. కులదూషకులుఁగాక స్వకుల ధర్మోద్ధారకులై అగ్ని ప్రవేశ సంసిద్ధులై నవైశ్య జనంబు లెల్ల కాలంబు, వంశాభివృద్ధిఁ జెలగుదురని నమ్ముఁడయ్యా. ధర్మవిరోధియగువాఁడు జాతి ధర్మభ్రష్టత్వంబునఁ బొరలి. అష్టదరిద్రుండై మాంసభక్షకుండు నై నరకంబునఁ గుందునటంచు నమ్ముఁడయ్యా.

అంజలిబద్ధనై విన్నవించు కొనుచున్నదాన. స్వకులధర్మముల నెఱింగి, జనార్దనపదస్మృతి కాలక్షేపంబొనర్చి, నగరేశ్వరుసద్భక్తిఁ గొలువుఁడయ్యా. గౌరి పూజల, బంధుస్నేహ మర్యాదల, గోత్ర పూజల నేమి, శుభవ్రతములనేమి నెంతయు నే మఱకుఁడయ్యా. వేదశ్రవణ యజ్ఞోపవీతధారణల కర్మిష్ఠులై చెలఁగుడయ్యా. సంధ్యావందన క్రమంబుల, వైవాహిక ఆమంత్రికముల, ఉపనయన పంచ స్తంభ ప్రతిష్ఠల నే మఱకుఁడయ్యా. పాషండపతిత క్షుద్రమానసులెడ, మద్యపానియగు చండాలునియెడ, ధర్మ ప్రశంసలగు వైశ్యచరిత్రాంశంబులఁ బలుకకుఁడయ్యా. అనుదిన ధర్మదాన పరోపకారవృత్తి జీవితంబులఁ గడుపుఁడయ్యా భక్తిముక్తిప్రదంబగు నీ ద్విజత్వంబు విడనాడి కులదోషకులఁ జేరకుఁడయ్యా. ఉత్కృష్ట వ్రతదాన తపస్యాదులకైన నేమి యుత్తమంబై సదాచారాధ్యయన సమృద్ధియగు బ్రహ్మవర్చస ప్రతిష్ఠ విడనాడకుఁడయ్యా. శైశవంబున వేదవిద్యాభ్యాసపారంగతులై, యౌవనంబున నిజదారసుత సుఖంబుల ననుభవింపఁ దలంపుడయ్యా; వార్ధకంబున మునిబృందంబుసేరి వానప్రస్థాశ్రమంబుల భిక్షుకవృత్తి జపతపోయోగసాధనంబులఁ బరమాత్మసందర్శనకుతూహలంబుఁ బాటింపుఁడయ్యా.

పరాశక్తిధ్యానము.

బాహువుల నొండొంటి వరాభయ ముద్రకరయై, పద్మశుకహస్తావలంబయై, చారుకుండల కర్ణకాంతోజ్జ్వలా ధరోష్ఠమున సుస్మితచారు వదనాబ్జయై, కిరీటహార కేయూర కటకాంగుళి భూషితయై, సర్వాభరణ భూషితవిమానాసీనయై వెలయు సాక్షాజ్జగన్మాత, దేవదేవి నిశ్చలధర్మభక్తి వృత్తినే చెలంగుట తథ్యమేని, మదీయాశయంబులకు దక్షయై, మిమ్ము రక్షింపవలయుఁ గాదె. సకలసుగుణసంపన్నులై సర్వవస్తుపరిజ్ఞానయుక్తులై, ఉత్కృష్ట బ్రహ్మవిద్యల విడనాడక కీర్తిప్రదంబుగఁ జీవితంబుల గడవుఁ డయ ."

అనివార్యుచ్చి అగ్నిం జేరె.

వైశ్యజన యగ్నిప్రవేశము.

అంతవరకు వీరకంకణధారులైన వైశ్యులందఱు నాచమనీయ సంధ్యావందనాదిక్రియల నిర్వర్తించి, యగ్నికుండంబులమ్రోలఁ బరమాత్మధ్యానపరత పద్మాసనాసీనులై కొంతదడవుండి, తదనంతరమున హోమాగ్నికిఁ బ్రణమిల్లి, అనుసంధానంబొనర్చిరి. జ్వలంజ్వాలితశబ్దానురవంబులఁబోలి మ్రోగుచు, ప్రళయకాలజ్వాలల భంగిఁ దేజరిల్లెడు అగ్నికుండములఁ బ్రవేశించిరి.

వాసవికుమారి వైభవము.

కన్యకాకుమారియును శోణజలవసంతంబుల సిక్తంబై, యరుణకాంతి విలసిల్లు చేలంబు ధరియించినదియై తేజరిల్లె. మేని కుసుమపుష్పహారంబులు తటిన్నిభగాత్రోజ్జ్వలత దీప్తిమెఱయ నయ్యెఁడు. వీరకంకణంబు వనితబాహువుల కోమలంబు వెల్లిగొల్పెఁడు. మోమున నలందిన కస్తూరీ తిలకంబు అగ్నిసమాధి దక్షతఁజేసి నొసల నుద్భటించు యంతరాత్మ విలోలత్వభృకుటి వీక్షణ లక్ష్యంబుగాగ, నుద్యోతితంబై పరగుచుండె.

అగ్ని తేజము: —

వాసవికుమారి యగ్నివేదికల కభిముఖయై, బాహ్యవిషయదృష్టి నిరోధమున తన్మయత చెంది పంచాగ్ని మధ్యమున నిలిచె. ఆయమానుషనుత మానససంధానయై, యోగాగ్రదృష్టి పరత్వంబుపూని నిట్టువొడుపున యుండ, ఈశ్వరధ్యాన వ్యామోహాత ప్రచ్ఛన్నప్రభ ప్రకటిత యంభోరుహయై, బిందు సరోవరసీమ వెలయు కన్యకాకుమారియే యిచ్చట ప్రత్యక్షమయ్యె నేమోయని తోచనయ్యెడిని. భక్తియుత శుశ్రూష క్రియాపాటవముల చెన్నారుభంగి, అని లోద్భుత తరంగ కల్లోలముల నానందోదధులై, వీచివీచి కాబిందుశీకర పరంపరల

విజృంభవర్షమున నాకుమారి పాదాబ్జముల నాశ్వాసింప యత్నించు యనుంగుజలధు లనుజు లిరువురయొక్కయు, మహోదధియొక్కయు సంభ్రమమును మించనయ్యెడు నోయన, నగ్నిజ్వాలికా జాలంబు తేజమున మిన్నయై, మిణుగురుల మిఱుమిట్లుగొల్పుచు వైచిత్రవైఖరితనరె.

అగ్నిమున వెలయుటా.—

సులలిత మధురస్వరూప, కన్యకామండలికి మేటికాంత! వసంతపుష్పంబున నొప్పు నాకన్యకాకుమారి శుచీంద్రోద్యోగ నిర్వర్తనుఁడై తత్క్షణంబె లగ్నంబునకు మరలెదనన్న యీశు యాగమనానురాగ సంక్షోభమున వేఱొండు విషయము గమనింపదయ్యె. సాగరసంగమముబహుతరంబై, వైచిత్రపరస్పరానురాగ వేషభాషాక్రియలనొప్పి మైత్రిఁబూరలెఁగాక, వివాహసన్నాహయై వెలయు కన్యకాకుమారి ముఖాబ్జమునఁ బొలుచు స్వేదజలకణములు మందమారుతంబుచేనైన వీచివీచికాజాలంబుచేనైన, బిందుజలశీకర పరంపరలచేనైన నపహరింపఁబడ వయ్యె. ఈశ్వరునెపుడుదర్శింపనగునో, ఈశుకటాక్షంబు నెపుడుఁ బడయనగునో, యనుచింతయె కాక వేఱొండు తోపదయ్యె. మానసధ్యానమున నిశ్చేష్టయైతనర నిట్టి దివ్యతేజంబు స్వీకరించు రెఱుంగు నగ్నిజ్వాలంబు మఱియుమఱియు నుద్రేకింపనయ్యెడిని. మానసధురీణత యాననంబు స్ఫురితవికాసవైభవమున సొంపుందనరె. ఈశ్వరధ్యానపరీతమనంబు లయంబుకాఁగ బాహ్యవస్తుతతి తెప్పపాటునైన గమనింపదు. అగ్నిదగ్ధత విగతప్రాణ కానున్నదను వగసుంతయైన లేదు. పరివేష్టించియుండు బంధుజనావళి కనువిచ్చి నవలోకింపు నాయను యాశ వృథయయ్యె. తలిదండ్రుల నంతకు మున్నె జేరదు. అనుంగు సహోదరుండగు విరూపాక్షుని ప్రియమున నొకక్షణమైన నాలింగన మొనరింపరాదో. ఇట్టి ధీరత్వంబు లెట్టు నబ్బె నిక్కన్యయెడ! నేమిఁయొ ఈశ్వరధ్యానకలిమి ఈశ్వరుండిఁక సాక్షాత్కరించుట

యున్ననబ్బురమె. ఇటుల పరమాత్మధ్యాననిశ్చేష్టితంబున నిలుచుండు నీకన్య కొంత తడవునకు నాయెడనె యాసీనయయ్యె. ఏలయాసీనయయ్యెనన్న, బడలికఁ దీర్చుకొను నిమిత్తంబుకాదు. వీరాసనంబు బూనె. ప్రాణాయామంబున వాయువుల పూరక రేచకవృత్తి ఇడా పింగళసుషుమ్నవ్యవస్థల కుండలినిఁ జేర్చె. భ్రూమధ్యంబున యామంబు లంఘించి, ఈశ్వరధ్యాన సమాధిని వెలసె.

"ఆసనం ప్రాణసంరోధః, ప్రత్యాహారశ్చ ధారణా।
ధ్యానం సమాధిరేతాని, యోగాంగాని భవన్తి షట్"॥

"వరుస బ్రాణాపానవాయునిరోధంబుఁ గావించి నేకముగ నాభితలమునఁ గూర్చి యంతట నుదానముదాఁక నెగయించి బుద్ధిలో హృదయపద్మమున నిల్పి వాని మెల్లన కంఠమార్గమునను మరి భ్రూమధ్యమున వసింపఁజేసి శివాంఘ్రి రాజీవచింతనంబున, నీశ్వరు దక్క నన్యంబు జూడకయుండి"——

అగ్నికుండమధ్యంబుఁ జేరి జ్వాలజాలాక్రాంతయై నిలిచి పరమాత్మస్వరూపంబు నిట్టుల చింతనజేసె

"సుమహితనిశిత త్రిశూలాగ్రసంప్రోత
నిఖిలదిక్కరిరాజనికరవహుండగుచు
జటులోగ్రనిష్ఠుర స్తనితగంభీరాట్ట
హాసనిర్భిన్నాఖిలాశుఁడగుచు
భూరికరాళవిస్ఫారదంష్ట్రాహతి
పతితతారాగణప్రచయుఁ డగుచు
వివిధహేతివ్రాత విపులప్రభాపుంజ
మండితచండదోర్దండుఁ డగుచు
వికటరోషభయంకరభ్రుకుటిదుర్ని
రీక్షదుస్సహతేజో మహిమ దనర్చి

ఘనవికీర్ణజటాబంధకలితుఁ డగుచు
నఖిలసంహారకారణుఁ డయి నటించు
అట్టిదేవత్రిపురసంహారకర్త
చంద్రశేఖర సద్గుణసాంద్ర యభవ"

యనుచు స్తోత్రంబుఁ జేయుచుండ అగ్నిజ్వాలలు మిన్నుముట్టుచు తేజరిల్లుచుండ వైశ్యులందఱును కన్యయు దగ్ధులైరి.

క్షత్రియుని మూర్ఖత నింతటికిఁ గారణంబయ్యె. అతండు ధర్మరీతి నెఱుఁగఁడయ్యె. దైవంబ యెఱుగు విధిలక్షణంబు. కామోపభోగియై నాస్తికుండయ్యె రాజు. చెట్టబుద్ధులు మానవులెడ తమవినాశంబునకు కాక వేఱుకారణంబునకుఁ బుట్టునే! ఇంకను కన్యను వివాహమాడవలయు, పుడమి సుఖంబు లనుభవింపవలయునను తలంపులు రాజుమనంబునఁ గ్రమ్ముచుండె. ముహూర్త దివసంబెపుడు రానున్నదోయను త్వరితంబున మత్తుఁడై రాజు పొరలుచుండె. రేపు మఱునాడు లగ్నంబు రానున్నదని, యుత్సాహపడుచుండె. శుద్ధతృతీయనాడె తనకుమారు రాజరాజనరేంద్రు బహుజన పరివారసహితంబుగ జ్యేష్ఠశైలంబునకు సంభ్రమమునఁ బోనియమించె. రథముల నశ్వముల గజముల పదాతుల రాజకుమారువెంబడిని నాయత్తమయ్యె. రాజకుమారుండు పద్మశైలము విడిచి చనియె.

అటుఁ దనజనంబును జ్యేష్ఠశైలమున కనిచి, యతండు చతుర్థీబుధవారదివసంబున శుభరీతి యభ్యంజనస్నానంబొనర్చి, సుభూషణోదంచితగాత్రుఁడై పేరోలగంబున నుండె. మఱునాఁడు వేకువ తనప్రయాణంబునకు దగుప్రయత్నంబులు కావింప,పరివారంబులకు నియమించె. ఉల్లాసమానసంబునఁ జెలగుచు అంతిపురిసొచ్చె. మందహాస విలసితుఁ

డై యంతఃపుర కాంతలెడ వినోదసల్లాపంబులం జెలఁగె. భోజనంబునకు పవిష్టుడయ్యె. రసాన్నపానాదుల నంతిపురమునఁ గాంత లమర్చిరి. రాజును ఆహారంబు చేకొన నాసీనుఁడయ్యె.

విజయ వర్ధను నంత్యకాలము.

ఇంత రాజుమనంబు కారణంబు తెలియక కలత చెందె. రసాన్నపానాదులు వైత్యదోషంబు సోకినట్టు నహితమయ్యె. మనంబు కలంగ నేమియుఁ తోఁపనివాడయ్యె. దేహంబు గగ్గురుపాటు సెందె. దాహం బధికమయ్యె. జ్వరపీడితుఁడయ్యె. శిరోతాపంబు పుట్టె. ఏమియుఁ తోఁచక కొంతవిశ్రాంతిం జెందఁదలచె. పాన్పున పఱుండె కాని యారాటము చెందె. అంతిపుర జనము విశేషముగ పరామరిక లొనర్ప, నిద్రించె. కొంతతడవునకు నిద్రకలంగి, దుస్వప్నంబొకటి కాంచె. కలువరించె.

స్వప్నము.

పరాశక్తి మహాభూతకీరూపంబునం గన్పట్టె.

శ్లో. కాళీం కరాళవదనాం శూలహస్తాం చతుర్భుజాం॥
శ్లో. భిన్నాంజనాద్రి కూటాభాం భర్త్సయన్తీంముహుర్ముహుః
శూలేన నిశితాగ్రేణ ఫాలయన్తీం స్వకం శిరః॥
పాదేన వక్షః ఆక్రమ్య కంఠంచాపి ముహుర్ముహుః।
భీషయన్తీం మహాదంష్ట్రాం వికటా మూర్ధ్వకేశికాం॥

ఇవ్విధమున భయంకరరూపమున గోచరమయి బాధించునట్టి పరాశక్తిని స్వప్నమునఁగని, కలతఁజెంది, వణకుచు నిద్రలేచెను.

ఈ దుస్వప్న కలవరంబుపశమించి, సేద దీర్చికొన యత్నింపుచుండె. ఇంతలోన జ్యేష్ఠశైలమునకేతెంచిన పరిచారకులు క్రమ్మరిలి రాజసదనమునకే తెంచిరి. జ్యేష్ఠశైలమున కాంచిన భీభత్సమున భ్రాంతులై యుండినవారు విజయవర్ధనుని కాంచినంతనే మఱియు నేమియుఁదోఁపక నోటతడిలేనివా రయిరి. రాజు వారలవిధంబుఁగని విశేషింఁగ తారుమారుపడెను. పరిచారకులు నేమియుఁ దోఁపనివారయిరి.

విజయవర్ధనుని మరణము.

కొంతతడవునకు తెలివిదెచ్చికొనినవారలై, రాజు పలుమాఱు ప్రశ్నింప, జ్యేష్ఠశైలమునందలి వృత్తాంతమంతయుఁ దెలిపిరి. చారులా వృత్తాంతమంతయు నివేదింపుచుండ, రాజునకు మఱల మానసంబు వికలతం జెందనయ్యె. దేహంబు స్వాధీనంబు దప్పె. వాసవికుమారి యగ్నిప్రవేశంబున దగ్ధంబయ్యె నన్నవార్త చెవిసోకగనె మృత్యువాకిటం గాగిలిబాం దినవానిం బోలి స్పృహతప్పె. అచ్చటి జనంబులెన్ని సపర్యలు సేసినను వృథయయ్యె. విజయవర్ధనుండు మృతిసెందె.

రాజమంత్రులు రాజకుమారుపోయినత్రోవం బట్టి జ్యేష్ఠశైలము సేరిరి. రాజకుమారునకీవృత్తాంతమంతయుఁ దెలిపిరి. అతఁడు తండ్రి మూర్ఖతను మృత్యువును దలచితలచి వగఁగూరియుండెను. సచివులును వైశ్యులును పరామరిక లొనర్ప కొంతతడవునకు నెమ్మదిపడెను. వైశ్యకుమారులకు తనతండ్రివలన సంభవించిన విపత్తునకు వారలనోదార్చి యుత్తరక్రియలకు దానుకడంగి వారలనట్టి కార్యములకు నుద్యమింపఁజేసెను. రాజకుమారుఁడచ్చటనే యుండె. వైశ్యులు దివ్యదేశయాత్రలసల్పి గయా ప్రయాగ బ్రహ్మకపాలక్షేత్రముల నుత్తరక్రియల నొనర్చి జ్యేష్ఠశైలము సేరిరి.

వాసవీకుమారి చరిత్రాధిక్యము.

ఈ కాలం బంతయు శ్రీకన్యకాకుమారి స్వధర్మదీక్షయు, స్థైర్యమును పలువిధములఁదలపోయుచుండిరి. కుమారి వైశ్యకన్యయై జనించిన విశేషమును ఆమె మహిమాతిశయములను చెప్పికొనుచు ప్రొద్దులుగడుపుచుండిరి. ఇట్టి సుశీలచరిత్ర యుద్భవించుట యవతారాంశమే యనియు వైశ్యధర్మలక్షణములకు సానుభూతిఁజెంది యవతరించిన పార్వతియే యనియుఁ బలుకుకొనుచుండిరి.

“పరిత్రాణాయ సాధూనాం వినాశాయచదుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి “యుగేయుగే” యనుశ్రుత్యానుసారణి

నవతరించిన పార్వతి తక్క వేఱొండు కాదనియును, నందులంజేసి వాసవీ కుమారిని యర్చావతారముగఁ బూజావిధుల సేవింపవలయు ననియు, కుమారి బోధించిన ధర్మముల నేమఱక దివ్యకీర్తనల ననుసంధింప వలయు ననియును తీర్మానించుకొనిరి.

శ్లో॥ "నవనవ సారై ర్నాట్యసంగీత తాళై
రభినయ కుశలా, సాచ్చ్యా (ద్రూభుతోల్లసాభావా।
దినకరరుచిభాసా, శోభితాష్టా దశాంగైః
కరణగతివి దగ్ధైః ర్నర్తి తే శప్రియావ్యాత్ ॥"


మ. "భారతవర్ష వైశ్యజన కీ భాగ్యము లేమియొ కాక వాసవీ
భారతవర్ష గోమతులఁ కీ బావ్రతి యై భువి వైశ్యకోటికిన్
ధీరతతోడఁ దత్వ ముప కీ దేశము సేయుచుఁ జెల్మి సేయుచు
న్నారయ బాంధవాకృతిఁ గృతార్థులఁ జేయగనుండె నెంతయున్"॥

క. "వినుత విద్యాతపోవి త్తవయోరూప
కులములు సుజనుల
కనుగుణంబు లివియకుజనులయెడ
దోషహేతుకంబులై వివేకంబు సెఱచు"

శ్లో. "మాతర్మే మధుకైటభఘ్ని మహిష (ప్రాణాపహారోద్యమే।
హేలానిర్మిత ధూమ్రలోచనవధే హే చండముండార్దిని।
నిశ్శేషీకృతరక్తబీజదనుజే నిత్యేని శుంభాపహే।
శుంభధ్వంసిని సంహరాశు దురితం దుర్గే నమ స్తేఽంబికే"॥

శ్లో. "యః శృణోతి చరితం మహానఘం.
యః కరోతి గురువర్య పూజనం।
తస్యనూన మహా మేత్యమందిరం
సోదరీన పరిపాలయా మ్యహం"॥

శుభమస్తు



౭. శ్రీ [illegible] గృహము.

శ్రీవాసవాంబాసహాయమ్.

ఆంధ్ర తాత్పర్య చిత్రపట సహిత
శ్రీమత్కన్యకాపురాణము

ఆస్తిక మతావలంబులగు ఆర్యవైశ్య మహాజనంబునకు విన్నపము.

శ్రీకైలాసవాసులైయుండి యింద్రాదిదేవతల ప్రోత్సాహంబున నీయార్యవక్త్రంబునం దుద్భవించియే, విరూపాక్షసోదరిచే మన యార్యవైశ్యులభివృద్ధినొందిరో యట్టి వంశపావని సచ్చరిత్రమగు శ్రీమత్కన్యకాపురాణమును మహామహులగు సంస్కృతాంధ్ర పండితులచే ననేక ప్రాచీన తాళపత్ర గ్రంథ గ్రథితంబుగఁ బరిష్కరింపించి "శతకోటిదరిద్రములకనంతకోటి యుపాయము" లన్నట్లు కేవలము ద్రవ్యాపేక్ష ప్రాయంబనుసరింపక నాబాలగోపాలము సంస్కృతశ్లోకములచేనైనను శ్లోకమును విడిచి యాంధ్రతాత్పర్యమును చదువుటచేనైనను సౌలభ్యంబుగ నెవరెవరి శాపములచే నెవరి ప్రేరణచే నెవరికరపీడనమున కుపాయములఁగాని పోలేదను నాగ్రహముచేత వైశ్యులు భూమియందవతరించిరో, ఏయేలిక మారమార్గణపీడితుఁడై పూతచరితయగు వాసవీకన్యకను గోరినందువలన శాపబాణముయొక్క తాకుడుచే శీర్షంబు ప్రయ్యలై మరణించెనో యేభగవతి వీతిహోత్రునిం బ్రవేశించి భయంకరకృత్యముల కోర్వక పలాయనమైనవారుపోను నూటరెండు గోత్రములవారి కెయ్యేవిషయముల బోధించెనో? ఇత్యాద్యనేక వంశీయ చరిత్రంబును పఠించుట కనుకూలమగను సామాన్యజనానుకూలముగను వ్యయప్రయాసలకోర్చి డబుల్ రాయల్ 40 పౌన్ల గ్లేజు కాగితములందు చక్కని యక్షరములతో ముద్రింపించి సందర్భానుసారముగా హాఫ్టోన్ చిత్రపటములను పొందుపరచి 342 పుటల గ్రంథముగాఁ బ్రకటింపఁబడిన యేతత్పురాణమును పఠించి గోత్రాద్యనేక విషయంబులందు తెలిసికొనుటేగాక సకులము సర్పయుద్ధంబున విషమును పోగొట్టుకొనుటకు నకులలత నాశ్రయించినచందంబున విషసదృశ ప్రపంచవిషయములను యీసద్గ్రంథపఠనామృతపానముచే పోగొట్టుకొని శ్రీకుసుంభతనయా ప్రసాదము నొందుదురని సకలాస్తిక ప్రవరులను ప్రార్థితులు.

సాదా బైండు 3-8-0. క్యాలికో బైండు 4-0-0. పోష్టుఖర్చులు ప్రత్యేకము.

వలయువా రీక్రింది విలాసమునకు వ్రాయుడు:—

వాటంబాటి వెంకటనరసింహులు శెట్టి & సన్స్,
బజారువీధి, చిత్తూరు.

వైశ్యవంశా సువర్ణన గోత్రలక్షణ కథనము.

సంఖ్య	గోత్రములు.	ఋషి.	దానము.	క్షేత్ర సంఖ్య.	దీప సంఖ్య.
1	రవిశెవ, ఉద్వాహకుల. (పెండ్లికుల)	ప్రభాతుడు.	ముత్యములు.	౮౦	౬౦
2	మన్యుకుల, మానాధికుల	మాండవ్యముని.	పదునాఱు మహా దానములు	౨౧	౫౫
3	అనుపాల, అనుపకుల.	అగస్త్యుడు.	ఎనుము,	౧౭	౫౧
4	ఇంచుకకుల, ఘంటకుల.	గోపకుడు.	గోదానము.	౨౬	౩౦
5	తుర్యాటకుల (తోటకుల) తులశిష్ట	పూతిమాషముని.	ఏనుగు.	౫౭	౪౯
6	శ్రీలకుల, శ్రీరంగకుల (చింకకుల)	శ్రీవత్సముని.	గుఱ్ఱము.	౪౦	౩౦
7	ఘంటాస్థూల (ఘంటసాల) గణపకుల.	పల్లవముని.	బంగారు.	౪౦	౨౦
8	చేగోళ్ల (శ్వేతకుండలకుల) చరకుల	కందర్పముని.	దాసీదానము.	౫౦	౫౦
9	ఫలకకుల, పటనకుల.	దాల్భ్యుడు.	ఫలదానము.	౫౫	౪౦
10	దేశిష్ట (దేశెట్ల) దయాశిష్ట	కేవలుడు.	గోవు.	౨౦	౪౦
11	మిథునకుల, మద్దికుల (మైత్రికుల)	మైత్రేయుడు.	ఏనుగుగుంపు	౭౬	౩౦

* ఈ గుర్తుగల గోత్రమువారును ఆ ప్రవర గోత్రములవారును గోత్రముల

పట్టికలు మ-రా-రా-శ్రీ వాటంబాటి, వేంకట నరసింహ్మలు శ్రేష్ఠిగారి

ద్వ్యాశ్లేయ గోత్రములు ౧౭

జప సంఖ్య.	తపస్స్థానము.	తటాకము.	ఇష్టదేవత.	వర్జనీయములు
పది కోట్లు.	పినాకినీతీరము.	పుష్పసముద్రము.	కుసుమేశుడు.	పెండ్లిబొద్దికూర (కుసుమధాన్యము)
న్యర్బుదము.	శ్రీశైలము.	దక్షసరస్సు.	దక్షేశుడు.	ఎఱ్ఱవస్త్రము (మాగిపసుపు)
లక్ష.	కనకాద్రి.	సర్వతీర్థము.	సకలేశుడు.	అనుములు.
కోటి.	ఇంద్రకీలపర్వతము	చంద్రసరస్సు.	కీర్తీశ్వరుడు.	తెల్లగలువ పువ్వు (పచ్చిపోకలు)
కోటి.	సహ్యాచలము.	బర్బరసరస్సు.	విజయేశుడు.	ఎఱ్ఱతోటకూర
లక్ష.	సింధుదేశము.	అర్జునసరస్సు	శివదేవుడు.	చిఱ్ఱికూర, చిట్టాముదాలు
కోటి.	కృష్ణవేణి.	పుష్టిసరస్సు.	గణేశుడు.	రస్తాళీఅరటిపండు.
అర్బుదము.	కావేరీతీరము.	కామనసరస్సు.	కామేశ్వరుడు.	మంచిగంధము (మాదీఫలము)
కోటి.	హేమాచలము.	గంధసారసరస్సు.	వ్యాసేశుడు.	పాలపండ్లు.
లక్ష.	గంగాతీరము.	ధర్మసరస్సు.	ధనదేశుడు.	దేవదారు, దానిమ్మ.
పదిలక్షలు.	కైలాసము.	నాగాంబుధి.	నాగేశుడు.	తుంగ, జిల్లేడు, చిత్రము, మొగలి నాగులచవితి నాడు నూవుల యుండ్రాళ్లు)

బరస్పరము వివాహము చేయరాదు. సశేషము.

దయాపూర్వకమైన అనుజ్ఞతో యిందున జేర్చబడినవి.

సంఖ్య	గోత్రములు	ఋషి	దానము.	క్షేత్ర సంఖ్య.	దీప సంఖ్య	జప సంఖ్య.	తపస్థానము.	తటాకము	ఇష్టదేవత.	వర్జనీయములు.
12	సనక, సానకుల.	సనకముని.	భూమి.	౯౪	౯౪	లక్ష.	వింధ్యపర్వతము.	రత్నసరస్సు.	పర్ణేశుఁడు.	జాజికాయ.
13	ఉతశిష్ట, ఉతకుల.	నారదుడు.	జలదానము.	౬౯	౩౫	కోటి.	హేమాచలము.	ఉత్తరాబ్ధి.	ఉత్తరేశుఁడు.	ఉత్తరేణి.
14	ఉపన, ఉపలాబకుల, ఉపమన్యకుల.	వామదేవుడు	అన్నదానము.	౬౩	౬౩	లక్ష.	మలయాద్రి	కోనసరస్సు	కుంభేశుఁడు.	పిప్పళ్లు.
15	కొట (కోటకుల) కర్నాట (కర్ణకుల)	కాణ్వాయనుడు.	ఒంటె (దక్షిణతో)	౨౦	౨౦	పదిలక్షలు	గంగాసాగర సంగమతీరము.	రామాంబుధి.	ద్రాక్షేశుఁడు.	తెల్లకందులు.
16	చన్నకుల, జానుకుల.	జహ్నువు.	మదించిన యేనుగు.	౧౩	౧౩	కోటి.	నర్మదాతీరము	వనమాలసరస్సు	త్రిపురేశుఁడు.	జేమపండు.
17	దొంతకుల, దంతకుల (ద్వ్యంతకుల)	సుతీక్ష్ణుడు.	కన్య.	౧౦౨	౧౦౨	కోటి.	సరయూతీరము.	ధర్మసరస్సు.	ధర్మేశుఁడు.	దాసానిపువ్వు; అనుములు.

త్ర్యార్షేయ గోత్రములు ః

1	మునికుల, మూలకుల, నాభీల (నాభిళ్ల.)	మార్గల్యుఁడు.	మహిషము.	౨౬	౩౦	కోటి.	పటీరాచలము.	మలయాంభోధి;	మాధవుఁడు	మునగ, తెల్లవంకాయలు, కస్తూరి.
2	ఎలిశిష్ట, అరశిష్ట, (యరశిష్ట,) (పారశిష్ట,) అరస (యరస)	ఆత్రేయుడు.	బండ్లు.	౩౭	౪౦	లక్ష.	సరయూతీరము	నందసరస్సు.	వృషభేశుఁడు.	కానుగు, ఎఱ్ఱకాములు, దుంపబచ్చలి
3	చందకుల, (చంద్రకుల) చందమూల (చంద్రమూల) చంద్రశిష్ట.	చతుష్కర్ణుడు.	గుఱ్ఱము.	౪౬	౩౯	కోటి.	తోతాద్రిశిఖరము.	పున్నాగసరస్సు	శ్రీరేశుఁడు.	సంకుపూసలు, లత్తుక, చందనము, జీడి, కుంకుమపువ్వు
4	పోతిలి, పుండిమాసుల, పోతిలిశిష్ట	పౌండ్రకుఁడు.	పల్లకి.	౫౩	౪౦	కోటి.	మధ్యార్జునము.	భువనాబ్ధి.	ప్రాణేశుఁడు.	జవ్వాది.
5	చింత్యాశ, చింతాల, చింతమశిష్ట.	సత్యకుడు.	చిత్రవస్త్రము.	౨౯	౩౨	కోటి.	సింహాచలము.	చింతామణి.	ప్రణవేశుఁడు.	చింత, అల్లము, జీడి.
6	వ్రింగమ, వ్రికశిష్ట, వ్రకాకుల.	వాయువ్యుడు.	షోడశదానములు.	౫౫	౪౦	న్యర్బుదము	శ్రీశైలము.	రాజాంబుధి	రామేశుఁడు.	తెల్లఆవాలు, ఓమము.

* ఈ గుర్తుగల గోత్రమువారును, ఆ ప్రవర గోత్రములవారును బరస్పరము వివాహము చేయరాదు.

చతురార్షేయ గోత్రము ౧.

సంఖ్య.	గోత్రములు.	ఋషి.	దానము.	క్షేత్ర సంఖ్య	దీప సంఖ్య.	జప సంఖ్య.	తపస్థానము.	తటాకము.	ఇష్టదేవత.	వర్జనీయములు.
1	పౌత్రిఘశీల (పడగశీల,) ప్రాణశీల, (ప్రాణసుల). ప్రాగ్భాల, (పాంబాళ) కామధేను (కమఠకుల.)	పరాశరుఁడు.	ఫలములు.	౩౦	౨౦	లక్ష.	శ్రీశైలశిఖరము.	శ్రీరాద్రి.	శ్రీరేశ్వరుఁడు.	ఖర్జూరము, పొంగలి, కర్పూరము, గజనిమ్మపండు.

దశార్షేయ గోత్రము ౧.

సంఖ్య.	గోత్రములు.	ఋషి.	దానము.	క్షేత్ర సంఖ్య	దీప సంఖ్య.	జప సంఖ్య.	తపస్థానము.	తటాకము.	ఇష్టదేవత.	వర్జనీయములు.
1	గోశీల, ఉత్తమగోశీల, పల్లవగోశీల, పటుగోశీల, సత్యగోశీల, భీమగోశీల, శ్రీలగోశీల, (శ్రీగోశీల) నందిగోశీల, పునగశీల, (పునగోశీల)	పౌలస్త్యయుఁడు	స్వర్ణము.	౩౦	౪౦	లక్ష.	మంథానపర్వతము.	ధృవ్వసగస్సు.	పృధివీశానుఁడు	తెల్లపట్టు, వ్యాఘ్రనఖములను గంధద్రవ్యము, ఘనుగు, బంగారు.
	సూర్యకుల.	పౌలస్త్యుడు.	అపరంజి	౬౫	౩౬	పదిలోట్లు.	అంతర్వేదిస్థలము.	సువర్ణాంబునిధి.	సువర్ణేశుఁడు.	ఎఱ్ఱచెఱుకు.

* ఈ గుర్తుగల గోత్రమువారును, ఆప్రవర గోత్రములవారును పరస్పరము వివాహము చేయరాదు.

మద్దాళ రాజమన్నారు శ్రేష్ఠిగారు కంపెనీ గిడ్డంగివీధి
అనుమాల ఆర్. వెంకటసామి శ్రేష్ఠిగారు కంపెనీ ,,
తాతానాగయ్య శ్రేష్ఠిగారు కంపెనీ ,,
అనుమాల శ్రేష్ఠి ఆర్. వి. కన్నయ్య శెట్టి కంపెనీ ,,
చీదిరాల సుబ్రహ్మణ్య శ్రేష్ఠిగారు కంపెనీ ,,

సహాయులు లేఖకులు వగైరా.

అపరంజి శ్రేష్ఠిగారు	(కంకిపాటి)	2 ఆచారప్పన్ వీధి
అప్పయ్య శ్రేష్ఠిగారు	(కొత్తూరు)	హనుమంతరాయ వీధి
కన్యయ్య శ్రేష్ఠిగారు	(అద్దంకి)	చిన్నతంబివీధి
కన్నయ్య శ్రేష్ఠిగారు	(చిట్టా)	నారాయణ మొదలివీధి
కుప్పయ్య శ్రేష్ఠిగారు	(పల్లపట్టు)	ఆచారప్పనువీధి
కృష్ణయ్య శ్రేష్ఠిగారు	(సి. వి.)	ఆచారప్పనువీధి
గంగయ్య శ్రేష్ఠిగారు	(బుద్దా)	నారాయణ మొదలివీధి
నరసింహులు శ్రేష్ఠి గారు.	(నామా)	అచారప్పనువీధి
నరసింహులు శ్రేష్ఠిగారు	(పబ్బిశెట్టి)	,,
నరసింహులు శ్రేష్ఠిగారు	(గొంట్ల)	,,
నారాయణ శ్రేష్ఠిగారు.	(రాజా)	అనంతరాయనివీధి.
పార్థసారథి శ్రేష్ఠిగారు	(రవ్వా)	
పిచ్చయ్య శ్రేష్ఠిగారు.	(వూటుకూరి)	వరదాముత్తియప్పన్ వీధి
మణవాళ్ల శ్రేష్ఠిగారు.	(పసుమర్తి)	వరదాముత్తియప్పన్ ,,
రంగయ్య శ్రేష్ఠిగారు	(జలదంకి)	ఘోషాసాహేబువీధి
రంగమన్నారు శ్రేష్ఠిగారు.	(గొన్నూరు)	చిన్నతంబివీధి
రాఘవులు శ్రేష్ఠిగారు	(మద్దూరు)	22 హనుమంతరాయవీధి.
రమణయ్య శ్రేష్ఠిగారు	(అమృతలూరు)	ఆచారప్పనువీధి

రాఘవులు శ్రేష్ఠిగారు.	(బండారము)	నారాయణ మొదలివీధి
వరదరాజులు శ్రేష్ఠిగారు	(గాదము శెట్టి)	88 వరదాముత్తియప్పనువీధి.
వొక్రామయ్య శ్రేష్ఠిగారు	(మద్దె)	
శ్రీనివాసులు శ్రేష్ఠిగారు	(మామిడి)	చిన్నతంబి మొదలి వీధి
సుబ్బరాయ శ్రేష్ఠిగారు	(వేమా)	వరదాముత్తియప్పన్ వీధి
అరుణాచలము శ్రేష్ఠిగారు	(పొన్నూరు)	
కుప్పరామ శ్రేష్ఠిగారు	(గంధవడి)	
గురవయ్య శ్రేష్ఠిగారు	(అమరా)	
గోవింద శ్రేష్ఠిగారు	(కుమ్మరగుంట)	
చెంగయ్యరాయ శ్రేష్ఠిగారు	(కాళంగి).	
నరసింహులు శ్రేష్ఠిగారు.	(వీపూరు).	
మాణిక్యము శ్రేష్ఠిగారు	(అద్దంకి)	
మునిసామి శ్రేష్ఠిగారు	(గాజము)	
రంగయ్య శ్రేష్ఠిగారు	(అద్దంకి)	
రామచంద్రయ్య శ్రేష్ఠిగారు	(జిలుదు)	
రామస్వామి గుప్తగారు	(మన్నారు)	
రామలింగయ్య శ్రేష్ఠిగారు	(సముద్రాల)	
రామానుజము శ్రేష్ఠిగారు	(చల్లా)	
రామానుజము శ్రేష్ఠిగారు	(కోటిలింగం)	
లక్ష్మీనారాయణ శ్రేష్ఠిగారు	(శిని శెట్ల)	
లక్ష్మీనరసింహులు శ్రేష్ఠిగారు	(గునుపూడి)	
వెంకటసుబ్రహ్మణ్యము శ్రేష్ఠి	(గుర్రము)	
వెంకటకృష్ణమ్మ శ్రేష్ఠి	(కంకిపాటి)	
వెంకటరంగము శ్రేష్ఠిగారు	(పత్తి)	

సంఖ్య	గోత్రములు.	ఋషి.	దానము.	క్షేత్ర సంఖ్య.	దీప సంఖ్య.
18	అయునకుల.	పింగళుఁడు.	షోడశమహాదానములు.	౧౬	౫౦
19	మండుకుల.	కపిలుఁడు.	ధేనువు (పాలిచ్చు ఆవు)	౫౦	౫౦
	బలిశిష్ట	భరద్వాజుఁడు.	వస్త్రము.	౪౦	౩౦
21	పద్మశిష్ట.	మునిరాజు.	అన్నదానము.	౨౮	౩౬.
22	అనంత.	ఋశ్యశృంగుడు	సకలదానములు.	౯౮	౧౬
23	వెన్నకుల (విన్నకుల)	మందపాలుఁడు.	సువర్ణము	౩౫	౨౧
24	కొమరుశిష్ట	ఉగ్రసేనుడు.	అన్నదానము.	౬౦	౬౦
25	పెరారుకుల.	మార్కండేయుడు.	గుఱ్ఱములు.	౨౦	౧౬
26	ముంజకుల.	మంజావ్రితుడు.	గడ్డలు, దుంపలు పట్టుబట్టలు.	౧౪	౩౬
27	అభిమంచ (అభిమంజి)	యాజ్ఞవల్క్యుడు.	రత్నదానము.	౩౦	౧౬
28	చెనశిష్ట (చనిశిష్ట)	శాండిల్యుఁడు.	ఏనుఁగు.	౫౦	౮౯
29	వెన్నశిష్ట.	శమీకుఁడు.	రత్నములు.	౮౯	౬౦
30	శిశిష్ట (శ్రీశిష్ట)	శ్రీధరుఁడు.	ఛాగము (మేక)	౩౦	౪౦
31	సైదికుల (పహీణకుల)	అంగీరసుఁడు.	పనసకాయ.	౪౦	౩౦
32	భ్రమరకుల.	గార్గ్యుఁడు.	పీతాంబరము.	౨౦	౩౦
33	ఘనశీల.	కౌండిన్యుఁడు.	తులాభారము.	౭౦	౬౦
34	పింగోల.	వేదనిధి.	రత్నములు.	౮౩	౮౩
35	పృథ్విశిష్ట.	భృగువు	భూమి.	౧౮	౨౩
36	రెంటకుల.	సంవర్తుఁడు.	కన్యాదానము.	౭౦	౩౦
37	ఉశీరకుల.	హయగ్రీవుడు (హరివక్త్రుడు.)	సువర్ణము.	౮౧	౩౫
38	నూన్గాలకుల.	అంగిరసుడు.	స్వర్ణపాత్రము.	౨౫	౫౦

జప సంఖ్య.	తపస్థానము.	తటాకము.	ఇష్టదేవత.	వర్జనీయములు.
కోటి.	వేదారణ్యము.	పున్నాగసరస్సు.	భోగేశుఁడు.	అగిసె.
న్యర్బుదము.	కేదారము.	కమలాంబునిధి.	కోటీశ్వరుఁడు.	మామిడిపిండెలు
లక్ష.	పంపాతీరము.	బలసాగరము.	భార్గవుఁడు.	బలుసుకూర.
పదివేలు.	జగన్నాధము.	సర్వాంబుధి.	సరస్వతీశుఁడు.	కమలము, తామరదుంప.
కోటిస్నర.	మేరువు.	అనంతసరస్సు.	అనన్తేశుఁడు.	అలచందలు.
పదికోట్లు.	సరస్వతీతీరము.	ప్రసాదసరస్సు.	సోమేశ్వరుఁడు	గొమరుబియ్యము
లక్ష.	వృద్ధాచలము.	అపూపసరస్సు.	భృంగీశ్వరుఁడు.	గోరింటాకు.
లక్ష	వేంకటాచలము.	మాలాంబురాశి.	మహాఅస్థాగేశ్వరుడు	గారకాయ.
౧౨లక్షలు.	పుష్పగిరి.	అభినవసరస్సు.	మూలేశ్వరుడు.	పిరియాలు.
లక్ష.	సురాచలము.	అమృతాంబునిధి.	జయంతేశ్వరుఁడు,	అరటిపండ్లు
లక్ష	రజతాద్రి.	ధర్మసరస్సు.	దుర్గేశుడు.	చేపలు.
౧౦లక్షలు.	శేషాద్రి.	వసంతదుర్గము.	దేవవల్లభుడు.	చండ
౧౧లక్షలు.	కైలాసము.	శ్రీసింధువు.	శిరీషేశ్వరుఁడు.	చిరుసెనగలు.
లక్ష.	పంపాతీరము.	పుష్పసరస్సు.	పర్వతేశ్వరుఁడు.	కాకర.
లక్ష.	ప్రయాగ.	విశ్వాంబుధి.	వీరేశుఁడు.	పాలపండ్లు.
కోటి.	కైలాసపర్వతము.	కమలజలధి.	గౌతమేశుఁడు	తిప్పతీగె, పులిచింతాకు,
లక్ష.	వేంకటాద్రి.	భీమసరస్సు.	భీమేశ్వరుఁడు.	పంకాంశలు.
లక్ష.	రజతాద్రి	పార్థివసరస్సు.	పృథివీశుఁడు	నేరేడు.
లక్ష.	దండకారణ్యము.	వనసరస్సు.	వసంతేశుఁడు.	గురుగుజ. రేగు.
లక్ష.	సింహాచలము.	భ్రమరసరస్సు.	భీమేశుఁడు.	ఉసిరిక.
లక్ష	నర్మదాతీరము.	జలూకాసరస్సు.	జగదీశుఁడు.	కలిగో[illegible]

సంఖ్య	గోత్రములు.	ఋషి.	దానము.	క్షేత్ర సంఖ్య.	దీప సంఖ్య.	జప సంఖ్య.	తపస్స్థానము.	తటాకము.	ఇష్టదేవత.	వర్జనీయములు.
39	చిదురుపేళ్ల.	పవిత్రపాణి.	గొడుగు,	౧౮	౩౬	న్యర్బుదము	ప్రయాగ.	చింతామణి.	చిత్రేశుఁడు.	చేమంతి.
40	దీక్షమకుల.	అక్షయుఁడు.	బంగారు.	౧౬	౫౫	పదికోట్లు.	భాస్కరక్షేత్రము.	భాసకసరస్సు.	భాస్కరుఁడు.	చిత్తికూర, ద్రాక్ష పండ్లు.
41	బుదురుకుల.	బోధాయనుడు.	భూమి.	౨౬	౫౦	పదికోట్లు.	సురాద్రి.	కమలాంభో	బ్రహ్మేశుఁడు.	పొట్లకాయ
42	యవనసకుల.	శబరముని.	ధనము.	౯	౧౩	లక్ష.	మలయపర్వతము.	కోటిసరస్సు.	కోటీశ్వరుఁడు.	గోధుములు.
43	కామశిష్ట.	కామ్యకుడు.	బంగారు.	౩౦	౨౦	పదిలక్షలు.	కాళిందీనదీతీరము.	కామాబ్ధి.	పూర్ణేశ్వరుఁడు	కర్పూరం, దుంపలు.
44	అందిరకుల.	సత్యవ్రతుడు.	ధాన్యదానము.	౭౦	౭౦	౧౦ లక్షలు.	కావేరీతీరము.	పుష్పసరస్సు	వృషభేశుఁడు.	నేరేడుపండ్లు.
45	తంకారకుల.	మహాసేనుఁడు.	ఏనుఁగు.	౧౩	౧.	న్యర్బుదము.	మేరుపర్వతము.	శ్రీసరస్సు.	శ్రీశేశుఁడు	అగరు, శొంఠి.
46	కదంబకుల.	కాత్సుఁడు.	కన్యాదానము.	౮౦	౮౦	లక్ష.	నర్మదాతీరము.	నందిసరస్సు	నందీశ్వరుడు.	నల్లగలువ,
47	అనుమర్షణకుల.	స్థూలశిరస్కుడు.	పగడములు.	౨౯	౫౦	కోటి.	మధుర.	జీవన్ముక్తిసరస్సు	హాలాస్యనాయకుడు	స్ఫటికములు.
48	ఎలమంచికుల.	కృష్ణద్వైపాయను [డు.	ఎద్దు.	౨౦	౮౦	కోటి.	ఏలేశ్వరము.	వైభవసరస్సు.	వైభవేశుఁడు.	ఏలకులు.
49	త్రిమూలకుల.	మాధవుడు.	దాసీదానము	౨౧	౨౧	పదికోట్లు.	అలంపురీతీరము.	జంబూసరస్సు.	మాతృభూతేశ్వరుడు.	కర్పూరము.
50	ముష్టికుల.	ముచుకుందుడు.	మహాదానములు.	౫౦	౫౦	లక్ష.	దండకారణ్యము	కపిత్థసరస్సు.	మహేశ్రీశుఁడు.	చిఱువేరు.
51	క్రమశిష్టకుల.	శరభుఁడు.	సువర్ణము, వస్త్రములు.	౩౨	౫౧	౧౦ కోట్లు.	శ్రీశైలము, గంగాతీరము.	పావనసరస్సు.	జమదగ్నీశుఁడు.	నల్లావుమజ్జిగ, కందమూలములు
52	చండకకుల.	ధౌమ్యుండు.	నువ్వులు, కృష్ణాజినము.	౨౧	౨౧	పదిలక్షలు	యమునాతీరము.	చిత్రాబ్ధి.	చిత్రేశుఁడు.	తెల్లచెఱుకు
53	తృకశిష్టకుల.	తుర్యవ్రతుడు.	గృహములు.	౧౮	౩౬	పదిలక్షలు.	మలయాద్రి.	పుష్పసరస్సు.	భూతేశుఁడు.	ఎఱ్ఱకాసులు.
54	ప్రాథయాచకుల.	మాసలుఁడు.	గోవులు.	౧౯	౧౯	దశలక్షలు.	తామ్రపర్ణీతీరము	పృథ్వీసరస్సు.	శ్రీదేశుఁడు.	పొట్లకాయ.
55	మంగమకుల.	హయగ్రీవుడు.	నిరతాన్నదానము	౨౦	౨౦	లక్ష.	గోదావరీతీరము.	కృష్ణసరస్సు.	జలేశుఁడు.	సొరకాయ.
56	సమశిష్టకుల.	సనందనుఁడు	అప్పుడీనినగోవు.	౩౦	౧౭	లక్ష.	గంగాతీరము.	వీరసరస్సు.	విశ్వేశ్వరుఁడు.	వెదురుబియ్యము
57	ఫాలకుల.	పావనుఁడు.	ఫలదానము.	౭౨	౭౨	లక్ష.	బ్రహ్మాచలము.	వల్మీకసరస్సు	ఫాలేశ్వరుఁడు.	మాదీఫలము.

నెంబరు	గోత్రములు.	ఋషి.	దానము.	క్షేత్ర సంఖ్య.	దీప సంఖ్య.	జప సంఖ్య.	తపోవనము.	తటాకము.	ఇష్ట దేవత.	వర్జనీయములు.
58	ఇసువకుల.	విష్ణువర్ధనుడు.	గజమహాదానములు	౫౫	౨౩	కోటి.	నర్మదాతీరము.	కపిలాంబునిధి.	కపిలేశుడు.	ఇంగువ.
59	చక్రమూలకుల.	చక్రపాణి.	గొడుగు	౭౦	౭౦	కోటి.	బ్రహ్మావర్తము.	రామసరస్సు.	చక్రేశ్వరుడు.	చక్రవర్తికూర.
60	వృద్ధికుల.	బృహస్పతి.	కన్యాదానము.	౫౧	౨౧	దశ కోటి.	శ్రీముష్ణక్షేత్రము.	బృహత్సరస్సు.	బృహదీశుడు.	గజఫలము, గజపుష్పావలీవస్త్రము.
61	వస్తికుల.	వసిష్ఠుడు.	వజ్రము.	౨౦	౩౨	లక్ష.	పద్మాచలము.	పల్లవసరస్సు.	రాజేశుడు.	వట్టివేరు.
62	క్రౌనకుల.	పుండరీకుడు	ఏనుగు.	౭౦	౪౦	కోటి.	సరస్వతీనదీతీరము.	కామసరస్సు.	కామేశుడు.	ఎఱ్ఱముల్లంగి.
63	కన్యకుల.	ప్రమదుడు.	ఏనుగు.	౫౬	౫౦	కోటి.	శ్రీకూర్మము.	హస్తిసరస్సు.	భైరవుడు.	నేరేడుపండ్లు.
64	కమలకుల.	శుకుడు.	ముత్యాలహారము.	౪౩	౭౩	కోటి.	కమలాలయతీరము.	ముక్తిసారము.	ముక్తీశ్వరుడు.	తెల్లదామర.
65	ధనదకుల.	కృష్ణుడు.	ధనదానము.	౨౦	౨౦	అర్బుదము	గంగాతీరము.	కృష్ణసరస్సు	కృష్ణేశుడు.	ఉత్తరేణి.
66	త్రివిక్రమకుల.	త్రిజటుడు.	గుఱ్ఱములు.	౨౦	౨౦	లక్ష.	సిద్ధవటము	రామసరస్సు.	జనార్దనుడు.	తెల్లగుమ్మడి.
67	శమనకుల.	కాంచనుడు.	రత్నములు.	౩౩	౩౦	రెండు కోట్లు	గంగా యమునా సంగమము.	కామధేనుసరస్సు.	చంద్రేశుడు.	మల్లెపువ్వు.
68	శౌనకకుల.	శౌనకుడు.	ఏనుగు	౭౮	౫౫	పది లక్షలు.	కురుక్షేత్రము.	ప్రసూనాంబునిధి.	విశ్వేశ్వరుడు.	చేమంతిపువ్వు.
69	అములకుల.	ఆశ్వలాయనుడు	ఏనుగు.	౭౦	౭౦	లక్ష.	సురాచలము.	జంబుసరస్సు.	నర్మదేశుడు.	అత్తికాయలు.
70	విపరిశిష్ట.	విష్వక్సేనుడు.	కన్యాదానము.	౪౦	౨౦	కోటి.	వింధ్యాద్రిశిఖరము.	కైతకసరస్సు.	విరూపాక్షేశుడు.	వావిలికూర, జాజిపూవు.
71	తులసి.	పూతికర్ణుడు.	మహాదానము.	౫౭	౩౨	న్యర్బుదము.	శ్రీశైలము.	దేవసరస్సు.	దుర్గేశుడు.	నల్లతులసి.
72	భీమశిష్ట.	జాబాలి.	రత్నములు.	౧౦౦	౧౦౦	లక్ష.	సింధునదీతీరము.	భీమాదిసరస్సు.	భీమేశుడు.	తెల్లపట్టు, భీమశాకము.
73	గుండుకుల.	కాఙ్గారవుడు.	గుమ్మడిపండు	౨౦	౨౦	లక్ష	ఋశ్యమూకము.	కూష్మాండసరస్సు	కుబ్జేశుడు.	దంటుకూర, వేపపండు.
74	ఇక్ష్వాకుకుల.	మహాతేజుడు.	ఏనుగులు, గుఱ్ఱములు మొదలగునవి.	౨౩	౨౩	లక్ష	దండకాటవి.	భోగసరస్సు.	భోగేశ్వరుడు.	కనులము, చెఱకు, దోసాని.
75	హాస్తికుల.	సౌమ్యుడు	శాటి.	౭౦	౭౦	లక్ష	మలయాద్రి.	అశ్వత్థసరస్సు.	రామేశుడు.	బచ్చలి.
76	పౌలస్త్య (శ్రీపుంసిక)	పౌలస్త్యుడు	సువర్ణము.	౭౦	౭౦	లక్ష	పారియాత్రి.	పుష్పాబ్ధి.	ఫలేశుడు.	పాలపండ్లు.
77	గణముఖ	కశ్యపుడు.	బంగారు.	౩౬	౧౭	పది లక్షలు.	బ్రహ్మాద్రి.	ధర్మాబ్ధి.	ధనేశ్వరుడు.	దుంపగన్నేరు.

వైశ్యజనుల పూర్వ ప్రస్తుత పరిస్థితులు.

భారతదేశంబు ఆర్థిక సంపత్తియందు ప్రస్తుతము హీనదశ వహించి యున్నది. ఇట్టి హీనదశను మాపి యార్థిక వైభవము నెలకొల్ప వలసినది వైశ్యకులముయొక్క బాధ్యత యనియు, వైశ్యులకు, కులనీతి యనియు వారి పూర్వ చరిత్రవలనను, వారి కులనియముల పరీక్షవలనను మాకు గోచరించుచున్నది. పారిశ్రామికోత్పత్తి విజృంభణము వలననే భారతదేశంబునకు పునరావృత్తి కలుగుననియు, పూర్వ తేజంబు మిన్నయై తనరార నగుననియు మాదృఢమైన నమ్మిక. ప్రాచీనకాలమున, వస్తుసామగ్రి పారిశ్రామిక వైభవంబునఁ దనరారుచు విదేశములతోడి వ్యాపారమును పిడికిటిలోన నుంచుకొని సర్వదేశములకు నాదర్శప్రాయురాలై యిద్దేశంబు ఘనతవడసియుండిన విషయము చరిత్ర విదితము. ఇట్టి యార్థిక సంపత్తి హిందూదేశమునకు చేకూర్పవలసిన బాధ్యత వైశ్యులకులనీతి. వారికి ఆచరణసిద్ధము. తదితరంబులకు యితర యువ్యాసములు వర్ణాశ్రమ ధర్మవిధానమై యుండ వ్యాపార వైభవము నెలకొల్పుట వైశ్యులకు కులవిధిగా నుండినది. కులాచారమునుబట్టి కృషివాణిజ్య గోసంరక్షణములు వారికి విధిగా నుండెను. కాన యీ యంశముల దేశముయొక్క యౌన్నత్యమంతయు వారిని యనుసరించి యుండినది. వ్యవసాయము, పారిశ్రామికము, దేశమున సన్నగిల్లినవి. వాణిజ్యము హైన్యదశ నొందినది. గోసంరక్షణకు దక్షత లేక పోయినది. నానాటికి యీ యంశముల పూనిక లేక పోవుటఁజేసి భారతదేశము బీద రాజ్యమైనది. వ్యవసాయమునకు ధన సాధన సహాయములు లేక నేలలు బీడువైనవి. నీటివసతి లేక మొరకలైనవి. గోవులు

రూపములేనివైనవి. వ్యాపార స్వాతంత్రము నాశమొందెను. కృషి వాణిజ్య గోసంరక్షణలు మరల నెప్పుడు వృద్ధి జెందునో, ఇవి కులనియమములు గాగల వైశ్యులు ధనవినియోగముచే స్వధర్మంబుపూని పట్టుదలతో కల్పించెదరో, అప్పుడే భారతదేశంబునకు పునర్జన్మము ఘటిల్లగలదని నిస్సందేహముగ నమ్మవలయును. అప్పుడే హిందూ దేశమునకు ఆర్థిక స్వాతంత్ర్యము చేకూరగలుగును. అప్పుడే వైశ్యులకు ప్రపంచ వ్యాపారమున గణ్యత కలుగఁగలదు. అప్పుడే భారతీయులలో వైశ్యులు గణ్యతకు రాఁగలుగుదురు. అపుడే దేశమున నూతన వాఙ్మయ ప్రపత్తి కలుగఁగలదు. అప్పుడే దేశోద్యమములకు జాతీయస్ఫుటము కలుగఁగలదు. అప్పుడే యార్థిక వైభవము రాజ్యాంగమున నిర్ణయకారి కాగలదు. అపుడే వైశ్యులు రాజ్యాంగ విధాయకములకు నిర్ణయకర్తలు కాగలరు.

పూర్వమున వైశ్యులందు నిన్ని కక్షలు లేవు. హిందూదేశమున నేయొక్క ప్రాంతమున వసించు వైశ్యులు ఆర్థిక విషయమున ఘనకార్యము చేసినను అందరి వైశ్యులకు నా ఘనత చేకూరుచుండెను. వైశ్యనామమునకే ఒకదివ్యప్రతిభ సంఘటిల్లుచుండెను. భారతదేశ వ్యాపారమనిన వైశ్యులపేరు ఘనతకు వచ్చుచుండినదిగాని యితరుల ప్రస్తావనయే వ్యాపార దర్పమున ప్రశంస లేకుండెడిది. వైశ్యుల వ్యాపార దర్పము విదేశములనొక్క తేజమై వెలుగుచు, భారత దేశమన్న వైశ్యజనసంఘమనియే ప్రచారమగుచుండినది. వైశ్యులకందరికిని వ్యాపారమన్న మాత్రమేగాక యుద్ధకౌశలమునకూడ పేరు ఉండెడిది. విదేశ వ్యాపారమున చాతుర్యము కలవారనియు, నౌకలనేకము కలిగి యుండిరనియు, నౌకావ్యాపారమున నన్యదేశీయులకు నాదర్శప్రాయులనియు వైశ్యులకు సీయాప్రాంతము వారనియు, యీమతము వారనియు, ఆమతము వారనియు భేదములేక సర్వసామాన్య కీర్తిగ

నుండెడిది. సముద్రముల కావలి ప్రాంత్యముల నెలవుచేసికొనిన వారలై ఐరోపా ఖండములో పూర్వము పేరందిన ఇటలీ, గ్రీసు రాష్ట్రములలో ఖాతాలు కలిగి యుండిరనియు, వీరచ్చటనే పలుమారు నిల్చుచు, మండీలు కోట్లనేకము నాయా దేశముల స్థాపించి యుండిరనియు, నాయా దేశముల గొప్ప బ్యాంకరులుగ నుండిరనియు చరిత్రకారులు పలుకుట కలదు. ఆకాలమున సముద్రయానమున నేర్పరులుగ నుండుటయేగాక, ఆఫ్రికా, ఆసియా, యెడారుల నరణ్యముల సంచరించుచు, అచటి వస్తువుల కన్నిటికి వ్యాపారమున విలువ కలిగించుచుండిరి,

పాశ్చాత్య నాగరికత నూతనసంభసము.

భారతఖండమన్న సముద్రాంతర దేశములలో నెల్ల స్వర్ణమండలమని పొగడ్త కలిగియుండెను. భారత మండల ఆర్థిక విభవము స్వతేజమున విజృంభించ నయ్యెను. నేటికి నవీన నాగరకతను పేరువడసిన పాశ్చాత్యదేశములన్నియు భారత తేజంబును ఎడివారమునుండి తలలు పైకెత్తి పైచూపున చూడవలసియుండెను.

వర్ణాశ్రమ ధర్మవిధానము.

పారిశ్రామిక వాణిజ్య గోసంరక్షణముల నున్నతరీతి నెలకొల్పవలసినది వైశ్యకులనీతి యాచరణములని నుడివి యున్నారము. ఉత్తమ వైదిక విజ్ఞాన విదితులై చెలగవలసిన బాధ్యతయు బ్రాహ్మణ క్షత్రియ కులజాలతోపాటు వీరికి కట్టుబాటుగ నుండినవి. ఇక్కారణంబుననే బ్రాహ్మణ క్షత్రియులతోపాటు వీరిని ద్విజులనిరి. రెండవజన్మ కలవారనిరి. మతవైదిక యాధ్యాత్మిక పాటవములకు విశేషించి యర్హులు. కాన నట్లు విశేషించి భారతదేశ యార్థిక వైభవము నెలకొల్పుటయు, నధ్యాత్మిక శక్తి పెంపుజేసి భారతతేజంబునకు స్ఫుటము కలిగించుటయు వీరికి వర్ణధర్మమై యున్నది. దేశంబున నీరెండు సుగుణంబులఁ

పెంపుసేసి యుభయమంగళసూత్రమును ధరింప వలసినది వీరికి కర్తవ్యము. పూర్వపు వైశ్యులిటు నుత్తమ వైదిక లౌకిక క్రియల విలసిల్లుచు, నున్నతాదర్శములనొప్పి కులకట్టు కలిగి, స్వకులోద్ధరణ, జాతీయోద్యమ క్రియలం బూనికం గలిగి యుండిరి. ఇక్కారణమున వైశ్యకులము యక్కాలమున ఘనతకలిగి యుండినది. వీరి వ్యాపార విశేషతం గూర్చియు ధర్మదాన చింతనలం గూర్చియు భారత వాఙ్మయము విశేషించిం బ్రస్తుతింప నయ్యెను. ఆధ్యాత్మికమున స్ఫుటవ్యక్తులై నెపుడు చెలగం గలిగిరో, పారిశ్రామిక వాణిజ్యాదిక్రియల దేశమునకు సుభిక్షము కూర్పం గలిగిరో, అపుడురాజ్యాంగ విధానమునం బ్రాముఖ్యత వహింపసాగిరి. రాజ్యాంగ విషయముల నిర్ణయకర్తలై, యనేకులు గౌరవార్హ పదవుల నలంకరింపుచుండిరి. ఆర్థికలక్షణ పరిజ్ఞానయుక్తులై మంత్రిత్వమునను, కోశాధిపత్యమునను, పూజ్యులై రాయభారకార్యముల యోధపరులై చెలగుచుండిరి. విదేశ వ్యాపారమును విశేషించి ధైర్య స్థైర్యములతోడ పెంపుజేయ గలిగి యుండిరి. కాన నితర రాజ్యాంగములలో పలుకుబడికలవారు నై యుండిరి. దేశమునందలి యార్థికవసతుల వహించి వాణిజ్యముతోడ వ్యవసాయము, పారిశ్రామిక గోసంరక్షణల పెంపుజేసి దేశముయొక్క సుభిక్షమునకు కారణకర్తలై యుండిరి. వైశ్యులనేకులు దేశసంరక్షణమందును పాటుపడగలిగి యుండిరి. రాజపుత్రులతో బాటు వైశ్యులలో కొందరును, ఆకాలమున సైనికదళములో యసమానశక్తి కౌశలముల వెలయుచుండిరి. అన్యదేశములకు మిన్నయై యిద్దేశము ధైర్య స్థైర్య ధనసంపత్తుల పొగడ్త గలిగి యుండెను.

—విదేశ వ్యాపార లక్షణము—

వీరేవృత్తిన చెలగినను, యావృత్తి విధానములకు వన్నెగలిగించుచుండినవారలు. గుజరాత్ బనియాలు వంశ పారంపర్యముగ నరేబియా

వ్యాపారము సొంతము చేసికొనినారనియు, దేశదేశ వ్యాపారమంతయు, వారిచేతిలోనిదిగా నుండిన దనియు మహా సముద్రములదాటి యావల రాజ్యాంగముల విశేషపలుకుబడి కలిగియుండిరనియు నాకాలపు చరిత్రకారులు వ్రాసియున్నారు. హిందూ సంఘమనగా వణిక్ ప్రభృత బృందమని పలుకక తప్పదని ప్రొఫెసర్ హీరాన్ నుడివియున్నారు. సముద్రయానమున క్రీస్తు పూర్వము 2000 సం॥లకు ముందే హిందువులు నారితేరిన వారలై యుండిరని స్వీయల్ మొదలుగా గల చరిత్రకారులు ప్రశంసించి యున్నారు. ఐరోపాయందు నాకాలము ప్రపంచ సామ్రాజ్య వైభవమున విరాజిల్లినది. రోమన్ రాజ్య వ్యాపారమంతయు వీరిచేత చిక్కిపోయిన దనియు, బంగారు వెండి మాత్రమే రోమన్ రాజ్యమునుండి సంవత్సరమునకు ౪½ కోట్లు రూపాయల విలువ వీరిచే జిక్కుచుండినదనియు, రోమన్ రాజ్యాంగ ప్రభువులు వెతం జెందుచుండిరి. భారతమండలి వైశ్యజనముయొక్క సహజసిద్ధ ధైర్య స్థైర్య వాణిజ్య కౌశలము వలననే యిద్దేశంబునకు గొప్ప సంపత్తు చేకూరినదనియును, మిల్టన్ యాదిగాగల పాశ్చాత్య కావ్యకర్తలు యిద్దేశకీర్తిని ప్రస్తుతింప కలిగిరి.

ఇంతటి వ్యాపారము కలిగిన వైశ్యులకు నౌకలు విశేషించి యుండిన వనుట నొక వింతకాదు. ఇంతటి యుచ్ఛస్థితికి కారణములు సంఘమైత్రియు, ఘనాదర్శముల పట్టుదలయు మాత్రమే.

ప్రస్తుత వైశ్యజన పరిస్థితులు.

పూర్వమువలెకాక వైశ్యులలో కక్షలు, కక్షాంతరములు, మెండుగ నున్నవి. భారతమండలి వైశ్యులందరును ఒక్కరను సంఘీభావము లేకున్నది. ఒకప్రాంతము వైశ్యులకును మరియొక ప్రాంతపు వారికినిపరిచితియే లేదు. కులాచార భేదములును, వివిధములగు విపర్యములును, కలిగియున్నవి. జాతీయ ఉన్నతాదర్శసాధనకు వర్ణధర్మము

లస్థిభారమని తలపక ఒండొండు ప్రాంత్యపు వైశ్యులలోను యనేక కక్షలేర్పడియున్నవి. భారత సామ్రాజ్య వణిగ్వైభవమును యేకముఖమున నెలకొల్ప చాలనైరి. చిల్లర వ్యాపారముల మెలగు నటుల తటస్థించి యున్నది. పూర్వమువలె విదేశవ్యాపారమున మెలగుట లేకపోయినది.

—ప్రస్తుత వైశ్యజనుల యాందోళనలు—

ప్రస్తుతము సమావేశమగు నార్యవైశ్య సభలలో విశేషించి మతాచారకుల ధర్మములే చర్చకు వచ్చుచున్నవి. వాని కుల ధర్మమైనటువంటి కార్యము దేశమున ఆర్థికవైభవమును నెలకొల్పుట వారికిఁ దోచక యున్నది. పూర్వులు సంపాదించిన నియమముల జవ దాటఁగూడదనియు నానియమముల యంతరంగభావము నెరుగక నొక్కినొక్కి వాదనల సల్పుచున్నారు. సముద్రయానము బహిష్కార యంశముగ నెంచిన కారణమున విదేశవ్యాపారమునందు నాసక్తియు పరిచయమును లేనివయ్యెను. ప్రపంచ రాజ్యాంగమున జరుగు ఘన యంశములు వారికి తెలియనివయ్యెను. ఎవరైనను కొందరు సాహసులై పారిశ్రామికాది విద్యల సంగ్రహింప విదేశములకు వెళ్ళినచో వారికష్టముల గమనింపక, వారికి నుత్సాహము కల్పింపక దేశయార్థిక సంపత్తికి వారు ఉపకారకులు కాఁగలరు యను యథార్థమును పాటింపక యట్టి సాహసంపు యువకుల ప్రస్తుత వైశ్యసంఘము తూలనాడుచున్నది. ఇట్టి యుద్యమముల నిందించుట సంఘోద్ధరణకు హాస్యకరము. పూర్వపు టున్నతికి కారణములారసి ప్రస్తుత హీనదశకు హేతువులగు నంశముల రూపుమాపి సంఘపునర్జీవితమునకు పాటుపడ నావశ్యమై యుండుచో వారి కర్తవ్య మిట్టిదని యెరుంగకుండుట పంద తనము. కాలపరిస్థితుల గమనించి తగు బుద్ధితేటలు చేకూర్చుకొన వలసినది ముఖ్యము. లేకున్న నైశ్యజనము దేశమును గొప్పదశకు తీసి

కొని వచ్చుట యట్లుండగా వారికులము వెనుక ద్రొక్కఁనగును. పూర్వకాల జనౌన్నత్యము చరిత్రాంశమైనది. ఆకాలపు యాదర్శములేయా కాలపు ఘనతయే నడుగంట ప్రస్తుత వైశ్యసంఘము పేరులేనిదయినది.

ధనసంపత్తియన వైశ్యులందు నొప్పియుండినది. రాజ్యాంగమున నున్నత పదవులు వీరికే యుండినవి. సేనాధిపత్యమననేమి, కోశముల పరిపాలనాధ్యక్షతయందేమి వీరే యధ్యక్షులు. దేశముయొక్క కోస్తావ్యాపారమును నౌకావ్యాపారమును వీరి పిడికిటిలోనివి. దేశములోను, దేశాంతరములలోను గరిమకాంచిన వారలై యుండిరి.

హిందూదేశమునుండి యెగుమతి దిగుమతి వ్యాపారమంతయు పాశ్చాత్యుల యాధీనమయ్యెను. హైందవ జనంబులోనైన వ్యాపారమున మేటియంతస్థు వీరియెడ నిలిచెనాయన యదియును పారశీకుల తదితర సాహసంపు వణిగ్జనంబుచేఁ క్కిన దయ్యెను. వీరు కులాచార ప్రశంసల ప్రొద్దుపుచ్చుకొనుచుండ, ఇండియా వ్యాపార సామ్రాజ్యమున వీరు లెక్కకు రాకపోయిరి. వీరు ధైర్య విహీనులనబడుచు వడ్డీయాశ యధికముగా గలవారనియు, క్షుద్రమనుష్యులనియు తృణీకరింపఁబడనయిరి. వడ్డీ వ్యాపారమే ముఖ్యముగాగల నితర వ్యాపారులచెట్ట వీరియెడల నారోపితమయి వీరి మంచి ప్రకాశింపఁదయ్యెను. ఇందుల కంతయు కారణ మరయవలయు. హైందవ సామ్రాజ్యలక్షణమారసి యందులకుఁదగు నాదర్శముల మనమునఁ దలఁపక తమ మనోవిధికిఁ దగులక్ష్యము నేర్పరచుకొనక ఒప్పిదమైన నిగమగమ్యమునకు తదేక ధ్యాన భక్తి పరిశ్రమల పాటుపడకుండుటం జేసి వీరి భావములకును వీరి నైజలక్షణమునకు నొక స్ఫుటవ్యక్తియు, తేజమును కలుగకఁ బోయినది. వస్తువిక్రయము, కోస్తావ్యాపారము, వడ్డివ్యాపారము, షాపు వ్యాపారము దేశమంతయు వీరిదియైయే విశేషముగ నున్నది. అయిన తెంపుగ వ్యాపారముజరిపి, వాణిజ్యాధిక్యతకు రాజాలకున్నారు. సాంఘి

కోద్యమములు లేక యొండొండు వణిజుడు వానివాని వ్యాపారము ప్రత్యేకముగఁ జేసికొనుచుండుటవలన దేశాంతరజనులు ఏజెన్సీ ఫరముల వెనుక నిలువబడి వారివ్వఁగల కొద్దిపాటి వ్యాపారమును సల్పుకొనుచున్నారు. గొప్ప గొప్ప సిండికట్లు, కంపెనీలు, పార్టినర్‌షిప్ లేర్పరుచుకొని కోస్తా, కోస్తా ముఖ్యస్థానముల కొట్లుస్థాపించి పాశ్చాత్య దేశముల వ్యాపరించి, తాము స్వయముగా వెళ్లియొ, ఏజన్సీని బట్టియో, కొట్లుపెట్టి వ్యాపారము విరాళముగఁ జేసికొనుటకు తగు తెంపులేక యున్నారు. ఇక నేమియు లేదు. స్వల్పవిషయము; మదరాసున పాశ్చాత్యులు కట్టుకొను యీరంగుగుడ్డ యిక్కడనేయించి యీ దేశములకు పంపి యెంత లాభము పాశ్చాత్యుల ఫర్ములు పొందుచున్నవి!

బ్రిటిష్ సామ్రాజ్యములో నెచ్చట యుద్ధము తటస్థించినను రిలీఫ్ పనులు సందర్భ పడినపుడును, పెద్దపనులకు చిన్నపనులకు, అన్ని విధములైన చందాలకును వీరే యాచింపఁబడుచున్నారు. ధన సంపత్తి యందును, వాణిజాధిక్యతయందును, ధర్మమునందును, వెనుదీయని వారైయున్నారు. ధన సంపత్తి వారిది. ఈవివారిది. అయితే యివన్నియు వారి వారి స్వసంఘాభివృద్ధికిని, వ్యాపార వృద్ధికిని వినియోగపఱచుకొనకుండుటవలన, వైశ్య తేజము స్ఫుటము కాంచకున్నది. సర్కారు వారి పన్నులు విశేషధన మొత్తములు వారివలన రాబడుచున్నవి. ధన సంపత్తి కలవారు వడ్డి వ్యాపారము చేయుట దోషము కాదు. ఇట్టి పరిస్థితులలో వస్తు పరిస్థితి చక్కఁగ పరిశోధించి తగు నుపాయము నేర్పర్చుకొనుట యుక్తము. ధనసంపత్తి యందును వాణిజ్యాధిక్యతయందు నధికులై ధర్మమునందు వెనుదీయుకున్నారు. వైశ్యజన ప్రస్తుత హైన్యస్థితికి కారణముల నారయుచో నిటీవలి యఖిల భారత వైశ్యసంఘసమావేశపు అధ్యక్షు డిట్లు పలికెను. "కొన్ని కారణములు సమక్షమున నే తెలియనగు. వైశ్యజనములో సంఘీభావము, పరస్పర మైత్రికొఱంతలు యింత

యనుటకు వీలు లేదు. ఇన్ని కక్షలు, కక్షాంతరములు, విపర్యాసములు కలిగినట్టి జనసంఘము వేరొకటి లేదు. ఎన్ని కక్షలు, కక్షాంతరములు గాలి పారని యినుప పెట్టెలో వేసి బిగించినట్లు పురాతన మైనట్టియు యెట్టి హీనములైనట్టియు, నిరుపయోగములైనట్టియు, అనర్థహేతువులైనట్టియు వాడుకలు దురాచారములును వీరిని మ్రగ్గజేయుచున్నవి. ఏదో స్వల్ప ధనము సేకరించుకొని చెలగుచు నందులనె మునిగి, దేహసౌష్ఠవము, పటుత్వము, యిట్టి విషయముల గమనించుటయే లేదు. దేహబలము, ధైర్యము ఆక్రందనములై పోయినవి. యుద్ధమన్న కత్తి కవాటుల ముందుదుముకు ప్రాచీన వైశ్యుల సంతతి వారలై యుండి, నేడు పోరాటమన్న మూలయింటిన తలుపులు వేసికొని కూర్చుందురు. సర్వస్వమును కోలుపోయెదరే కాని యిది మనహక్కు, ధర్మయుద్ధము యశస్సు అని ముందుకాలొడ్డి, అంజవేసి యుద్ధమునకు నిలువరు. మరణమనిన ముందుభీతి. ఇట్టి భీతి హిందూదేశమున నేసంఘంబునందున లేదు ఎల్లపుడు జాగరూకత స్వేచ్ఛావృత్తికి మూలమని చరిత్రకారుడు వచియించి యున్నాడు. అదేవిధముననే నిర్భయముగ సుఖమున వసియింప నాసక్తులై యుండదలచినచో స్వేచ్ఛావృత్తికిని, యశస్సునకును గౌరవ మర్యాద యార్జితములకును, తమ సొత్తులు రక్షించుకొనుటకును ఆవశ్యమైన పోరాటముల నిలువబడగల ధైర్యసాహసాదుల నొప్పి యుండవలయును. స్వయముగ కాపాడుకొనగల శక్తియే యుత్తమశక్తి. పూర్వము వస్తుపాలుడును అహింసావ్రత దీక్షాపరుడై యుండియు, తరుణమున పౌరుషవ్రతమున నెట్లు విలసిల్లెనో యటులనే యుద్ధము ధర్మమును, కర్తవ్యమును యగునో, యట్టి సందర్భమున పౌరుషమున కవచధారులై యుద్ధసన్నాహులై, వధించుటకును, వధింప బడుటకును, తగుస్థైర్యమున నొప్పి యుండవలయును. ఆధ్యాత్మిక ప్రప

త్తికి ఉపక్రియ యగునంత మాత్రము బాహ్యకర్మల ననుష్ఠింపవలసినది హిందూ మత ధర్మము. భగవద్గీతసూక్తి ఆత్మశక్తి ప్రాబల్య మొందు టకు యుక్తమైన ధర్మము. మహాత్మాగాంధిజీ ప్రవచనరీతి సత్యమునకై వధించుటయు, వధింపబడుటయు, ధర్మ రణరంగమున నొండొండు మనుజునకు నేర్పరుపపడిన నియమముల విడనాడకుండుటయు సనాతన ధర్మ రక్షణము. ఆధ్యాత్మిక విధాయకములకు తెగులు పుట్టించునటు వంటి యంశముల నన్నిటియును ఆత్మస్థైర్యమున నిర్మూలము సేయ వలయును. ఇట్టివి పురాతన కులకట్టుబాటు లైనను, దురాచారము లైనను, ఇతర వాడుకలైనను నిస్సందేహముగ వెలిద్రోయవలయును. ఆత్మస్వాతంత్ర్యము మనహక్కు. ఆత్మస్వతంత్ర విహీనత వలన ప్రకృతికి లోనై యాదిపురుషుని కానజాలకపోయెదము. ఆధ్యాత్మిక పౌరుషమున తత్పౌరుషవ్యక్తి విస్ఫుటమునకు భంగము కావించు ప్రకృతిచేష్టల రూపు మాపవలయును. అప్పుడే భారత దేశంబు ఆత్మశక్తి విజృంభణ దివ్య తేజంబున మిన్నయై ప్రబల వెలుగ నగును. ఆధ్యాత్మిక స్వాతంత్రము నకు భంగపాటు కలిగించని గౌరవ ప్రదములైన న్యాయ పదవుల వృత్తుల చెలగవలసినది మనహక్కు. హిందూమత ధర్మమంతయును కక్షపక్షాంతరములు లేక నేకోద్ధతి రాజిల్ల నొండొండుకుల ధర్మనులు యేకోద్ధతిని పరగగల హైందవ జన ధర్మమునకు ఉపాంగములు కా గలుగనయ్యెడునో, యట్టి సందర్భమున నొండొండు కుల నియమ ధర్మ మును యనేక నవకాశముల వసతి జేసికొని స్థాపించుట యొండొండు కులమునకును విధ్యుక్త ధర్మము. అటు హైందవజన తేజంబును విస్ఫు టము కావించగల నొండొండు కుల ధర్మములను విజృంభణముగ తగు కట్టుబాటులును, సాంఘిక బలమును చేకూర్చుకొనవలయును. ప్రస్తుత దేశ పరిస్థితుల గమనించి యేయే వసతుల వశము చేసికొన

వీలగునో యట్టివసతుల వశముజేసికొని స్వధర్మము స్థాపింపపూనిక పట్ట వలయును. వైశ్యజన విధ్యుక్త ధర్మములైన కృషి, వాణిజ్యగోసంరక్ష ణలు, వేదాంతాదర్శ ధర్మములు స్థాపింప వీరకంకణము ధరింప వల యును. ఏయే పదవుల నేయే యవకాశములు తమ వశముజేసికొని నచో యట్టి ధర్మవృత్తుల పెంపుచేయ నగునో యట్టి పదవుల వసతుల, సాంఘింకబలమున ఆధ్యాత్మికస్ఫుటమున వశము జేసికొన వలయును. కృషియనగా వ్యవసాయము. విశేషించి పారిశ్రామికము. వాణిజ్యము అనగా వ్యాపార సామ్రాజ్యలోగుట్టులును, గోసంరక్షణ యనగా దేశ సుభిక్షము, సస్యసమృద్ధి, వేదాంతా దర్శ ధర్మము అనగా యిట్టి వృత్తు ల నన్నిటియు లోనుగా జేసికొని పరమాత్మైక లక్షణమును పెంపుచేయ గల ధర్మమును స్థాపింప వైశ్యమండలి భారతభూమికి ఘనత చేకూర్చ కలుగుదురు. ఇట్టి ధర్మముల దేశమున వెల్లడిజేసి వాటికి పాటుపడ నుద్యుక్తులై సాహసమున నిట్టి ధర్మ దీక్షిత రాజ్యాంగవసతుల గ్రహింప వలయు. దేశమున ఆర్థిక ధర్మమును, ధర్మయార్థిక సంపత్తిని నెల కొల్పుటకు యావజ్జీవమును, వారికిగల యాత్మశక్తిని యర్పించుట ఆకులమునకు జన్మవిధి. అదియే వారికి జన్మసాఫల్యముకాన స్వశక్తి యిట్టి వసతుల, యట్టి సుభిక్షమును దేశమున పెంపుజేయుటయు దానికి తోడుగ, వాటికి సహకారిగ దేశమునందలి రాజ్యాంగ పరిపాలక వస తుల వశము జేసికొని యిద్ధర్మముల నెలకొల్పుటకు నిర్ణయకర్తలుగా నుండుటకును, వైశ్యజన మంతయు సంఘమైత్రి, సంఘబలమున విజ్ఞాన దర్పమున నాధ్యాత్మిక స్ఫుటమున పరిశ్రమపడవలయు. వైశ్యజన మొక సంఘముగ ప్రత్యేకవ్యక్తి ప్రపంచ సామ్రాజ్యమున దక్కవలసినుండు. నెడ నితరుల స్వధర్మములకు హక్కులకు నిబ్బంది కలుగ జేయక వారి దేహములను, గేహములను విశేషించి ఆత్మలను రక్షించుకొనుటకు

దగుఁ పద్ధతుల సమావేశముల సభల చర్చించి నేర్పర్చుకొనవలయును. హిందూ జనసంఘములో నొండొండు నుపసంఘముతో బాటు మరియు మించియు ప్రత్యేకవ్యక్తి విలసిల్లవలయుననుట యాశకొంచెమైనను యంతరంగమున నుండినచో వైశ్యసంఘము సంఘీభావస్ఫుటమున నైకమత్యమును పెంపుజేసికొనవలయును. ఒండొండు సంసారముయొక్క క్షేమమే, స్వకార్య దురంధరత్వమే ఘనాంశములని తలపక సంఘపుటున్నతికిని, సంఘధర్మ విజృంభణమునకును వొండొండు యార్యవైశ్య సంసారమును పూనికఁ బట్టవలయు. ఇందుమూలముననే అనగా వైశ్యజనము స్వధర్మ నిర్వహణులరై తెలివి తేటల నొప్పి ప్రతిభఘటింపనయ్యెడు నేని దేశపు టౌన్నతికిని, భారత ధర్మ విజృంభణములకును యాధార భూతులగుదురనుట యదార్థము. ఈ యంశముయొక్క విశేష యదార్థమును గ్రహించినచో పలుమారు నొక్కి వాదించుట యనావశ్యము.

ఇందులకు ఘనదృష్టాంతములు యింగ్లాండు, అమెరికా మొదలగు పాశ్చాత్య దేశముల చరిత్రములు. ఇంగ్లీషు వారిని షాప్ వ్యాపారుల జాతియందురు. వైశ్యజనము యట్టిపేరును భారతీయులకు కల్పించవలసినది వారి ధర్మము. వారి కులధర్మమే భారత ధర్మమని చాటించుట వారికి జన్మవిధి. ఈయంశముల పాశ్చాత్య చరిత్రముల కథనము వలన వైశ్యులు విజ్ఞానులు కావలయును. ఇంగ్లాండున ధనికులగు వణిజప్రభృతులును, పారిశ్రామిక ప్రభృతులును అర్థశాస్త్ర విజ్ఞులును యద్దేశపు రాజ్యాంగాది విధానములకు పరిస్థితులకు నిర్ణయకర్తలని ప్రపంచ సామ్రాజ్య మంతయు నెరుగును. యుద్ధములు, సమాధానములు నిర్ణయించుటవారి యధికారము. విదేశములతోడి లావాదేవికిని రాయభార వ్యవహారములకును, ప్రపంచసామ్రాజ్య రాజ్యాంగ వ్యవహారములకును

వారే నిర్ణయకర్తలు. వార్తా పత్రికలు వారి వాక్సంధానమునకు అనుగుణములు. వార్తా పత్రికలు ప్రచురించు రాజ్యాంగాది సమస్యలపై యభిప్రాయములకును వారే నిర్ణయకర్తలు. జాతీయాందోళనమునకును వారే నిర్ణయకర్తలుకాని హిందూజనసంఘములో అనాదిగ వైశ్యకులము నొప్పియుండు ధర్మములు వ్యర్థములుగావు. ఈ ధర్మముల నిర్వహణత వారికి హైందవ సామ్రాజ్యముననేమి, ప్రపంచ సామ్రాజ్యముననేమి వారి సంఘబలమును యినుమడింపజేయును. స్వధర్మానుష్ఠానము. నితర హైందవ జనయువ సంఘములలో లోపించినటుల వారియందును లోపించిన కారణముననే వైశ్యతేజంబు ప్రత్యేకస్ఫుటమున విలసిల్ల లేనిదయ్యెను. స్వధర్మమును ఉపేక్షించుటవలన ధర్మదీక్షలేక సంఘీభావము నశించినది. ధైర్య స్థైర్యములులేని నుగుణములైనవి.

ఇట్టి యభిప్రాయముల అఖిల భారత వైశ్యజన సమావేశయాధ్యక్షుడు విశేష సంతాపమున నొక్కి పలికెను.

వైశ్యజనము స్వయముగాను, సంఘమునకుగాను దేశమునకుగాను, ప్రత్యేక విధ్యుక్త ధర్మమునకు కట్టుబడి యున్నది. అభివృద్ధియనునది ఒకశే రాసిన యెట్లు విలసిల్లవలయునో యటులనే విధ్యుక్త ధర్మక్రియలును ఏకోద్ధతి ప్రత్యేకవ్యక్తి చెలగవలయు. స్వధర్మము చక్కగ ననుష్ఠించుట తథ్యమేని మనకును సంఘమునకును, దేశమునకును, బాధ్యులమై యాచరింపవలసిన విధ్యుక్త ధర్మమును నిర్వర్తించిన వారలమగుదుము. దినమున కొక్కతూరి పైకి పోసికొనుట, దేవళమును చుట్టివచ్చుట, అర్చకులకు సంభావన లొసంగుట, దివ్యదేశములకు యాత్రలు సల్పుట, వివాహముల తక్కువ ధనము వ్యయముచేయుట, బాలురకును బాలికలకును, వివాహమునకు యుక్త

వయస్సు హెచ్చించుటకై సభల, సమావేశముల తీర్మానములు గావించుటలో వైశ్యజన విధ్యుక్త ధర్మము లిమిడి యుండలేదు. అవన్నియు వాటంతటయవి మంచివి. ఆవశ్యకములు. అయిన యివి యేవైశ్య జనముయొక్క ప్రధాననిగమగమ్యములు కావు. అవి యెంతమాత్రము ఉపవిధులును, ఉపమార్గములును, అయియున్నవి. వైశ్యజనసంఘ ముఖ్యమునకై కొనవలసిన దీక్ష:—వైశ్యజనము పూర్వపదవిని పొందుటకై యత్నమును, మనపూర్వులకు దేశముననుండిన యున్నతదశయును చేకొనుటకై పూనికయు, నందులకై దేహసౌష్ఠవము, సాహసము, ఆత్మశక్తి, ధారణల సాధనయు ధర్మనియమములకై ప్రాణమును విడనాడు తెంపును కాంచవలయును.

—ఇండస్ట్రియల్ కమిషన్ వారి విమర్శ—

పాశ్చాత్త్య నాగరికత నూతన సంభవము.

ఈ పాశ్చాత్య దేశము లడవులై బార్బేరియనులతో నిండి యుండిన కాలమున హిందూదేశము నృపాలురరాజ్యాధికార సామర్థ్యమునకును, యార్థికసంపత్తికిని, వృత్తిసంఘముల వ్యాపకమునకు పొగడ్తం జెందియుండినది. అట్లు వెనుకటి కాలమునకూడ ననగా పాశ్చాత్య వ్యాపారులు హిందూదేశమంటిన కాలమునను హిందూదేశ వృత్తిసంఘముల విషయములలో నైరోపాలో నౌన్నత్యము ఘటించిన దేశములకు వెనుకం జిక్కినదికాదు. ఇచ్చటి వర్ణసంఘములు నభివృద్ధిపరచుటలో నచ్చటి వృత్తిసంఘముల మించియుండినవి.

ఆ కాలమున హిందూదేశములో నాయుధము లాదిగాగల యుద్ధసామగ్రి చేయుటయేగాక విలువగల దుస్తులును, దంతముతోను, మ్రానునందును శిల్పపనియు, లోహములుచేయుట, నగలు మొదలుగాగలం బనులలో నతి నేర్పరులై యుండిరి. వృత్తి సంఘముల సంపాదన

యా కాలమున విశేషముగా నుండెడిది. విదేశవర్తకులీదేశపు వస్తువుల గొప్ప వెలలిచ్చి కొనుచుండిరి. ఆవృత్తులకు ధనసంపత్తియు, వసతుల సమృద్ధియు కల్పించుచుండిరి.

ప్రస్తుత వ్యాపారమున, వృత్తుల, పెద్ద యేజెన్సీలుండుట ముఖ్యలక్షణము. ఇవి బొంబాయిలోందప్ప తక్కుంగల చోట్లనెల్ల విశేషించి పాశ్చాత్యులాధీనము. ఎగుమతి దిగుమతి వ్యాపాగములలో పాల్గొనుటయెగాక, నచ్చటచ్చట పారిశ్రామికోద్యమంబులను పాశ్చాత్యులతో సహా పెంపుచేయుచుండిరి. ఈ హౌసులకు ధనసహాయము చేయగల సామర్థ్యముండుటవలన వారియుద్యమంబులు వృద్ధికివచ్చినవి. ఒండొరుల యెడసంఘమైత్రి గలిగి "కోఆపరేటివ్ బేసిస్" లోపనిచేయంగల గుణముండుటయు నొక గొప్పకారణము. అందులకుం దగిన శాస్త్రజ్ఞానము, అనుభవము కలవారునై యున్నారు. పాశ్చాత్య యేజెన్సీలకును కొన్ని లోపములుం గలవు. ఇక్కడ సదా నిలిచి తనిఖీచేయంగల మానేజింగ్ డైరెక్టర్లు వారికి చిక్కుట కష్టము. వారి యుద్యమంబుల మరొక లోపము కలదు. దేశవసతుల కనిపెట్టి క్రొత్త యుత్పత్తి మార్గముల పూనుటలేదు.

ఈ సందర్భములం జక్కగ మనవారు దెలిసికొనవలయు. ధనికులై యార్థిక వైభవము నెలకొల్పవలసిన హైందవు లీసందర్భముల కనుగొని వ్యాపార పారిశ్రామికాభివృద్ధికి పాటుపడవలయు. ఈ కొరంతం దీర్పవలసిన బాధ్యత ధనవంతులైన వైశ్యులకు కులనీతి. ప్రస్తుతముండు యేజన్సీ ఫరుమ్లు, పాశ్చాత్యులే కాక హైందవులుకాని దేశవసతుల గమనించి వాటిని యభివృద్ధి చెందించుటకై పాటుపడుటలేదు. ఎగుమతి దిగుమతి వ్యాపారముల నాసక్తులై యుండుటయెకాని, యందుకు తోడుగ దేశపు వసతుల గమనించి, వాటిని అనుకూలము చేసికొని

పారిశ్రామికాభివృద్ధికి పాటుబడుట యందు నిరుత్సాహులై యున్నారు. ఎగుమతి దిగుమతి వ్యాపారములనే గమనింపుచు దేశమునపండు పత్తి మొదలగు పచ్చిపంటల నన్యదేశములవారి కర్పించి, వారి చేతిపనులకు జీవితము కల్పించుచున్నారు. దేశసంపత్తి విదేశీయులపాలు సేయుటయే తప్ప బీదసాదలకు లాభము జేకూర్చుట లేదు.

మదరాసు వ్యాపార పరిస్థితులు.

మదరాసున విశేషించి యెగుమతి దిగుమతి వ్యాపారమధికము. యుద్ధమునకు పూర్వము, యుద్ధకాలమున కొంతయును యిది లాభకారియై యుండినదేకాని ప్రస్తుతము లాభకారికాదు. ఎగుమతి దిగుమతి వ్యాపారము తత్కాలమున లాభముకలిగించినను, దేశమునకు విశేషించి లాభకారికాదు. దేశము పారిశ్రామిక వృత్తుల వెంపొందిన కాని దేశము యార్థికబలమున వెంపొందఁ జాలదు. ఎగుమతి దిగుమతి వ్యాపారముల వెచ్చించు ధనము వారి పారిశ్రామికాభివృద్ధికి వినియోగపరచిన దేశమును వృద్ధిఁగాంచి వణిగ్ సంఘములును యభివృద్ధి కాంచఁగలవు. వణిగ్ సంఘము వారును యన్యదేశములపయి నాధారపడకుండ స్వతంత్రశక్తిఁ గలిగిన వారు కాగలరు. పారిశ్రామికాభివృద్ధి కుపకారకులై ధనము వెచ్చింప సాహసింపకుండుటకు కారణములు. పారిశ్రామిక వ్యాపారలక్షణముల చక్కఁగ గుర్తింపుజ్ఞానము లేకుండుటయే, జ్ఞానవిహీనమే ధైర్యస్థైర్యలోపములకు కారణములు. అట్టి ధైర్యస్థైర్యములచే కూర్చదగు జ్ఞానము సంపాదించుకొనక నిజపరిస్థితుల నెరుంగక నన్యదేశమున వసతులపై యెంతకాలము యాధారపడి యుండనగు? ఎగుమతి దిగుమతి వ్యాపారములలో దేశమునకు లాభము కలుగఁజాలదు. మన దేశములనుండు

వసతుల నన్యదేశములవారి కర్పించి వారివ్వగలకూలి ధనమున నెంత కాలము బ్రతుకనగు? దేశముననుండు పచ్చిధాన్యములను, ఫలమును యన్యదేశములకర్పించి వారివ్వగల కమీషన్లచే నొక్కొక వ్యాపారధన సంపత్తి సేకరించునేమోగాని యట్టిదేశ మార్థికబలమునకు సహకారికాఁ జాలదు. ఏనాటికైనను దేశము పారిశ్రామికాభివృద్ధిగాంచి తనకునావశ్యకమైన వస్తువులకు నన్యదేశములపై నాధారపడకుండునో యానాటికే దేశంబునకు నార్థిక స్వాతంత్రము ఘటింపఁగలదు. దేశంబును, దేశంబులోని యొండొండు సంఘమును యౌన్నత్యము కాంచవలయు నన్న యదియే నిగమగమ్యము. వణిగ్జనంబు యందులకుఁగల తెలివితేటలను, సాహస స్థైర్యములనుభరింపవలయును. అట్టి సాధన దేశపరిస్థితులఁబట్టి యేనాటికైనను రాకతప్పదు. మెలకువపడి యెంత శీఘ్రమున యట్టివిషయముల చేకూర్చుకొనఁగలవారలో యంత శీఘ్రముగ సంఘపు ఔన్నతి సంభవింపగలదు.

అట్టి పారిశ్రామికాభివృద్ధికి పాటుపడవలసిన దనుటకు వేరుకారణములుకూడ కలవు. ఎగుమతిదిగుమతి వ్యాపారములనే విశ్రాంతులమై యుండగలుగుదు మనుతలంపు యభిప్రాయపూర్ణము. ఎగుమతి దిగుమతి వ్యాపారములు పూర్వకాలమున యుద్ధమునకు ముందును, యుద్ధకాలపు పూర్వభాగమునను కొంతవరకు నచ్చినవైనను, యిటీవలను యికమీఁద నచ్చఁజాలనివైనవి. "ఎక్స్చేంజి" పరిస్థితులు చాల నిలుకడ లేనివి. గవర్నమెంటువారి ఎక్సేంజి పాలిసీ యెగుమతి, దిగుమతి వ్యాపారములకు ధైర్య స్థైర్యముల నిక నిచ్చునన్న మాటకల్ల. ధైర్య స్థైర్యముల మందగించి వ్యాపారము సన్నగిలినది. తత్కాలోదర పోషణమునకు జ్యోతమై యున్నదికాని దేశమునందలి యార్థిక బలమునకును, దేశంబునందలి ధనికుల ధన సంరక్షణమునకును ఎగుమతి దిగుమతి వ్యాపా

రము నచ్చనిదై యున్నది. కాన నార్థిక స్వాతంత్ర్యము సంపాదించుటకు తగుపారిశ్రామిక శాస్త్ర పరిచయము నార్జించి, ధైర్య స్థైర్యముల నొప్పి పారిశ్రామికాభివృద్ధికి పూనవలయును.

మరియు యుద్ధానంతరము ఐరోపా ఖండములంతయు నప్పులపై పెనసి, యార్థికబలము సంక్షోభింప, పారిశ్రామిక వ్యవసాయాది వృత్తుల పునరభివృద్ధికి పాటుపడుచున్నారు. యుద్ధానంతరపు జాతీయ పునరావృత్తి పాటవంబుల నే దేశంబు తెలివిమై చరించునో యా దేశంబు వృద్ధికి రాగలదు. ఇట్టి సమయమున నే దేశమందు వృత్తి చరించునో, యా దేశంబు నికరాబోవు కాలమునకంతయు పందయై యుండును.

ఇది జాతీయ పునరావృత్తి పునర్జీవము సంఘటించు కాలము. జాతీయోద్యమముల నూతనయాదర్శములు, నూతన యభిజ్ఞానము చేకూరవలసినది యత్యావశ్యకము. స్వపక్షత్యాగులమై చరింపవలసిన కార్యము కాదు. పాశ్చాత్యదేశము లన్నియు మనకైనను యెక్కుడు నార్థికవైభవము కలవి. వారలే నిమ్నస్థితి ప్రస్తుతము వారికి సంఘటిల్లనిదని గమనించి పునరావృత్తికి పాటుపడుచుండ నార్థికబలమున నిమ్నజాతులమై యుండు మనము జాతీయోద్ధరణకు పాటుపడక మంద భాగ్యులమై యుండుట తగదు.

కాన నన్ని కారణముల గమనించిన మన ధనమునంతయు పారిశ్రామికాభివృద్ధియందు వెచ్చించి, పారిశ్రామికాభివృత్తులకు తగుజ్ఞానము సంపాదించి, పారిశ్రామికమున నుత్తీర్ణులమునై చెలగవలయు. ప్రస్తుతము వ్యాపారమున నాదాయములంతయు, 'ఎక్చేంజి' యంశము నందు నాధారపడియున్నవి. 'ఎక్చేంజి' యంశము మనకు లోబడినది కాదు. కాన నట్టి వ్యాపారముల నమ్ముకొని యుండరాదు.

షరాబు వ్యాపారము.

పదునేడవ శతాబ్దమున పాశ్చాత్యదేశముల బరగుచుండిన "మర్కంటైల్ సిస్టమ్" పద్ధతి, యేదేశములలో విశేషబంగారము, వెండియు నుండునో యద్దేశము సుభిక్షమని తలచుటయుండినది. కొంత కాలమునకు వెనుక బంగారము, వెండి సమృద్ధియే దేశయార్థిక సంపత్తికి సూచన కాదనియు, నెగుమతి దిగుమతి వ్యాపారము సూచన యగుననియుఁ దలఁపనారంభించిరి. ఎద్దేశము విశేషించి యెగుమతులు పంపునో, యద్దేశము విశేషించి యార్థిక సంపత్తి కలదని తలఁపనారంభించిరి. ఇదియంతయు కొన్ని పాశ్చాత్య దేశములు వ్యాపార వసతుల సంగ్రహించి, పూర్తి వ్యాపారము వారిచేతిలో నుంచికొనిన కాలము. ఇయ్యుద్దేశమును బంగారు మీఁది భ్రమవలన కలిగిన దేను. కాలక్రమమున కొలది దేశములేకాకఁ దక్కిన దేశములను వ్యాపారము పెంపుసేసికొనినంతట,నీభ్రమ తగ్గెను. ఎద్దేశము నైసర్గిక వసతుల పెంపు సేసికొని, పారిశ్రామిక విజ్ఞానమువలన దేశపుపంటల వస్తువులఁదయారు చేసికొనఁగలిగి, వారి పారిశ్రామిక విజ్ఞానము, వాణిజ్య కౌశలమున నన్యదేశముల మించి, సుభిక్షముగ చెలగగలుగునో, యదియె యార్థిక సంపత్తి విశేషముగాఁగలదను యదార్థమును కనుఁగొనిరి.

షరాబు వ్యాపారము దేశక్షేమమునకు విశేషించి ప్రశస్తము కాదు. మన పంటల, నైసర్గిక వసతుల పరులకునమ్మి, మనము రూపాయలు సేకరించెదము. మనకు మన యిరుగు పొరుగు వారికిని కాలాకాలములకు నుపయోగమగు ధాన్యముల పంటల నమ్మివేసి, రూపాయల సేకరించితిమి. ఆ రూపాయలను వెచ్చించి సవరలు కొందుము. ఆ సవరలు కొని నగలు చేయించుకొందుము. సవరలు మన దేశమున సర్కారు వాడుక నాణ్యముకాదు. రూపాయలు మనకు చేట్ట ప్రకా

రము వాడుక నాణ్యేము. సవరలుకొని నగలు చేయించుకొంటిమి. మన
వస్తువుల నమ్మి, సవరలుకొని, రవలుకొని నగలు చేయించుకొంటిమి.
దేశమున క్షామము తటస్థించినప్పుడు పంటలేమి తగ్గును. జనము మల
మల మాడుచుందురు. అప్పులు హెచ్చును. ఈనగలుపయోగపడవు.

ఆంగ్లేయులకు సవరలు వారి సర్కారున చట్ట ప్రకారము
వాడుక నాణ్యేము. మన దేశమున పయిరుకోత కాలమునకు, మహా
స్నూలు కాలమునను, సవరలిద్దేశమునకు రవాణా చేయుదురు. ఆ
బంగారు మీది మోహమున దేశసస్య సమృద్ధినంతయు నర్పించి సవ
రలు కొందుము. మనకు వైశాఖ మాసమునను మాఘ మాసమునను
వివాహకాలములు. పంటలింటికితొలికోత మలికోత యయి రాగానే
యివన్నియు నమ్మి, అప్పుతీసి నగలు చేయించి, యున్నదంతయు వెచ్చిం
చెదము. అటు వెనుక సంవత్సరకాలము కష్టపడుదుము. పాశ్చాత్త్యుడు
ప్రత్తి మొదలగు పచ్చిపంటల నెత్తికొనిపోయి, తయారైన వస్తువుల
మనకు పంపి, పచ్చిపంటలకుఁ బాశ్చాత్త్యుఁడు వెచ్చించిన ధనమునకన్న
నధిక విలువమనయొద్దలాగును. ఇటుల మన ముభయత్ర భ్రష్టులమగు
చున్నాము. మందభాగ్యత బచ్చని నాణ్యేమున కాశపడి సస్యసమృద్ధి
సామాన్యజన దేహకష్టమును పరుల కర్పించుట యవ్యక్తము. దేశ
మున బంగారము మింటు యేర్పడి, దేశపు నైజవసతులకు నార్థిక
కల్పనము చేకూరువఱకును బంగారము మీదిభ్రమ మానవలయు.
అట్టి ధనమూల్యమునంతయు దేశపు పారిశ్రామికాభివృద్ధికి వెచ్చింపవల
యును. అపుడు వైశ్యులు స్వధర్మమును నెలకొల్పి భారతమండలి
యార్థిక విభవమును నెలకొల్పఁ గలుగుదురు.

ఫీస్ గూడ్సు వ్యాపారము.

ఈ వ్యాపారము ఎక్స్‌చేంజి కారణమువలన ముందువలె లాభ
కారి కాదు. కాననీయంశమును గుఱించి కొంత ధనమూల్యమును

వెనుకతీసి వృత్తిసంఘము లేర్పడి పారిశ్రామికబలమును చేకూర్ప
వలయు. అప్పుడు యువకులకు తగు పారిశ్రామికవిద్య కరపవలసిన
యావశ్యకత నేర్పడఁగలదు.ఒక్కొక్క యువకుడును దేశయార్థిక వైభవ
మును చేకూర్చఁకలవాఁడగును. దాపుడు ధనమునకంతయు విలువ యిను
మడించును. దేశమున నిట్టి పారిశ్రామికాభి వృద్ధి లేమిం జేసి, విద్యకు
విలువ తగ్గినదైనది. పారిశ్రామికాభివృద్ధికలిగిన విద్యకు తృష్ణవిశేషిం
చును. విద్యాజ్ఞానము, ధైర్యస్థైర్యములు కలుగును. దేశము తేజంబు
నొందును. భారతదేశము పారిశ్రామికజాతి కావలయు. ప్రస్తుతమున
జరుగు వ్యాపారములు నాయావర్తకులకు లాభకారిగా నుండవచ్చును.
కాన నా వ్యాపారముల విడనాడక వానికిఁ తోడుగ పారిశ్రామికాభి
వృద్ధి కార్యములకుఁ గడంగవలయు.ప్రస్తుతఃము హిందూదేశ పరిస్థితులు
ఆర్థిక రాజకీయేతర యంశములలో నిశ్చలముకాక యున్నవి. ఇట్టి
కాలమున ప్రపంచ స్థితిగతుల నెఱింగి వ్యాపారమునకుఁ దోడుగ పారి
శ్రామికాభివృద్ధికిఁ బూనవలయును.

ఇదిగాక వైశ్యులు,

1. కాయధాన్యములు.
2. బియ్యము.
3. నూనె నెయ్యి వగైరా చమురులు.
4. మిరపకాయలు.
5. పొగాకు.
6. నీలిమందు.
7. నల్లమందు.
8. ఇనుము,
9. కర్పూరము.
10. పిండిమిల్లు.
11. బెల్లము.

12. మందులు.
13. వక్కలు.
14. రంగులు.
15. స్టేషనరీ.
16. పింగాణి వ్యాపారము, మొదలగు వ్యాపారములు చేయుచున్నారు.

ఇవియుగాక దివాన్ బహదూరు తాటికొండ నంబెరుమాళ్లు శ్రేష్ఠి గారు తిరుచూరున అంపపుకోత వ్యాపారమును విశేషించియు చేయుచున్నారు. హాలండు కంపెనీవారి పెన్సిల్ ఫాక్టరి సుప్రసిద్ధమై యున్నది. హానుమాన్ కంపెనీవారి పెన్సళ్లు, సబ్బులు వగైరాలు వ్యాపారముననభివృద్ధి చెందుచున్నవి. ఏలూరుపురమున మ-రా-రా-శ్రీ, మోతే గంగరాజుగారి జూట్ మిల్సు పేరుకు వచ్చుచున్నది. బెజవాడ పురంబున రాజమహేంద్రవుర వాసులగు మట్టే సుబ్బరావుగారు స్థాపించిన రైసుమిల్సు ప్రశంసార్హము. కోస్తాలలో వైశ్యు లనేకము రైసుమిల్లులు కలిగియున్నారు.

అచ్చుకూటములు.

మదరాసుపురంబున వైశ్యు లచ్చుకూటములకుఁగూడ ప్రొప్రైటరులుగనున్నారు. దేశంబున భాషాజ్ఞాన మెక్కుడగుట దానంజేసి యఖిలవిద్యల తృష్ణ యధికమగుడు నచ్చుకూటములు ప్రశస్తముగా వృద్ధికివచ్చి జనమునకు చాల సహాయకారులుగ నుండగలవు.

ఈ పై పేరాలో పారిశ్రామిక విషయములో వైశ్య ప్రముఖులు పూనిక విషయము కొంతవఱకును వివరించితిమి. వీరి పూనికలు వైశ్యుల భావమండలికి సూచనగాఁ దలచెదము. ఈ క్రొద్దిప్రముఖుల వలెనె యావద్వైశ్యమండలి వారివారి జరుగుడల వ్యాపారమునకుఁ దోడుగ పారిశ్రామికాభివృద్ధికిఁ దోడుపడి వైశ్యమండలియందు నట్టి విజ్ఞానమునకు తృష్ణను, విలువను కలిగించెదరనియు నమ్ముచున్నాము.

మదరాసు యిన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటు గతసంవత్సరము స్టేటుమెంటు ననుసరించి సూపర్ టాక్స్ విధింపబడిన వ్యాపారములు.

	రూ
1. బ్యాంకింగు. (7)	2,78,326
వడ్డీ వ్యాపారము.	3,87.271
2. కట్టడములు, నేలలు	
3. కెమికల్సు	4,273
4. ప్రత్తి వడకుట, నేత	7,54,917
5. ప్రత్తి త్రొక్కుట వగైరా	2,81,716
6. ఇంజనియరింగ్	
7. పిండిమిల్లులు	
8. ఇన్సూర్యెన్సు	
9. ఇనుము, ఉక్కుపనులు	
10. 11. జూట్ ప్రెస్సింగ్	10,061
12. లాండింగ్, షిప్పింగ్ వేర్‌హౌసింగు	
13. మైనింగ్, నేలబొగ్గు	
14. ,, ఇతరలోహములు కిరసనాయిలు	14,105
15. పేపరు మిల్సు	
16. ప్రింటింగ్, పబ్లిషింగ్	393
17. స్టీమ్ నావిగేషను—సముద్రయానము	
18. ,, నదులు	
19. రైల్వే	96,853
20. టానరీలు, లెదర్ పనులు	22,061
21. ట్రామ్‌వేలు	13,108
22. ఫుల్లర్‌మిల్సు	
23. ఇతరములు	5,20,502

24.	పీస్‌గూడ్స్	2,13,167
25.	చక్కెర	1,97,383
		27,94,136

23-వ (ఇతరము) అంశము వివరము.

1.	మేనేజింగు కమీషన్	1,05,594
2.	ప్రొఫెషనల్ సంపాదనలు	62,161
3.	ఫారిన్ రిమిటన్సులు	1,01,759
4.	వేర్‌హౌస్	55.960
5.	కేబిల్సు	24,443
6.	సారాయిచేయుట	22,158
7.	హోల్‌సేల్ దిగుమతి ఎగుమతి	20,638
8.	సెక్యూరిటీలమీద వడ్డీ	17,143
9.	బిజినెస్	14,286
10.	సంబళములు	17,606
11.	యారన్ మర్చెంటులు	9,811
12.	కంపెనీ డైరెక్టర్లు	6,359
13.	కాఫిపనులు, కాఫి వర్తకము	5,297
14.	లుంగీ వ్యాపారము	6.632
15.	ప్రెషస్ స్టోనులు	3,954
16.	సంబళములు డివిడెండులు	4,616
17.	సైలాన్ వ్యాపారము	4,057
18.	వేఱుసెనగ	3,519
19.	ప్రాపర్టీ	2,378
20.	సిల్కు వ్యాపారము	4,702
21.	మాను	2,240
22.	న్యూస్ రిపేరు ప్రచురణ	3,566

23.	భూస్వాములు, అడవులు గృహనివేశములు	4,396
24.	అరణ్యములు	1,049
25.	ఉప్పువ్యాపారము	1,329
26	ధాన్యము, బియ్యము వ్యాపారము	1,860
27.	బ్యాంకర్లు జనరల్ మర్చెంట్లు, కమీషన్ ఏజంటు.	1,327
28.	కంపెనీలనుండి డివిడెండులు	1,703
29.	ఇంపోర్టు వ్యాపారములు	793
30.	ఇతర ధాన్యములు	652
31.		1,017
32.	చక్కెర వ్యాపారము	1,961
33.	హార్డువేరు	1,764
34.	ఐస్ వ్యాపారము	1,437
35.	గుఱ్ఱపు పందెములు	1,250
36.	నేలబొగ్గు	547
37.	ఇతరములు	538
		5,20,502

పై నుదాహరించిన యీ జాబితా వైశ్యప్రముఖు లేయే వ్యాపారము వృద్ధిలాభకరమో యెఱింగి యట్టి వ్యాపారము వృత్తులవిశేషించి మెలంగి, విశేషయార్థికసంపత్తి చేర్చడమయినది. అదియునుగాక నేయేవ్యాపారము లడుగంటి యున్నవో యెఱింగి వాటి లాభనష్టముల నారసి, వానిపెంపు చేయుదురనియు నాసంజేసి చేర్చడమైనది. ఒండొండువ్యాపారము వృత్తినింగూర్చి విరాళముగ వ్రాయుటచే గ్రంథవిస్తరమును, కాలాతీతమును యగుంగాని విద్వచ్ఛిఖామణులైన వైశ్య

ప్రముఖు లొండొండు వ్యాపారముయొక్క లాభనష్టములు, ఆవశ్యకతలు, అందులకు సాధనములు, విచారించి విమర్శించి ఘనోద్యమంబులఁ బూనవలయునని మాయాశయము.

ఆర్థికవిషయముల నటు పరిశ్రమపడుచు వైశ్యబృందమునకుఁ దేజముఁ గల్పించుచు, నితరవిషయంబులఁ గూడపాటుపడవలయునని మాకోరిక. వైశ్యబాలురకిట్టి యార్థికోత్పత్తి బోధకమగు విద్యఁగఱపి వైశ్యబృందమన్నను, పారిశ్రామిక హైందవజనమన్నను భేదములేక, వైశ్యులు భారతదేశపు యఖండ యార్థికసామ్రాజ్యము కల్పించి పారిశ్రామికోత్పత్తిసార్వభౌములు కావలయుననియు, విశ్వమునకంతయు వైశ్యమండలి గణ్యతకు రావలయు నని మాయాశయము. ఇట్లు పారిశ్రామిక వ్యాపారదశల యుత్తీర్ణులై మెలగునట్లు వారిబాలురఁజేయుటయొకాక, దేహబలమునందును మెన్నికకు వచ్చునట్లు చేయవలయు నని మాయాశయము. ఇటీవల పూనానగరములోని ఫెర్గ్యుసన్ కాలేజి ప్రొఫెసర్ లగు పరంజపిగారు చెన్నపట్టణమున ముచ్చటించుటలో కళాశాలబాలురెల్లయు, యూనివర్సిటీకోర్ (సిబ్బంది) లో చేరవలయునని యాందోళనము కావించిరి. వైశ్యమండలిలో ధనమునకు కొరంతలేని వైశ్యబాలురెల్లరును ముఖ్యముగ నీవిషయమును గమనింపవలయు. ఇది కళాశాలవిద్యార్థులకైన ప్రబోధము.

ఇదికాక దేశమున నవీనయాశయముల కునికిపట్టులగు యుద్యమంబులనెల్లఁ బాల్గొనవలయు. ఈ కోస్తాయందు బాలభటసంఘములన్నియు (boyscout movement) వాలంటియర్ కోర్లనియు కొన్ని కొద్దిసంవత్సరములుగ నవీనయుద్యమములు. వీటియందుఁ బూనికబట్టి పాల్గొనుటవల్ల బాలురకుమేధాతేజమును, నూతనవ్యక్తియు కలుగఁగలదు. కాననిట్టి నూతనోద్యమముల ముందంజవేసి, వైశ్యబాలురు నిలుపవలయును.

విద్యావిషయము:—

బాల్యమన చాలవినోదమైనదియు, చాలసంతోషకరమైనట్టియు కాలము. ఈకాలమున నేర్పడిన బుద్ధులే, తెలివితేటలే సామర్థ్యములే వెనువెనుక ఘనయాదర్శములకుఁ బాటుపడుటకు నాసక్తియు స్థైర్యమును యిచ్చును. కాన నీబాల్యదశను వృథాపుచ్చక, దేహబలమును తెలివితేటలను సంపాదింపవలసినకాలము. హైందవజనమునకు బాల్యమున సంస్కృతభాషయందు అభిజ్ఞానసంపాదనచే మార్చుట ఉగ్గుపాలు పోసినట్టులు. సంస్కృతభాష దేశభాషకు పునర్జీవితకారి. భాషాభ్యాసము భావప్రోదయకారి. కాన చాలమందిగ సంస్కృతయాంధ్రభాషల కావ్యనాటక వ్యాకరణాది గ్రంధముల నుత్తీర్ణులైరేని రాజ్యాంగభాషయగు ఆంగ్లేయము సులభసాధ్యము. స్వభాషలపూర్తిగ పాటుపడమి, యన్యభాషయందు నార్జించుజ్ఞానము విగతజీవియైన కట్టె. కాన తమస్వభాషల పూర్తి యభిమానము, పట్టుదలలకు బ్రప్రథమమునఁ బ్రయాసపడవలయు. అంతట యన్యభాషనేర్చుకొని నందులకు, తగుఫలము కలుగు భావమండలి విద్యుంభించును కాన నిందులకు పూర్వపు విలేజి వీధి పల్లెకూటములకు నూతనయాశయములరీతిని,పునర్జీవితము కల్పించి, సంస్కృతాంధ్రయాంగ్లేయముల వారివారి యిండ్లముందరనే యొండొండుగ్రామములోను పెంపుఁజేసి, ప్రస్తుత "ఎలిమెంటరీ" స్కూళ్లకు ప్రతిగ నొనర్పవలయు. తదుపరి యందుకందుకుఁ దగుమార్పుల వసతులచే దేశము నూతన తేజంబున వర్ధిల్లగలదు. డాక్టరు టాగూరుగారు యింగ్లీషున వ్రాసిన "ఆశ్రయసందేశములు" భావమండలి చక్కగ నాటుకొనఁగలవు. భారతదేశము నూతన తేజంబున మిన్నయై చెలగఁ గలుగు. బాలురకు చక్కని ప్రబోధల కావించి, వారల గొప్ప యాశయముల పెంచుటఁజేసి, వారు మనకు మిత్రు

లగుదురు. వైశ్య మండలికి నూతన తేజంబు కల్పింతురు. భారత మాతకు మనశ్శాంతి కల్పింపఁ గలుగుదురు. అట్లు కాకున్న, బాలురు ఘన యాశయముల వర్ధిల్లకున్న, వారు మనకు శత్రువు లగుదురు. వంశోద్ధారకులు కాఁజాలరు. మన జీవితసంపాదనము యన్యాయత్తమగును. మనము మనకే జీవించినవార మగుదుము. లేనిచో, మనకును,మనస్సునకుశాంతియు, నుత్సాహమునుకలుగదు.

—వైశ్యమండలికి కర్తవ్యములగు పనులు.—

భారతమండలి పారిశ్రామిక యార్థిక వైభవమును కల్పింప కంకణము కట్టుకొన వలసిన వారు వైశ్యమండలి వారు. దేశముననుండు నైసర్గికవసతులను, పచ్చి పంటల నన్యాయత్తము చేయకూడదు. వాని నన్నియు వారి వశముచేసికొని, ధనము వెచ్చించి, పారిశ్రామిక విద్యల గ్రహించి, దేశయార్థిక సంపత్తికి యధికరణులు కావలయును. ఈ కోస్తా యందు నొండొండు జిల్లాయందున సంఘీకరణ వ్యక్తి (Co-operative basis) వలన మూలధనము వెచ్చించి యచ్చటచ్చటనైసర్గిక వసతుల, పచ్చి పంటల వశముచేసికొని, యంత్ర శక్తినేమి, పారిశ్రామికాభి జ్ఞానము వల్లనేమి వాటిని కాపాడు కొనవలయు. మనస్సునకు తెంపు కలుగును. ధైర్యస్థైర్యములు కలుగును. విద్యకు విలువ హెచ్చును. విద్యార్థులకు నాతురత కలుగును. ప్రస్తుతమువలె విద్యావంతులగు బాలురు నిర్ధనులుగ నుండక, విజయనగరమున ప్రొఫెజర్ స్టాతామ్ ముచ్చటించినటుల నార్థికోప పత్తికి యుపకారకులునగుదురు. యుద్ధానంతరము విలోలతఁగాంచిన పాశ్చాత్య దేశములు, పునరభివృద్ధికి ఘన ప్రయత్నములు చేయు నిక్కాలమే మనకును సరియైన ముహూర్తము. ముహూర్తకాల మన్న నిమిషమాత్రము. ఇట్టి సమయమున నేమఁజిక్కితిమో-యిప్పటికే చాలవెనుక చిక్కినారము-యిక నేనాటికి

దుర్దశయే. ఇదియే దేశమున జాతీయసంస్కరణము (time for National reconstruction) లకు తగినకాలము. ఇదియే దేశమున నూతన వ్యక్తియాదర్శ భావాభ్యుదయములకు తగిన కాలము. (This must be the time of National Renaissance) భాషాజ్ఞానమున పుంజీకరింపుడు. వాణిజ్యమున నూతన యాదర్శములఁ గనుడు.

జిల్లా జిల్లా యందును (Chamber of Ccmmerce) వృత్తి సంఘముల, యుపసంఘములరీతి ఐక్యత చేకూర్చికొని పాటుపడుడు. (Trade union congression) వ్యాపార సంఘముల సమావేశముల గూడి యథాస్థితుల నారయుడు. నిద్రపోవుటకు కాలము గాదు చిల్లర పోట్లాటలకు కాలముకాదు. గుప్తరాజుల కాలము నాలోచింపుడు. అప్పటి యష్టదిగ్గజముల తలలెత్తి చూడుడు. అప్పటి యార్థికసంపత్తి యాలోచింపుడు. అప్పటి రాజ్యాంగపద్ధతుల గమనింపుడు. అప్పటి గ్రంథముల పరిశోధింపుడు. అందుల భావముల నారయుడు. స్వభాషల నభిజ్ఞానము కాంచుడు. భావమండలి తేజంబుఁగనుడు. అందుల పునరావృత్తియు, నూతనవ్యక్తియు గనుఁడు. చిల్లర బాహ్య విషయముల నుండు భేదముల గమనింపక, వస్తుస్థితి యోచింపుడు. దేశమునకు నూతన వృత్తిచే తేజంబు కల్పింపుడు. భారతమాతకు శాంతిఁగల్పింపుడు. వైశ్య మండలి మిన్నయై యప్పుడు చరింపఁగలదు ద్విజనామంబున వేదమునకు బ్రహ్మత్వమునకు వైశ్యులు సంబంధులు. వైశ్యనామమున ఆర్థికసంపత్తి యధికరణనిర్వహణత్వమున దదితరులకు సంబంధులు. కాననిట్టి సలక్షణముల నొప్పి సంపత్తున కొఱవలేక యుండు వైశ్యులు భారతదేశ తేజంబును మిన్నయై నెఱకొల్పఁ బూనకుండుట తగదు. శ్రీవాసవ కుమారీ ప్రబోధల నిర్వహింపుడు. పూర్వీకులవలె నాయూ పారిశ్రామిక, గోసంరక్షణులు పెంపుసేసి, దేశమును సుభిక్షముగా చేయుడు.

సంధ్యావందనము.

౧. ఆచమనము

౧. ఓమ్ కేశవాయ స్వాహా ౨. ఓమ్ నారాయణాయ స్వాహా ౩. ఓమ్ మాధవాయ స్వాహా ౪. ఓమ్ గోవిందాయ నమః ౫. ఓమ్ విష్ణవే నమః ౬. ఓమ్ మధుసూదనాయ నమః ౭. ఓమ్ త్రివిక్రమాయ నమః ౮. ఓమ్ వామనాయనమః ౯. ఓమ్ శ్రీధరాయ నమః ౧౦. ఓమ్ హృషీకేశాయ నమః ౧౧. ఓమ్ పద్మనాభాయ నమః ౧౨. ఓమ్ దామోదరాయ నమః ౧౩. ఓమ్ సంకర్షణాయ నమః ౧౪. ఓమ్ వాసుదేవాయనమః ౧౫ ఓమ్ ప్రద్యుమ్నాయ నమః ౧౬. ఓమ్ అనిరుద్ధాయ నమః ౧౭. ఓమ్ పురుషోత్తమాయ నమః ౧౮. ఓమ్ అధోక్షజాయ నమః ౧౯. ఓమ్ నారసింహాయనమః ౨౦. ఓమ్ అచ్యుతాయ నమః ౨౧. ఓమ్ జనార్దనాయ నమః ౨౨. ఓమ్ ఉపేంద్రాయ నమః ౨౩. ఓమ్ హరయే నమః ౨౪. ఓమ్ శ్రీకృష్ణాయ నమః.

౨. ప్రాణాయామము

ఓమ్ భూః, ఓమ్ భువః, ఓగ్ంసువః, ఓమ్ మహః, ఓం జనః, ఓమ్ తపః, ఓగ్ం సత్యం, ఓమ్ తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధియో యోనః, ప్రచోదయాత్, ఓమాపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

౩ సంకల్పము.

శ్రీమహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమాన స్యాద్యబ్రహ్మణో ద్వితీయపరార్థే శ్వేతవారాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భారతవర్షే, భారతఖండే, మేరోర్దక్షిణ దగ్భాగే

శ్రీశైలస్యాగ్నేయప్రదేశే కృష్ణా కావేర్యో ర్మధ్యదేశే అస్మిన్వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ... సంవత్సరే ... అయనే ... ఋతౌ ... మాసే ... పక్షే ... తిథౌ ... వాసరే శ్రీవిష్ణునక్షత్రే శ్రీవిష్ణుయోగే శ్రీవిష్ణుకరణే ఏవంగుణ విశేషణవిశిష్టాయాం శుభతిథౌ శ్రీ పరమేశ్వర ముద్దిశ్య మమోపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ... సంధ్యా ముపాసిషే ॥

౪ మార్జనము.

౧॥ ౧॥ ఓమ్ ఆపోహిష్ఠామయో భువః॥ ౨॥ ఓమ్ తా న ఊర్జే దధాతన॥ ౩॥ ఓమ్ మహేరణాయచక్షసే॥

౨ ॥౪॥ ఓమ్ యోవ శ్శివ తమో రసః ॥౫॥ ఓమ్ తస్యభాజయతేహనః ॥౬॥ ఓమ్ ఉశతీరివమాతరః॥

౩ ॥౭॥ ఓమ్ తస్మా అరంగ మా మవః ॥౮॥ ఓమ్ యస్యక్షయాయ జిన్వథ ॥౯॥ ఓమ్ ఆపో జనయథా చనః॥

౫ ॥౧॥ ప్రాతఃకాల జలప్రాశనమంత్రము.

సూర్యశ్చ మామన్యుశ్చమన్యుపతయశ్చ మన్యు కృతేభ్యః॥ పాపేభ్యో రక్షన్తామ్। యద్రాత్ర్యా పాపమకార్షమ్। మనసావాచా హస్తాభ్యామ్। పద్భ్యాముదరేణ శిశ్నా-రాత్రిస్త దవలుమ్పతు। యత్కించ దురితం మయి। ఇదమహమ్మామమృత యోనౌ। సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా.

౫॥ ౨॥ మాధ్యాహ్నిక జలప్రాశన మంత్రము.

ఆపః పునన్తు పృథివీం పృథివీ పూతా పునాతు మామ్-పునంతు బ్రహ్మణస్పతి ర్బ్రహ్మపూతా పునాతు మామ్-యదుచ్ఛిష్ట మభోజ్యం యద్వాదు శ్చరితం మమ-సర్వం పునంతు మా మాపో సతాఞ్చ ప్రతిగ్రహగ్గ్ స్వాహా॥

సాయంకాల జలప్రాశన మంత్రము.

అగ్నిశ్చమామన్యుశ్చమన్యుపతయశ్చమన్యుకృతేభ్యః - పాపేభ్యో రక్షంతామ్ । యదహ్నపాపమ కార్‌షమ్ । మనసావాచా హస్తాభ్యామ్। పద్భ్యాముదరేణశిశ్నా। అహస్తదవలుమ్పతు-యత్కించ దురితంమయి-ఇదమహంమామ మృతయోనౌ సత్యేజ్యోతిషి జుహోమి స్వాహా॥

అర్ఘ్యము.

ఓమ్-భూర్భువస్సువః । ఓమ్-తత్సవితు ర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్॥

మాధ్యాహ్నికార్ఘ్యప్రదాన మన్త్రము.

హగ్ంసశ్శుచిషద్వసు రన్తరిక్షసద్ధోతావేదిష దతిథిర్దురోణసత్ నృషద్వరసదృత సద్వ్యోమస దబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్.

ప్రదక్షిణము.

సావాదిత్యో బ్రహ్మ - జపము.

ఓమ్.

శ్రీరస్తు.

మంత్రపుష్పము.

ఓమ్. ధాతా పురస్తాద్యముదాజహార
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః।
తమేవం విద్వానమృత ఇహభవతి
నాన్యః పంథా అయనాయ విద్యతే.

1. సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం, విశ్వం నారాయణం దేవ మక్షరం పరమంపదం.

2. విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిం విశ్వ మేవేదం పురుష స్తద్విశ్వ ముపజీవతి.

3. పతిం విశ్వస్యా త్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతం నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం.

4. నారాయణపరో జ్యోతి రాత్మా నారాయణః పరః, నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః॥ నారాయణ పరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః

5. యచ్చ కించి జగత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః

6. అనన్త మవ్యయం కవిగ్ం సముద్రేన్తం విశ్వ శంభువం పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయంచా ప్యధోముఖం.

7. అధో నిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యా ముపరితిష్ఠతి, జ్వాల మాలాకులం భాతి విశ్వస్యాఽయతనం మహత్.

8. సన్తతగ్ం శిలాభి స్తు లంబత్యా కోశ సన్నిభం, తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మింత్సర్వం ప్రతిష్ఠితం.

9. తస్య మధ్యే మహానగ్ని ర్విశ్వార్చిర్విశ్వతో ముఖః సోఽగ్రభుగ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః । తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మయ స్తస్య సంతతా.

10. సన్తాపయతి స్వందేహ మాపాదతల మస్తకః । తస్యమధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః॥

11. నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా, నీవారశూకవ త్తన్వీ పీతాభాస్వ త్యణూపమా॥

12. తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః సబ్రహ్మా స్సశివ స్సహరి స్సేన్ద్ర స్సోఽక్షరః పరమస్స్వరాట్.

"యోఽపాం పుష్పం"

13. యోఽపాంపుష్పమ్ వేదపుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్భవతి చన్ద్రమావా అపాంపుష్పం।పుష్పవాన్ప్రజావాన్ పశుమాన్భవతి। యఏవంవేద॥

14. యోఽపామాయతనంవేద। ఆయతనవాన్। భవతి । అగ్నిర్వా అపా మాయతనం। ఆయతనవాన్ భవతి, యోఽగ్నే రాయతనం వేద। ఆయతనవాన్ భవతి, అపోవా అగ్నే రాయతనం, ఆయతనవాన్ భవతి యఏవం వేద॥

15. యోఽపామాయతనం వేద, ఆయతనవాన్ భవతి వాయుర్వా అపామాయతనం వేద । ఆయతనవాన్ భవతి, ఆపో, వై వాయోరాయతనం ఆయతనవాన్ భవతి, యఏవం వేద॥

16. యోఽపామాయతనం వేద। ఆయతనవాన్భవతి, అసౌ వై తప న్నపా మాయతనం, ఆయతనవాన్ భవతి, ఆపోవా అముష్యతపత ఆయతనం। ఆయతనవాన్ భవతి। యఏవం వేద॥

18. యోఽపామాయతనంవేద, ఆయతనవాన్ భవతి, నక్షత్రాణివా అపా మాయతనం, ఆయతనవాన్ భవతి, అపోవై నక్షత్రాణా మాయతనం, ఆయతనవాన్ భవతి। యఏవం వేద॥

19. యోఽపామాయతనం వేద, ఆయతనవాన్ భవతి। పర్జన్యోవా అపామాయతనం, ఆయతనవాన్భవతి, యః పర్జన్యస్యా యతనం వేద, ఆయత నవాన్ భవతి, ఆపోవై పర్జన్యస్యాయతనం । ఆయతనవాన్ భవతి, యఏవం వేద॥

20. యోఽపామాయతనం, వేద। ఆయతనవాన్ భవతి, సంవత్సరోవా అపామాయతనం। ఆయతనవాన్ భవతి। యస్సంవత్సరస్యాఽయతనంవేద, ఆయతనవాన్ భవతి। ఆపోవై, సంవత్సరస్యాయతనం, ఆయతనవాన్ భవతి, యఏవం వేద॥

21. యోఽప్సునావం। ప్రతిష్ఠితాం వేద, ప్రత్యేవ తిష్ఠతి.

22. కిం తద్విష్ణో ర్బల మాహుః కాదీప్తిః కింపరాయణం। ఏకో యద్ధారయ ద్దేవః। రేజతీ రోధసీ ఉభే.

23. వాతా ద్విష్ణోర్బలమాహుః। అక్షరాద్దీప్తి రుచ్యతే । త్రిపదా ద్ధారయద్దేవః యద్విష్ణో రేక ముత్తమం।

24. రాజాధి రాజాయ ప్రసహ్యసాహినే, నమో, వయం వైశ్రవణాయ కుర్మహే, స మే కామాన్ కామ కామాయ మహ్యం। కామేశ్వరో వైశ్రవణో దదాతు కుబేరాయ వైశ్రవణాయ, మహారాజాయనమః॥

25. ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయుః ఓం తదాత్మా, ఓం తత్సత్యం, ఓం తత్సర్వం ఓం తత్పురోం నమః

26. అన్తశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు । త్వం యజ్ఞస్త్వం వషట్కార స్త్వ మిన్ద్ర స్త్వగ్ం రుద్ర స్త్వం విష్ణుస్త్వం బ్రహ్మ త్వం ప్రజాపతిః.

27. త్వంతదాప ఆపోజ్యోతీరసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం.

28. ఈశాన స్సర్వవిద్యానా మీశ్వర స్సర్వభూతానాం, బ్రహ్మాధి పతిర్, బ్రహ్మ ణోఽధిపతిర్ బ్రహ్మాశివోమేఅస్తు సదాశివోం॥

29. తద్విష్ణోః పరమం పదగ్ం సదాపశ్యన్తి సూరయః । దివీవ చక్షు రాతతం॥

30. తద్విప్రాసో, విపన్యవో । జాగృవాంసస్సమిన్ధతే। విష్ణోర్య త్పరమం పదం॥

31. ఋతగం౯ సత్యం పరం బ్రహ్మపురుషం కృష్ణపింగలం! ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమోనమః॥

32. నారాయణాయ విద్మహే వాసుదేవాయధీమహి । తన్నో విష్ణు ప్రచోదయాత్. ఆకాశాత్పతితం తోయంయథాగచ్ఛతిసాగరం సర్వదేవనమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి.

సమాప్తః

ఇ౯కమ్‌టాక్సు ఆక్టు.

(1922- నెం. 11)

ఇ౯కమ్‌టాక్సు, సూపర్‌టాక్సు చట్టనిబంధనల జతపఱచి, మార్పులచేయవలసినది యుక్తముగాఁ దోచినందున, యీ దిగువరీతిన శాసింపబడినది:—

ఇ౯కమ్‌టాక్సు చార్జి.

3. వచ్చుబడి పన్నుచార్జీ చేయుట:—ఇండియా సామ్రాజ్య చట్ట నిర్మాణ సభయొక్క యే ఆక్టు అయినను అస్సెసీ మొత్తం వరుంబడి అనుబంధముగా యేరేటుగాని, రేటులగాని యే సంవత్సరము నయిన యి౯కమ్‌టాక్సు విధింపవలయునన్న, ప్రతిఆసామీయొక్కయు, కంపెనీ, ఫర్మ, అవిభక్త హిందూకుటుంబము యొక్కయు, జరిగిన సంవత్సరపు వరుంబడి, లేక లాభాదాయముల మీఁద యీ చట్టపు ప్రోవిజన్లకు లోబడి, అనుబంధించి పన్నును ఆరేటువంతునగాని, ఆరేటుల వంతునగాని, ఆ సంవత్సరమునకు చార్జి చేయవలసినది.

4. ఆక్టు చలామణి:—(1) ఇకపైన వ్యతిరేకముగా కనుపరచి యున్న తప్ప యీ ఆక్టు—6వ సెక్షను లో విశదించబడిన, చేర్పబడిన యావత్తు వరుంబడి, లాభాదాయములకు చలామణి కలదు. బ్రిటీషు యిండియాలో యే యాధారమున కలిగిన, చేరిన, ఉత్పత్తియయిన, పొందినను లేక యీ ఆక్టు ప్రొవిజనులకు లోబడి బ్రిటిషు యిండియా

లో కలిగినట్టు గాని, ఉత్పత్తి యయినట్టు గాని, పొందబడినట్టు గాని భావింపబడినయెడలను, (2) బ్రిటిషు యిండియాలో నివసించు ఒక ఆసామికి బ్రిటిషు యిండియాకు వెలుపల కలిగిన లేక ఉత్పత్తియయిన 'బిజినస్' లాభాదాయములు, బ్రిటిషు యిండియాలో పొందబడిన లేక తేబడిన ఆసంవత్సరపు లాభాదాయములుగ భావింప బడవలయును. అట్లు ఆసంవత్సరమున కలిగినను, ఉత్పత్తికాక పోయినను, అవి కలిగిన లేక ఉత్పత్తి అయిన మూఁడు సంవత్సరములలోగ పొందినను, తేబడినను,

షరా:—బ్రిటిషు యిండియా జత పరుపబడిన బాలెన్సు షీట్‌లో లెఖ్ఖ చేయబడిన అంశము మాత్రమునసే, బ్రిటిషు యిండియాకు వెలుపల కలిగిన లేక ఉత్పత్తియయిన లాభాదాయములు ఈసబ్ సెక్ష౯ తాత్పర్యమున బ్రిటిష్ యిండియాలోనికి పొందబడినట్టు గాని, తేబడినట్టు గాని భావింప బడజాలవు.

(3) ఈ ఆక్టు యీక్రింది తరగతుల వరుంబడికి అనుసరించదు:—

(i) మత, ధర్మాదాయముల పూర్తివినియోగమునకై ట్రస్టుక్రింద గాని యితరచట్టనిబంధనల ననుసరించి గాని యుండు ఆస్తినుండియు, అట్లు ఆపనులకుగా కొంత భాగము మాత్రము వినియోగించిన ఆస్తి విషయములో ఆవిధముగ వినియోగ పడినట్టి గాని, లేక అట్టి వినియోగమునకు ప్రత్యేక పరుపబడినట్టి గాని వరుంబడియును,

(ii) స్వాయిష్టాను సారపు విరాళములనుండి రాబడి, మతవిషయు, ధర్మ కార్యములకు మాత్రము వినియోగపడు మత లేక ధర్మ ప్రతిష్ఠాపనల వరుంబడియును,

(iii) లోకల్ అథారటీలయొక్క వరుంబడియును,

(iv) 1897 సంవత్సరపు ప్రావిడెంటు ఫండు ఆక్టుకు లోబడిన యెట్టి ప్రావిడెంటు ఫండు సొత్తు అయినట్టి గాని లేక ఉంపబడ్డ గాని సెక్యూరిటీల నుండి గాని లేక 1912 సంవత్సరపు ప్రావిడెంటు యిన్సూర్యరన్సు సొసయిటి ఆక్టుకు లోబడియుం

డునట్టి గాని లేక యీ ఆక్టువల్ల 'ఎక్జంప్టు' చేయబడక యున్న అనుసరించినట్టి గాని ప్రావిడెంటు యిన్స్యూరెన్సు సొసైటీ వాటినుండియు వడ్డీయు,

(v) పెన్షన్ పూర్తిగాగాని లేక కొద్దిభాగమునను మొత్తముచేయబడిగాని లేక మరణకారణముచేతను లేక గాయములచేగాని కాంపెన్సేషన్‌గా మొత్తముచేయుబడిగాని, ఇన్షూరన్సు పాలిసీపేమెంటుగా గాని, లేక, ప్రావిడెంటు ఫండుకు సంబంధించి చందాదారు జమకు మొత్తమైన నిలవగా గాని అయిన అసలు మొత్తమును,

(vi) ఆదాయమునకుగాచేయుపనివల్లగాని, ఆ ఒక ఆఫీసు డ్యూటీ జరుపడమునకై అవశ్యముగాను, పూర్తిగాగాని వ్యయము చేసినఖర్చులకుగా ప్రత్యేకముగా నివ్వబడిన, స్పెషల్ అలవెన్సుగాని, ఫలముగాని, మామూలుగాని,

(vii) వ్యాపారమువల్లనైనను, ఉద్యోగనిర్వర్తనములోను, ఉద్యోగము, వృత్తి, వ్యాయామములో కలుగక అట్టివి ఆకస్మికమైయుండి, మరల మరల నేర్పడకుండియును, నౌకరిజీతమునకు చేరనట్టియు అట్టివరుంబడియు,

(viii) వ్యవసాయము వల్ల కలుగు వరుంబడియు,

ఈ సబ్-సెక్షన్‌లో "ధర్మకార్య" మనగా అందు బీదలకు, విద్యకు, మెడికల్ రిలీఫ్ కుసర్వజనమునకుపయోగపడు కార్యమునకై వినియోగమును అందుజేరుచున్నది.

డిఫనిషన్లు.

ఈ ఆక్టులో విషయమునకు, సందర్భమునకు గాని విరుద్ధము లేకున్నయెడల,

1. వ్యవసాయ వరుంబడి యనగా

(a) బ్రిటీషు ఇండియా రివిన్యూకుగా అచ్చుకోవలసినదిగానుండినప్పటికిని, గవర్నమెంటు ఉద్యోగస్థులవలన విధింపబడి, వసూలుచేయ

బడు లోకల్ రేటుకులోబడియుండునట్టిన్నీ, వ్యవసాయపనులకుగాను పయోగపడుచుండు భూమియొక్క రెంటుగాని రెవిన్యూగాని (పన్ను, తరువులు.)

(b) అట్టిభూమినుండి యుత్పత్తియగు వరుంబడి

(i) వ్యవసాయము; లేక,

(ii) (A) వ్యవసాయదారుడుగాని, ధాన్యగుత్తమక్తాదారుగాని తానుపండించినట్టిగాని, తనకు వసూలైనట్టి పంటను సాధారణముగ బేరము, అంపడికెత్తడమునకు చేయుపనులు,

(c) అట్టిరెంటుగాని రివిన్యూగాని పొందు ఆసామికి స్వంతముగానుండి నివసించునట్టియుగాని, వ్యవసాయదారుడుగాని ధాన్యగుత్త మక్తాదారుడు గాని వసించునట్టిగాని ఏవిధమైన కట్టడముయొక్క వరుంబడిగాయుండి, బి క్లాజు II, III, సబ్ క్లాజులలో నుడువయుండబడ్డరీతి వ్యవహరింపబడు.

(ii) (B) సబ్ క్లాజులోకనుపరచినపనులు తప్ప మరియేమియుచేయక తాను పండించినట్టి గాని, ధాన్య గుత్తగ పొందినట్టి గాని వ్యవసాయదారుడైనను, మక్తాదారు గాని విక్రయించడము,

(సి) బిక్లాజులో II,III సబ్ క్లాజులో చెప్పబడినటుల సరి పరచబడినట్టియు పంటగాని, గుత్తగాని చెందగలిగిన వ్యవసాయదారుడు గాని, మక్తాదారు గాని నివసించునట్టి గాని, లేక అట్టి భూమి రెంటునుగాని, రివిన్యూ గాని పొందు స్వంతదారుడు నివాసము చేయునట్టి యేవిధమైన కట్టడపు వరుంబడియు,

(షరా) ఆభూమియందే గాని లేక చేరుదలగా గాని యుండు కట్టడముగా నుండి రెంటులేక రెవిన్యూ చెందునట్టి గాని వ్యవసాయదారుడుగా నుండునట్టి గాని అట్టి భూమియందుండు హక్కువలన ధాన్య గుత్త పొందునట్టి వాడు గాని ఆ కట్టడమును నివాసస్థలముగ గాని. ధాన్య కణజముగా గాని యితరచేరుదల కట్టడముగా గాని అవశ్యపెట్టుకొంటే తప్ప.

(2) అస్సెసి అన ఇన్‌కమ్‌టాక్సు చెల్లించవలసినవారు.

(3) అసిస్టెంటు కమిషనర్ అనగా 5వ శెక్షనును అనుసరించి యిన్‌కమ్ టాక్సు అసిస్టాంటు కమిషనర్‌గా నియమింప బడిన మనిషి.

(5) కమిషనర్ అన—5వ సెక్షన్ క్రింద యిన్‌కమ్‌టాక్సు కమీషనరుగా నియమింపబడినవారు.

(6) 'కంపెనీ' యనగా 1913 సం. యిండియన్ కంపెనీల ఆక్టులో డిఫైన్ (నిర్ణయము) చేసినట్టిగాని, లేక యేదేని బ్రిటిషువారి అధీన దేశముల చట్టనిర్మాణసభ ఆక్టు ననుసరించి గాని, లెటర్స్ పేటంటు మూలముగా గాని, రాయల్ చార్టర్ వల్ల గాని, పార్లమెంటు ఆక్టుననుసరించి గాని, యేర్పడినట్టి గాని లేక కంపెనీ.

బ్రిటిషుయిండియాలో వ్యాపారము చేయు విదేశసంఘము గానుండి, ఇన్‌కార్పొరేట్ అయినను, కాకున్నను, లేక దాని వ్యాపారపు ముఖ్యస్థలము (పెద్దగిడ్డంగి) బ్రిటిష్ యిండియాలో నున్నను, లేకున్నను, యిన్‌లాండు రివిన్యూ బోర్డువారు సాధారణమైనట్టి గాని, ప్రత్యేకహుకుమ్ వల్ల గాని యీ ఆక్టు వ్యవహారణకై కంపెనీలని తీర్మానింపబడినవి కూడ ఇందు చేరగలవు.

(7) ఇంకమ్ టాక్సు ఆఫీసర్ అనగా, సెక్షన్ 5ను అనుసరించి యిన్‌కమ్ టాక్సు ఆఫీసరుగా నియమింపబడిన మనిషి.

(8) 'మేజిస్ట్రేటు' అనగా ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు గాని, క్లాసు మేజిస్ట్రేటు గాని లేక లోకల్ గవర్నమెంటు వల్ల యీ ఆక్టుకు విరోధమైన నేరముల విచారించుటకు ప్రత్యేకముగా అధికార మివ్వబడిన 2 వ క్లాసు మేజిస్ట్రేటు గాని.

(9) ఆసామీ అనుటలో, హిందూజన అవిభక్త కుటుంబము చేరుచున్నది.

(10) 'విధాయకమైన' అనగా యీ చట్ట నిబంధనమువల్ల విధాయకమైనవి.

(11) జరిగిన సంవత్సరము అనగా,

(a) జరిగిన సంవత్సరమనగా అసెస్ మెంటు చేసిన సంవత్సరమునకు ముందు సంవత్సరము మార్చి 31 వ తేది వరకు సరిపోయ్యే 12 నెలలు, లేక మార్చి 31-వ తేది గాక వేరు తేదికి సంవత్సరకాలముపూర్తి అయి, అందు 12 నెలలో ఒక తేదికి 'అస్సెసీ' లెఖ్ఖలు పూర్తిఅయియున్న యెడల, అప్పుడు అస్సెసీ వసతి ప్రకారము లెక్క పూర్తి అయిన ఆ తేదికి సరిపోయ్యే 12 మాసములు.

షరా:—ఒకసారి యీవిధముగా తనయిష్టము చొప్పున జరిగియున్న యెడల, యిన్‌కమ్‌టాక్సు ఆఫీసర్ అనుమతిన, అతనికి యుక్తముగాతోచేషరత్తులం బట్టి తప్ప "జరిగిన సంవత్సరము" అను ప్రత్యయము భావమునకు విరోధముగా మరియొక తూరి మార్చకూడదు.

(b) ఒక ఆసామి, వ్యాపారము, కంపెనీ లేక ఒక తరగతి ఆసామి, వ్యాపారము, కంపెనీ విషయములో యిన్‌లాండు రెవిన్యూ బోర్డువారుగాని, వారి అధికారమున అధికారము పొందినవారుగాని తీర్మానము చేయునట్టికాలము.

(12) ప్రధానఆఫీసరు:—లోకల్ అథారటి, కంపెనీ, యితరవిధమైన పబ్లికుజనము లేక సంఘమునకుగాని ఉపయోగించునపుడు,

(a) ఆఅధికారమునకు, కంపెనీకి, జనమునకు, సంఘమునకు చేరిన సెక్రటరి, ట్రెజరరు, మేనేజరు లేక ఏజెంటు.

(b) ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు అతనిని ప్రధానఆఫీసరుగా గమనించు భావమున నోటీసు సాదరుచేసిన ఆ అధికారము, కంపెనీ, జనసంఘమునకు సంబంధించిన ఎట్టిమనిషియు,

13. పబ్లికుసర్వెంటు—ఇండియన్ పీనల్‌కోడులో కనుపరచిన యదే అర్థము.

14. రిజిస్టర్డు ఫర్మ్సు:—భాగంకత్తుపత్రము మూలముగా

నేర్పడి ఒక్కొక్కరి భాగముస్పష్టముగ కనుపరచి, అట్లు కనుపరచిన (విధించుకొనిన) ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరువద్ద రూల్సుర్ త్యా రిజిష్టరుచేయ బడినట్టి ఫర్ము.

15. మొత్తము వరుంబడి (టోటల్ యిన్‌కమ్) అనగా యీ ఆక్టుకులోబడియుండి, 16 వ సెక్షన్ ప్రకారము లెక్కచేయబడి ఆధార ములనుండి రాబడియగు వరుంబడి, ఆదాయలాభములు మొత్తము సొమ్ము.

16. అన్‌రిజిస్టర్డుఫర్ము:—అనగా రిజిష్టరు ఫర్ముకానట్టిఫర్ము.

6. పన్నువిధింపబడగల వరుంబడి.

ఇన్‌కమ్‌టాక్సు చార్జీచేయబడిన ఇన్‌కమ్ అంశములు:—

1. సంబళములు.
2. సెక్యూరిటీలమీాద వడ్డీలు.
3. ఆస్తి.
4. వ్యాపారము.
5. ఉద్యోగ సంపాద్యములు.
6. యితర ఉత్పత్తి ఆధాగములు.

7. సంబళములు:—1. సంబళములక్రింద అస్సెసీపన్ను చెల్లించవల సినది. గవర్నమెంటు పక్షమునగాని, లోకల్ అథారటీవల్లను, కంపెనీ, ఇతర పబ్లీకుబాడీ, సంఘములేక ప్రైవేటు నౌకరీ అధికారి వల్లగాని పక్షమునగానియై, సంబళముగానైన, కూలి మొత్తమునకు గాని చేర్చి గాని, బదులుగాగాని, యివ్వబడుసంబళము, కూలిధనము, పెన్షన్, గ్రాట్యూయిటీ, సంవత్సరకట్టడీ, ఫీజు, కమీషనులు, మామూళ్లును,

షరా:—గవర్నమెంటు అధికారమువల్ల వెనుక యివ్వబడు సంవత్సర కట్టడీలకుగానైనను, భార్యబిడ్డల పోషణమునకైగాని, ఆ సామి జీతములోనుంచి విరుగగోయబడినట్టియు, అట్టిమొత్తము జీత ములో 6 వ భాగమునకు మించకుండా ఉన్నయెడల అట్టిమొత్తము పన్నుకు జవాబుదారీ లేదు.

2. ఈతరగతిలో బ్రిటిష్ యిండియాలో పన్నుకు లాయఖ్ అయిన వరుంబడి, ఇండియాలో నేభాగములో నివసించినను, చక్ర వర్తిగాని, ఉద్యోగియైనను, బ్రిటిషుసబ్జక్టుఅయిననుగవర్నమెంటు వల్లగాని, గవర్నర్ జనరల్—ఇన్—కౌన్సిల్‌వల్ల నియమింపబడిన లోకల్ అథారటీవల్లగాని యివ్వబడినయెడల అట్టి వరుంబడిపన్నుకు బాధ్యత కలిగియుండును.

8. సెక్యూరిటీలమీాదవడ్డీ:—సెక్యూరిటీలనుండి వడ్డీ అనే తర గతిక్రింద యిండియాగవర్నమెంటు లేక లోకల్‌గవర్నమెంటు సెక్యూ రిటీలనుండియు, లోకల్ అథారటీ లేక కంపెనీవల్లగాని వాటికి బదు లుగాగాని యివ్వబడిన ధనమునకుగానుండు డిబెన్చురులు లేక యితర సెక్యూరిటీలనుండి పొందబడు వడ్డీమొత్తమునకు అస్సెసీపన్ను చెల్లింప బాధ్యుడైయున్నాడు

9. (i) ఆస్తి (ప్రాపర్టీ):—'ప్రాపర్టీ' తరగతిక్రింద తన స్వంతపు కట్టడ ములుగాని, అందుకుచేరుదలస్థలమైనట్టిగాని సంవత్సర కిమ్మత్తు న్యాయమైనవిలువమీాద (తన వ్యాపారమునకై తాను నివసించునట్టి ఆ 'ప్రాపర్టీ'లోనిభాగములు తప్ప, యీాక్రింద వివరింపబడిన అలవెన్సులుపోగా) పన్ను అస్సెసీ చెల్లింపబాధ్యుడు.

(ii) ప్రాపర్టీ స్వంతదారు అనుభవములోనుండి, లేక బాడుగకు విడిచిపెట్టి, తాను రిపేరుఖర్చులు పెట్టుకొనేటట్టు ఒప్పుకొని యుండినయెడల అట్టివిలువలో 6 వ భాగము.

బాడుగదారు అనుభవములోనుండి తాను రిపేరుఖర్చులు భరించేటట్టు ఒప్పుకొని యుండినయెడల, అట్టి విలువలో 6 వ భాగ మునకు మించకుండా, అట్టివిలువ మొత్తమునకున్నూ, కాపురస్థుడిచ్చే బాడిగె మొత్తముపోబడి మొత్తమును,

(iii) నష్టము, నాశమునకుగా ప్రాపర్టీని యిన్‌షూర్‌చేయుటకై చెల్లించిన సంవత్సర ప్రిమియమ్ మొత్తము.

(iv) ఆదుమానము, తాకట్టు, స్థలంబాడుగకు, అట్టిఆస్తి బాధ్యత కలిగియుండినయెడల అట్టి ఆదుమానము, ఛార్జి, గ్రౌండు రెంటుమీద వచ్చు వడ్డీయును,

(v) ఆప్రాపర్టీని గురించి లాండురెవిన్యూకుగా చెల్లించిన మొత్తములు.

(vi) కలెక్షన్ ఛార్జీలకై విధాయకమైన మాక్సిమమునకు హెచ్చని మొత్తము.

(vii) వేకన్సీలవిషయములో, ఆయాయంశమునుబట్టి, ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు తీర్మానముచేయుమొత్తము: యీసబ్ సెక్షన్‌క్రింద వచ్చును.

షరా:—అలవెన్సులు మొత్తము సంవత్సరము విలువకు మించకూడదు.

2. ఈసెక్షన్ ఆవశ్యకతలకు 'సంవత్సరవిలువ' అనగా సంవత్సరం సంవత్సరం సదరు ఆస్తి బాడుగకు విడిచిపెట్టగలమొత్తము.

స్వంతదారు తనకాపురమునకై తన ఆధీనములో పెట్టుకొని యుండినయెడల, స్వంతదారు పూర్తివరుంబడిలో 10 వ భాగమునకు మించకూడదని యీసెక్షన్ ఆవశ్యకతలను గమనింపవలయు.

10. (1) 'బిజినెస్' క్రింద అస్సెసీ చెల్లించవలసిన పన్ను తాను జరిపించే లావాదేవివల్ల వచ్చు లాభాదాయములకు,

(2). ఈక్రింది అలవెన్సులు త్రోసివేసి, అట్టి లాభాదాయముల లెక్కపెట్టవలయును.

(i) అట్టి 'బిజినెస్' జరుపబడునట్టి ఆప్రదేశముయొక్క బాడుగ, అట్టి స్థలములో విశేషభాగము అస్సెసీ తనకాపురమునకు ఉపయోగించుకొంటే తప్ప, యీక్లాజుక్రింద 'అలవెన్సు' అట్లు ఉపయోగించుకొనబడే సదరు భాగమును పోగా ఇన్‌కమ్ టాక్సు ఆఫీసరు నిర్ణయించే అట్టిమొత్తము.

(ii) రిపేర్ల విషయములో అస్సెసీ ఆనివేశములో బాడుగదారు మాత్రమునై, అట్టి రిపేరుఖర్చులు తానే భరించుకొనేలాగు ఒప్పుకొని యుండినపుడు, అట్లు అస్సెసీ తనకాపురమునకు విశేషభాగము ఉపయోగించుకొనేయెడల, అందుకు తగుభాగము త్రోసివేసి, చెల్లించగల మొత్తములో మిగత.

(iii) 'బిజినెస్'కుగా అప్పుతీసిన మొత్తము విషయములో, దానిమీద చెల్లించవలసిన వడ్డీ వచ్చిన లాభములను యేవిధముగాని ఆధారపడియుండనియెడల, చెల్లించిన వడ్డీ మొత్తము.

షరా:—మ్యూచుయల్ బెనిఫిట్ సంఘములలో షేరుహోల్డరులకు గాని సబ్‌స్క్రైబరులకుగాని అప్పుడప్పుడు చెల్లించవలసినట్టుగా ఏర్పాటు కాబడిన చందాలు, యీక్లాజునుబట్టి అప్పు తీసుకొనబడిన 'క్యాపిటల్'గా భావింపబడవలెను.

(iv) 'బిజినెస్' పనులకుగా ఉపయోగపడు బిల్డింగులు, మెషనరీ, ప్లాన్టు, ఫర్నిచర్, స్టాకులు, స్టోరులకుగలిగే నాశనముగాని, నష్టమునకుగాని ప్రతిగా యిన్షూరన్సు చేయబడినపక్షమున అట్లు ప్రీమియమ్‌గా చెల్లింపబడుమొత్తము.

(v) అట్టి బిల్డింగులు, మెషనరీ, ప్లాన్టు, ఫర్నిచరులకు అప్పుడప్పుడు జరుగగల మరమ్మతులకు ఆలెఖ్ఖన చెల్లింపబడే మొత్తము.

(vi) అస్సెసీ ఆస్తిగాయుండినట్టి బిల్డింగులు, మెషనరీ, ప్లాంటు, ఫర్నిచరుల డిప్రీషియేషన్ విషయములో, ఆయావిషయములో, ఆయాతరగతి విషయములలో నిర్ణయింపబడేటట్లు అస్సెసీకి అయ్యే అసలు ఖర్చులో అట్టిపెర్సంటేజికి యీడైన మొత్తము.

షరా:—

(a) నిర్ణయింపబడిన వివరములు తెలుపబడవలెను.

(b) ఆసంవత్సరమునకు చార్జిచేసేటట్లు లాభాదాయములు లేకున్నను, లేక అట్లు చార్జీచేయబడు లాభాదాయములు అట్టి అలవెన్సుకు తగ్గే కారణమునను, అట్టి అలవెన్సు ఆ సంవత్సరములో యిచ్చుటకు లేకున్నయెడల ఆ యాసందర్భమునుబట్టి అట్లు యివ్వబడనట్టి అలవెన్సుగాని, అందు భాగాంశముగాని మరుసంవత్సరము అలవెన్సులో భాగముగాచేర్చి, ఆసంవత్సరం 'డిప్రీషియేషన్ అలవెన్సు' మొత్తములో చేర్పబడవలెను. అట్లనే ఆసంవత్సరము అలవెన్సుగా భావింపబడేటట్లుగా ఆసంవత్సరం అట్టి అలవెన్సులేకున్నను అటులనే ఒక్కొక్క వెనుకటిసంవత్సరమును,

మరియు,

(c) ఈ ఆక్టుక్రిందగాని, యిందువల్ల రద్దుచేయబడే ఆక్టుక్రిందగాని, 1886 సం. ఇన్‌కమ్‌టాక్సు ఆక్టుక్రిందగాని వచ్చే అన్ని అలవెన్సుల మొత్తము, ఆయాసందర్భములో బిల్డింగులకు, మెషనరీ, ప్లాంటు, ఫర్నిచెరుకు, అస్సెసీకి అయ్యే అసలు ఖర్చుకు హెచ్చగూడదు.

(vii) ఉపయోగపడక అమ్మబడేట్టిగాని పారవేయబడునట్టిగాని, మెషనరీ, ప్లాంటువిషయములో 1886 ఇండియన్ యిన్‌కమ్‌టాక్సు ఆక్టుక్రిందగాని, యిందువల్ల రద్దుకాబడే ఆక్టు క్రిందగాని, యీఆక్టుక్రిందగాని యేర్పడే డిప్రీషియేషన్‌కుగా విడువబడే అలవెన్సుల మొత్తమును, మెషనరీ లేక ప్లాంటుకుగా అస్సెసీకి అయ్యేఅసలుఖర్చులోపోగా మిగత మొత్తమున్నూ, మిషనరీ లేక ప్లాంటు అమ్మబడు నిజము మొత్తమును లేక భాగము విలువగాని చేర్చి,

(viii) బిజినెస్‌గా నుపయోగపడు అట్టి 'ప్రిమిసెన్సు' లేక నివేశములోని భాగమునకుగా ల్యాండురివిన్యూకును, లోకల్ రేట్లకున్నూ, మ్యునిసిపల్ టాక్సులకున్నూ చెల్లింపబడే మొత్తములు,

(ix) క్యాపిటల్ యెక్స్పెండిచరు—(అసలుకు ఖర్చుకాకుండా యుండి) అట్టి లాభాదాయములు కలుగుటకుగా పెట్టబడే ఖర్చున్నూ,

(3) 2 వ సబ్ సెక్షన్‌లో (పెయిడ్) లేక చెల్లుబడి అనగా యీ సెక్షన్ క్రింద లాభాదాయములు లెఖ్ఖ పెట్టబడేవిధమున ఖర్చు అయినవిగాని, ప్రత్యక్షముగా చెల్లింపబడినవిగాని.

11. (1) 'ప్రొఫెషనల్ అర్నింగ్సు' అనగా ఉద్యోగమున సంపాద్యము తరగతిలో అతడు తనఉద్యోగము, వృత్తివల్ల లాభాదాయములకు (అస్సెసీ) పన్ను చెల్లించవలయును.

(2) అట్టి లాభాదాయములు (అసలులోఖర్చుగాక) అట్టి ఉద్యోగవృత్తులకుగానుమాత్రమే అయ్యేఖర్చు త్రోసివేసి అలవెన్సుల లెఖ్ఖ పెట్టవలెను.

షరా:—అస్సెసీ స్వంతఖర్చులెఖ్ఖన అలవెన్సు యేమీ చేయబడగూడదు.

(3) ప్రొఫెషనల్ ఫీజులు (ఉద్యోగఫీజులు) యిండియాలో ఏ భాగములో చెందినప్పటికిన్నీ, సాధారణముగా బ్రిటిషుయిండియాలో నివసించేయెడల యీ తరగతిక్రింద చార్జీచేయబడే లాభాదాయములుగ నిర్ణయింపవలెను.

12. (1) 'ఇతరఆధారములు' తరగతిక్రింద యింతకుముందు తరగతులలో చేరకున్నయెడల, యీఆక్టును అనుసరించి ప్రతిఆధారము నుండి కలిగే యేవిధమైన వరుంబడి లాభాదాయములకును, అస్సెసీ పన్ను చెల్లించబాధ్యుడు.

(2) అట్టి వరుంబడి లాభాదాయములు (అసలులో ఖర్చుగాగాక)—అట్టి వరుంబడి లాభాదాయముల నుత్పత్తిచేసి కొనుటకయ్యే ఖర్చుఅయిన మొత్తమునకు అలవెన్సు త్రోసివేసి లెక్కచేయబడును.

షరా :—అస్సెసీ స్వంతలెఖ్ఖ ఖర్చునయేమి అలవెన్సులును త్రోపుడుచేయబడవు.

13. 10, 11, 12 సెక్షనుల కనుబంధించి వరుంబడి లాభాదాయములు, అస్సెసీ మామూలుగా పెట్టేలెఖ్ఖ తీరుననే లెఖ్ఖచేయబడును.

షరా:—అట్లు మామూలుగా యేమియున్ను లెఖ్ఖలేకున్నను, లేక అట్టి లెఖ్ఖనుబట్టి, వరుంబడి లాభాదాయములు క్రమముగా తేల్చుకోబడవని యిన్‌కమ్‌టాక్సు ఆఫీసరు అభిప్రాయపడినయెడల యిన్‌కమ్‌టాక్సు ఆఫీసరు నిర్ణయించే పద్ధతిని లెఖ్ఖచేయబడవలెను.

14. (1) హిందూఅవిభక్తకుటుంబీకుడుగా నుండి రాగలమొత్తముమీద అస్సెసీపన్ను చెల్లించవలసినది లేదు.

(2) అస్సెసీ యీ యీఅంశముల పన్ను చెల్లింపవలసినది లేదు.

(a) కంపెనీ షేరుహోల్డరుకు వచ్చేమొత్తము కంపెనీ లాభాదాయములకూడ యిదివరకే పన్ను పడియుండినయెడల,

(b) ఒక ఫర్ములో లాభాదాయములు యిన్‌కమ్‌టాక్సుకు అస్సెసుచేసి యున్నయెడల అందులో అతనిభాగమునకు తేలేమొత్తము.

15. లైఫ్‌యిన్షూరెన్సు. ఎక్జంప్షన్.

(i) అస్సెసీ యీక్రింద వివరించిన యంశములకు పన్ను చెల్లించపని లేదు.

తనజీవితముపేరకాని, అట్లనే భార్యకుగాని యిన్షూరన్సుచేసిన మొత్తము, (లేక వెనుక యివ్వగల సంవత్సరకట్టడీ) అనగా రీఫండు ఆన్యూయిటిగా యేర్పాటుచేసికొన్న ఒడంబడికకుగాని, లేక 1897 ప్రావిడెంటుఫండుఆక్టుచలామణియగు ఏప్రావిడెంటుఫండుకు కాంట్రిబ్యూషన్ (అనగా చెల్లబడినమొత్తము)గాగాని లేక 1912 ప్రావిడెంటుఫండు సొసైటీల ఆక్టుప్రాకారంకు లోబడిగాని, లేక ఎక్జమ్టుచేయబడినట్టిగాని ప్రావిడెంటుఫండుకుగాని.

(2) అస్సెసీ హిందూఅవిభక్తకుటుంబి యయియున్నయెడల 1-వసబ్‌సెక్షన్‌బట్టికుటుంబములోని ఒకపురుషునిగాని లేక అట్టి

వానిభార్య జీవితముపైనగాని యిన్షూరెన్సు చేయుటకు చెల్లించబడిన మొత్తములు.

(3) ఈసెక్షన్ క్రింద యెక్జమ్టుచేయబడిన మొత్తముల కుల్లు మొత్తము 7 వ సెక్షన్, 1-వ సబ్‌సెక్షన్‌కు చేరిన నిబంధన క్రింద యెక్జమ్టు చేయబడిన మొత్తములతోచేరి అస్సెసీ పూర్తివరుంబడిలో 6 వ భాగము (షష్ఠాంశము) నకు మించకూడదు.

16. పూర్తివరుంబడి నిర్ణయించడములో త్రోసివేయవలసిన, విడువ (ఎక్జమ్టు) వలసినవి:—

(1) అస్సెసీ పూర్తివరుంబడిలోనుండి లెఖ్ఖచేయడములో 7 వ సెక్షన్, 1 వ, సబ్‌సెక్షన్ తాలూకు నిబంధన క్రిందను, 8 వసెక్షన్‌కు సంబంధించిన నిబంధనల క్రిందను, 14, 15 సెక్షన్ 2 వ సబ్‌సెక్షన్‌లో ఎక్జమ్టు (త్రోసివేయబడే) మొత్తములు చేర్పబడవలయును.

(2) 1 వ సబ్ సెక్షన్ వ్యవహారమునకై 14 వ సెక్షన్ 2-వ సబ్ సెక్షన్ (a) క్లాజులో నమూదుపరచిన మొత్తమునకు చెందిన డివిడెండు మొత్తమునకుగా కంపెనీచెల్లించిన ఇంకమ్ టాక్సు మొత్తమును చేర్చవలయును.

17. అస్సెసీపూర్తివరుంబడి మొత్తము ఒకక్లుప్తమొత్తముసరికి వచ్చిగాని లేక జాస్తియైగాని యుండుకారణమున అతడు ఇన్‌కమ్‌టాక్సు చెల్లించవలసియున్నగాని, లేక జాస్తిరేటున ఇన్‌కమ్‌టాక్సు చెల్లించవలసియుండినయెడల, అతను చెల్లించవలసిన ఇన్‌కమ్‌టాక్సు, అవశ్యమున్నయెడల, నీవెనుక కనుబడిన మొత్తములకు హెచ్చకుండా తగ్గించవలయును.

(a) పూర్తిమొత్తము సదరు పరిమితికి ఒకరూపాయ తక్కువగా యుండిన చెల్లించవలసినమొత్తము.

(b) ఆమొత్తము మీాద అధికముగా నుండుభాగము.

18. డిడక్షన్లు, అస్సెసుమెంటు :—

(1) ఇండియాగవర్నమెంటు సెక్యూరిటీలవిషయములో వేరుగా నిర్ణయించియుండిన తప్ప ఇన్‌కమ్‌టాక్సు యీ క్రిందవివరించియుండు తరగతులక్రింద చార్జీ చేయబడగల వచ్చుబడి విషయములో బట్వాడా చేయునపుడు ముందు త్రోపుడుగా వసూలుచేయవలసినది.

i. సంబళములు.

ii సెక్యూరిటీలమీదవడ్డీ.

(2) సంబళముల తరగతిని చార్జీచేయబడు వచ్చుబడి బట్వాడా చేయుటకు జవాబుదారి అయిన ఆసామి, బట్వాడాసమయమున యీ తరగతిక్రిందవచ్చు అస్సెసీ కిమ్మొత్తు మొత్తమునకు అనుసరించే రేటుప్రకారము చెల్లించవలసిన మొత్తముమీద, ఇన్‌కమ్‌టాక్సు తగ్గించవలసినది.

షరా:—అట్టిఆసామి, అట్లుతగ్గించునప్పుడు అంతకుముందు తగ్గించుటవలనగాని, తగ్గించకపోయినందునగాని కలిగే హెచ్చుతక్కువల సరిపెట్టుటకే (ముదరా) యీ సెక్షన్‌క్రింద త్రోపుడుపెట్టుటకై ఆ మొత్తమును హెచ్చించుటగాని, తగ్గించుటగాని చేయవచ్చును.

(3) 'సెక్యూరిటీలనుండి రాగలవడ్డీ' అనేతరగతిక్రింద చార్జీచేయబడే వచ్చుబడి బట్వాడాచేయుటకు జవాబుదారీఅయిన ఆసామి, బట్వాడాచేయునప్పుడు మాక్సిమమ్ రేటువంతున చెల్లించవలసినవడ్డీ మొత్తముమీద ఇన్‌కమ్‌టాక్సు త్రోపుడుచేయవలెను.

4. ఈ సెక్షన్ ప్రొవిజన్లమేరకు త్రోపుడయ్యే మొత్తములు, అస్సెసీవచ్చుబడి లెఖ్ఖవేయుటలో చెందబడ్డ వచ్చుబడిగా భావింపవలసినది.

(5) ఈ సెక్షన్ ప్రొవిజన్లమేరకు త్రోపుడు మొత్తములు ఆ యాసందర్భమునుపట్టి సెక్యూరిటీస్వొంతదారుపేరగాని లేక యెవరివచ్చుబడికిగా త్రోపుడుచేయబడెనో ఆమనిషికిగాగాని ఇన్‌కమ్‌టాక్సు చెల్లుబడిగా భావింపవలసినది. మఱుసంవత్సరములో యీ ఆక్టు ననుసరించి యేర్పడే అస్సెసిమెంటులో ముదరా చూపించవలసినది.

N.B. బ్రిటిషు యిండియా యంతయు అనగా బ్రిటిషు బెలూచిస్థానము, సాంతల్ పరగణాలునుచేరి, చక్రవర్తిగారితో యేకీభావముగానుండే హిందూదేశపు (నేటివ్) రాజులును, చీఫులయొక్క రాజ్యభాగములలోను, ఆరాజ్యభాగములలోనుండునట్టి యిండియాగవర్నమెంటు వారియొక్కగాని, గవర్నర్ జనరల్ (కౌన్సిల్‌సహా) వారితరఫున వారి యధికారము స్థాపింపబడిన ఆలోకల్ అథారటీ (ఆకోశములోని అధికారము) వారియుద్యోగములకును, ఆరాజ్యభాగములలో నుండెడు చక్రవర్తిగారి యితరఉద్యోగములకును, యీ ఆక్టు చలామణికాగలదు.

1922 ఏప్రెల్ ప్రథమదినమునుండి యీ ఆక్టు చలామణి అగుచున్నది.

ప్రొఫెషన్‌టాక్సు అస్సెస్‌మెంటు.

అప్పుడప్పుడు కౌన్సిల్‌వల్ల తీర్మానము చేయబడే ఒక స్కేలు ప్రకారము, ప్రొఫెషన్‌టాక్సు కమీషనర్ యీక్రింది తరగతులబట్టి జనులకు అస్సెస్‌మెంటు విధించును.

ప్రతి తరగతికి ఎదురుగా చూపబడిన ఉత్తమ, కనీస సంఖ్యలకు ఆస్కేలు, లోనై ఉండునట్లున్ను, ఉత్తమ సంఖ్యగాని, కనీస సంఖ్యయొక్క స్కేలుకు తగినట్లు నడుచుకొన వలయును.

నౌకర్లలో ఉండువారికి, వృత్తుల, ఆర్టుల, వ్యాపారముల, ఉద్యోగముల చలాయించువారికి పన్ను.

(అర్ధసంవత్సరమునకు)

తరగతి 1.	మించనిసంఖ్య.	కనీసము.
	రు. అ.	రు. అ.
1. నెలకు రు. 5000లు, దానికిపైనజీతముగల ఏదైనా నౌకరి ఉండేవారలందరకు. ...		
2. ఏదైనావృత్తి, వర్తకము, ఆర్టు లేకఉద్యోగము ఉండునట్టివారందరుగాని, వారి ఏజంట్లుగాని, వారు లేనిసమయములో వారి తాబేదార్లు.	500 0	350 0

తరగతి. 2.

1. నెలజీతము మూడువేలు, దానికన్నా హెచ్చై 5వేల రూప్యములకు తక్కువగాగల ఏదైన నౌకరిలో ఉన్నటువంటివా రందరు. ... 300 0 210 0

2. 1-వతరగతిలో ప్రకారము పన్ను విధింపబడక, 1-వతరగతిలో వివరింపబడిన తక్కినవారందరును. 300 0 210 0

తరగతి. 3.

1. మూడువేలరూపాయలకు మించక, రెండువేలు, దానికిపైన నెలజీతముగాగల ఏదైనా నౌకరిలో నున్నట్టివారందరు. ...

2. ఒకటి, రెండు తరగతులలోప్రకారము పన్ను విధింపబడక 1-వ తరగతిలో చూపబడిన తక్కినవారందరు. 200 0 140 0

తరగతి. 4.

1. రెండునేలరూపాయలకు తక్కువయ్యె, నెలజీతము వేయి, దానికిపైన ఉండు నౌకర్లుగల అందరు. ... ...

2. ముందు ఏతరగతిప్రకారము పన్ను విధింపబడక, 1-వతరగతిప్రకారము యెన్నబడిన మిగిలిన వారందరు. 90 0 60 0

తరగతి. 5.

1. వేయిరూపాయలకు తక్కువయ్యె నెలజీతము 750రూపాయలు, దానికిపైనగల నౌకరిలో నుండువారందరు. ... ...

2. పై ఏతరగతిప్రకారము పన్ను విధింపబడక 1-వతరగతిలో యెన్నబడిన మిగిలిన వారందరు. 45 0 30 0

తరగతి. 6.

1. నెలజీతము 750 రూపాయలకు తక్కువయ్యె 500రూపాయలు దానికన్నా యెక్కువగాగల ఏదైన నౌకరిగల వారందరు. ...

2. ముందటియే తరగతిప్రకారం పన్ను విధింపబడక 1-వతరగతిలో యెన్నబడిన మిగిలిన వారందరు. 30 0 20 0

తరగతి. 7.

1. 500రూపాయలకు తక్కువయ్యె, 200రూ, దానికిపైన నెలజీతముగాగల యేనౌకరైనా గలిగినట్టివారందరు. ... ...

2. పై ఏతరగతిప్రకారం పన్ను విధింపబడక 1-వ తరగతిలో వర్ణింపబడిన మిగిలిన వారందరు. 12 0 8 0

తరగతి. 8.

1. 200రూపాయలకు తక్కువయ్యె, నూరు దానికి పైన నెలజీతముగాగల యేనౌకరైనగల అందరు. ... ...

2. పై ఏతరగతిప్రకారంగాని పన్ను విధింపబడక 1వ తరగతిలో యెన్నబడిన మిగత వారందరు. 5 0 4 0

తరగతి. 9.

1. పై పతరగతి ప్రకారంగాని పన్ను విధింపబడక, పూటకూలి పెట్టువారు, వసతికి, లోర్డింగుకు, రిఫ్రెష్మెంటుకు యిండ్లను ఉంచువారు, అంగళ్లు పెట్టు వారందరు. ... 1 0 0 8

(ఇన్లండ్) లో తపాలా రేట్లు.

ఉ త్త ర ము లు.	రు.	అ.	పై.
రెండున్నరతులములకు మించనిబరువుకు ...	0	1	0
రెండున్నరతులములకు మించిన ప్రతి రెండున్నరతులములకుగాని, అంచలిభాగమునకుగాని ...	0	1	0
పోస్టు కార్డ్లు.			
ఒంటిది	0	0	6
(రిప్లై) జవాబుది	0	1	0
బుక్, పాట్టరన్, మాదిరిపాకెట్లు.			
ప్రతిఐదేసి తులములకుగాని, అందలిభాగమునకుగాని	0	0	6
రిజిస్టరుచేసిన వార్తా పత్రికలు.			
ఎనిమిది తులములకు మించనిబరువు ...	0	0	3
ఎనిమిదితులములకు మించి, ఇరువదితులములకు మించని బరువుకు.	0	0	6
ఇరువదితులములకు మించిన ప్రతి ఇరువదేసి తులములకు గాని, అందలిభాగమునకు గాని. ...	0	0	6
పా ర్సె ల్సు.			
ఇరువదితులములకు మించని బరువుకు ...	0	2	0
ఇరువదితులములకు మించి, నలువదితులములకు మించని బరువుకు.	0	4	0
నలువదితులములకు మించిన, ప్రతి నలువదేసి తులములకుగాని, అందలిభాగమునకుగాని. ...	0	4	0

1. తపాలా-తంతి విషయములు.

ప్రతి తపాలాఫీసువద్ద గోడలకంటించి యుండు నోటీసులో పబ్లికు జనముతో లావాదేవి జరుగగలకాలము మెయిలుతపాలు కట్టేది, జాబులు డెలివరీచేయు ఘంటలును ప్రచురింపబడి యుండును. ఆయా గ్రామాదుల వసతులఁబట్టి యీకాలము నిర్ణయింపబడును.

సాధారణముగా తపాలాఫీసు సెలవురోజులు కాని దినములలో

	ఉదయము ఘం॥	మధ్యాహ్నము, ఘం॥
తెలియని సంగతులు అడుగుటకు	7—8	12—5
తపాలాబిళ్లలు వగయిరావిక్రయం	తపాలాఫీసు తెరచియుండు కాలము.	
రిజిష్ట్రేషన్	7—8	12—5
ఇన్ష్యూరెన్సు	డిటో	డిటో
పార్సిల్లు తీసికొనుట, వి. పి. వస్తువులు, పోస్టింగ్ సర్టిఫికేటు.	శనివారం మాత్రం 3 ఘంటలవరకు.	
మణియార్డరు, సేవింగ్స్ బ్యాంకు, బ్రిటీషుపోస్టల్ ఆర్డర్లు, విక్రయంకొనుగోలు,	శనివారం 1 ఘంటవరకు.	
తంతి మనియార్డర్లు	ఉ. 6 ఘం॥—సా. 6 ఘం॥ వరకు.	
తంతి	డిటో	

షరా:—లేట్. ఫీ. యిచ్చినయెడల రిజస్టరు, ఇన్షూర్యర్ వస్తువులు శనివారమునాడు 5 ఘంటలవరకు తీసికోబడును.

i. తంతెలు, తంతిమణియార్డర్లు—అవి చేరవలసిన కచ్చేరీలు మూసియుండినయెడల మరల ఆఫీసులు రెండు తెరచునంతవరకు పంపబడవు.

ii. తపాలాకాలము మీరినతరువాత పుచ్చుకోబడే తంతెలు తంతి మణియార్డర్లుకు రుప్య 1 లేట్ ఫీ. ఎన్నెన్ని చోట్లకు పంపవలయునో అన్ని రూపాయలు లేట్ ఫీ. అన్ని ఒకచోటికే పంపవలసియుండిన రుప్య 1

మాత్రమే లేట్ ఫీ. ఇందులోనే యేతంతులు పంపవీలుగాక్రా వాటి లేట్ ఫీ రిఫండు చేయబడును.

—ఆదాయము పన్నుయొక్క రేట్లు—

(A) ప్రతివిడి మనిషి విషయములోను, రిజిస్టరుచేయబడని ప్రతి ఫరమ్ విషయములోను, మరియు ప్రతి అవిభక్త హిందూ కుటుంబము విషయములోను,

	రేట్లు.		
(1) మొత్తపు వచ్చుబడి రూ 2,000ల కంటె తక్కువై (రూపాయలో) యున్నపుడు.	పూజ్యము.		
(2) మొత్తపువచ్చుబడి రూ 2,000 లుగా గాని అంతకు రూ నధికముగా గాని ఉండి, రూ 5,000 లకు తక్కువగా నున్నపుడు.	0	0	5
(3) మొత్తపువచ్చుబడి రూ 5,000 లుగాగాని, అంతకు అధికముగా గాని ఉండి, రూ 10,000 లు,కంటె తక్కువై యున్నయెడల.	0	0	6
(4) మొత్తపు వచ్చుబడి రూ 10,000 లుగాగాని, అంతకు అధికముగా గాని ఉండి, రూ 20,000 ల కంటె తక్కువై ఉన్నయెడల.	0	0	9
(5) మొత్తపు వచ్చుబడి రూ 20,000 లుగా గాని అంతకు అధికముగా గాని ఉండి, రూ 30,000 ల కంటె తక్కువై ఉన్నయెడల.	0	1	0
(6) మొత్తపువచ్చుబడి రూ 30,000 లుగా గాని అంతకు అధికముగా గాని ఉండి, రూ 40,000 లకంటె తక్కువై ఉన్న యెడల.	0	1	3
(7) మొత్తపు వచ్చుబడి రూ 40,000 లుగా గాని అంతకు అధికముగా గాని ఉన్నయెడల.	0	1	6

	రేట్లు.		
	రూ.	అ.	పై.
(B) దాని దాని మొత్తపువచ్చుబడి యెంత అయినను సరే ప్రతికంపెనీ విషయములోను, రిజిస్టరుచేయబడిన ప్రతి ఫరమ్ విషయములోను.	0	1	6

ఆదనపు పన్ను రేట్లు.

ఏబదివేలరూపాయల మొత్తపువచ్చుబడికి పైబడియుండు జాస్తీ విషయములో.

(1) ప్రతికంపెనీ విషయములోను	0	1	0
(2) (a) ప్రతి అవిభక్త హిందూకుటుంబము విషయములో			
i. జాస్తీలో మొదటి ఇరువదిఅయిదువేల రూపాయల విషయములో.	పూజ్యము.		
ii. అట్టి జాస్తీలో తరువాతి ఇరువదిఆయిదు వేల రూపాయిలలో, రూపాయకు.	0	1	0
(b) ప్రతి విడిమనిషి విషయములోను,రిజిస్టరు చేయబడని ప్రతి ఫరమ్ విషయములోను, అట్టి జాస్తీలో మొదటి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు.	0	1	0
(c) ప్రతి విడిమనిషి విషయములోను, రిజిస్టరుచేయబడని ప్రతి ఫరమ్ విషయములోను, ప్రతి అవిభక్త హిందూకుటుంబములోను.			
i. అట్టి జాస్తీలో రెండవ ఏబదివేల రూపాయలలో ప్రతిరూపాయకు.	0	1	6
ii. అట్టి జాస్తీలో తరువాతి ఏబదివేల రూపాయలలో ప్రతిరూపాయకు.	0	2	0

iii. అట్టి జాస్తిలో తరువాతి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు.	0	2	6
iv. అట్టి జాస్తిలో తరువాతి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు.	0	3	0
v. అట్టి జాస్తిలో తరువాతి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు.	0	3	6
vi. అట్టి జాస్తిలో తరువాతి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు.	0	4	0
vii. అట్టి జాస్తిలో తరువాతి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు.	0	4	6
viii. అట్టి జాస్తిలో తరువాతి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు.	0	5	0
ix. అట్టి జాస్తిలో తరువాతి ఏబదివేలరూపాయలలో ప్రతిరూపాయకు. *	0	5	6
x. జాస్తిలో మిగిలిన భాగముయొక్క ప్రతిరూపాయకు.	0	6	0

ఇన్‌కమ్‌టాక్సు ప్రకటన.

బోర్డు ఆఫ్ ఇన్లాండు రెవిన్యూయొక్క యీ క్రింది ప్రకటన (ఢిల్లీ 1-4-1922) వలన ప్రకటింపబడుచున్నది:-

ఇండియా ఇన్‌కమ్ టాక్సు అక్టు 1922 xi. (ఆఫ్ 1922) 59 వ సెక్షను క్రింద కలిగిన అధికారమువలన, ఇన్లాండు రెవిన్యూబోర్డువారు ఈ క్రింది నిబంధనల నేర్పరచిరి.

I ఈ నిబంధనల పేరు ఇండియా యిన్‌కమ్‌టాక్సు నిబంధనలు 1922.

II ఇండియా ఇన్‌కమ్‌టాక్సు అక్టు 1922 సెక్షను 2, క్లాజు 14 కొరకు భాగస్థులయొక్క వంతులు స్పష్టముగా గలిగిన యే జాయింటు వ్యాపారమయినను (Partnership) తమ ఒడంబడికయొక్క షరతులను యిన్‌కమ్‌టాక్సు ఆఫీసరువద్ద రిజిష్టరు చేయవచ్చును. ఎప్పుడనఁగా సదరు అక్టు సెక్షను 22, సబ్ సెక్షను 2 క్రిందను భోగట్టా ఇవ్వవలసిన తేదీలోపుగా గాని, తేదీన గాని, భాగస్థుల (Partner) లో ఒక్కరు గాని, అందరునుగాని అర్జీచేసినయెడల.

III రెండవవరూలులో చెప్పబడిన అర్జీ యీ క్రింద చెప్పబడిన విధముగా చేయబడవలెను.

వ్యాపారము (Pratnership) యొక్క ఒడంబడికయున్న, దాని యొక్క కాపీయును సదరు అర్జీతో పంపవలెను. ఇన్‌కమ్ టాక్సు ఆఫీసరుకు, అసలు ఒడంబడిక దాఖలుచేయుట కష్టమని తోచినయెడల దాని యొక్క కాపీ (భాగస్థునివలన వ్రాతమూలముగా సదరుకాపీ సరియైనదని తెలుపబడినయెడల) అతడు సదరుకాపీని పుచ్చుకొనవచ్చును. అప్పుడు అర్జీతోకూడా ఒక కాపీ పంపవలయును.

ఫారం i

ఇండియను ఇన్‌కమ్‌టాక్సు 1922 సెక్షన్ 2 (14) ప్రకారము ఫర్ము (Firm) యొక్క రిజిస్ట్రేషనుకు పంపవలసిన అర్జీ.

ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరుకు. తేది ... ... 192 .

1 నేను/మేము ... ... ఇండియను ఇన్‌కమ్‌టాక్సు అక్టు సెక్షను 2 (14) ప్రకారం నా/మా యొక్క ఫర్ము (Firm) రిజిష్టరుచేయుమని ప్రార్థించుచున్నాను (ము).

2 ఫర్ము (Firm) యొక్క అసలు / ప్రతి(copy) ఒడంబడిక (ఇది భాగస్థుల యొక్క భాగములనుచూపుచు ఫర్ముయొక్క నిబంధనలను తెలుపును) యున్న కాపియు / డూప్లికేటు న్నూ పంపబడుచున్నవి. కావలసిన భోగట్టా యీ క్రింద నివ్వబడుచున్నది.

3 నేను / మేము యిందుమూలముగా తెల్పునదేమనగా యీ సంవత్సరాంతము లాభములు, యీ ఒడంబడికలో చూపిన వంతులు ప్రకారముగా భాగించుకొంటిమి (లేక భాగించుకొందుము).

సంతకము ... ...

విలాసము. ... ...

ఫర్ముయొక్క పేరు, విలాసము.	భాగస్థుల వంతులు.	ఒడంబడిక తేదీ.	ఇదివరకు ఇన్కముటాక్సు ఆఫీసులో ఒడంబడిక రిజిస్టరు చేయబడినయెడల ఆతేదీ.	రిమార్కులు.

నేను / మేము యిందుమూలముగా ఒసగిన భోగట్టా అంతయు సరియని తెలుపుచున్నాను (ము).

సంతకము (లు) ... ...

IV అసలు ఒడంబడికగాని, సదరు కాపీగాని ఇన్కమ్టాక్సు ఆఫీసరు పుచ్చుకొన్న తర్వాత, అతను ఒడంబడికయొక్క దిగువ భాగమున ఈ క్రింది సర్టిఫికేటు వ్రాయవలెను.

" ఈ పార్టినర్‌షిప్ (Partinership) ఒడంబడిక (లేక రూఢిపరచబడిన కాపీ) యీదినము నావద్ద ఇన్కమ్టాక్సు ఆఫీ

సరు ప్రావిన్స (Pravince) ఇండియన్ ఇన్కమ్టాక్సు ఆక్టు 1922 సెక్షన్ 2 (14) ప్రకారం రిజిష్టరు చేయబడినది. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఏప్రిల్ 192 తేదీ నుండి అమలులోనికివచ్చును."

(2) ఇన్కమ్టాక్సు ఆఫీసరు యీసర్టిఫికేటులో తేదీ సంతకము వేయవలయును. అటుతర్వాత అర్జీదారునకు కాపీగాని, డూప్లికేటు గాని ఉంచుకొని, అసలు ఒడంబడికగాని, నిరూఢింపబడిన కాపీగాని వాపసు చేయవలెను.

V 4 వ రూలుక్రింద యివ్వబడిన రిజిస్ట్రేషను సర్టిఫికేటు, రిజిస్ట్రేషను తేదీనుండి అమలులోనికి వచ్చును.

VI 4 రూలుక్రింద యిచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు సదరు ఆర్థిక సంవత్సరాంతమువరకు అమలులో నుండును. కాని ఇన్కమ్టాక్సు ఆఫీసరు ప్రతిసంవత్సరము సదరు సర్టిఫికేటు తిరిగి యిచ్చుచుండవచ్చును. అందుకుగాను ఈఆక్టు 22 సెక్షన్, 2వ సబ్ సెక్షన్ ప్రకారం భోగట్టా యివ్వవలసిన దీలోపుగా గాని, ఆ తేదీనగాని అర్జీ చేయబడవలెను.

VII ఈఆక్టు సెక్షన్ 9 (1) (vi) వసూలు ఖర్చులకు విడువవలసినది ఆస్తి సంవత్సరపు రాబడిలో 6% కు మించకూడదు.

VIII ఇండ్లు, మిషనులు, ప్లాంటు, ఫర్నిచరు యొక్క తరుగునకుగా ఆక్టుసెక్షన్ 1(2) (vi) ప్రకారముగా అలవెన్సు(allowance) యీ క్రిందిజాబితా ప్రకారము చేయవలయును.

	అసలుఖరీదు పైన రేటు %
ఇండ్లు, మిషనులు, ప్లాంటు, ఫర్నిచరుయొక్క తరగతి.	
1. ఇండ్లు:—	
(i) బాగుగా కట్టబడినవి (దిట్టమైనవి)	2½
(ii) అంతకు తక్కువ దిట్టముకలవి	5
(iii) కేవలము టెంపొరరీ కట్టడములు	10

2. మిషనులు, ప్లాంటు, ఫర్నిచరు †
సాధారణ రేటు — 5

స్పెషలు రేట్లు :—

పిండి, బియ్యము, ఎముక, చక్కెర, సారాయి, మంచు, అగ్గిపెట్టెలమిల్లులుగాని, ఫ్యాక్టరీలు గాని. — 6¼

కాగితముపనులు, ఓడలుకట్టుపనులు, ఇనుప విత్తడిలోహపుపనులు, ఎలెక్ట్రికల్ ఇంజినీయరింగుపనులు, మోటారుకారుబాగుచేయుపనులు, తుత్తనాగము పూయుపనులు, పేంటురాతిపనులు, నూనెఫ్యాక్టరీలు, రసాయనపు సబ్బు, కొవ్వువత్తులు, సున్నపుపనులు, రంపపుపనులు, రంగువేయు కుంభీచేయుపనులు, హోటల్సులోని, భోజనశాలలోని ఫర్నిచరు, ప్లాంటు, చక్రమువలె తిరిగెడు ఆవము వాడుకచేయు సిమెంటుపనులు — 7½

ఇటుకపనులలో వాడుకచేయబడు ప్లాంటు, పెంకులు చేయు మిషనులు, దృష్టివిషయమైన వస్తువులు తయారుచేయుమిషనులు, అద్దపుపనులు, ఛత్రపు పండ్లపనిముట్లు, టెలిఫోనుకంపెనీలు, రాతిబొగ్గుత్రవ్వు పనులు—వీనిలోని ప్లాంటు — 10

కాన్వాసు, తోలు, కుట్టుమిషనులు — 12½

వ్యాపారము నిమిత్తము మాత్రము వాడుకచేయు మోటారులు — 15

మోటారు టాక్సీలు, లారీలు, బస్సులు — 20

3, ఎలెక్ట్రికల్ మిషనులు:—

(a) విద్యుద్యంత్రములు (Batteries) — 15

(b) జనరేటర్లు, మోటర్లు (ట్రామ్‌మోటార్లుగాక) కరెంటుత్రిప్పుయంత్రములు, ట్రాన్స్‌ఫార్మరులు, మరియు ఒకేచోటనుండు ప్లాంటు, తీగెలు, లైట్లు, ఫాన్లు, ఫిట్టింగులు లోనుగాగల ఎలెక్ట్రిక్ మిషనులు — 7½

(c) భూమిక్రింద వైరులు — 6

(d) పైనున్న వైరులు — 2½

4. హైడ్రో ఎలెక్ట్రిక్ పనులు:—

ఈ స్టేటుమెంటులో లేని నీటిపనులు, పైపులు, కాల్వలు మొదలగువానికి — 2½

* స్పెషలుతరుగు కలిగించుపనులలో ఈ రేట్లకు రెండింతలు తీసికొనవచ్చును. (అనగా రసాయనము, సబ్బు, కొవ్వువత్తి, కాగితములు, తోలు మొదలగు పనులయందు)

† వ్యాపారికి యిష్టమున్నయెడల ఈక్రింది రేట్లను ఆయా సామగ్రికి తీసికొనవచ్చును.

5. ఎలెక్ట్రిక్ ట్రాములు:—

పెర్మనెంటుదారి—మైలుదారిపై, అస్సెస్‌మెంటు తేదీవరకునయిన ఆర్థికసంవత్సరములో జరిగిన కారు మైలేజీ లెఖ్ఖను, దానియొక్క జీవితము 12, 14, 16 సంవత్సరము లని యెన్నుకోవలయును; అనగా:—

(1) మైలు దారికి 50,000 మైళ్లకారు మైలులోపు — 16 సం॥
(2) 50,000 ఎక్కువ, 75,000 లోపు — 14 ,,
(3) 75,000 ,, 125,000 ,, — 12 ,,
(4) 125,000 ,, అయినయెడల ప్రత్యేక రేటు.

లైను పై కొయ్యపేవింగు (Paving) గాని, ఎక్కువ యెగుడుదిగుడులు గాని యుండుటచేత పై రేట్లు సరికావని తోచినయెడల ప్రత్యేక రేటు.

పేవింగుపనిః తిరిగి దారివేయుటలో (Renewals) అసలు పునాదుల ఖరీదు చేర్చకనే, దానిఖరీదు రూ 60,000 ఒక మైలునకనియెంచి, దారియొక్క జీవితకాలములో దీసినే తరుగుబడి క్రింద ప్రతిసంవత్సరమును తీసికొనవలయును. (ఈ మొత్తము తరుగుగా తీసికొన్నది రూ 60,000 లకు మించకూడదు.)

బాగుచేయుట, దారి బాగుగానుంచుటకు ఖర్చులు, నడుపు ఖర్చుల (Working-expenses) క్రింద చేర్చవలయును. కారు (Car) పనిచేయుస్థితిలో నుంచుటకయిన ఖర్చు రివిన్యూఖర్చులలో చేర్చవలెను. కారు, ఎలెక్ట్రిక్ మోటారుల ఖరీదుమీద తరుగు సంవత్సరమునకు 7% వంతున తీసికొనవచ్చును.

సాధారణ ప్లాంటు, మిషనరీ, పనిముట్లకు మొత్తముగా 5% సాలునకు తరుగు తీసికొనవచ్చును, [మరమ్మత్తులుగాక] వేర్వేరు చిన్న పనిముట్లు (Loose tools) ప్రతిసంవత్సరము రాబడినుండి తిరిగికొనుచుండవలెను.

6. ప్లాంటు తరగతి.

	అసలు ఖరీదు పైన రేటు%
భూమిలోనుండి నూనెత్రవ్వు కంపెనీలు	
A. రిఫైనర్లు	
1. బాయిలర్లు	10
2. పైప్రిము మూవర్లు	5
3. ప్రోసెస్ ప్లాంటు	10
B. నేలలోపనిచేయు (Field Operations)	
1. బాయిలర్లు	10
2. పైప్రిము మూవర్లు	5
3. ప్రోసెసు ప్లాంటు	7½

1. భూమిక్రింద పనిచేయుయంత్రముల తరుగు, రాబడిలోని ఖర్చు.	
2. భూమిపైగా చిన్నబాయిలర్లు, త్రవ్వు పనిముట్లు, ఊటస్థలమువద్దనున్న టాంకు (Tank) మొదలగు నవి.	25
నిలవచేయు టాంకులు (Tanks)	10
గొట్టము సంబంధమైన ఒకేస్థలమున నున్న బాయిలర్లు.	10
పైప్రిము మూవర్లు	7½
గొట్టము (Pipe line)	10

7. ఓడలు.

సముద్రపు ఓడలు.	
(a) అవిరి ,,	5
(b) తెరచాప ,,	4
దేశము లోపలివి:—	
(a) 120 అడుగుల కంటె యెక్కువ పొడవుగల ఓడలు.	5
(b) అంతకు తక్కువ	6
(c) ఈడ్చుపడవలు	7½
(d) సామాను పడవలు (ఇనుపవి)	5
(e) 50 టన్నులు వరకు మోయగలిగిన కొయ్య పడవలు	10
(f) 50 టన్నులుపైగా మోయునవి	7½

ix. ఈ ఆక్టు సెక్షను 10 (2) (vi) కున్న షరతు (a) ప్రకారం తరుగుబడికి అలవెన్సు (allowance) కావలెనన్న ఇన్కమ్టాక్సు ఆఫీసరుకు ఈ క్రింది ప్రకారము భోగట్టా ఇవ్వవలెను.

మెషనరీ ప్లాంటు, లేక ఫర్నిచరుయొక్క వివరము.	మెషనరీకి మార్పు, ఎక్కువ చేయుట బాగుచేయుటయందు పెట్టుబడిఖర్చు.	వ్యాపారమునందు ఏ తేదీనుండి వాడుక చేయబడినది	అసలు ఖరీదు, తీసికొన్న తరుగుబడి, చెడిపోయిన మిషనులు, ఫర్నిచరునమ్మట చేవచ్చినధనము మొదట వాడుకలో పెట్టినతేదీ, మానినతేదీ, అమ్మినతేదీ.	రిమార్కులు.

నేను ... ... నాకు తెలిసినంతమట్టుకు, నమ్మినంతమట్టుకు, ఈయిండ్లు, మిషనులు, ప్లాంటు, ఫర్నిచరు, (పైన మొదటికలములో చెప్పఁబడినవి) ... ... సంవత్సరములో ... ... వారితాలూకు వనియును, పైస్టేటుమెంటులో చెప్పినవి సరియైనవనియు చెప్పుచున్నాను.

ఊరు ... ...   సంతకము ... ...

తేదీ ... ...   ఉద్యోగము ... ...

x. ఈ ఆక్టు సెక్షను 18 ప్రకారము కొట్టివేసిన పైకము, కొట్టివేసిన ఆసామీ, ఆదినముననే గవర్నమెంటు లెక్కలో చెల్లించవలెను. (ఇది గవర్నమెంటుగాని, గవర్నమెంటుతరఫునగాని కొట్టివేసిన యెడల) ఇతరములలో, ఒకవారములోపల జూన్ 15, సెప్టెంబరు 15, డిసెంబరు 15, మార్చి 15 తేదీలను, జీతములనుండి తీయబడిన ఇన్‌కమ్‌టాక్సు యిచ్చుటకు, అసిస్టాంటు కమీషనరుయొక్క ఒప్పందలతో ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు, మ్యునిసిపాలిటీకిగాని, కంపెనీకిగాని, సంఘమునకుగాని, యజమానునకుగాని, అనుమతి నియ్యవచ్చును.

xi. గవర్నమెంటువలనగాని, వారి తరఫునగాని ఇన్కమ్‌టాక్సు వసూలుచేయబడని యెడల ఇన్కమ్‌టాక్సు ఆఫీసరునకుగాని అతని ఆర్డరును పొందినవారికి గాని వసూలుచేసిన ఆసామీ సదరు పైకమును. దానితోకూడా ఒకస్టేటుమెంటున్ను పంపవలెను. ఈ స్టేటుమెంటులో ఉద్యోగస్థుని పేరు, జీతము, అది ఎంతకాలపుజీతమో, ప్రావిడెంటుఫండుకున్ను

ఇన్షూ్యరెన్సుకున్ను తీయబడిన పైకము వసూలుచేసినపన్ను, వివరించవలయును.

xii. సెక్యూ్యరిటీ పత్రములకు వడ్డీపైన గవర్నమెంటుగాని, వారి తరఫువారుగాని పన్ను వసూలుచేయని యెడల, వడ్డీ నిచ్చువారు, సదరు పన్ను ఇన్కమ్‌టాక్సు ఆఫీసరకు పంపి స్టేటుమెంటుకూడా దాఖలు చేయవలెను. స్టేటుమెంటులో సెక్యూ్యరిటీల వర్ణన, సంఖ్య, తేదీ, పైకము, వడ్డీ యివ్వబడు కాలము, వడ్డీమొత్తము, పన్నుమొత్తము వివరించవలయును.

xiii. ఈ ఆక్టుసెక్షను 18 [9] క్రింద యివ్వవలసిన సర్టిఫికేటు.

డ్రాఫ్టు నెంబరు (1) ... ..., ... రేటుచొప్పున ఇన్కమ్‌టాక్సయిన రూ. ... ... (2) ... . పైన వడ్డీయైన రూ. ... ... నుండి ఈదినము డ్రాఫ్టువలన ... ... వారిపేరనున్న

రూపాయలకు ... ...

,, ...

,, ...

కొట్టివేయబడిన దని రూఢిచేయుచున్నాను.

... ... 192 . సూపరింటెండెంటు లేక ముఖ్యాధికారి.

షరా:- 1. ఈ నెంబరే సెక్యూ్యరిటీలకు వెనుకనుండు వడ్డీకలములలో నుండును.

2. సెక్యూ్యరిటీయొక్క పేరు

సెక్యూ్యరిటిదారుడు సంతకముచేయవలసినది:—

పై ప్రకారము వడ్డీ పుచ్చుకొబడిన సెక్యూ్యరిటీలు నా ఆస్తియనియు, వడ్డీ కొట్టివేసినపుడు ... ... వారిదగ్గరనున్న వనియు చెప్పుచున్నాను.

సంతకము ... ...
తేదీ. ... ...

షరా:—ఏదైన మదరాకోరినపుడు సెక్యూరిటీ కనపర్చవలయును.

(xiv) సెక్షను 20 క్రింద కంపెనీ ముఖ్యమైన ఆఫీసరు ఇవ్వవలసిన సర్టిఫికేటు:—

కంపెనీపేరు ... ... తేదీ ... ...

కంపెనీ అడ్రెసు ... ...

... ... వారిపేర రిజిష్టరుచేయబడిన (4) ... ... ఈ కంపెనీ షేర్లపైని ((3) ... ...) (2) ... ...కు ... ...% చొప్పున డివిడెండు (1) అయిన రూపాయలకు వారంటు 192 (6) ... ... మీటింగులో (5) ... ...) ఇచ్చుటకు స్థిరపరచబడినది. (declared).

నేను/మేము ఈ డివిడెండు భాగముగాకలిగిన ఈ కంపెనీ లాభములపై పన్ను గవర్నమెంటుకు ఇస్తిని (మి) లేక ఇవ్వగలను (ము).

సంతకము ... ...
తేదీ. ... ...

షరా:—

1. లేక డివిడెండున్ను బోనసున్ను
2. సంవత్సరము లేక అర్ధసంవత్సరము
3. ఇన్కంటాక్సు ఇవ్వనక్కరలేనిదో లేదో తెలియపరచవలెను.
4. షేర్లయొక్క నెంబరు, వివరము
5. మీటింగుయొక్క నెంబరు, వివరము
6. తేదీ

xv. ఈ ఆక్టు సెక్షను 21 క్రింద గవర్నమెంటు ఆఫీసర్లకొరకు భోగటా ఇన్కంటాక్సు ఆఫీసరుకు ఈ క్రిందవారు ఇవ్వవలయును.

(a) గజిటెడు ఆఫీసర్లకును, ప్రత్యేక బిల్లులలో ఆడిట్ ఆఫీసుల నుండి జీతము పుచ్చుకొనువార్లకును, ఆడిట్ ఆఫీసుల నుండి పెన్షనులను తీయువార్లకును, సివిలు ఆడిట్ ఆఫీసర్లు.

(b) గజిటెడు ఆఫీసర్లకును, ట్రెజరీలనుండి ప్రత్యేక బిల్లులలో జీతముతీయువార్లకును, ట్రెజరీలనుండి పెన్షన్లుతీయువార్లకును ట్రెజరీ ఆఫీసర్లు.

(c) ఎస్టాబ్లిష్‌మెంటు బిల్లులలో జీతముతీయబడు నాన్‌గజిటెడ్ ఆఫీసర్లకు సివిలు, లేక మిలిటరీ ఆఫీసుల ప్రధానులు.

(d) ట్రెజరీనుండి తిన్నగా పైకమివ్వబడని యెడల తమకున్ను తమ ఆఫీసులో నున్నవారికిని ఫారెస్టు, పబ్లిక్‌వర్క్సుడిపార్టుమెంటుయొక్క బట్వాడా చేయువారు.

(e) తమకున్ను తమ ఆఫీసులోనున్నవారికిని ప్రధాన పోస్టుమాస్టర్లు, టెలిగ్రాఫ్ ఆఫీసు అధికార్లును, టెలిగ్రాఫ్ సూపరింటెండెంట్లును.

(f) [డివిజనల్ మిలిటరీ సప్లై, మెరైన్, ఫీల్డు, వార్‌కంట్రోలర్సులోను గాగల] మిలిటరీ లెక్కలకంట్రోలర్లు తమ ఆడిట్‌లోనున్న గజిటెడ్ మిలిటరీ ఆఫీసర్లకు.

(g) మిలిటరీవర్క్సు డిపార్టుమెంటులో బట్వాడాచేయు ఆఫీసర్లు వారికి, వారి ఆఫీసు వారికి.

(h) ఛీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సుగాని, రైల్వే ముఖ్యఆడిటర్లుగాని తమ ఆడిట్‌లోనున్న రైల్వే ఉద్యోగస్థులకు.

xvi. సెక్షన్ 21 [a] లో చెప్పబడిన తక్కువపక్షము రాబడి రూ 1600 [జీతములనుండి]

xvii. ఈ ఆక్టు సెక్షను 21 ప్రకారము ఇవ్వవలసిన భోగటా యీ క్రింద రీతిని:—

వరుస నెంబరు	ఆసామి పేరు	పనుల అడ్రెస్సు	ఉద్యోగము యొక్క వివరము	జీతము, కూలి, సంవత్సరపు జీతము లేక పెన్షను 31 మార్చి 192 . వరకు మొత్తము	గ్రాట్యుయిటీ, కమిషన్, ఇతర సదుపాయములు, జీతమునకు బదులుగా గాని లేక జీతమునకు తోడుగా గాని యివ్వబడిన లాభము.	5, 6 కాలములు మొత్తము.	సెక్షను 7 (1) ప్రకారం, సెక్షను 15 ప్రకారము తరుగు.	పన్ను విధించగల మొత్తము.	పన్ను మొత్తము.	సెక్షను 17 ప్రకారము తరుగు.	తగ్గింపబడిన పన్ను మొత్తము.	రిమార్కులు.
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13

... ... వలన31 మార్చి 192 వ సంవత్సరమునకు 1600 రూపాయలు పుచ్చుకొను వారికి గాని, లేక ఆ తేదివరకు, జీతము, కూలి, ఇతర సదుపాయములు, సంవత్సరపు జీతము, పెన్షను, గ్రాట్యూయటీ, ఫీజు, కమీషన్, జీతమునకు బదులుగా గాని, జీతమునకు తోడుగా గాని ఇవ్వబడిన లాభము 1600 రూపాయలకు తక్కువ గాక పుచ్చుకొన్న వారికి గాని, ఇవ్వబడిన మొత్తమును, సరిగాను, పూర్తిగాను పై స్టేటుమెంటు కనబరచు చున్నదని నేనురూఢిపరచు చున్నాను.

ఈ భోగటాయిచ్చే ఆసామీ సంతకము.

తేదీ... ... ...

xviii సెక్షను 22 (1) క్రింద ఇవ్వవలసిన కంపెనీ మొత్తము రాబడి వివరము ఈ క్రింది మోస్తరుగా నుండవలెను. లాభ నష్టముల పత్రిక దీనితో గూడ పంపవలెను.

వ్యాపారము లేక వర్తకమునుండి వచ్చినలాభము.

... ... 192 తో అంతమయ్యే సాలునకు వచ్చిన లాభము

ఈ క్రిందివి చేర్పవలెను:—

1. చెడు అప్పులకు రిజర్వు
2. ప్రావిడెంటు లేక ఇతర ఫండులకు రిజర్వు చేసిన పైకము.
3. ధర్మ ఖర్చు, ప్రెజంటులు
4. మూలఖర్చు
5. ఇన్కమ్టాక్సు, సూపరుటాక్సు
6. తాను ఆక్రమించిన యింటియొక్క సాలురాబడి ఎంత ఉండునో, అదియు.
7. ఎక్కువ చేయుట, మార్పు బాగుచేయుట (ఆస్తికి)యందయిన ఖర్చులు.
8. రిజర్వు కాని ఇతర ఫండులకయిన వడ్డీ.
9. జరిగిన సంవత్సరములలోని నష్టములు.
10. ఇన్షూరెన్సు లేక ఇన్డెమ్నిటీ క్రింద ముదరావచ్చే నష్టములు.
11. తరుగుబడి (Depreciation)
12. లాభము నార్జించుట కొరకే ఖర్చుకానిది.

ఈ క్రిందివి కొట్టివేయవలెను:—

ఇదివరకే పన్ను వేయబడినది.

ఇన్కమ్టాక్సు ఈయనక్కరలేని సెక్యూరిటీలు.

వ్యాపారమున కవసరము లేని ఆస్తికైన ఖర్చు జమలు, రూల్ 19 షెడ్యూల్ A లో చెప్పబడినట్లు స్టేటుమెంటు పంపవలెను.

... ... కంపెనీయొక్క, (ఈ ఆక్టు సెక్షను 2 (12) చూడుము) సెక్రెటరీనయిన ... ... నేను, పై నయిచ్చిన భోగటా నిజమనియు, కంపెనీ లెఖ్ఖల ప్రకారమున్నదనియు, ఆడిటర్లచేత ఆడిట్ చేయబడి నట్లున్ను, షేరు దార్లచే నామోదింపబడినదనియు, చెప్పుచున్నాను.

సంతకము ... ...

తేదీ ... ... 19 ఉద్యోగము ... ...

xix. సెక్షను 22 (2) ప్రకారము ప్రత్యేక మనుష్యులకు, ఫర్మలు, జాయింటు హిందూ కుటుంబములు ఇవ్వవలసిన భోగటా:—

గడచిన సాలు రాబడి. స్టేటుమెంటు

రాబడి ఆధారము	రాబడి మొత్తము. రూ.	ఇదివరకే ఇవ్వబడినపన్ను రూ.
1. కూలి, సంవత్సరపు రాబడులు (Annuity) పెన్షను, గ్రాట్యూయిటీ, ఫీజు, కమిషను, ముదరాలు, ప్రెజంట్లు మొదలగునవి బాడుగలేనియిల్లు జీతమునకు బదులుగాగాని, విశేషముగా గాని యివ్వబడిన పైకము లోనుగాగల జీతములు. (నోటు 1 చూడుము.)		
2. పన్ను ఇవ్వబడిన సెక్యూరిటీలు డిబెంచర్లు. (నోటు 2 చూడుము)		
3. ఇన్కమ్‌టాక్సు లేని ఇండియా గవర్నమెంటు లేక లోకలు గవర్నమెంటు సెక్యూరిటీలు. (నోటు 3 చూడుము)		
4. షెడ్యూలు A లో చూపిన ఆస్తి. (నోటు 4 చూడుము)		
5. వర్తకము, చేతిపనులు, ఫాక్టరీపనులు, షేర్లు, సెక్యూరిటీల వ్యాపారము. (నోటు 5 చూడుము)		
6. ఉద్యోగము (నోటు 6 చూడుము)		
7. కంపెనీనుండి డివిడెండు (నోటు 7 చూడుము)		
8. అప్పులు, డిపోజిట్లు మీద వడ్డీ		
9. నేల అద్దె		
10. ఇతరరాబడి. (నోటు 8 చూడుము)		
మొత్తము రూ.		

ప్రావిడెంటు ఫండుకుగాని, ఇన్షూరెన్సుకుగాని యిచ్చిన పైకమునకు తరుగుబడి (నోటు 9 చూడుము)

నాకు తెలిసినంతవరకు పై స్టేటుమెంటులో నిచ్చిన భోగటా నిజమనియు, పూర్తియనియు,———సంవత్సరములోని వనియు, నావల్ల/ఫర్మవల్ల సదరు సంవత్సరములో వేరే రాబడి తీయబడ లేదనియు నేను/ఫర్మ మరియొక రాబడి ఆధారము కలిగియుండలేదనియు చెప్పుచున్నాను.

సంతకము ... ...

తేదీ. ... ... రూ.

షరా:— (a) బ్రిటిషు ఇండియాపైగా వచ్చిన రాబడి ఇండియాలో, నీచే పుచ్చుకోబడిన యెడల పన్ను దానిపై చెల్లించవలెను.

(b) ఫర్మలో భాగస్థుడుగా నుండుటవలన వచ్చిన లాభమును, మరియే రాబడియైనను, పై స్టేటుమెంటులో కనుపరరుపవలెను.

నోటు:—

1. పన్ను, ప్రావిడెంటు ఫండు మొదలగు తరుగులు త్రోయని జీతము 2 వ, కలములో చూపవలెను.

2. "సెక్యూరిటీలపై వడ్డీ" లో ప్రోనోట్లపైని, ఇండియా గవర్నమెంటు లోకలుగవర్నమెంటు బాండ్లపైని, డిబెంచర్లపైని, ఇతర సెక్యూరిటీల పైని వచ్చువడ్డి చేర్చ వలయును. పన్ను మొత్తము ఇదివరకే చెల్లించిన యెడలగాని, చెల్లించనక్కర లేనప్పుడు గాని, సదరు పన్ను తరుగులు పోగా తేలిన వడ్డికి చేర్చి 2 వ కలములో చూపవలయును. ఈ కలములో అప్పులు డిపోజిట్లుపైని వచ్చు వడ్డీలు చేర్చరాదు. ఇది 8 వ కలములో చూపబడ వలెను. ఇన్కంటాక్సు లేని (Income-tax free) సెక్యూరిటీలు 3 వ కలములో చూపవలెను.

ఈ ఆక్టు సెక్షను 18 (9) ప్రకారము వడ్డీ యిచ్చే ఆసామీగాని కంపెనీగాని యిచ్చిన సర్టిఫికేటు, ఈ కలములో నిచ్చిన భోగటాను స్థిరపరచవలెను.

3. (a) ఇన్కం టాక్సులేని లోకలు గవర్నమెంటు సెక్యూరిటీల వడ్డీపైని లోకలు గవర్నమెంటే పన్నీయవలెను.

(b) ఇండియా గవర్నమెంటుయొక్క, లోకలు గవర్నమెంటుయొక్క పన్నులేని (incometax free) సెక్యూరిటీల వడ్డీమాత్రము ఈకలములో చూపవలెను. దీనిపైన సూపర్ టాక్సు వేయబడును. రాబడిమొత్తములో ఇదిచేర్చి రేటు స్థిరపరుపవలెను.

(c) పన్నులేని ఇతరులిచ్చిన సెక్యూరిటీలనుండి వచ్చినవడ్డీ 2 వ కలములో చూపవలెను; ఏమనగా ఈపైకమునకు టక్సు ఆసెక్యూరిటీలనిచ్చిన వారే యిచ్చెదరు.

4. వ్యాపారమునకు వాడుకచేయు ఇండ్లు, నేలలు తప్ప, ఇతరములగు ఇండ్లు, నేలల సాలురాబడిపై పన్ను నీయవలెను.

షెడ్యూలు A.

వరుస నంబరు.	ఋణగ్రస్తు పేరు.	ఋణపత్రపు నంబరు, తేదీ.	స్వాధీనపరచబడిన అయినదేనాల స్వాధీనపత్ర రిజిస్టరు లోని ఎంట్రీ నంబరు ఋణపత్ర రిజిస్టరు పేజీనంబరు.	స్వంతదారుని నాడకులో సొమ్ము దా? ఋణదాయిగా ఖాతాదా?	ఋణముల సాలు రాబడి.	ఋణగ్రస్తునికి వచ్చు రాబడి.	తరుగుబడులు. 6 వ కలములో చూపిన రాబడిలో 6 వ వంతు.	ఋణ స్వాధీనపరచుటకు అయిన ఖర్చులు.	ఋణభారములో నున్న సదరు ఋణగ్రస్తుని వడ్డీ.	ఋణదార కిచ్చిన వడ్డి.	ఋణదార కిచ్చిన శిస్తు.	వసూలు ఖర్చులు.	8 మొదలు 13 కలములలోని మొత్తము.	తరుగులు పోగా కలములో చేరవలసిన మొత్తము.
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15

నోటు:—

5. (a) వర్తకపుస్తకములలో లెక్కల ప్రకారం లాభము కనుగొన్నచో యీక్రింది భోగటా నివ్వవలెను:—

వ్యాపారమునుండి లాభము.

లాభనష్టములపట్టీ ప్రకారం లాభము 192

వరకు రూ.

దీనికి ఈక్రిందివి కలుపవలెను:—

1. చెడు అప్పులకు నిలువ.
2. ప్రావిడెంటు లేక యితర ఫండులకొరకు తీసినపైకము.
3. ధర్మములు.
4. మూలధనమునుండి చేయవలసిన ఖర్చులు.
5. ఇన్కము లేక సూపరుటాక్సు.
6. ప్రొప్రైటరు, భాగస్థులజీతములు.
7. తా మాక్రమించిన యింటిఅద్దె.
8. వ్యాపారమును బాగుచేయుటకు, వృద్ధిపరచుటకునయిన ఖర్చు.
9. భాగస్థుల లేక ప్రొప్రైటరు యొక్క పెట్టుబడిపైని, రిజర్వుల పైని వడ్డీ.
10. గతసంవత్సరములలో నష్టములు.
11. ఇన్షూ్యరెన్సు గాని ఇండెమ్నిటీలో గాని ముదరావచ్చు నష్టములు.
12. ఆస్తియొక్క తరుగులు
13. స్వంత ఖర్చులు.

————————

మొత్తము, రూ. ————————

ఇదివరకే పన్ను చెల్లింపబడినదియును, లేక పన్ను లేనిదియు (Income-tax free) నయిన రాబడి దీనినుండి కొట్టివేయవలెను.

మిగులు————————

భోగటాయిచ్చువాని సంతకము————————

తేదీ.————————

(b) పై ప్రకారము లెక్కలు లేనియెడల, లాభము యేప్రకారము కనుగొంటిరో, అసలు లాభము ఖర్చులు వివరించ వలెను.

ఈ క్రిందివాని కొరకు తరుగు త్రోయకూడదు:—

(1) వ్యాపారపుటిల్లు వ్యాపారుని స్వంతమైనచో,
(2) ఆస్తికి యెక్కువచేయుట; బాగుచేయుట
(3) భాగస్థుల, స్వంతదారుని పెట్టుబడిపై వడ్డీ
(4) లెక్కలలో తీసివేయని చెడ్డ అప్పులు.
(5) గత సంవత్సరములలోని నష్టములు.
(6) రిజర్వులు
(7) వ్యాపారమునకు వాడుకచేయు ఇంటిపై మ్యునిసిపల్ పన్ను తప్ప ఇతరపన్నులు.
(8) ధర్మములు, ప్రెజంట్లుమొదలుగాగల ఖర్చు.
(9) మూలవ్యయము వంటిది.
(10) ఇన్షూ్యరెన్సు లేక ఇండెమ్నిటీనుండి ముదరావచ్చే నష్టము.
(11) ఆక్టులో చెప్పబడినది కాక యితర తరుగుబడి
(12) స్వంతదారుని, లేక భాగస్థుల జీతములు లేక తీసికొనుటలు (Drawings)
(13) స్వంత ఖర్చులు.
(14) లాభము నార్జించుటకుమాత్రము కాని ఖర్చులు.

పై చెప్పినవి కలిపినయెడల అవి తీసివేయవలెను.

నోటు: 6. నీస్వంతఖర్చులు గాక వ్యాపారముకొరకైన ఖర్చులు తీసి, (మూలవ్యయము కాకూడదు) లాభము లెక్కచేయుదురు. నీ ఉద్యోగములో పుచ్చుకొన్న ఫీజు (బ్రిటిషుఇండియాలోనైననుసరే, పైనయిననుసరే) లెక్కలోనికి తేవలెను.

నోటు: 7. షేరుదార్లకు వచ్చే డివిడెండ్లపైని కంపెనీయే పన్ను చెల్లించియుండును. అప్పుడు పన్నులేని (Income-tax free) డివిడెండ్లయినను ఆపన్ను మొత్తమురాబడిలో చేర్చి రేటు నిర్ణయించవలయును. సదరు మొత్తము 2 వ కలములో చూపవలెను.

నీ రాబడి పైన పన్ను రేటు, డివిడెండుపై నిచ్చినదానికంటె తక్కువైనపక్షమున, కంపెనీ సర్టిఫికేటు చూపి, నీవలన ఇవ్వబడవలసిన ఇతర రాబడిపై పన్నుకు చెల్లు వేయవచ్చును.

నోటు:—

8. నేల శిస్తుగాని, మ్యునిసిపల్ పన్ను గాని ఇవ్వని నేలపై వచ్చు సేద్యపురాబడి యీ కలములో చూపబడవలయును.

నోటు:—

9. నీ జీవితము, లేక నీభార్యయొక్క జీవితము పైని ఇన్స్యురెన్సు కొరకు రాబడిలో తరుగు ఇవ్వబడును. ఇట్లే తరుగుబడి, నీ జీవితముపైన లేక నీభార్య జీవితముపైన భవిష్యత్తులో సాలు రాబడి కొరకు (annuity) కట్టే పైకమునకు, ఇవ్వబడును. ఇతర ఇన్స్యురెన్సులకు తరుగుబడి రాదు. కాని జాయింటు హిందూ కుటుంబములో ఏ మగవానిజీవితమైనను, వాని భార్య జీవితమైనను ఇన్ష్యూరు చేసిన సదరు పైకమునకు తరుగివ్వబడును. సదరు ఇన్స్యురెన్సు కంపెనీ అసలు సర్టిఫికేటు పంపవలెను.

xx. 29-వ సెక్షను ప్రకారము డిమాండు నోటీసు మాదిరి:—
సెక్షను 29 ఇన్కము టాక్సు ఆక్టు 1922 ప్రకారము డిమాండు నోటీసు.

______________________________కు.

1. దీనితో కూడ పంపిన అస్సెసుమెంటు ఫారము ప్రకారము ఈ సంవత్సరమునకు రాబడి పన్ను రూ.__________; పినాల్టీ రూ.__________ నీ పైని వేయబడినది.

2. నీపైని సూపరుటాక్సు రూ.__________ వేయబడినది.

3. నీవు______ తేదీలోపుగా రూ.__________ __________కి__________ వద్ద చెల్లించవలెను. నీకు అందుకు రసీదు ఇవ్వబడును.

4. సదరు తేదీలోపుగా నీవు పైకము చెల్లించని యెడల, పన్ను మొత్తమంతవరకు నీకు పినాల్టీ విధింపబడును.

5. ఇండియా ఇన్కముటాక్సు ఆక్టు 1922 సెక్షను 30 సబ్ సెక్షను (1) ప్రకారము, ఈ పన్ను విధించుటపై నీకు తృప్తిలేనియెడల, ఇన్కముటాక్సు అసిస్టెంటుకమిషనరుకు (__________స్థలము) గాని, సదరు జిల్లాకలెక్టరుకుగాని అపీలు, నోటీసందిన 30 రోజులలోపుగా చేయవచ్చును. సెక్షను 30 సబ్ సెక్షను (3)లో చూపబడిన ఫారము ప్రకారము స్టాంపువేసి, రూఢిచేయించి అప్పీలు పిటిషను దానిపై వ్రాయవలెను.

లేక

ఇండియను ఇన్కముటాక్సు ఆక్టు సెక్షను 23 సబ్ సెక్షను (4) ప్రకారము పన్ను వేయబడినది. ఎందుకనగా:—

సెక్షను 22 ప్రకారము నీవు భోగటా నివ్వలేదు. సెక్షను 22 సబ్ సెక్షను (4) ప్రకారమిచ్చిననోటీసును నీవు అనుసరించలేదు. సెక్షను 23 సబ్ సెక్షను (2) క్రిందనిచ్చిన నోటీసు ప్రకారమునీవునడచుకొనలేదు.

కాబట్టి అపీలు లేదు.

కాని, సరియైన కారణముచేత నీవు భోగటా పంపకపోయినను, లేక నోటీసందకపోయినను, లేక, వీలులేకపోవుటచే గాని సరియైన కారణముచేత గాని నోటీసు (ల) ను అనుసరించ లేకపోయినను, నాకు వ్రాసి సెక్షను 27 ప్రకారము అస్సెసుమెంటు (పన్ను) రద్దుచేసి క్రొత్త అస్సెసుమెంటు చేయించవచ్చును.

6. ఇచ్చిన మొత్తముతో సదరు చలాను పంపవలెను. ఈడిమాండునోటీసుతో పంపిన చలానులుపోయినయెడల ఇన్కమ్‌టాక్సు ఆఫీసరుకు క్రొత్త చలానులకొరకు వ్రాయవలెను.

తేదీ————19 ————

మకాము———— ఇన్కమ్‌టాక్సు ఆఫీసరు.

షరా:—పేరా 5 లో అవసరములేని మాటలు రద్దుచేయవలెను.

అస్సెసుమెంటు ఫారము.

————192కు అస్సెసుమెంటు.

జిల్లా.

పన్ను యిచ్చువాని పేరు————

అడ్రెసు————

వరుస నెంబరు.	రాబడి వివరము.	రాబడి మొత్తము.	మొదట నేతీసు కోబడ్డ పన్ను.		రిమార్కులు.
1.	జీతములు.	రూ.	రూ.	అ.	
2.	సెక్యూరిటీలపైవడ్డీలు				
3	ఆస్తి.				
4.	వ్యాపారము.				
5.	ఉద్యోగము.				
6.	ఇతర ఆధారములు.				

	రూ.	అ.	రూ.	అ.
(i) మొత్తము రాబడి.				
(ii) ప్రావిడెంటుఫండు ఇన్సూరెన్సుకొరకు తరుగు				
(iii) డివిడెండ్లుగాని రిజిష్టరు చేయబడిన ఫర్ము నుండి రాబడిగాని కొట్టివేయును				
(iv) ఇండియాగవర్నమెంటుటాక్సులేని (Tax-free) సెక్యూరిటీల వడ్డీ కొట్టివేయును.				

	రూ.	అ		
(v) పన్ను ఇవ్వవలసినరాబడి				
(vi) రేటు				
(vii) పన్ను మొత్తము				
(viii) సెక్షను 17 ప్రకారము తరుగు				
(ix) సెక్షను 18 (5) క్రింద జీతమునుండిగాని సెక్యూరిటీల వడ్డీనుండికాని మొదటనే (at source) తీయబడిన పన్ను				
(x) డివిడెండ్లకొరకు తరుగు				
(xi) రిజిష్టరు చేయబడిన ఫర్మునుండి రాబడికొరకు తరుగు				
(xii) మిగతపన్ను (net)				
(xiii) సెక్షను 28 లేక సెక్షను 25 (2) ప్రకారం పినాల్టీ				
(xiv) పన్ను మొత్తము ఇవ్వవలసినది అంకెలు-అక్షరములలోను— రూ.				

xxi. సెక్షను 30 (3) క్రింద అపీలు ఫారము:—

————అసిస్టెంటు కమీషనరుకు.

————తేదీ————192 , ————యొక్క

————పిటిషను క్రమము:—

(1) 1922 ఇండియన్ ఇన్కమ్‌టాక్సు ఆక్టు 1 ప్రకారము రూ— పన్నుకు తమపిటిషనరు అసెస్ (assess) చేయబడినాడు. ఈ పన్ను ఏప్రిల్ 1 తేదీ 192 తో ప్రారంభమగు సంవత్సరమునకు—; ... ... తేదీని అతనిపై డిమాండు నోటీసు సర్వు చేయబడినది.

(2) ... ... తేదీతో అంతమయ్యే సంవత్సరమునకు మీ పిటిషనరు రాబడి ... ... (పుచ్చుకొన్నది లేక రాగలది) రూ ...

(3) ... ... నెలలు ... ... రోజులలో సదరు రాబడి వచ్చినది లేక హక్కుఅయినది.

(4) సదరు సంవత్సరములో సదరు పిటీషనరుకు వేరే రాబడిలేదు.

(5) సెక్షను 22 సబ్ సెక్షను (2) క్రింద పిటిషనరు భోగటా యిచ్చెను. సెక్షను 23 (2) [మరియు లేక సెక్షను 22 (4)] క్రింద సర్వుచేయబడిన నోటీసుల ప్రకారము నడచుకొనెను.

కాబట్టి తమ పిటిషనరు మనవిచేయునది యేమన విన్నవించిన ప్రకారము అసెసుచేయు మని (లేక పన్ను రద్దుచేయుమని).

సంతకము చేయబడినది ...

అపీలు కారణములు.

రూఢిచేయు ఫారము.

పై పిటిషనులో చెప్పబడిన పిటిషనరు అయిన... ... ... నేను, సదరు పిటిషనులో చెప్పబడినది నాకు తెలిసినంతమట్టుకు నిజమని చెప్పుచున్నాను.

... ...వ్రాలు.

xxii. సెక్షను 32 (2) క్రింద అపీలు ఫారము:—

ఇన్కమ్ము టాక్సు కమీషనరుకు ... ...

... ...

... ...19 తేదీ ... ...

యొక్క పిటిషను క్రమము:—

(1) 1922 ఇండియన్ ఇన్కమ్ము టాక్సు ఆక్టు సెక్షను 31 (3) క్రింద అసిస్టెంటు కమిషనరు ——— మీ పిటిషనరు యొక్క పన్ను రూ ——— నుండి రూ ... ...కు హెచ్చుచేసినాడు.

(2) మీ పిటిషనరు సదరు హెచ్చు పన్ను రద్దుచేయు మని ప్రార్థించుచున్నాడు. అందుకు కారణములు: ...

... ...వ్రాలు

అపీలు కారణములు.

నేను ... ...పిటిషనరు (పై పిటిషనులో పేర్కొన బడిన) పిటిషనులో వ్రాయబడినది నాకు తెలిసినంతవరకు, నేను నమ్మినంతవరకు నిజమని తెలుపుచున్నాను.

... ...వ్రాలు

xxiii. వ్యవసాయమునుండి కొంతయు, వ్యాపారము నుండి కొంత రాబడి వచ్చిన యెడల, సదరు పైరు యొక్క బజారు ఖరీదు రాబడి నుండి కొట్టి వేయవచ్చును. సదరు పైరు అతను పండించిన దైనను సరే; లేక భాగముగా పుచ్చుకొని వ్యాపారము కొరకు దానిని మార్చుకయే (as raw-material) ఉపయోగ పరచినను సరే; లేక దానిని అమ్మిన పైకము వ్యాపార మొత్తములో కూర్చినను సరే; ఇది కొట్టగా మిగిలిన రాబడి వ్యాపారమునుండి వచ్చిన రాబడిగానే ఎన్నబడును. రైతుగా గాని, గింజలు భాగముగా గొనువాడుగాగాని అసెసీ (assessee) చేసిన ఇతర ఖర్చులకు తరుగు ఇవ్వబడదు.

xxiv. రూలు xxiii. లో చెప్పబడిన బజారుధర:—

(a) అసలు స్థితిలో (raw state) ధాన్యమును అమ్మినను, లేక అమ్ముటకు, రైతుగాని, గింజలుభాగముగా గొనువాడుగాని చేయవలసిన కూర్పుచేసి సాధారణముగా అమ్మినను, గతసంవత్సరమున ఉండిన సగటు (average) ధర.

(b) అట్లు అసలు స్థితిలో ధాన్యము అమ్మబడని యెడల,

(1) పైరు ఖర్చులు

(2) నేల శిస్తు

(3) బోర్డు ఆఫ్ ఇన్లాండు రివెన్యూవారు సదరు పైరుకు ఏర్పరచు (1) (2) లలో పెర్సెంటేజి (percentage)

xxv. కొంతకాలమున కొకసారి (periodically) ఏక్చుయేరియల్ లెక్క (actuarial valuation) ప్రకారము లాభము తెలిసికొను, బ్రిటిష్ ఇండియాలో స్థాపించ బడిన (incorporated) ఇన్ష్యూరెన్సు కంపెనీల, సదరు ఇన్ష్యూరెన్సు పని వలనిలాభము కడపట గడచిన (Last preceding) లెక్కయొక్క ఖర్చులు పోగా తేలిన సంవత్సరపు సగటు (average annual net profits) ఇన్కముటాక్సు అసెసుమెంటులో వీలులేని తరుగులు తీయబడినను, ఇన్వెస్టు మెంట్లనుండి రాగల రాబడిలో నుండిచెల్లించ వలసినఇండియా ఇన్కము టాక్సు కొట్టివేయబడినను, సదరు టాక్సు మొత్తములు కలుపవలయును.

1784 సంవత్సరమున నీయావదాస్తి వైశ్యుల యిష్టానుసారమున నుంకు - చిన్ని కృష్ణమశ్రేష్ఠిగారు, కొల్లా - ముద్దురామశ్రేష్ఠిగారికి నీసొత్తుల పరిపాలనంతయు దస్తావేజుమూలకముగ నప్పగించిరి. ముద్దురామ శ్రేష్ఠిగారి సహోదరులైన రవణప్ప శ్రేష్ఠిగారి పరిపాలన కాలములో శ్రీకన్యకాపరమేశ్వరీ దేవాలయ మొకటియు, అగ్రహారము, అంగళ్లు గుంట నొకటియు నేర్పరుపబడెను.

1804వ సంవత్సరమున రవణప్ప శ్రేష్ఠిగారు నూట యిబ్బంద్రు నగరంవారి ప్రతినిధులపేర 3 సర్టిఫికేట్లను యీస్థలములకు పొందిరి.

శాలివాహనశకము 1769-వ సం॥ అనగా ఇంగ్లీషు సుమారు 1847-వ సంవత్సరం కొల్లా వెంకటాచలం శ్రేష్ఠిగారు నవగ్రహ స్థాపన

చేయించిరి. 23-9-1895 తాతా శీతారామ శ్రేష్ఠిగారు మరి యార్గురు వైశ్యులుచేరి స్కీము మూటువలన ప్రస్తుత ధర్మపరిపాలన విధమును వాడుకలోనికి తెచ్చిరి.

మూలధనము:—దేవస్థానమూలధనము ప్రస్తుతము స్థిరాస్తులు చేరి కొంచెము తక్కువగా 23 లక్షలు. ఇందుస్థిరాస్తులు దేవస్థానము, మార్కెట్టు, చేతుపేటలో నేలలు, యితర గృహములు, వ్యాసరపాడియందు భూములును, తోటలును చేరియున్నవి. రామానుజకూటము, తిరువొట్టియూరు సత్రము, వైశ్యబాలుర వసతి గృహము, డిస్పెన్సరి బిల్డింగులు స్థిరాస్తులుకొంచెము తక్కువగా 19½ లక్షలు. చరాస్తులు అమ్మవారి ఆభరణములు, వెండి, విత్తళి పాత్రములు 50,000 ప్రామ్సరి నోట్లు వగైరాలు రమారమి 2 లక్షలు పాఠశాలల పిల్లకాయుల సంబళములును, అంగళ్ల బాడుగలును, వైశ్యుల కట్నములునూ, వరుమానములై యున్నవి,

ధర్మఫండు వినియోగము:— దేవాలయమునకు విద్యార్థులకు భోజనమును, పాఠశాల యుచిత వేతనములును, ధర్మవైద్యశాలల ఖర్చును, వ్యాసరపాడియందు అన్నదానమును, మిగిలిన ధనముల పోషణార్థమును, ఖర్చులయియున్నవి. ఇతర సంఘములకును బీదవైశ్యులకును సహాయ మొనర్పబడుచున్నది. ఈ ధర్మప్రతిష్ఠాపనమున విద్యాపోషణమును అన్నదానమును ఉచిత చికిత్సయు ముఖ్యములు. ఇంగ్లాండునకు విద్య నభ్యసింపబోవు బీద వైశ్యులకు ధన సహాయ్యం బీ ధర్మప్రతిష్ఠాపనము వహించినది.

ఇందుకు ట్రస్టీలు.

1. 1898 సం॥ రాయబహదుర్ కొల్లా వెంకట కన్నయ్య శ్రేష్ఠిగారు. ప్రస్తుతము ... కొల్లా. వేంకట రాఘవులు శ్రేష్ఠిగారు.

2. 1896 సం॥ దేసు-రంగమన్నారు శ్రేష్ఠిగారు. 1912 సం॥ కలవల-తిరువేంగడత్తాను శ్రేష్ఠిగారు. తాతా-కూరత్తాళ్వారు శ్రేష్ఠిగారు. ప్రస్తుతము ... గెర్రా పార్థసారథి శ్రేష్ఠిగారు.

3 1898 సం॥ పాలూరు రాజం శ్రేష్ఠిగారు 1900 సం॥ కొత్తా-ఎతిరాజులు శ్రేష్ఠిగారు. పప్పిశెట్టి - రాఘవులు శ్రేష్ఠిగారు. 1912 సం॥ పర్చ్వారు-శ్రీరాములు శ్రేష్ఠిగారు. ఆకుల కొండయ్య శ్రేష్ఠిగారు. 1916 సం॥ కొప్పురావూరు లక్ష్మీనారాయణ శ్రేష్ఠిగారు. వేమూరు పార్థసారథి శ్రేష్ఠిగారు. ప్రస్తుతము ...కోటా రంగయ్య శ్రేష్ఠిగారు.

4. పర్చ్వారు వేంకట కృష్ణస్వామి శ్రేష్ఠిగారు వేమూరు తిరువేంగడత్తాను శ్రేష్ఠిగారు. 1912 సం॥ జి. టి. ఆళ్వారు శ్రేష్ఠిగారు. 1914 సం॥ జి. వి. బాలకృష్ణమ శ్రేష్ఠిగారు. 1917 సం॥ కోటా. రంగయ్య శ్రేష్ఠిగారు. ప్రస్తుతం.... సామి. వేంకటాచలం శ్రేష్ఠిగారు.

5. తాతా - సీతారామ శ్రేష్ఠిగారు. 1907 సం॥ జూటూరు సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారు. సల్లా గురుస్వామి శ్రేష్ఠిగారు. 1913 సం॥ సూరా సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారు. ప్రస్తుతం. తొమ్మండ్రం రాఘవులు శ్రేష్ఠిగారు.

6. పసుమర్తి వేంకటకృష్ణస్వామి శ్రేష్ఠిగారు. 1907 పెట్టుగాల భాష్యకార్లు శ్రేష్ఠిగారు. 1911 సం॥ కొప్పురావూరు లక్ష్మీనారాయణ శ్రేష్ఠిగారు 1913 దివాన్ బహదుర్ సి. కణ్ణన్ శ్రేష్ఠిగారు 1920 సం॥ రావుసాహెబు సి. టి. ఆళ్వారు శ్రేష్ఠిగారు 1922 తాతా నాగయ్య శ్రేష్ఠిగారు.

7. 1890 సం॥ ఎస్. రామయ్య శ్రేష్ఠిగారు. తెల్లాకుల మల్లయ్య శ్రేష్ఠిగారు. 190) సం॥ మన్నారు వెంకట రామస్వామి శ్రేష్ఠిగారు

1911 ఎస్. సుబ్బయ్య శ్రేష్ఠిగారు. 1920 సం॥ వాసా వరదయ్య శ్రేష్ఠిగారు.

—ప్రస్తుతపు ట్రస్టీలు.—

మ-రా-రా-శ్రీ,

1. కొల్లా వెంకటరాఘవులు శ్రేష్ఠిగారు.
2. గెర్రా పార్థసార శ్రేష్ఠిగారు.
3. కోటా రంగయ్య శ్రేష్ఠిగారు.
4. సామి వేంకటాచలం శ్రేష్ఠిగారు.
5. తొమ్మండ్రం రాఘవులు శ్రేష్ఠిగారు.
6. తాతా నాగయ్య శ్రేష్ఠిగారు.
7. వాసా వరదయ్య శ్రేష్ఠిగారు.

—బైసాని మాధవ శ్రేష్ఠి గారి ధర్మ ప్రతిష్ఠాపనము.—

మ. రా. రా. శ్రీ. బైసాని మాధవ శ్రేష్ఠిగారు యీ ధర్మమును 1891సం. స్థాపించిరి. ఇందు శాశ్వత వినియోగమునకుగా సుమారు మూడులక్షలు కిమ్మతుగల పత్రములు, భూస్థితులుగలవు. మాధవ శ్రేష్ఠిగారు వైష్ణవ మతవిదితోపమార్గములకుగా నొక కమిటీని నియమించిరి. సంస్కృతాంధ్రగ్రంథముల ఉన్నతదశకుగా కోశభాండార శాఖయు, ఆ భాషలలో జ్ఞానము పడయుటకు ఉపన్యాసశాఖయు, ఆ భాషలందు పరీక్షలు జరిపి, అం దారితేరినవారికి బహుమతుల నిచ్చుటకు పరీక్షాశాఖయు, పాఠశాలలు, కాలేజీల స్థాపనములకు శిక్షాశాఖయు విశిష్టాద్వైత సిద్ధాంతమును సారాంశములను విదితపరుచుటకు, అందుకుగా ఉపన్యాసకుల నేర్పరచుటకు కాలక్షేపశాఖయు, సన్నిధులున్నా పురాతనదివ్యదేశ గృహాంతరాళాదులు, జీర్ణమైయుండెనేని ద్రవ్య

సహాయ్యముచేసి, ఉద్ధారణచేయుటకు జీర్ణోద్ధారణశాఖయు, స్తోత్రపాఠములను గానరూపముగా పాడుటకభ్యసింప జేయుటకు భగవద్ధాన శాఖయు, తదితరమైన కైంకర్యములకుగా అవశిష్ట సర్వకార్యరక్షణ శాఖయను వివిధనామములతో ఏర్పరచిరి. ప్రతిసంవత్సరము రాగల వరుంబడిలోయీయెనిమిది శాఖలకువాటివాటి పరిమితిచొప్పున ఖర్చులు చేయుటకునూ, ప్రతి శాఖయందు చక్కని పరిపాలన జరుగుటకునూ, 10 మంది ట్రస్టీలనేర్పాటు చేసియున్నారు. శ్రీ శ్రేష్ఠిగారు తే 20-3-1900 ది పరమ మందిరి. సదరు ధర్మకైంకర్యము నేటికిని చక్కగా జరుగుచున్నది.

ఇందు ట్రస్టీలు:—

మ-రా-రా-శ్రీ,

ఎస్. అనశింగా చార్లు గారు.
కోట. పార్థసారథి శ్రేష్ఠిగారు.
బైసాని. మార్కండేయ శ్రేష్ఠిగారు.
మొగళ్యాన్. కన్నయ్య శ్రేష్ఠిగారు.
బైసాని. నరసింహులు శ్రేష్ఠిగారు.
కూరపాటి. నమ్మాళ్వారు శ్రేష్ఠిగారు.
బువనగిరి. వెంకటరంగయ్య శ్రేష్ఠిగారు.
కంకిపాటి. సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారు.
బచ్చు. వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారు.
మాగిశెట్టి. రామస్వామి శ్రేష్ఠిగారు.

—శింగంశెట్టి. యతీంద్రుల శ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనము:— ప్రప్రథమ చెన్నపురి ధర్మప్రతి ష్ఠాపనములలో నిదియొకటి. శెట్టిగారు తనజీవిత కాలమున స్వయముగా భగవద్భక్తిం జేసి జరుపుచుండిన అనేక ధర్మములు వారి తదనంతరము జరుగవలయు నని

యభిలషించి 1899 సం॥ ట్రస్టు డీడుమూలమున నీధర్మప్రతిష్ఠాపనమును స్థాపించి, తగుకట్టుదిట్టముల నేర్పఱిచిరి.

మూలధనము వివరము:— 5 లక్షల విలువగల స్థిరచరాస్థుల నీ ధర్మప్రతిష్ఠాపనమున కర్పించిరి. అాదు లక్షరూప్యముల విలువగల చెన్నపురియందలి 18 గృహంబులు చేరియున్నవి. 61,475 రూప్యములు యిండ్ల ఆడుమానపత్రములమీాద రావలసి యుండెను. చరాస్తిలో విలువగల నగలు రు 14000. గవర్నమెంటు ప్రామిసరి నోట్లు లక్ష.

ఇంతియెగాక నీ ధర్మప్రతిష్ఠాపనమునందు, శ్రీమతులు, సింగంశెట్టి. తాయారమ్మ, యతిరాజమ్మ, వేమా. కృష్ణస్వామిశ్రేష్ఠిగారొనర్చిన ధర్మకైంకర్యములును చేరియున్నవి.

ధర్మ వితరణలు- ఆశయములు:—"ప్రతి సం. జమవచ్చే నా భూస్థితుల యొక్క బాడుగలున్ను, వడ్డీలుమొదలైనవి వచ్చేవరుమానంలో యిండ్లకు భూస్థితులకు అయ్యే మరమ్మతులు వరివగైరా శెలువులున్ను శిబ్బందివగైరా శెలువులున్ను నిరంతరము జరుగవలసిన E లీస్టులో వ్రాసిన శెలవులున్ను G లీస్టులో వ్రాసి యుండే శెలవులున్నూ పోగా మిగతయుండే ద్రవ్యములో నూటికి 20 రూపాయల వంతున నిల్పి, కోదమ ద్రవ్యము వైష్ణవ దివ్యదేశములలోనున్ను, యితరస్థళములలోనున్ను వేంచేశి యుండే తెన్నాచార సంప్రదాయంగల శ్రీ వైష్ణవులు, భాగవతులు, వైరాగ్యశీలులు, పెద్దలు, కాలక్షేపపరులు, నిరహేతుకులు, వర్ణవిషయములలో తిరుమాళిగలు జీర్ణోద్ధారణములకున్ను, తదీయారాధనకున్నూ, విద్యాభివృద్ధికిన్నీ, ఉపనయనములకున్నూ, కళ్యాణములకున్నూ, మనవైశ్యులలో నిరహేతుకుల బాలుర విద్యాభివృద్ధికిన్నీ, ట్రస్టీల యుక్తప్రకారం ఆయా సంవత్సరం నుపయోగ పరుచుచూ రావలసినది,"

E లిస్టులో కనుపఱచిన ధర్మములు మతోద్ధారణ మతవైభవ కైంకర్యములును, బాలబాలికా లౌకిక విద్యాపోషణ విరాళములును నై యున్నవి. అన్నదాన విషయంబున తిరునారాయణపురము, తిరునగరి, పూనమల్లి, కంచి, కూరం దివ్యక్షేత్రములలో మద్రాసు శ్రీపార్థసారథియు, చెన్నకేశవ సన్నిధులందును, శ్రీరంగము, శ్రీపెరుంబూదూరు, తిరుముషి, తిరునల్‌మలై, మదురమంగళం, తిరుక్కడల్ మలై, మైలాపూరు తిరుమండిగుడి, వరయూరు శ్రీవల్లిపుత్తూరు, దివ్యదేశముల కైంకర్య విధానము కొంచెమించు మించుగ 2 వేల రూప్యములు.

వైష్ణవాలయ జీర్ణోద్ధారణకై సంవత్సరమునకు వేయి రూప్యములును, ఉత్సవ యాభరణాదివైభవములకును, శ్రీపెరుంబూదూరు సంస్కృతపాఠశాలోద్ధారణకైయును, తెన్నాచార ద్రవిడ గ్రంథ కాలక్షేపములకును, తిరువక్కణ్ణపురం పాఠశాలకును, శ్రీరంగ ధామంబున పాఠశాలాస్థాపనమునకును విశేష విరాళముల నేర్పాటుచేసి యున్నారు.

లౌకిక విద్యా పోషణకుతూహలులై నారాయణమొదలి వీధి బాలికా పాఠశాలకును, పచ్చయప్ప పాఠశాలయందు చదువు నిర్హేతుక వైశ్య విద్యార్థి సంబళములకై విధానములు నేర్పాటుచేసి యున్నారు.

G లిస్టులో వైష్ణవాచార్యులకును, దాపుబంధుగులకును పెన్షను లేర్పాటుచేసి యున్నారు.

T. లిస్టునందు ముఖ్యముగా దివ్యదేశ జీర్ణోద్ధారణమును, ఉత్సవాది ఆభరణకైంకర్యములును రూ 26700 విరాళముల నేర్పాటుజేసి యున్నారు.

ఈ ధర్మవిధాన మంతయు, ధర్మవివిక్షుతయు, మనోతత్వమును విశిష్టాద్వైత వైభవాంతరాంగ పరిచితియు వెల్లడిబుచ్చుచున్నవి. మత విషయమున మూఢభక్తి విశ్వాసంబులు కాక ఆత్మజిజ్ఞాస పరత్వము తత్వ విచారీ తత్వప్రభోధ తత్వోద్ధారణ విజ్ఞానంబులు తేటపడుచున్నవి. ఇంతయె గాక లౌకిక విద్యాభ్యాస పోషణయు, సాంఘిక విషయంబుల నాదరణయు వీరి యెడ పరామరిక చెంది యున్నవి.

మ-రా-రా-శ్రీ అల్లత్తూరు - నంబెరుమాళ్లు శ్రేష్ఠిగారు కొంత కాలమునకు పూర్వము యీ ధర్మప్రతిష్ఠాపనకు ధర్మకర్తగా నుండిరి. అప్పుడు, వైశ్య విద్యాభివృద్ధికిగాను ఈ చారిటీవారొనర్చుచుండిన ద్రవ్యసాహాయ్యము కడు స్వల్పముగా నుండెను. అట్టి సాహాయ్యమును కొంచెము హేరాళము చేయుటకు ట్రస్టీల కధికారము లేని హేతువున. నంబెరుమాళ్లు శ్రేష్ఠిగారు ధర్మకైంకర్యములకు గాను యెత్తియుంచిన రూ 20000 ల మీద వచ్చు వడ్డీని సదరు వైశ్య బాలుర విద్యాభివృద్ధికిగా నిచ్చియున్నారు.

ట్రస్టీలు.

1. శింగం శెట్టి యతీంద్రులు శ్రేష్ఠిగారు.
2. తాటికొండ నంబెరుమాళ్ శ్రేష్ఠిగారు
3. పరచూరు. కృష్ణస్వామి శ్రేష్ఠిగారు
4. కలవల. తిరువేంగడత్తాను శ్రేష్ఠిగారు
5. కలవల. కణ్ణన్ శ్రేష్ఠిగారు
6. తాతా. సీతారాం శ్రేష్ఠిగారు
7. కొత్తా. యతిరాజులు శ్రేష్ఠిగారు
8. నాతా. వేంకటరామానుజం శ్రేష్ఠిగారు

9. అలత్తూరు. నంబెరుమాళ్లు శ్రేష్ఠిగారు

10. పప్పిశెట్టి. ఆళవందారు శ్రేష్ఠిగారు.

ప్రస్తుతపు ట్రస్టీలు.

మ-రా-రా-శ్రీ.

జి. టి. ఆళ్వారు శ్రేష్ఠిగారు.

టి. చెల్వపిళ్ల శ్రేష్ఠిగారు.

ఎ. నాథముని శ్రేష్ఠిగారు.

కె. నమ్మాళ్వారు శ్రేష్ఠిగారు.

పి. రాజమన్నారు శ్రేష్ఠిగారు.

రావుసాహెబ్. జి. వరదరాజులు శ్రేష్ఠిగారు.

పి. వీరరాఘవులు శ్రేష్ఠిగారు.

పి. నంబెరుమాళ్లు శ్రేష్ఠిగారు.

సి. రంగయ్య శ్రేష్ఠిగారు.

తక్కిన ట్రస్టీని ఇంకను ఎన్నుకొనలేదు.

—పప్పిశెట్టి రాఘవయ్య శ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనము:—

చెన్నపురి ఆర్యవైశ్యకుటుంబములలో పప్పిశెట్టివారు అధికసంఖ్యాకులు, ధనవంతులు, సదాచార పరాయణులు. వైష్ణవభక్తిపూర్ణితులు. ధర్మబుద్ధిపరులు.

వీరలలో వ్యాపార వివక్షితపరులును, ధర్మ విధానసమగ్రబుద్ధి అగ్రేసరులును, అయిన పప్పిశెట్టి రాఘవయ్య శ్రేష్ఠిగారు తమ విశేష ధనసంపత్తిని సదా ధర్మకార్యములలో వినియోగించుటయేగాక, శాశ్వత ధర్మప్రతిష్ఠకై, వారి యావదాస్తిని ధర్మఫండుగ నేర్పఱచి తగు వితరణల ట్రస్టుడీడున కృతకరించిరి.

ఇద్ధర్మప్రతిష్ఠాపన 24-7-1912 లో స్థాపించబడినది. ట్రస్టుడీడుయంశములు గమనింప వీరి మనోభావములును, ధర్మపరత్వమును వివిధముల స్పష్టమగును.

కులాచార సంప్రదాయముల పోషించుటయందు వీరికి గల తృప్తియును, ఆర్య వైశ్యజనసంఘోద్ధారణంబునందు వీరి పామరమును విశేషము. పురాతన ధర్మశాసనలఁ బోలి అన్నదానములు, మతసంబంధ విషయముల భక్తిదెలుపు దేవాలయ జీర్ణోద్ధారణము లందును, దేవాలయ ఉత్సవవైభవాదులందును, పరమ ఆసక్తిమానసులు. అందులకు విశేషముగ ధర్మవిరాళముల నేర్పాటు జేసియున్నారు. వీరి భావములు మూఢభక్తి విశ్వాసములు గావని విశదీకరించు సందర్భము లనేకము గలవు. దేవాలయ ఉత్సవ, దేవాలయ జీర్ణోద్ధారణ, అన్నదాన అంశములందే గాక ఉభయ వేదాంత, ద్రవిడ సంస్కృతజ్ఞాన పరిశ్రమల నాటి తేటి, జనంబు విజ్ఞాన పరులగుటకు ధనసాహాయ్యంబు గల్పించి విద్వాంసులైన వైష్ణవ బ్రాహ్మణోత్తములకు తగు మతసంబంధ విషయ గ్రంథంబులు సాధ్య మగునట్టుగ, తగు ధనవిరాళముల నేర్పాటు జేసియున్నారు.

నవీనవిధానముల ప్రోత్సాహతలఁ జెంద దగిన సంఘోద్ధారణాంశములకుతగు ధనవిరాళముల నొసంగు నేర్పాటులు జేసి యున్నారు. ఆంగ్లేయభాష నభ్యసించు బాలురకు ప్రోత్సాహ ఉపవిధానముగ పచ్చయప్ప కళాశాలయందు, పాశ్చాత్య ఆదర్శ విద్యల ఘనత జెంద గల బాలురకు స్కాలర్ షిప్పులును, బహుమతులను నేర్పాటు జేసి యున్నారు. అడిగిన వారికి లేదనకుండ నూతనముగ దేశోద్ధరణ ఆశయంబుల ముందిడుకొని పాటుపడ నుద్యుక్తులైన అన్నదాన, జంతు పోషణ మొదలగు సంఘముల కును ధర్మవిరాళములు నిర్ణయించిరి.

మూలధనము.

సరాసరి 5 లక్షల విలువ గల స్థిరచరాస్థుల మూలధనముగ ధర్మఫండున కర్పించి యున్నారు. ఇందు 12 గృహంబులు ధర్మమునకు జేరి యున్నవి.

ధర్మ విధానములు.

శ్రీవిల్లిపుత్తూరు, తిరుపతి, శ్రీపెరుంబూదూరు, చెన్నపట్టణము నందు సత్రములును, చెన్నపట్టణంబు, చుట్టు ప్రక్కల దివ్య దేశంబులను కంచి, శ్రీపెరుంబూదూరు తిరుపతి, షియ్యాలి దివ్యదేశంబుల జీర్ణోద్ధారణలును, మండపములు కట్టించుటయు, బావులు త్రవ్వించుటయు విశేషించి ధర్మవిధానములు.

ప్రసిద్ధి చెందిన వైష్ణవాలయంబులందు దివ్యదేశంబులెల్లడ, దేశాంతరులకు భోజనవసతులును, ఉత్సవ ఆభరణ వైభవకైంకర్యములకును విశేషించి ధనసదుపాయ నియామకమయి యున్నది. వైష్ణవాలయంబుల పూందోటలకు వసతిగ బావుల త్రవ్వించుటకు ధనసదుపాయము కల్పించిరి.

వైష్ణవాచార్యులు భక్తితత్వవిజ్ఞానవైసూక్తియగు విశిష్టాద్వైతప్రబోధల దేశంబున వెదచల్లిరి. ధనసంపత్తి గలిగిన వైశ్యవృత్తములు, యీధర్మప్రతిష్ఠాపన విధానముల నట్టి భక్తితత్వవిజ్ఞాన ప్రబోధలు ఆచరణసాధ్యం బగునట్టు పాఠశాలల గల్పించిరి.

పాశ్చాత్యవిద్యాసంస్కరణల వీరికుండిన యభిమానము స్పష్టీకరించు విధానము పచ్చయప్ప విద్యార్థి వసతిగృహమునకు వీరొసంగిన రూ21, 500/లే తార్కాణము. స్వజాతియభిమానమును వీరికి మెండు. సరాసరి రెండు లక్షల రూప్యములు దావు బంధుగులకు విరాళములుగ నొసగి యున్నారు. 40,000 రూప్యములు దేవాలయ జీర్ణోద్ధారణకై యేమి, విద్యార్థివసతి గృహంబునకై యేమి, తదితర ధర్మకార్యముల కొసంగి యున్నారు. మతోద్ధారణ, మతవైభవ ఉత్సవ అన్నదాన అంశంబులకు సంవత్సరమునకు సరాసరి 5000 రూప్యములు ధర్మశెలవు నేర్పాటు జేసియున్నారు.

ధర్మ ప్రతిష్ఠాపనమేనేజిమెంటు:—స్వకుల జాతిసంపన్నుల 9 మందిని ధర్మ పరిపాలనకై ట్రస్టీలుగ నియమించిరి. వీరందరును మ-రా-రా-శ్రీ రాఘవ శ్రేష్ఠిగారిని బోలివైష్ణవ సంప్రదాయపురులు. విశేషించి ధనవంతులు. ధర్మనిష్ఠపరులు. రాఘవ శ్రేష్ఠిగారి మనోభావము నామోదించి ధర్మముజరుపువారు.

మా డైరక్టరీ యుద్యమంబును విశ్వసించి గొప్పవిరాళము యియ్యకడంగ పూనుటలు గమనింప, రాఘవయ్యశ్రేష్ఠిగారి వలెనే, సంఘోద్ధారణ నూతన విధానముల వీరికిగల ఆసక్తి విదిత మగుచున్నది.

ట్రస్టీలు.

మ-రా-రా-శ్రీ.

1. పప్పిశెట్టి. రాఘవయ్యశ్రేష్ఠిగారు.
2. పప్పిశెట్టి. రాజమన్నారుశ్రేష్ఠిగారు.
3. పి. వి. కణ్ణక్ శ్రేష్ఠిగారు.
4. వేమూరు. తిరువేంగడత్తానుశ్రేష్ఠిగారు.
5. కలవల. రామానుజంశ్రేష్ఠిగారు.
6. రొట్టెల. వెంకటాచలంశ్రేష్ఠిగారు.
7. కూరపాటి.రాజమన్నారుశ్రేష్ఠిగారు.
8. కూరపాటి.శ్రీరాములుశ్రేష్ఠిగారు.
9. వేలుపిళ్లై. మాసిలామణిపిళ్లైగారు.

తదనంతరము.

1. పప్పి శెట్టి. భాష్యకార్లు శ్రేష్ఠిగారు.
2. కూరపాటి. నమ్మాళ్వారు శ్రేష్ఠిగారు.
3. తాతా. నాగయ్య శ్రేష్ఠిగారు.
4. గ్రంధి. రాజమన్నారు శ్రేష్ఠిగారు.
5. పి. వి. రాజమన్నారు శ్రేష్ఠిగారు.
6. సామి. వేంకటాచలం శ్రేష్ఠిగారు.
7. గ్రంధి. కృష్ణార్యగారు.

—ప్రస్తుతపు ట్రస్టీలు—

మ-రా-రా-శ్రీ.

గ్రంధి. రాజమన్నారు శ్రేష్ఠిగారు.
పప్పి శెట్టి. భాష్యకారులు శ్రేష్ఠిగారు.
కూరపాటి. నమ్మాళ్వారు శ్రేష్ఠిగారు.
కె. జగన్నాధం శ్రేష్ఠిగారు.
జి. వెంకటేశం శ్రేష్ఠిగారు.
జి. రంగమన్నారు శ్రేష్ఠిగారు.
పి. రామానుజం శ్రేష్ఠిగారు.
గ్రంధి. కృష్ణార్యగారు.

——

—నారాయణ గురువయ్య—శ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనము.—

ఈ ధర్మప్రతిష్ఠాపనము చాలా నూతనము; 1915 వ సంవత్సరమున స్థాపింపబడినది.

వరదా ముత్తియప్పన్ వీధిలో వీరి స్వగృహంబును సత్రంబుగా మార్చి అందే ట్రస్టీల ఆఫీసును ఉంచియున్నారు. వీరు బలమైనవ్యాపారము కలిగిన వారుగా నుండిరి. అవసానకాలమును సమీ-

పింప, వీరు చేయు పలుధర్మములు ఒక యేర్పాటునకు తేదలచి 30,000 రూప్యములు విలువగల వారి స్థిరచరాస్తుల ధర్మఫండుకు అర్పించి, తగువిధానముల వీలునామామూలకమున నేర్పాటుజేసి యున్నారు.

ధర్మ ప్రతిష్ఠాపన ఆదర్శ భావములు.

వీరి ధర్మవిధానములను పరికింప వీరు పరమవైష్ణవవైశ్యోత్తము లనియు, విశిష్టాద్వైత సంప్రదాయముల విశేషించి భక్తిపరుల నియు, ధర్మ వితరణవివక్షతల నాటితేరినవా రనియు, విశిష్టాద్వైత ధర్మవిధాన ప్రబోధల విశేషించి ఆసక్తిపరులనియుఁ దెలియవచ్చుచున్నది. ఇదియె నవీనధర్మ ప్రతిష్ఠాపనలబోలి కాలానుసరణీయంబైన నవీన ఆశయంబులందును పరిచయపరు లనియు ఆసక్తిపరు లనియు విశదం బగుచున్నది,

ధర్మ విధానములు.

చెన్నపురియందలి ఉడయవరులసన్నిధియందును, పార్థసారథి దేవాలయంబు నందును, ముల్లా రంగనాథాలయంబునను వీరికి అభిమానము ఎక్కువ. ఆదేవాలయంబులందు ఉత్సవ వైభవాదులకు దేశాంతరులకు భోజనవసతులును కల్పించియున్నారు.

వరదా ముత్తియప్పన్ వీధిలోని 111 వ నెంబరగు వీరి స్వగృహమును రామానుజకూటముగా నొసంగుటయెగాక శ్రీవిల్లిపుత్తూరు, రాజమన్నారుకోయిల్, తిరుప్పకుడి దివ్యదేశంబుల సత్రములను, అనేకస్థలంబుల బావులను త్రవ్వించుటకు తగునేర్పాటులను స్పష్టీకరించి యున్నారు.

స్వసంఘోద్ధారణక్రియలు:—వైశ్య జన వైష్ణవ బ్రాహ్మణ దీన జనపోషణపరులై జీవితసాధకముగ ధనవిరాళములును ఉపనయన వివా

హాదికార్యములకు ద్రవ్యసహాయంబును ఏర్పాటు జేసియున్నారు. గ్రామంబుల బాలురకు వేతనములులేక పాఠశాలల నేర్పాటుచేసిరి.

విద్యాభివృద్ధికి తోడ్పాటు:— ఆధునికవిద్యాభివృద్ధికై సంస్కృత భాషాపరిచయ వ్యాప్తియందు ఆసక్తులై సంస్కృతకళాశాలకు విరాళమును ప్రాచీనపాశ్చాత్య విద్యలపరిశ్రమ పరులైన విద్యార్థులకు ఉపవేతనములును నేర్పాటుచేసి యున్నారు.

తదితర విధానములు:— అన్నదాన, అనాథజంతుజీవరక్షణ సంఘములకును విరాళముల నిర్ణయించిరి. ఇవ్విధంబుగ సర్వవిధంబుల ధర్మవితరణల నేర్పాటుజేసిన వీరి మనోభావముల విలోకింప వీరిప్రపంచ వ్యవహార అనుభవమును ఆధ్యాత్మికతత్వ ఆదర్శముల పరిచయ అభిమానములను విశేషముగ తెలియుచున్నవి.

ప్రస్తుత ధర్మపరిపాలన:— ఇందులకు వీరి బంధుజనులును విహితులును కలసి 7 మందిని ట్రస్టీలుగ నియమించి యున్నారు. ప్రస్తుతకార్యనిర్వహణ వివిధాంశంబులు యీధర్మప్రతిష్ఠాపనము మాకొసగిన వీలునామానుండి సంగ్రహించివారు యిచ్చిన పట్టీవల్ల దెలియుచున్నది. వీరి లెక్కలు ప్రతిసంవత్సరమును ఆడిట్టుకాబడు చున్నవి. ఈ ఆడిట్టు రిపోర్టులు ప్రచురమగుచుండిన యీధర్మప్రతిష్ఠాపనకీర్తి నలుదిక్కుల ప్రసరించి, వీరి ధర్మపరిపాలనకు తేజంబు కలిగి, ధర్మప్రతిష్ఠాపకుని కీర్తి వేనోళ్ల పొగడబడు నని దలచెదము.

—ఇందుట్రస్టీలు—

1. శ్రీమతి నారాయణ ఎతిరాజమ్మగారు.
2. ప్రత్తి. కన్నయ్య శ్రేష్ఠిగారు.
3. పి. భాష్యకారులు శ్రేష్ఠిగారు.

4. పి. వెంకట్రామయ్య శ్రేష్ఠిగారు.
5. నేములపాటి రంగయ్య శ్రేష్ఠిగారు.
6. వి. నారాయణ శ్రేష్ఠిగారు.
7. పి. బసవయ్య శ్రేష్ఠిగారు.
8. పి. రామాంజం శ్రేష్ఠిగారు.

కలవల కణ్ణన్ శ్రేష్ఠిగారి ధర్మ ప్రతిష్ఠాపన ప్రశంస.

వాసిగాంచిన మ-రా-రా-శ్రీ కలకల కణ్ణన్ శ్రేష్ఠిగారి జీవిత కాలము కొంచెమయినను ధర్మదాత లనియు, ప్రతిభాశాలు రనియు, అవతారపురుషు లనియు వారి జీవితకాలాంతము నకు మోగిపోయినది.

వారు చేసిన ధర్మ దాన విరాళముల పద్ధతులు చాల ప్రస్తుత కాల సందర్భముల ననుసరించియు, శ్లాఘనీయములుగను ఉన్నవి. వీరి ధర్మ ప్రతిష్ఠాపన వివరమునకు వారి ట్రస్టుడీడు మాకు ఆధారము. వారి వీలునామాయందలి విధానముల గమనింప వీరి మనశ్చక్షువు యిట్టిదని గుర్తెరుగనగు. పన్నగాంచిన ఆంగ్లేయ వర్తక శాలలకు మించి వ్యాపారము చేయుచుండి, పాశ్చాత్త్యా దర్శముల మెలగినవా రయ్యు స్వధర్మనిరతపాటవంబుల పరాకు పడిన వారు కారు. అన్నదాన విషయమునందేమి, బీద సాధు జన పోషణ యందేమి లోపము లేక విరాళముల నేర్పాటు జేసిరి.


మత విభవమును కొనియాడు స్వభావ నైజ అభిమానమున శ్రీమన్నారాయణ అవతారనిలయ ఆలయ వైభవోన్నతి సలక్షణముగ మెఱయు సంప్రదాయభక్తి, చెన్నలర వీరు వైష్ణవాలయముల కేర్పాటు జేసిన ధర్మవిరాళములు మెండు. మూఢ భక్తిని జేసిన దానములు కావు.

ఒక పురుషాంతరమునకు మున్ను ఆయుర్వేదమని ఆయుర్వేద వైద్య ప్రబోధలు కడు స్వల్పము. ఆయుర్వేద వైద్యశాస్త్ర పరిచయము అనుభవసిద్ధ కరణమునకు ధనసంపత్తిని కలుగజేసినది. కలువలవారు సంస్కృత కళాశాలల నొక ప్రక్క, బాల బాలికా ఆంగ్లేయ పాఠశాలల నొక ప్రక్క, సత్రముల స్థాపనముల నొక ప్రక్క, శిశువులకు గోవు పాలిచ్చి కాపాడువనతి గృహంబులొకవంక, శిశు రక్షణ సంఘాభివృద్ధి విరాళంబుల నొక పొంత, వ్యాపార దక్షత చెన్నారుట నొక త్రోవ, బంధుజనావళి బ్రోచు ధర్మవిరాళంబులొక భంగి, వైష్ణవాలయ విభవ సంపత్తి ఆనంద మానసంబున ద్రవ్యంబున బ్రోచుట నొక వంక, ఇన్ని విధముల కణ్ణన్ శ్రేష్ఠి తన మనోవిధముల వీలునామాలో స్పష్టీకరించిరి. వీరి సామ్యము ఇంక వచ్చుట దుర్లభము.

ఇద్ధర్మ పరిపాలనా కమిటీవారు వీలునామా ననుసరించి, ధర్మ యేర్పాటుల జరుపుట యొక ప్రజ్ఞ. ఇద్ధర్మ ప్రతిష్ఠాపనము శ్రీ కణ్ణన్ శ్రేష్ఠి ప్రతిభ, తేజస్సుల మందగించకుండునట్లు, కణ్ణన్ శ్రేష్ఠిగారి దివ్య ప్రతిభ వారి జీవిత కాలంబులోవలె తేజాయమానముగ, ప్రశంసా పాత్రముగ జరుపుట నొక వంతు.


ట్రస్టీలందరును ప్రముఖులు; కార్య నిర్వాహణ దురంధురులు; ధనికులు; స్వధర్మ శీలురు; ఆధ్యాత్మిక నిరతులు. కణ్ణన్ శ్రేష్ఠిగారి ధనమిచ్చుట నయిన పోయినదా? లేదు. శ్రేష్ఠిగారు లేని కొఱంతకొఱంతయే. ధర్మ ప్రతిష్ఠాపకుని మనోభావత ప్రకాశితల స్పర్శించి, శ్రేష్ఠిగారి పరమ పదమునుండి విశేషించి కార్య భారము జరుపుచున్నారను వార్త నిలుపగలవారు ప్రస్తుత ధర్మ కర్తలని మనస్సు నుప్పొంగెడి.

వీలు నామాలో వివరించిన ప్రకారము బంధు మిత్రులకు పైకమిచ్చి వేయగా మిగిలిన యాస్తియంతయును ధర్మ ప్రతిష్ఠాపనలో



కలవల - కణ్ణన్ శ్రేష్ఠిగారి సంస్కృత కళాశాల, తిరుపతి.

[7] 105.



కలవల - కణ్ణన్ శ్రేష్ఠిగారి ధర్మసత్రము, ఎగ్మూరు.

జేరినట్లును ట్రస్టీలు వారి యిష్టానుసారము సొత్తంతయు జాగ్రత్తగా నుంచి, తగిన ధర్మపు టేర్పాటులఁ గావింప వచ్చుననియు కణ్ణన్ శ్రేష్ఠి గారు త్తరువుఁ జేసిరి. అప్పుడు నడుపఁబడుచుండిన ధర్మములా తరువాతకూడా నడుపఁబడునట్లు శ్రేష్ఠిగారు శాసించిరి.

సాలుకు ఖర్చు.

1. ఆయుర్వేద ధర్మవైద్యశాల—తిరువల్లిక్కేణి.	రూ.	9000
2. ఆయుర్వేద ధర్మ వైద్యశాల—నుంగంబాకం.	...	4500
3. ఆయుర్వేద ధర్మశాల— నెల్లూరు.	...	3000
4. హైస్కూలు- పెరంబూదూరు	...	6000
5. ,, పరశువాకం	...	5000
6. ,, —తిరువళ్లూరు	...	3000
7. చింతాద్రిపేట బాలికా పాఠశాల	...	2500
8. సంస్కృత కళాశాల. తిరువల్లిక్కేణి	...	6000
9. మాంబలము, పాఠశాల	...	1200
10. శిశువులకు పాలకొరకు—తిరువల్లిక్కేణి	...	7000
11. వీరి అధిపత్యము క్రింద జరుగు 10 రాత్రి బడులకు	...	3500
12. శిశు రక్షణ సంఘము కొరకు	...	1080
13. కృష్ణప్పనాయని అగ్రహారమున ప్రతివారము జరుగు బీదలకు భోజనము కొరకు	రూ.	600
14. ఎగ్మూరులో సత్రమునకు	...	1500
15. కంజీవరంవరదరాజ స్వామివారి వాహనోత్సవమునకు		350

కుటుంబ ధర్మములు—వీని కొఱకు వీరియాస్తి నుండియు, వీరి సోదరుని యాస్తినుండియు చేరి యొక సగము ఖర్చు చేయఁబడును.


సాలుసరి ఖర్చు.

1. కాలాడిపేట బ్రహ్మోత్సవము రూ. 100
2. కాలాడిపేట కొడై ఉత్సవము 100
3. తిరువల్లిక్కేణి కొడై ఉత్సవము 200
4. నాగపట్నం సుందరరాజస్వామివారి కోవిలలో తదియారాధన 180
5. చెన్నకేశవ పెరుమాళ్ కోవిలలో ఆండాళ్ ఉత్సవమునకు. 80
6. తిరునగరి ఆళ్వార్ సన్నిధిని తదియారాధన 450
7. శ్రీపెరంబూదూరు పుష్య ఉత్సవము 380
8. శ్రీపెరంబూదూరులో మాసి ఉత్సవము 85
9. శ్రీపెరంబూదూరులో ఉడయవర్ ఉత్సవము 109
10. తిరుకచ్చి నంబి —తదియారాధన-పూనమల్లి 25
11. శ్రీరంగం రంగనాథ స్వామి వారికి, బంగారు దుప్పటి కొఱకు (వైకుంఠ ఏకాదశికి) 300
12. కలవల తిరువేంగడం శ్రేష్ఠిగారి బాలికాపాఠశాలకు (చెన్నపురి) 2000


—మిగత రాబడినుండి చేయుదగిన ధర్మములు—

1. వైష్ణవ మతోపన్యాసమునకు రూ. 1500
2. సంగీతము, చిత్రకళ, నాట్యము, కాలక్షేపము, శిల్పము మొదలగువానియందు దారి తేరిన వారికి బంగారు పతకముల కొఱకు 1200

వీలునామా 10-7-1930 న వ్రాయబడెను. ఇందులో వివరింపబడిన కొన్ని ధర్మములు వరుమానము చాలదుచేసి నిలిపివేయబడినవి.



[8] 107.



ఈ ధర్మ ప్రతిష్ఠాపనకు ట్రస్టీలు.

1. కలవల సీతమ్మగారు (కణ్ణన్ శ్రేష్ఠిగారి భార్య)
2. మ-రా-రా-శ్రీ తాతా నాగయ్య శ్రేష్ఠిగారు.
3. తాతా రాఘవులు శ్రేష్ఠిగారు.
4. పొత్తూరు అయ్యన్న శ్రేష్ఠిగారు.
5. దేసు యతిరాజు సంపత్తు శ్రేష్ఠిగారు.
6. పప్పిశెట్టి రాజమన్నారు శ్రేష్ఠిగారు.
7. పప్పిశెట్టి భాష్యకార్లు శ్రేష్ఠిగారు.
8. జి. వి. తేవప్పెరుమాళ్లు శ్రేష్ఠిగారు.
9. రావుబహద్దూర్. వి. పార్థసారథి శ్రేష్ఠిగారు.
10. సామి వెంకటాచలం శ్రేష్ఠిగారు.. ఎమ్. ఎల్. సి.

కాకుమాని ఆదికేశవులు శ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనము.

శ్రీ ఆదికేశవులు శ్రేష్ఠిగారు 1913 సంవత్సరమున వుయిలు ద్వారా యీధర్మ ప్రతిష్ఠాపనమును నేర్పాటుచేసిరి. దీనిమూలధనము రూ 7,01,000. ఇంతమూలధనము శ్రీకన్యకాపరమేశ్వరివెనుక మరేధర్మప్రతిష్ఠాపనమునకు లేదు. ధర్మప్రతిష్ఠాపకులుండుకాలమునజనానురాగముపొందుట యొకటి. ఇదివారి స్వభావతేజోమయాదర్శప్రతిభలననుసరించియుండువారి తదనంతర మాయాధర్మప్రతిష్ఠాపన ట్రస్టీలకూర్పు నేర్పు, ధర్మబుద్ధి ఆధ్యాత్మికనిరతలు ననుసరించియు యుండు. ఇదిగమనించియే 7 లక్షల రూప్యముల విలువవరకు ధర్మప్రతిష్ఠాపనకర్పించి, అందుకుతగి, తమంతటతామే మరలయంతటి ధర్మప్రతిష్ఠాపనల న్వాయముగ నేర్పాటుచేయగల ధనికులట్రస్టీలుగా నియమించిరి. ఇట్టిధర్మప్రతిష్ఠాపకుని మనోవిలాసములగుస్థిరింగి ప్రతిష్ఠాపకుని మనోబింబము ప్రకా

శమానముగ ప్రజ్వలింప గలుగునట్లు జరుపగల నూతనట్రస్టీలగూడ నేర్పాటుజేయగలుగుదురు. కాని, మహారాజశ్రీ ఆదికేశవులు శ్రేష్ఠిగారు ఆప్రథమ ట్రస్టీల నేర్పరచుటలో నెంతయోజాగ్రత్త వహించిరని తోచుచున్నది.

వీరి ధర్మదానములలో ముఖ్యాంశములు స్వమతోద్ధారణ అన్నదానము సంఘసేవ. మతోద్ధారణ విషయంబులో వీరు వైష్ణవమతంబువారుగాన, వైష్ణవమతజనంబునందేమి, దేవాలయజీర్ణోద్ధారణయందేమి కడుప్రయాసలు వహించిరి. ట్రస్టుడీడు రేర్పాటులయందు యీవిషయములకే చాలధనము వినియోగించియున్నారు. నెల్లూరు, తిరునాంగూరు మొదలగు దివ్యదేశముల నిట్టి కైంకర్యములకు నేర్పాటుచేసియున్నారు

అన్నదానము అన్నిదానములలోను గొప్పదానమని మదినెంచి యెటుయెటు అవకాశమున్నదో అటు లంతయు నేర్పాటుచేసియున్నారు. అన్నదానసమాజమునకు విరాళము లేర్పాటుచేసినారు. శ్రీవైష్ణవాలయములో దేశాంతరవాసులకు అన్నవసతిఁ గల్పించియున్నారు. కొండూరు, నెల్లూరు, ఆళ్వారు తిరునగరి మొదలుగాగల ప్రదేశములలో సత్రములు కట్టించి వాటిని సరియైనస్థితిలో నుంచుటకు తగు నేర్పాటుచేసియున్నారు.

పరమమతాభిమానులని వివరించి చెప్పనవసరములేదు. నారాయణమొదలివీధి 51 నెంబరులో సంస్కృత ద్రావిడవేద పాఠశాల నొకటి వైష్ణవబ్రాహ్మణ విద్యార్థులకై స్థాపించిరి. గ్రంథకాలక్షేపములకు వసతి కల్పించినారు. వీరు ఈధర్మములన్నియు చక్కగా నెరవేరుటకు.

యీ దిగువ బేర్కొనిన వారల ట్రస్టీలుగా నియమించిరి.

(1) మహా॥ సమర్థి నంబెరుమాళ్లు శ్రేష్ఠిగారు.
(2) మాగిశెట్టి రామస్వామి శ్రేష్ఠిగారు.
(3) పొత్తూరు అయ్యన్న శ్రేష్ఠిగారు.
(4) పనుమర్తి కన్నయ్య శ్రేష్ఠిగారు.

(5) మహా॥ పప్పిశెట్టి రాజమన్నారు శ్రేష్ఠిగారు.
(6) ,, గ్రంథి వెంకట్రామానుజం శ్రేష్ఠిగారు.
(7) ,, ముత్తా వెంకట సుబ్బరావు శ్రేష్ఠిగారు.

ట్రస్టీలు లెక్కలు సంవత్సరమున కొకసారి పబ్లికు ఆడిటరుచేత ఆడిటుచేయించి అచ్చువేసి ప్రచురింపవలెను. ట్రస్టీలు, సెక్రెటరి, ట్రెజరరు వైశ్యులుగానుండవలెను. ఒకట్రస్టీచోటుఖాళీ యయినయెడల తక్కిన ట్రస్టీలుకూడి మరియొకరిని యెన్నుకొనవచ్చును. ట్రస్టీలెప్పుడు నేడుమందికిఁ దక్కువగాక యుండవలెను.

ప్రస్తుతపు ట్రస్టీలు

మ-రా-రా-శ్రీ. రాయబహదర్ వేమూరు ఆళ్వారుశ్రేష్ఠిగారు (ప్రెసిడెంటు)
,, టి. రామచంద్రరావుగారు బి. ఎ. బి. ఎల్.
,, మాగిశెట్టి రామస్వామిశ్రేష్ఠిగారు.
,, జి. వెంకట రామానుజం శ్రేష్ఠిగారు.
,, పి. రాజమన్నారుశ్రేష్ఠిగారు.
,, కోటా రంగయ్యశ్రేష్ఠిగారు.
,, నాతా. చల్లపిళ్లెశ్రేష్ఠిగారు.

—:సూరిశెట్టి. వరదరామానుజం శ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనము:—

ఈప్రతిష్ఠాపనమును చెన్నపురిలోని కోవు వెంకటాచలయ్యర్ వీధిలోని 26నెం. గృహమునందు నివసించు సూరిశెట్టి వరదరామానుజం శ్రేష్ఠిగారు 1915 సం. నవంబరునెల 1వ తేదిని ప్రతిష్ఠించిరి. దీనియొక్క మూలధనము 54వేల రూపాయలు; భూస్థితి, పత్రములు ము

న్నగువానిరూపమున నున్నది. ఈద్రవ్యముయొక్క సద్వినియోగమునకుగా ముగ్గురు మెంబర్లుగల యొకకమిటీని యేర్పాటుచేసిరి. తేఁ దేశాచార వైష్ణవమతస్థులగు బీద వైశ్యులకు వివాహములు, దానధర్మములుమున్నగువానికి ధనమువినియోగించునటుల ప్రతిష్ఠాపకులుతమవీలునామాలో వ్రాయించియున్నారు. వీరుచేసిన ధర్మములలో వైష్ణవ దేవాలయములు, మతసంప్రదాయములు మొదలుగాగలవాటి యభివృద్ధికే ఎక్కువధనమును వినియోగింపు నట్లేర్పాట్లు చేయబడియున్నది. అన్నదాన సమాజమునకు ఏడువందలు యిప్పించిరి. వైష్ణవ దేవాలయములందు ఉత్సవములు, తిరునక్షత్రములు, కొన్ని ముఖ్యమైన దివ్యదేశములయందు పుష్పకైంకర్యములు చేయించుటకు ద్రవ్యమొసగిరి. వారి ఆచార్యులు నివసించుటకు శ్రీపెరంబుదూరులో గృహము తీసియిచ్చిరి.

ఈధర్మస్థాపనమునకు

మ-రా-రా-శ్రీ. సూరిశెట్టి. వరదరామానుజం శ్రేష్ఠిగారు,
సూరిశెట్టి. ఆళ్వారు శ్రేష్ఠిగారు,
ఆర్. వి. పెరుమాళ్లు శ్రేష్ఠిగారు ట్రస్టీలు.

కమిటీరెండునెలల కొకపర్యాయము సమావేశమగును.

—ఉప్పుటూరు. ఆళ్వారు శ్రేష్ఠిగారిధర్మప్రతిష్ఠాపనము:—

వీరి ధర్మవితరణలపరీక్షింప భక్తితత్వపరత్వము, విశిష్టాద్వైతాంకితాత్మజిజ్ఞాసయు, వీరియందు నొండొంటిమించ వీరుపరమాత్మనుగుణతత్వవైభవోపపత్తి దురంధరత్వమునఁ దన్మయత నానందలోలురై చెలగిరని స్పష్టమగుచున్నది.

తాము స్వయముగ జరుపుచుండిన ధర్మములు, విశాలవివక్షతలఁ జక్కగ వారి యనంతరము జరుగఁగలందులకై, 1922వ సంవత్సరం ఆగస్టునెల 28వ తేది ట్రస్టుడీడుమూలకముగ నాత్మాంతరవిభూతి వెలయు

వైశ్య సజ్జనుల ట్రస్టీలుగ నేర్పరచి, యిద్ధర్మ ప్రతిష్ఠాపనమును స్థాపించి, చక్కని కట్టుబాటుల నేర్పఱచిరి.

మూలధనము:—ఇద్ధర్మ ప్రతిష్ఠాపన మూలధనము రమారమి 5 లక్షలని వినబడుచున్నాము. ఇందు మదరాసునందలి 8 గృహములును, శ్రీరంగమునం దొకటియు, చేరియున్నవి. చరాస్తివిషయమున తమకు రావలసిన బాకీలు 63,350 రూప్యములును యర్పింపఁబడ్డవి.

గృహనిర్మాణంబునందు నైపుణి మానసవిజ్ఞానస్ఫూర్తికి, బాహ్యాంతర లక్షణంబుగ నెన్నవలయునను రసజ్ఞతాశాస్త్రసూక్తికి దీటుగ గోవిందప్పనాయుని వీధియందలి వీరి సత్రంబు వెలయుచున్నది. మేడపై విశాల విలాసవైఖరి రామాయణ కథల శిల్పశాస్త్రవిదితముగ వెల్లడిబుచ్చు చిత్తరువులే బాటసారులనెల్ల నాకర్షించి మనంబునకానందము పురికొల్పుచుండు. సత్రమునందు కల్పింపబడిన వసతివిశేషముచేసి బ్రాహ్మణ వైశ్యజనులెల్ల వివాహోపనయనంబుల నటంజేయవలయు నని పోటీలుపడుచుందురు. నాటకప్రదర్శనములకుతప్ప, మతవైదిక కాలక్షేపణోపన్యాసములు జరుగఁగలందులకై స్థలవసతి కల్పింప ననుమతిధర్మ ప్రతిష్ఠాపకు లొసంగి యున్నారు. ట్రస్టుడీడునందు "సీ" షెడ్యూలు తమజీవితకాలమునందును, తదనంతరమును జరగవలసిన ధర్మ వితరణల నెన్నుచున్నది. (డీ) షెడ్యూలు వీరితదనంతరము జరుగవలసినధర్మములు మాత్రము. వైష్ణవ మతావలంబులై విశిష్టాద్వైత తెన్నాచారసంప్రదాయోపపత్తికై పాటవంబుపూని, దివ్యదేశముల ఉత్సవాది వైభవంబుల నుద్ధరించుటకును, మతవైభవనిలయముల జీర్ణోద్ధారణకును, అన్నదానవిషయంబునకును వీరిధర్మ విరాళములు వేనవేలు.

శ్రీరంగపురంబున నాలయంబులోను, రామానుజకూటములోను, తిరుమలయందును, కాంచీపురంబున, శ్రీపెరంబుదూరున, చెన్నపురి

శ్రీచెన్నకేశవ, శ్రీరంగనాయక, మైలాపూరు శ్రీఆదికేశవ సన్నిధులందు విశేషించి యన్నప్రదాతలై యున్నారు.

ఇదియేగాక ఆచార్య ప్రభృతులకును దాపు బందుజనావళికిని, యితర యిష్టగోష్ఠికిని మాసకట్టడీల నేర్పఱచియున్నారు. తిరుమిషి సంస్కృత పాఠశాలకును, చెన్నపురి అన్నదానసమాజమునకును, తెన్ దేశాచార వైష్ణవ సంప్రదాయములఁ బోషించుటకును మాస విరాళముల నేర్పఱచిరి. అటులనే ఆర్యవైశ్యమెటర్నిటీకిని, బిడ్డలపోషకసంఘమునకును, తెన్-దేశాచార సంప్రదాయులగు వైష్ణవ బ్రాహ్మణ వైశ్య వర్ణజులలో వివాహములకును, వృద్ధులు, నిర్హేతుకులైన వైశ్యజన పోషణమునకును, శ్రీపెరంబూదూరు ఉభయవేదాంతవర్ధన సంస్కృత కళాశాల విద్యార్థిసంఘమునకును, దిక్కులేని వైశ్యశవముల సంస్కారములకు ఖర్చులను నేర్పాటుచేసి యున్నారు. ఈపైనుడివిన నేర్పాటులన్నియు వారిజీవితకాలములోనే జరుగుచుండినవి. అవిగాక, వారి తదనంతరము ఇయ్యవలసినది సంవత్సరమునకు రూ 1808లై యున్నవి .ఇవిగాక దాపు బంధువుల కివ్వవలసినటుల రూ 10,500లును ఏర్పాటుచేసిరి. ఇవన్నియుంగాక తిరువల్లిక్కేణి ఆయుర్వేద వైద్యశాలకు రూ2500 లొసగబడినవి.

ట్రస్టీలు.

మ-రా-రా-శ్రీ అల్లత్తూరు. నాథముని శ్రేష్ఠి గారు.
ఉప్పుటూరు. ఎతిరాజులు శ్రేష్ఠిగారు.
ఉప్పుటూరు. తిరువేంగడత్తాను శ్రేష్ఠిగారు.
తాతా. నాగయ్య శ్రేష్ఠిగారు. [ప్రెసిడెంటు]
రావుబహదూర్. పొత్తూరు. అయ్యన్న శ్రేష్ఠి గారు
సామి. వెంకటాచలం శ్రేష్ఠిగారు.

—సూరిశెట్టి ఆళ్వారు శ్రేష్ఠిగారి ధర్మసంస్థాపనము:—

కోపు వెంకటాచలయ్యర్ సందు నెం 1 గల గృహమును వైశ్యుల యుపయోగార్థము ధర్మసత్రముగా వీరొ[illegible]రి. సత్రముయొక్క సంరక్షణ, రిపేర్లకు మూలధనము రూ 12,000/-

దీనికి ట్రస్టీలు—

1. సూరిశెట్టి. వరదరామానుజం శ్రేష్ఠిగారు.
2. సూరిశెట్టి. ఆళ్వారు శ్రేష్ఠిగారు.
3. ఆర్. పి. పెరుమాళ్లు శ్రేష్ఠిగారు.

ట్రస్టీలయొక్క యనుమతిమీద సత్రములోనుండు బాటసారులకు వసతి చేయబడుచుండును. ఇంకను ట్రస్టీలవశముకాఁబడు బాకీలనుండి రాబడు వడ్డీలలో సత్రమునకై కొద్దిపాటి ఖర్చులను పెట్టవచ్చును. మిగత పైకమువలన ప్రతినెలకు బీదలు అశక్తులునగు వైశ్యులకు ధనసహాయము చేయబడుచున్నది. ఈట్రస్టుబోర్డు, సూరిశెట్టి వరదరామానుజం శ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపన ట్రస్టుబోర్డు యొట్టినిబంధనలకును, చట్టములకును లోనై వర్తించునో, యాప్రకారమే వర్తింపవలయును.

—గోనుగుంట్ల - నారాయణ శ్రేష్ఠిగారి ధర్మప్రతిష్ఠాపనము.—

ఈ ప్రతిష్ఠాపనము శ్రీ గోనుగుంట్ల నారాయణ శ్రేష్ఠిగారిచే స్థాపింపఁబడినది. నారాయణ మొదలి వీధియందు యాత్రికులకొఱకై యొక యింటిని ధర్మసత్రముగ నేర్పరచిరి. ఈ సంస్థాపనమునకు శ్రీ గోనుగుంట్ల వెంకటసుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారు, శ్రీ శిరం రామచంద్ర రావుగారు, శ్రీ పప్పిశెట్టి యతిరాజులు శ్రేష్ఠిగారు విచారణకర్తలు. జగ్గయ్యపేట యందు శివాలయమున నవగ్రహ ప్రతిష్ఠ చేయించి యందులకు కొంత పొలమును ఇనాముగా నిచ్చిరి. అనేక దేవాలయ

ములకు భూషణముల, పాత్రల నొసంగిరి. మాఘమాసమునందలి పునర్వసు నక్షత్రమున వెంకటేశ్వరాలయమందు వైష్ణవ బ్రాహ్మణులకు భోజనములు జరుగున ట్లేర్పాటు చేసిరి. ముక్కోటిఏకాదశి, ధనుర్మాసము, నవరాత్రములు మొదలగు పర్వదినములందు వెంకటేశ్వరుల యుత్సవములు జయప్రదముగా జరిపించు నట్లేర్పాటుచేసిరి. వీరి మరణానంతరము వీరి పుత్రులు వెంకటసుబ్రహ్మణ్యముగారీ ధర్మముల నన్నిటిని క్రమముగ నడుపుచున్నారు.

—శ్రీమతి ఓలేటి రంగనాయకమ్మగారి ధర్మఫండు పరిపాలన:—

ఆర్యవైశ్య నారీమణియగు యీ సాధ్వి, స్వాభావిక నైజసుగుణసంపత్తి కారణంబుగా జేసియో, లేక విహిత బంధుజాల ప్రోత్సాహతలఁ జేసియొ, తన విశేష సొత్తుల ధర్మదానములకు వినియోగపఱచఁ దలచెను.

అక్కాలమున పచ్చయప్ప కాలేజీ జాతీయోద్యమములో మొదటిదిగా నుండిన కారణముఁ బట్టి, పచ్చయప్ప కళాశాల పరిపాలన కర్తల యాధీనమున తన సొత్తును వైశ్యవిద్యార్థుల వినియోగముకొఱకై యర్పించెను. ఇట్టి ధర్మసొత్తు మొత్తమును పరిపాలనా సందర్భములను వివరించుటకు ట్రస్టుడీడు మాకు చిక్కలేదు. అయినను పచ్చయప్ప కళాశాల ట్రస్టీలు మాకు దెలిపిన కొలది యంశముల నాధారము జేసికొని ఆడిట్ రిపోర్టును బట్టి యిప్పుడు వ్రాయగలిగినది వ్రాయుచున్నాము. ఇది పచ్చయప్ప ధర్మముల యొక్క ట్రస్టీలచేతనే నడుపబడుచున్నది. ఈ రంగనాయకమ్మగారి ధర్మమువలన ననేక యుపకారములు జరుగుచున్నవి.

(1) అన్నదానము:—ప్రతిసంవత్సరము ఆమె పరమపదవిగాంచిన దినంబున నూర్గురు జనంబునకు చెన్నపురి అన్నదాన సమాజమునం దన్నదానము చేయఁబడుచున్నది. (2) కంచి చిదంబరములందైదుగురుస్మార్త బ్రాహ్మణ విద్యార్థులకన్నదానముచేయబడుచున్నది. (3) తిరువల్లికేణి శ్రీపార్థసారథి స్వామివారి యాలయమందు ప్రతి ద్వాదశినాడు యిరువది బ్రాహ్మణులకు భోజన మొసంగబడుచున్నది. (4) ముల్లాసాహెబువీథిలో నున్న శ్రీరంగనాయకుల స్వామివారి యాలయమందుఁ బ్రతిశుక్రవారమును భక్తుల కొకరూపాయకు మించక పువ్వులు, చందనము ఇయ్యబడుచున్నది. (5) ఈప్రకారమే శ్రీ చన్నమల్లేశ్వరాలయమునందు గూడ జరుగుచున్నది.

విద్యావిషయము.—ప్రతిసంవత్సరమును స్కూలుఫైనలు, యింటర్మీడియేటు, బి. యె, పరీక్షలందు పచ్చయప్ప కాలేజిలో ఉన్నతముగా వాసిగాంచిన విద్యార్థులకు రెండు పెద్దకాసుల విలువగల బంగారుపతకము లియ్యబడుచున్నవి. (2) పచ్చయప్ప కళాశాలలో జదువు నెనమండ్రు వైశ్యబాలురకు శ్రీకన్యకా పరమేశ్వరీ వసతి గృహములో నాలుగు గదు లేర్పాటు చేయబడినవి. (3) పచ్చయప్ప హైస్కూలు కళాశాలలందు జదువు వైశ్యబాలురలోఁ దగినవారికి ధనసహాయము కూడఁ జేయబడుచున్నది. ఇదిగాక యింటర్మీడియేటు, బి. ఎ పరీక్షలకు, పచ్చయప్ప కళాశాలలో చదువు వైశ్యబీదవిద్యార్థులకు వేతనము లిచ్చుచున్నారు. విక్టోరియా ఘోషా ఆసుపత్రిలో వైశ్య స్త్రీలకాన్పుకు యిరువురికి వసతికి ద్రవ్య మియ్యవలెననికూడా యేర్పాటుచేసినట్లు తెలియుచున్నది. కాని యట్టివసతి పచ్చయప్ప ధర్మముల ట్రస్టీలు జర్పుపుచున్నారని తెలియదు. ఇట్టి విధముల శ్రీమతి రంగనాయకమ్మ గారి ధర్మద్రవ్యమును వ్యయపరచుచున్నామని పచ్చయప్ప కళాశాలవారు తెలిపిరి.

1923 సం. ఆడిట్టు రిపోర్టు చొప్పున ఇందు మూలధన మేరూపములుగా నుండునదియు, మరియు, దానిని యేయే పద్ధతులచొప్పున వినియోగ పరచుచుండునదియు తెలియజేయు పట్టీ:—

జమ.

ఇంపీరియల్ బ్యాంకునందు 60 షేర్లకుగా రూ. 2400, వడ్డీలు రూ. 4083, బిల్డింగుల ఖరీదు 8827, చిల్లర (మిసలేనియన్) కాంట్రిబ్యూషను 304, ఈ మొత్తముల వెరసి రూ. 15112, ఓపనింగు బాలెన్సు:—ఇంపీరియల్ బ్యాంకు, ఆఫీసు క్యాష్, కరెంటు అకౌంటురూ. 7366, పచ్చయప్పహాస్టల్‌కు యిచ్చిన అప్పు 31300, దానిమీద 2148, గోవిందునాయకర్ యెస్టేటుకు యిచ్చిన అప్పు 25000, వడ్డీ 2250, దేవల రామస్వామయ్యగారి యెస్టేటుకు అప్పు యిచ్చినది 1000, వడ్డీ 90, తెన్నాంగుడి లెక్క నిలువ 6500, వడ్డీ 34 రూ. లు. వెరసి 75743రూ. పై వరుంబడులతో కలసి మొత్తం అమౌంటు రూ. 90857 లు.

ఖర్చు.

మతవిషయ ధర్మములు, పెన్షనులు, విద్యావిషయ గ్రాంటులు, బిల్డింగు రిపేర్లు, ట్రస్టీల ఆఫీసు ఖర్చులు సాలుకు 9023 రూ. మిగత ద్రవ్యము—ఇంపీరియల్ బ్యాంకు, ఆఫీసుక్యాష్ 8516, గోవిందు నాయకర్ యెస్టేటుకు యిచ్చిన అప్పు 25000, వడ్డీ 3750, డి. రామస్వామి యెస్టేటుకు యిచ్చిన అప్పు 1000, వడ్డీ 150, తెన్నాంగుడి అకౌంటు 6500, వడ్డీ 424, పచ్చయప్ప హాస్టల్‌కు యిచ్చిన అప్పు 81300, వడ్డీ 4026, మొత్తము 1,31,834 రూ. కాబట్టి ట్రస్టీలు యీ ధర్మ విధానమునందుచేసిన మేనేజిమెంటువలన చేకూడిన ఆదాయము 6000, రూ. ఈ ఎస్టేటునుండి తమ విచారణలోనే నుండు యితర ధర్మ

ప్రతిష్ఠాపనలకు అప్పుయిచ్చుట యెంతయుక్తమో తెలియదు. పచ్చయప్ప హాస్టలుకు నొసంగిన అప్పు రూ. 81300/- యేవిధముగా మరల యీ యెస్టేటుకు రాగలదో విశదపడలేదు. ఇందునుబట్టి చూడ ట్రస్టీలు తగుపాటి శ్రద్ధయందు చూపలేదనుటకు సంశయములేదు. ధర్మ ప్రతిష్ఠాపకురాలుని ధర్మవితరణ వెల్లడిగాంచదగిన విచారణకు యింకను యీ స్థాపనము పొందలేదని వ్రాయుటచే ట్రస్టీలు యెంతమాత్రమును ఆగ్రహపాటు జెందుట వృథ.

—గోనుగుంట్ల నారాయణ శ్రేష్ఠిగారి ధర్మ ప్రతిష్ఠాపనము.—

ఈప్రతిష్ఠాపనము శ్రీ గోనుగుంట్ల నారాయణ శ్రేష్ఠిగారిచే స్థాపింపఁబడినది. నారాయణ మొదలి వీధి యందు యాత్రికులకొఱకై యొక గృహమును ధర్మ సత్రముగ నేర్పరచిరి. ఈ సంస్థాపనమునకు శ్రీ గోనుగుంట్ల వేంకట సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారు, శ్రీ శీరం రామచంద్రరావుగారు, శ్రీ పప్పిశెట్టి యతిరాజులు శ్రేష్ఠిగారు విచారణ కర్తలు. జగ్గయ్యపేటయందు శివాలయమున నవగ్రహ ప్రతిష్ఠ చేయించి, అందులకు కొంత పొలము యినాముగా నిచ్చిరి. అనేక దేవాలయములకు భూషణముల, పాత్రల నొసంగిరి. మాఖమాసమునందు పునర్వసు నక్షత్రమున వేంకటేశ్వరాలయమందు వైష్ణవ బ్రాహ్మణులకు భోజనములు జరుగునట్లేర్పాటు చేసిరి. ముక్కోటి యేకాదశి, ధనుర్మాసము, నవరాత్రములు మొదలగు పర్వదినములందు వేంకటేశ్వరుల యుత్సవములు జయప్రదముగా జరిపించునట్లేర్పాటు చేసిరి. వీరి మరణానంతరము వీరి పుత్రులు వేంకట సుబ్రహ్మణ్యముగారీ ధర్మముల నన్నిటిని క్రమముగ నడుపుచున్నారు.

రాజమహేంద్రవరపురమున
నాళంవారి ధర్మసత్రముయొక్క చరిత్ర.

గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా, మండపేటయను గ్రామమునందు నాళము-భీమయ్యగారు వాసముచేయుచుండిరి. వీరికి యేడ్వురు పుత్రులు. వీరయ్య, వెంకన్న, రామన్న, వల్లభరాయుడు, పట్టాభిరామన్న, సుబ్బయ్య, చలమయ్య గార్లను నామధేయములతో నొప్పుచుండిరి. వీరు విష్వక్సేన గోత్రజులు, శివమతస్థులు.

పట్టాభిరామన్నగారు 1870 సం॥ కుటుంబమువారితో సంబంధము వదలుకొని వేరైరి. తక్కిన సహోదరులు అవిభక్త కుటుంబముగనే యుండి మండపేట, రాజమహేంద్రవరము, తాళ్లరేవు, కాకినాడ, విజయనగరము, బరంపురము, చెన్నపట్టణము మకాములలో యూరపియన్ కంపెనీలకు దుబాషులుగ పనిచేయుచు, "నాళము-వీరయ్య సహోదర కంపెనీ" అనుపేర విశేషవ్యాపారము చేసిరి.

—మకాములు.—

రాజమహేంద్రవరము.— వెంకన్నగారి ద్వితీయపుత్రుడు, వీరయ్య గారి దత్తకుమారుడైన కామరాజుగారు.

కాకినాడ.— వెంకన్న గారి తృతీయపుత్రుడు వెంకట్రాయులు గారు, వల్లభరాయుడి గారి ప్రథమపుత్రుడు సుబ్బయ్య గారు.

మండపేట.— రామన్న గారి ప్రథమపుత్రుడు చిన్నభీమన్న గారు. వల్లభరాయుడి ద్వితీయ పుత్రుడు ఆంజనేయులుగారు.

విజయనగరము.— చలమయ్య గారు, సుబ్బయ్యగారి ప్రథమపుత్రుడు, చిన్నకామరాజు గారు.

బరంపురము.— పెద్దకామరాజు గారి ప్రథమపుత్రుడు వీరయ్యగారు,

సమిష్టి కుటుంబమునకు యజమానిగా వ్యవహరింపుచుండిన పెద్ద భీమయ్య గారు తన యవసానకాలమున 1879 సం॥ మే నెల 13 వ తేది రాజమహేంద్రవరమున అన్నసత్రము ధర్మార్థముగా స్థాపించుటకు రూ. 25000 ధారాదత్తముచేసిరి. వీరి జనకసోదరుడును, వీరయ్య గారి దత్తపుత్రుడయిన కామరాజు గారు, కోకా-యతిరాజులు నాయుడు గారి భార్యయయిన రంగనాయకమ్మ గారి యాధీనములో నుండిన 1962 చదరపు-గజముల స్థలమునందు పెద్దలోగిళ్లు గల రెండు భవంతులను రూ 6600లకు కొనిరి. పాత్ర సామాను నిమిత్తము రూ 6860 వెచ్చించిరి. 1879 సం. అక్టోబరునెల 24 వ తేది వీరు యీభవనమునందు బ్రాహ్మణ భోజనము జరుప నారంభించిరి.

ధవళేశ్వరమునకు పోవు మార్గములో యింతకు 12 వత్సరములకు బూర్వము స్థాపింపబడియుండు చలివేంద్రబంగాళాయును దాని చుట్టునుండు ఖాళీస్థలమును, సత్రము మేనేజుమెంటునకే చేర్చిరి. మరల మకాములవారందరి యొద్దనుండి 10000 రూప్యములుచేర్చి 1886 సం. మార్చి నెల 26వ తేది బైరాగులకు సదావృత్తినిమిత్తము సత్రము ఫండులో చేర్చిరి. 1889 సం. జూన్ నెల 29వ దినమున రూ 10000లు బ్రాహ్మణులకు భోజనమొసగుటకుగా సత్రము ఫండులో చేర్చిరి. 1888 సం ఏప్రల్ నెల 18వ తేది సేతురామేశ్వరమునందు చలివేంద్ర పెట్టించు నిమిత్తము నాళం వల్లభరాయుడిగారి కుమారుడు సుబ్బయ్య

మొదలగువారొసంగిన 1002-రూ. యీఫండునందే కూర్చిరి. 1990 సం. నకు 63000-ర్పూ. మూలధన మేర్పడెను.

కొన్ని భూములు సత్రము నిమిత్తము కొనిరి.

		ఎ-సెం
వెలువలపల్లి గ్రామం	...	59-27
అనాతవరం గ్రామం	...	68-72
శృంగివృక్షం గ్రామం	...	280- 0
రాజమహేంద్రవరం	...	44-98

సత్రములోగిలి చ.॥గ 1962—చ. అ 14

ఇందులకు రు. 55425-13-11 లు, మూలధనమునుండి ఖర్చు పెట్టిరి. 1896 సం. కామరాజుగారు, ధర్మకర్తలు, జూలై నెల 23-వ తేది గతించిరి.

భిన్నాభిప్రాయములు జనించెను. పుల్లయ్యగారు ధర్మకర్తలైరి. 1891 సం. శృంగివృక్షం గ్రామంతాలూకు 280 యకరముల భూమి నిమిత్తము 30600/రూ యిచ్చి సత్రమునకువచ్చు ఆదాయము తగ్గినది. అప్పటినుండి రాసికుటుంబమువారు సత్రం ఖర్చులకు సం॥ ర్పూ. 20944-1-6 పెట్టుబడిపెట్టిరి. ఆస్తి పంపక కాలమందు బైరాగులకు సదావృత్తి యిచ్చుట మానిరి. సత్రములో నిర్ణయించి సదరు పెట్టుబడి మొత్తము సత్రమునకే వదలి పెట్టిరి.

1901 సం. కామరాజుగారి ఔరసపుత్రుడు, వేంకట్రాయుల గారికి దత్తకుమారుడయిన నాళం పద్మనాభం గారు బి. ఎ. ధర్మకర్తలైరి. భిన్నాభిప్రాయము లంకురింప, 2 సం.లు అన్నదాన మాపి 1904 సం. మార్చి నెలనుండి పూర్వమువలెనే ధర్మ కైంకర్యము జరుప మొదలిడిరి. 1908—09సం॥ లలో క్రొత్తప్లాను ప్రకారము

రు. 8211-3-9 లకు సత్రం తిరుగ కట్టించిరి. సేతు రామేశ్వరమందు చలివేంద్ర యత్నము వదలి కాకినాడ, యానాం మార్గమధ్యమున నొక బంగళానుకొని, "బొల్లంగి రస్తాచలివేంద్ర" యనుపేర జరుపుచున్నారు. నాళం విశ్వనాథము, పట్టాభిరామారావుగార్లు ధనమార్జించి, కడుశ్రమపడ రాజమహేంద్రము నందుండు సత్రమును, చలివేంద్రను, మరమ్మతులు చేయించి ఉన్నతస్థితియందుంచి యున్నారు.

1919 సం. సెప్టెంబరు నెల 4-వ తేది రావుబహద్దర్ పద్మనాభంగారు చనిపోయినందుచే, అప్పటినుండి రామలింగయ్యగారి మేనేజిమెంటు ప్రకారము ధర్మకార్యములు జరుపబడుచున్నవి. 1894-96, 1908-20 సం. లలో గోదావరి పుష్కరములకు యీసత్రము నందు సంతర్పణ నిమిత్తము హేరాళముగా ద్రవ్యము వెచ్చించి యున్నారు.

ప్రస్తుతపు ధర్మకర్తగారు దీర్ఘకాలము బయట తిరుగుచుండు కారణమునుంబట్టి కీర్తిశేషులైన పెద్దభీమయ్యగారి తృతీయ పుత్రుడయిన సత్యానందముగారిని 1923 సం. ప్రారంభములో రెండవ ధర్మకర్తగా నేర్పాటుచేసి యున్నారు. ఈసత్రమునకు సాలుకు వడ్డీ శిస్తులును కలిసి రమారమి ర్పూ 7000.

ము. కో. తి. రా. వా. సి. అ. అ. పె. కు. తేని సత్రంచరిత్రాంశము.

మధురజిల్లాలో పెరియకుళం మండలమున తేనియనుగ్రామము గలదు. దానికి యామ్యదిగ్భాగమునందలి వైగై నదికి ఉపనది యగు తేనియను స్రవంతి ప్రవహించుచున్నది. దాని యొడ్డునపైనుదాహరింపబడిన వైశ్యాన్న సత్రమున్నది.

1900 సం. జూన్ నెలలో ఒకానొక రోజున, నాబిళ్లగోత్రోద్భవులైన వ. శ్రీరామన్ శ్రేష్ఠిగారున్ను ఉత్తమపాళయం గ్రామ

వాస్తవ్యులును, మైత్రుకులగోత్రోద్భవులును, ము. గోపాలశ్రేష్ఠిగారి తనూజులును అగు బాలసుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారున్ను కొంబై గ్రామ నివాసులును, నాబిళ్ల గోత్రజులును, తి. రంగయ్యశ్రేష్ఠిగారి పుత్రులును అగు రామస్వామి శ్రేష్ఠిగారున్ను, గ్రామనివాసులును మూర్ఖుల గోత్రసముద్భూతులును, అ. కాళియప్పన్ శ్రేష్ఠిగారున్ను, యీనల్లురు మహాశయులును మార్గాయాసముచే పాంథులగుటచే మిక్కిలి తృషితులై విశ్రమింపగోరి పైన పేర్కొనబడిన సత్రమునకు సమీపమునందుండు ప్రాచీన బ్రాహ్మణాన్న సత్రమునకుం జేర, నందు విశ్రమింప నవకాశముగాని, పిపాసాపరాయత్తులగువారి దాహోపశమనార్థమై స్వాదుజలంబొసంగువారుగాని లభింపకపోయిరి. కారణమేమియన సత్రము దూరదేశములనుండివచ్చు ఘంటాపథ సమ్మేళన స్థానమున నుండుటచే నసంఖ్యాకులగు బాటసారులచే నిండియుండుటం బట్టి వీరికిట్టి కష్టము సంభవించినది. అంతట వీరందు బీదలకు సంభవించు కష్టములంగూర్చి యోచించి పశ్చాత్తాప తప్తులై యందు సత్రమును నిర్మించుట మేలని తలంచి, యాసమీపమున నుండు అల్లినగరం గ్రామమున గౌరవనీయులగు సు. రామస్వామి శ్రేష్ఠిగారు, నా. బంగారు శ్రేష్ఠిగారు అను వారితో సంప్రతించి స్వాభిప్రాయము నెరింగింప వారందుల కియ్యకొని తమకు వీలైన సహాయ మొనర్చెదమనిరి. అంతట గ్రామముచేరి నపిదప వారికి కొంచెము నిరుత్సాహము జనించెను. అందుచే అ. కాళియప్పన్ శ్రేష్ఠివారిస్థితిని జూచి తానా సత్ర సంస్థాపనాకార్యమునుండి విరమించుకొనెను. తక్కినవారు మరల వచ్చి యీపరిసరములనుండిన వారివాక్సహాయము చేమన ప్రస్తుత సత్రమును కట్టి యుండుతోపును 700 రూప్యములకు కొని, తే 8-2-1901 దీనికిసరియైన శార్వరి నామ సం. తై నెల తే 27 దిన సత్రమును కట్టనారంభిం

చిరి. వ. శ్రీరామన్ శ్రేష్ఠి తేనియను గ్రామమునందే యుండి పట్టుదలతో చాలభాగము పనిని నెరవేర్చెను. అట్టి తరి శ్రీరామన్ శ్రేష్ఠిగారు కుమారుడు స్వర్గస్థుడగుటచే పుత్రశోకమునకు పాల్పడియు దానిని లెక్కించక ధర్మసత్రమును నెఱవేర్చుటయందే నిమగ్నుడై తనకార్య దీక్షను ధర్మతత్పరత్వమును వెల్లడించెను. అంతట నా. బంగారు శ్రేష్ఠి, సు. రామస్వామి శ్రేష్ఠి. ఆండిపట్టి వె. పె. గురుమూర్తి శ్రేష్ఠి. అ. అలగిరిసామి శ్రేష్ఠి తన సహోదరుడున్ను మొదట నిరుత్సాహులై యుండియు పిమ్మట ధర్మాసక్త చిత్తులై తామా ధర్మమునందు పాల్గొని మొత్తము మీద ఖర్చునియ్య నుద్యుక్తులై శ్రీ రామన్ శ్రేష్ఠిగారిని ప్రార్థింప వారందుల కియ్యకొనిరి. అందరునుచేరి 2000 రూప్యములు వ్యయపరచి కట్టడమును పూర్తిచేయించి శోభకృతునామ సంవత్సర ఆవనినెల 18 తేదిన గృహప్రవేశ మహోత్సవము జరిపించి కృతార్థులైరి. సత్రమునందు భాగస్వాములందరు చేరి, కొంబై. వా. కు. గురునాథన్ శ్రేష్ఠిని పై తనికీగా నేర్పరచి స్వజాతి జనులెందరు వచ్చినను నిరతాన్నదానము జరుగునట్లు అవకాశము నేర్పఱచిరి. ప్రతిసంవత్సరం రెండువేల రూప్యముల వరకు ధర్మము జరుగుచున్నది. 10000 రూప్యముల విలువగల నంజభూమిని తీసి సత్రమునకై రిజిష్టరు చేయించి యిచ్చి యున్నారు. ఈసత్రముయొక్క-ఆవరణములో కంభంకాళియప్పన్ శ్రేష్ఠిగారు 2000 రూప్యములు వెచ్చించి, ఆది విఘ్నేశ్వర దేవాలయము కట్టించి అందు నిమిత్తమై 1500 రూప్యముల విలువగల నంజభూమిని తీసి యిచ్చివేసిరి. ఈస్థలము దినదినాభివృద్ధిని చెందుచు చాల జనోపయోగముగా నున్నది.

ధర్మశాసనము.

రామేశ్వరమునందు లక్ష్మణ దేవాలయము, దానికి సమీపమున లక్ష్మణగుంటయు జీర్ణోద్ధారణ ప్రతిష్ఠచేయబడి యున్నవి. ఈ ఆలయమునకు తూర్పు పార్శ్వమున వైశ్యసత్ర మొకటి గలదు. 1676 సం. నకు సరియైన జయనామ సంవత్సర, చైత్ర శుద్ధ ౧౫ పుణ్యకాలమందు కుబేరాంశగలయట్టి, యతులిత ఐశ్వర్యవంతులై, హిమవత్సేతు మధ్యంబునవుండే పట్టణములు, గ్రామములు, పల్లెలు మొదలుగాగల ఛప్పన్న దేశములయందలి స్థితాశేషనూట యిబ్బంద్రు నగరమువారు, శ్రీనగరేశ్వరస్వామి దివ్య శ్రీముఖ మంటపంబున ధర్మ సింహాసనా రూఢులై దాన పూర్వకముగా, యీశాసనమును నిర్ణయించిరి. స్నానార్థముగావచ్చు యాత్రికులు స్వామి ప్రీతిగా ఒక రూకనైనియేమి యిచ్చినను, సరుకులపై నివచ్చు మామూళ్లు, వీటితోకూడ సేతుపతి రాజ్యం, రామేశ్వరం, రామనాథపురం మొదలుగాగల చుట్టుగ్రామాదులవారు యింటికి రెండు రూకలున్నా, కార్యములు జరుపునపుడొసగు మామూళ్లు, మొదలుగాగల మర్యాదల నిరతము జరుపుచు, ధార్మికులు అవసరమునుబట్టి వాక్సహాయ్యము, అర్థసహాయ్యము, శారీర సహాయము చేసి, ధర్మపరిపాలనం జేయుగలవారము అను యెల్లరిసమ్మతిపైని పురోహితం కురవి—చొక్కయ్య కుమారులు కృష్ణయ్యగారు దీనిని వ్రాసిరి. దీనిని యావన్మందిమసంత్తకుల గోత్రజులైన బొమ్మా అళగిరి శ్రేష్ఠి కుమారులు వెంగన్న శ్రేష్ఠిగారి సహోదరుడు మహాదేవ కీర్తనం కొమరప్ప శ్రేష్ఠిగారి వశమున యిచ్చిరి.

ఆర్యవైశ్యధర్మప్రతిష్ఠాపనముల ప్రశంస.

చెన్నపురియందు శాశ్వత ధర్మము లనేకములు ఆర్యవైశ్యుల ధర్మప్రతిష్ఠాపనములే. ఈధర్మప్రతిష్ఠానములన్నియు విశేషముగ నూతనములు. ప్రథమ ధర్మ సంస్థాపనము శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానమునకు సంబంధించినది. తక్కిన ధర్మ ప్రతిష్ఠాపనములు 1891 సం. వెనుక స్థాపింపబడినవి. కావున యీ 30 సంవత్సరములు విశేషించి ఆర్యవైశ్యుల యందొక నూతనవ్యక్తిత్వమును కనుబఱచుచున్నవి. ఇట్టి ధర్మబుద్ధి వికాసతలు యిప్పుడు ఇంకను విశేషముగ ఆర్యవైశ్యులందు పొడకట్టుచున్నవి.

ఆర్యవైశ్యు లెప్పుడును ధర్మములందు ముందంజ వేసి నిలువబడువారు. ఈ ధర్మములంతయు వారిజీవితకాలమున పలువిధముల జేయుట కద్దు. ధర్మముల శాశ్వతముగ నేర్పరుచుట, చట్టప్రకారము ట్రస్టు డీడుల నేర్పరుచుట నవీన నిర్మితములు. ఇవి యిండియన్ ట్రస్టు డీడు చట్టమున కొక ప్రతిభను యిచ్చుచున్నవి.

చెన్నపట్టణంబుననేక యితరుల ధర్మము లున్నవి అందు పచ్చయప్ప ధర్మములు పేర్కొనదగినవి.

ప్రప్రథమమున వీరు కొంత మొత్తమును యితర ధర్మ ప్రతిష్ఠాపనల కర్పించుచుండెడివారు. అటులనే కీ॥ శే॥ ఓలేటి రంగనాయకమ్మగారు తమ ధనము నొసంగి ప్రత్యేకవ్యవస్థ నేర్పాటు జేయక, పచ్చయప్ప ధర్మ పరిపాలనకమిటీకి అర్పించిరి. శ్రీకన్యకా పరమేశ్వరీ దేవాలయ ధర్మాదాయములు సక్రమ వినియోగము జెందుటకై తేబడిన స్కీముసూట్ ప్రయత్నములే ప్రథమమున ఆర్యవైశ్యులలోని ధనికులైన వారి ప్రత్యేకముగ శాశ్వత ధర్మముల నేర్పాటు జేయవలయునను ఉద్దేశములు కలిగినట్లు తోచుచున్నది.

ఆర్యవైశ్య ధర్మ ప్రతిష్ఠాపనములు ప్రత్యేక ఆదర్శములు.

హిందూమత ధర్మములు కాలక్రమేణ క్షీణించుచున్నవి. పాశ్చాత్యవిజ్ఞానము, భారత విజ్ఞానముల ఆదర్శముల చక్కగ పరిశ్రమ చేసిన వారును, అత్యుత్తమ మయిన హిందూమతమును విడువక నతి పామరముతో నద్దానినే అనుష్ఠింపుచు, హిందూమతమునకన్న గొప్ప తత్వము లేనేలే దనువారును, హిందూధర్మము చాల క్షీణించుచున్న దని వ్యాకులపడుచున్నారు. ప్రస్తుత లౌకిక వ్యవహార జీవనోపాయ ప్రయత్నముల జిక్కుబడి జనం బాధ్యాత్మిక నిరతపాటవంబుల వెనుం జిక్కిరి. కాలక్రమేణ హిందూమతము భిన్నమయినది. సామాన్య జన దారిద్ర్యము వల్లను తదను సరణీయంబైన గృహచ్ఛిద్రముల వల్లను హిందూమతమునకు నిలువ చోటులేక, తొట్రుపాటున ఢిల్లువీడుచున్నది. నిలువ నీడలేక జీవచ్ఛవమైనది. ప్రాణ ప్రయాణ సమయము సమీపించి, కఫవాత పిత్తములకు లోనై, కంఠావరోధనంబున నిష్క్రమించు గతిచెంది యున్నది. ఉనికి పట్టులేదు. ఇయ్యార్య వైశ్య ధర్మ ప్రతిష్ఠాపనములు, ధర్మ నిలయములు కడపటిగుక్కయిచ్చి కాపాడునేమో యని కొంతయాశ పెట్టుకొని యున్నది. కానిఅవియు బాహ్య వేషములతోనే మడియుచు యాధ్యాత్మిక నిరత పాటవంబులతో తనను అయినను బోషింప దలచుట లేదే యనుచు మరణవేదన బడుచున్నది. వైశ్య ధర్మ ప్రతిష్ఠాపనముల జూచి, 'కలిగిన యిందే కలుగవలె తన పునర్జీవితంబు, వేరొండు కులంబులందు నాకు కలుగదను' ఆశతోడ కొన ప్రాణములం దల్లడిల్లుచున్నది.

ఆర్యవైశ్యులు విశేషించి వైష్ణవ మతస్థులు. విశిష్టాద్వైత సాంప్రదాయపరులు. భక్తి పరత్వ చింతనలకు నిలయులు. శ్రీమన్నారాయణుని కటాక్షంబు కాంచినవారైన భక్తిచింతామణులు. లక్ష్మీ ప్రసన్న వదనులైన ధనసంపత్తిగలవారు. ఇట్టి బాహ్యసూచనలు గలవు. ఇచ్చట హిందూమతమునకు విశిష్టాద్వైత పోషణమునకు భక్తి పరత్వమునకు నిలువ తావు చిక్కకున్న వేఱు యాశలు లేవు.

వైష్ణవ మతపోషణ, విశిష్టాద్వైత సంప్రదా యాను కరణము, భక్తియోగ యాదర్శములు, వీరి ధర్మ ప్రతిష్ఠాపనముల యుజ్జీవితములు,

మతోద్ధారణ క్రియలకే యిద్ధర్మవిధానముల వినియోగించిరి. తమ జీవిత కాలమునందును జ్ఞాన విజ్ఞానపరులై మతోద్ధారణకొఱకు విశేషముగ ధర్మమొనరించిరి. కాన హిందూ మతపోషణకు ఇచ్చట తప్పవేరెచ్చోట నిలువరము చిక్కదు. ఇతర ధర్మ ప్రతిష్ఠాపనములకును వీరికిని యీ వ్యత్యాసము గలదు. వీరికి మతోద్ధారణ ప్రథమ ఆదర్శము. మిగిలిన వారంతగ నద్దానికి ప్రథమస్థాన మొసంగలేదు.

ధర్మవిధానముల ప్రశంస.

అన్నదానము, దేవాలయ ఉత్సవ యితర వైభవాదులు దేవాలయ జీర్ణోద్ధారణ, వైష్ణవతత్వ ఆదర్శాది యవలంబనములందు కాంక్ష, భక్తితత్వజిజ్ఞాస, ప్రబోధములం దాసక్తిగొని వేదవేదాంత ద్రవిడ దివ్య ప్రబంధముల బోధించుటకై పాఠశాల నిర్మాణమును యిద్ధర్మ ప్రతిష్ఠాపకుల ముఖ్యనియమములు.

పరబ్రహ్మమును విలోకించి, ఇట్టి ధర్మనిలయముల కావించి బ్రహ్మానంద యోగపరులగుటయే వీరి మనోభీష్టము. భక్తియుత భావోద్రేకమున నొండొండు యంశమును విలోకించిన గాని యాధ్యాత్మిక నిలయ సంకేతనంబులు వీటికి గలవని తోచదు. నాలుక రుచికై, బాహ్య చక్షువుల తృప్తికై, ధనద్రవ్యమునకు వేరు ఉపాయము జిక్కక, యాచకులకును, వేషధారులకును తృప్తిపరచనెంచిన నియామకము లివి యెంతమాత్రమును కావు. పంచేంద్రియంబులు ప్రస్తుత బాహ్యాదర్శనమునకు గోచరమగునవియే కాక, వేరు జ్ఞానేంద్రియములు కలవనియు, వానిని తృప్తిపరుప ననావశ్యకమనియుం జేసిన, నియామకములుగ, నిద్ధర్మ విధానముల విలోకింపవలయు.

ధర్మప్రతిష్ఠాపనములు, వాటి విధానములు.

ఆర్యవైశ్యులలో ధనము, ధర్మము నూతనములు గావు. అయిన ధర్మప్రతిష్ఠాపనల నేర్పరచి, ధార్మిక దిట్టముల దీర్చి, శాసనరూపముగ జరుపుట నవీనము.

ఈ నూతన విధానమునకు కారణమేమి? ప్రథమ ధర్మ ప్రతిష్ఠాపనము శ్రీకన్యకాపరమేశ్వరీ దేవాలయ ధర్మసొత్తులు. వీటికి దాన ధర్మబుద్ధి ప్రతిష్ఠాపన స్థావరము, నైజగుణములు. ధర్మము లొసంగుట యొకయెత్తు, యట్టి ధర్మఫండు స్థిరముగ సక్రమముగ జరుపగలుగుట యొకయెత్తు యని ముఖ్యముగఁ దోచి, అందులకు తగు చక్కని చట్టముల గావింపబడి యుండుటెంతయు గణనీయము. ఇట్టి యేర్పాటులవల్ల చలాచలములు తలక్రిందులయినను, ధర్మపరిపాలనకు ఒక్కచేటును గలుగదు. అట్లు కావింప బడకున్న యెంతటి దానమయినను చిల్లర దానములలోఁ జేరి నిలువనేరదు. ధర్మ ప్రతిష్ఠాపనముల కర్పించు ధనము సక్రమముగ వినియోగపడకుండుట, గొప్పగా ధనము వ్యయముచేసి కట్టిన దేవాలయముల పాడుపెట్టిన రీతిగాదే! అట్టి దేవాలయములు దేశమున నెన్నిలేవు. ధర్మప్రతిష్ఠాపకుడు యెంత మనోవిలాసమున వాటినేర్పరిచెనో!

చెన్ననగరమునందుండు ధర్మప్రతిష్ఠాపనములు.

1. శ్రీకన్యకాపరమేశ్వరీ ధర్మప్రతిష్ఠాపనము.
2. బైసాని మాధవశ్రేష్ఠిగారి ధర్మస్థాపనము.
3. పప్పిశెట్టి. రాఘవయ్యశ్రేష్ఠిగారి ధర్మస్థాపనము.
4. కాకుమాని. ఆదికేశవులు శ్రేష్ఠిగారి ,,
5. సింగంసెట్టి. యతీంద్రులు శ్రేష్ఠిగారి ,,
6. ఉప్పుటూరు. ఆళ్వారుశ్రేష్ఠిగారి ,,
7. సూరిశెట్టి. వరదరామానుజంశ్రేష్ఠిగారి ,,
8. కలవల. కణ్ణశ్రేష్ఠిగారి ,,
9. సూరిశెట్టి. ఆళ్వారుశ్రేష్ఠిగారి ,,
10. నారాయణ. గురవయ్యశ్రేష్ఠిగారి ,,
11. గోనుగుంట్ల. నారాయణశ్రేష్ఠిగారి ,,
12. వాసా. వరదయ్యశ్రేష్ఠిగారి ,,

చెన్ననగరము నందుండు ధర్మస్థాపనము లన్నిటియం దొక గొప్ప, విశ్వాసనీయమైన విషయ మెద్దియన యుచితముగా భోజన మిడుటయే. ఇట్టి ధర్మ వితరణను బట్టి గ్రహింపదగిన దేది యన

స్థాపకులు వాటి స్థిరస్థాపక ముఖ్యతను, వాటి వృద్ధికి తగిన యేర్పాటుల నియామకములందు కడు పదిలమును కనుబఱచినందులకు వారికి గలుగు కీర్తి అపారముగాదే! ఇట్టి యేర్పాటు నందు విశేషముగా మత విషయిక ఉపాసనా భావము మిళితమై యున్నది. హిందూ మతముయొక్క సనాతనధర్మ సదాచారమును పునర్నిర్మాణము గావించుటయందు పాటుపడిన గణములలో, వైశ్యసంఘ మొకటియని నుడువుట యొకింతయు నతిశయోక్తి గానేరదు. ప్రామాణికమైన మత నమ్మికను ప్రాధాన్యముగా నిలుపుటలో యీ ధర్మ వితరణ కుడిభుజముగా నిల్చుచున్నది. హిందూ మతసంఘములోని సంప్రదాయములను విడనాడకుండ వలయునను ధృఢచిత్తము స్వభావ జనిత ప్రోత్సాహమనంబుతో హిందూ స్త్రీల నావరించి యున్నది.మరియు, సర్వసాధారణముగా యింటి యిల్లాలు గృహము యొక్క సౌభాగ్యమునకు కారణ భూతురాలనుట విదితమే. హిందూ మతమునందలి ప్రామాణికములను సంప్రదాయానుసరణములను, స్త్రీలు తమ సహజ నైపుణ్యమున పట్టుదలతో, నెరవేర్చు నప్పుడు తెలిసియో, తెలియకనో వాటికి లావణ్యము నొసంగుచు వాటిని నిష్కల్మషము గావించి, వాటియందు ప్రామాణికచిహ్నమును పెంపొందించి అతి పావనమైన కార్యముల నెట్లొనరించుచున్నారో, అట్టులే దాదాపుగా సకల దాతలును, అన్న ప్రదానము, మతవిషయమైన పూజ, యీ రెంటిని యెల్లచోట్లను సమ్మిళితము గావించి, భగవంతునకు ప్రీతినొసంగు పుణ్యకార్యముల నొనరించుచున్నారు. ఇట్టి యుచితదానము మతముపైని వట్టి గ్రుడ్డితనమైన మూఢభక్తిగా తలంప వలదని యెల్లరకు హెచ్చరిక. ఈ విశ్వాసము, పవిత్రమై అంతరాళమున నాటుకొని యున్నట్టిది. ఇదియెంతమాత్రము విద్యావ్యాసంగముచే పరివృతమైనదియు, జ్ఞానాభివృద్ధిని కలుగజేయునదియు అగుటయందు తక్కువపడినది కాదు. ఇది వట్టి మూఢభక్తియైనచో పెద్దల ననుకరించి యుండుట, పూర్వకాలపు విజ్ఞాన వైభవమునందు నమ్మకముంచుట, అభ్యాసములలోని ప్రామాణిక సంప్రదాయముల నాచరించుట, మతవిషయమైన విద్యకు యేర్పాటు గావించుచుండుట మున్నగునవి యన్నియు నిరర్థకములే.

ప్రమాణములును, అతి పవిత్రములును అగు మత విషయిక గ్రంథములలో నుండి తెలుసుకోదగిన యుపదేశములను, మిక్కిలి పురాతనమైన ట్రస్టుడీడులు చూపు జాగరూకత యీధర్మదాతలు వారంతట వారో లేక యితరుల ఉపదేశములచేతనో, ధర్మ ప్రతిష్ఠాపనముల నిర్మించి యుండుట గనునించితిమేని, శ్రేష్ఠమైన, జ్ఞానోదయ సంజనిత భావములు దాతల చింతనయందుండినవని గోచరించుచున్నది. ఇందును బట్టి స్పష్టముగా వ్రాయదగిన దేమియన ధార్మికులు పావనమైనట్టి హిందూ మతమును స్వచ్ఛమును, పాపరహితమును, అయిన స్థితియందుంచుటకు వారి యావజ్జీవితము అర్పించుచున్నారు. సర్వసాధారణముగా యీ స్థాపనములు యెందుకు నిర్మితములైనవో, వాటి పరిమాణము మనకు తెలిసియుండలేదు. కాల పరిమితిమీద యీ యంశము లన్నియు యేకాంతముగా నెరవేర్పవలసిన పనులయి, జన సమ్మేళన ముపేక్షింపరాని యాకర్షణకు తగిన విషయము లగుటలో క్షీణదశ నొందుచుండును. జనులయొక్క దృష్టి యెక్కువ జ్ఞానోదకమై విషయములందు యెక్కువ చొరవ కలుగుకొలది హిందూ మతముయొక్క పవిత్రమైన సారమున పదిల పరుచుటయందు యివన్నియు నిత్యమైన యనుకూలములని గ్రహింపక తప్పదు. ఇట్లు చక్కని పద్ధతుల తరిబీదు నొందియున్నవారి కార్యములు తదితరుల దృష్టిని రాజేసి, వారియందట్టి సుగుణముల కలిగించుచున్నవి.

ఇంతియగాక, పర్వదినములందు అన్నదానము, ఉత్సవములు ఆరితేరిన విద్వాంసుల యాదరణను జరుపబడు పాఠశాలలందు మత విషయ తత్వములను బోధించుట, శాస్త్రసమ్మతమగు యభిప్రాయములు మున్నగు వాటియందు తర్క వితర్కములాది గాగల మతచర్చలు, ఉపన్యాసములు, ప్రాత దేవాలయముల తిరుగకట్టించుట, ధర్మ స్థాపనముల కాపాడి పోషించు నిమిత్తమై యున్నది. ప్రారంభములో నిష్కల్మషమైన మతోద్ధారక విషయములందే యుంచియుండినచో దేవాలయముల రక్షణమునకు, పోషకపు పట్టులై యుండును. ఈ ధర్మనిధులు వైశ్య సంఘముయొక్క ధర్మబుద్ధికి సూచనలు. ధర్మ

స్థాపనముల చరిత్రలయందు ధర్మము చేయవలయునను నుత్సాహము, చురుకుదనమునే గాక, ధర్మదాతకు అట్టి యుద్యమములందు మనోభీష్టము యథావిధిగా నిరంతర ముండుటను మనము కాంచుచున్నారము. ఈ సంస్థాపనముల నవీన ప్రత్యేక గుణములను నించుక గమనింతము. సామాన్యముగ ధర్మబుద్ధిని స్పష్టపరచుటకంటె వాటియొక్క ఫలాఫలముల గుర్తెరింగి వాటియందు నమ్మకముంచి పలువిధములును శ్లాఘనీయమును మాననీయమును అగు ప్రశంసల పోషించుటకు యెక్కువ ప్రయత్నము జరుప బడుచున్నది. ఈ ధర్మస్థాపనములలో యెక్కుమంది విశిష్టాద్వైత మతావలంబకులును శ్రీ వైష్ణవ మతములోని గురువులను పూజించువారుగా నున్నారు. మతమునందు గల భక్తిచే, వారికి శ్రీ వైష్ణవ బ్రాహ్మణులందును, వారి దేవాలయములందును, భక్తి మిక్కుటము. బ్రాహ్మణ సంతర్పణలు, దేవాలయములందు ప్రసాదముల యిప్పించుట, ఉత్సవాదులు జరుపుట మున్నగునవి కేవలము భౌతిక ఆనందకరమగు విషయములును మానవులయందలి విషయవాంఛాజనితములు. మరియు మనుష్యుని ప్రామాణికములోని నీచమార్గములనియే గాక తమకుగల మతాభిమానము, ఆధ్యాత్మిక చింతనములకు సువర్ణ మణి భూషణములుగ గ్రహించుచున్నారు. వీరికి మతనమ్మికయందు పట్టుదల కలిగి యుండడము సువర్ణమునకు తావి యబ్బిన భాతి తలచుచున్నారు.

ఈ పట్టుదలలు దేవాలయముల జీర్ణోద్ధారణమునకే యైనను వారి ప్రత్యేక మత నమ్మిక సమసి పోకుండునట్లు జేయవలయునను ప్రయత్నము ఫలింపజేయ సహాయభూతములట్లు దోపనోపు. ఈవిషయము లన్నిటిలోను ట్రస్టుడీడు లన్నియు నొకేరీతిగ నున్నవి. ఈ ట్రస్టుడీడులు ప్రస్తుతకాలమునకు సంబంధించిన వైనను, వాటిలో నొకదానికి మరొకదానికి కాలపరిమితి స్వల్పమైనను, ఒకటివెనుక మరొకటి వరుసనవచ్చు యీ ట్రస్టుడీడులు వ్రాయబడి యుండు విధములలో కొద్ది కొద్దిగ మార్పులు గలవు.

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థాన ధర్మస్థాపనములు కడు పురాతనమైనవి. ప్రారంభదశయందున్న స్థాపనమును గురించిగాని, వ్యతి

రేకమైన అభ్యాసములను గలిగియుండు సంప్రదాయములను హేరాళముగ కూర్చుట దుర్లభము. కాని గతవత్సరముల చరిత్ర యీ స్థాపనముల గౌరవనీయమైన నైజమగు దృష్టిని గురించిన వృత్తాంతముల నిచ్చుటకు మూలాధారములై యున్నవి. ప్రథమమున నివి పూర్ణముగ మత విషయములకే సంబంధించి యుండినవి. తదితర అభిప్రాయములు అందు కానుపించినను,అవి ఆరంభమున నిరూపించిన మనోరథ నిర్మితములని నుడువుటకంటె, వరుసగా వచ్చు ధర్మకర్తల తెలివితేటల వలననే యని యనుట యెంతయు ఆమోదితము. ఇయ్యది సర్వవిధముల వృద్ధిని కోరుచు దీనజన సంరక్షణనొసగు ఆధునికధర్మ విచక్షణలతో కూడినదనియే చెప్పవలెను. వైశ్యకులముయొక్క పవిత్రమైన దైవమగు శ్రీ వాసవకన్యకామణి నామమునను నీ ప్రతిష్ఠాపనము తనరారుచుండుట సంతసప్రదము. ఇతర సంస్థలు దీని నాదర్శముగాగల నియమముల నేర్పఱచెననుట నిశ్చయము.అందుచే శాస్త్ర సమ్మతమైన హిందూమతముయొక్క చిహ్నములు యిందు చేరుచున్నవి. కావున యీ ధర్మములు నవీన మార్గ గమ్యములును హిందూ మతోద్ధారణాది పవిత్ర మతోద్ధారక కార్యములం దుపయోగములుగను ఉండు టెంతయు ప్రశంసనీయము.

ఇద్దానికి వెనుక **1891** సం॥లో స్థాపింపబడినది బైసానివారిధర్మములు. ఇవి ముఖ్యముగా పునీతమైన మత విషయమునకు సంబంధించిన్న యితరములకు ఎడమిచ్చుట లేదు.

1899 సం॥ న సింగంశెట్టి వారి ధర్మములు నిర్మితములు. వీటికి యెక్కువగా నిబంధనలు కలవు. ఇవియు భక్తి పూర్వకముగాను, పూర్వపు శాస్త్రసమ్మతమైన విశిష్టాద్వైత సంబంధ మానసికమైన నభక్తి మార్గములపోషణకేను.

తరువాత ధర్మ సంసాపనము యేర్పడునప్పటికి పూర్తిగా **13** సంవత్సరములు గడచినవి. ట్రస్టుడీడు వ్రాసియుండు రీతియుగూడా మిక్కిలి వ్యత్యాసమును జెందియున్నది.ఇదియే పప్పిశెట్టి రాఘువయ్యశెట్టిగారి ట్రస్టుడీడు. మతసంబంధమైన కృషి, మతవిషయకవిద్య నొసగుటయు, దీనియందు కానము. బైసానివారి ధర్మములవలె మతసంబంధ

మయిన మానసిక కైంకర్యములందు సింగంశెట్టివారి ట్రస్టుడీడుకు సాటిరాజాలదు. మత సంబంధమున పూజింపబడు దేవునికి యేకొంతయు సంబంధము లేదు. అయినను బంధువులకు, దేవాలయముల జీర్ణోద్ధారణకు, హేరాళమైన పెన్షనుల నొసగుచున్నయది. ఇటీవల శ్రీపెరంబూదూరునందు ఆళివాహనమునకై పదివేల రూప్యములు కమిటీవారొసంగిరి. అన్నదానసంఘములకు చందాల నిచ్చుచున్నది. పచ్చయప్ప కళాశాలయందు చదువు విద్యార్థులకు బహుమానపతకముల నిచ్చుచు, విద్యయందు ప్రోత్సాహము కల్పించుచున్నది.

నారాయణగురవయ్య శ్రేష్ఠిగారి చారిటీ ఉత్సవాదులు అన్నప్రదానము చేయుటయందు మిక్కుటమైన వాంఛను విదితపరచుచున్నది.

సూరిశెట్టివారిచారిటీ:—దీని మూలధనము ధర్మములు బంధువులకు పెన్షన్లు దేవాలయ జీర్ణోద్ధారణాలకు ఆధారమైయున్నది. మిక్కిలి నూతనమైనది యిదియే ధర్మస్థాపనము.

ఈట్రస్టుడీడుల గమనించిన ఆధ్యాత్మికాదరణములందు మార్పులు కాననున్నవి. పూర్వపు ట్రస్టుడీడులు మతప్రాపకము నిచ్చుటలో యెక్కువ శ్రద్ధచూపుచున్నవి. ఇటీవల నిర్మితమైనవి యెక్కువగా అన్నప్రదానమునకు, ఐహికపు కార్యములను నెరవేర్చుటకుగా నున్నవనుట నిస్సందేహము.

కార్యనిర్వాహకము:—ఈ కాలపు చారిటీలలో చాలవాటియందు వాటివాటి కుండవలసిన కష్టములు ఉండనే యున్నవి. అయినను ధనికులైనట్టియు పేరుబొందినవారి కార్యనిర్వాహణాకౌశలముచే అవి చక్కగ నున్నవనుటయు గమనింపవలసిన సంగతియేను.

ఈ చారిటీలలో వ్యాపార సంబంధమైన పద్ధతులు విశేషముగ కానరావు. **1895** సంవత్సరములో జరిగిన శ్రీ కన్యకాపరమేశ్వరీ స్కీము సూటువలనను, లెక్కలయందు ఆరితేరినవారు ట్రస్టీలుగా ఉంటూయుండుటచేతనే యీ స్థాపనములు చక్కగా నిర్మితమై, వృద్ధికి వచ్చు

చున్నవి. అటు పిమ్మట సైప్రెస్ డాక్ట్రిన్ అమలులోనికి వచ్చుటచే ధార్మికుల అభిప్రాయముల దృఢముగా నెరవేర్చుటకు మార్గము మేర్పడినవి.

ప్రస్తుత పరిపాలకులు యీచారిటీ నెక్కువగ వృద్ధిపఱచుచు స్వాభావికమునందున నవీనతకలిగించుటకు యత్నించుచున్నారు. ఈపరివర్తనమునకు ముఖ్యకారణములు నవీనసంకల్పములే యని చెప్ప నక్కఱలేదు. సాంఘికసేవ, విద్యాపోషణ, బీదలకు ఔషధసేవరయొసగుట, వైశ్యకులోద్ధరణ మున్నగువాటికై ధనవ్యయము గావించుటకు చేయు పయత్నము ప్రశంసనీయములు.

బహిరంగత:—అయినను యీ సందర్భములు యిప్పటికి జనుల దృష్టికి తీసుకరాబడినవని చెప్ప వీలులేదు. ఆదికేశవులుశెట్టి చారిటీ వారు, వారి ఆడిట్టురిపోర్టును లోకల్ డైరీలో ప్రచురించిరి. అది ఒక గమనింపదగిన విషయమేను.

ఆర్యవైశ్యమహాసభ.

ఐదవ అధ్యాయము.

నిర్మాణము.

ఆర్యవైశ్య మహాసభ 102 గోత్రములవైశ్యులకు మాత్రము సంబంధించి, చెన్నపురి రాజధానియందును, దానికి సంబంధించిన స్వతంత్రరాజ్యములలోను వ్యాపించి యున్నది. ఈ యావత్ప్రదేశము అయిదుభాగములుగా విభజింపబడి,

1. ఉత్తరఖండము, (గంజాము, విశాఖపట్టణము, గోదా కృష్ణ, గుంటూరుజిల్లాలు.)

2. రాజధానిఖండము, (నెల్లూరు, చెంగల్పట్టు, ఉత్తరార్కాడు, దక్షిణ ఆర్కాడు చిత్తూరు జిల్లాలు, చెన్నపట్టణము.)

3. పశ్చిమఖండము, (కడప, కర్నూలు, బళ్లారి, అనంతపూరు జిల్లాలు.

4. దక్షిణఖండము, (ఇతరజిల్లాలు.)

5. వాయవ్యఖండము (నైజాముراష్ట్రము)

అని నామంబుల నొప్పుచున్నయది. ఈ సభయందు వివిధఖండముల కమిటీలు, యితరసంఘములు ముఖ్యభాగములై యున్నవి. ఏయే ఖండమునకు వంతు వాటిల్లినపు డాయాఖండమువారు సమ్మేళనముకూర్చ కార్యనిర్వాహకత్వము వహింపవలయును.

వైశ్యమహాసభకు 21 రు సభ్యు లుండవలయును; అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధిపతి, 18 మంది యితర మెంబర్లు. ప్రతిఖండమును మహాసభకు 5 గురు సభ్యులను ఎన్నుకొనవలయును. ఈ ప్రతినిధులను ప్రతిఖండము కమిటీసభ్యులు కాన్ఫరెన్సుకు నొక మాసము పూర్వమే యెన్నుకొని, అట్టి వారినామములు మహాసభ కార్యదర్శికి యెఱిగింపవలయును. ఏఖండమువారైనను తమనుండి ప్రతినిధులను ఎన్నుకొననిపక్షమున, ఆఖండమునుండి కాన్ఫరెన్సుకువచ్చిన ప్రతినిధులు అట్టి మెంబర్లను యెన్నుకొనవలెను. ఇత్తెరంగున నేర్పాటుజేసిన మహాసభ, దాని నేర్పాటుచేసిన కాన్ఫరెన్సుముగిసినది మొదలు, తరువాతరాగల కాన్ఫరెన్సు సంపూర్ణమగువరకు అమలులోనుండి పనులు నిర్వహించుచుండవలయును. 5 గురకు తక్కువగాక మహాసభయొక్క మెంబర్లు యభిలషించినచో కార్యదర్శి మహాసభయొక్క సమావేశ మొక మాసముకాలములోగా జరుపవలయును. ఏఖండము కాన్ఫరెన్సు జరుపునో, ఆఖండపు నివాసి కాన్ఫరెన్సునకు అధ్యక్షుడుగా నుండరాదు. ఆహ్వానసంఘమువారు అన్నిఖండముల కమిటీలతో నాలోచించి యధ్యక్షుని యెన్నుకొనవలయును. విషయనిర్ధారణ సభలో 45 గురు మెంబర్లుండవలెను. మహాసభయొక్క కార్యదర్శి గతకాన్ఫరెన్సు రిపోర్టులను ప్రచురణచేయించి, తత్ప్రతులను పంచిపెట్టవలయును.

ఆశయములు.—

ఖండములకమిటీలవారు యుపన్యాసకులచే, ప్రతిపట్టణమందును ఉపన్యాసములిప్పింపవలయును. వైశ్యులలో పండితులను సత్కరించి బహుమతు లివ్వవలయును. ఈసంఘమువారి విద్యాభివృద్ధికొరకై తగి

నయేర్పాటుల గావించుటయు వారి విధానమైయున్నది. స్త్రీవిద్యకూడా వృద్ధిచేయవలెను. మతాచారములు శ్రద్ధతో జరిపింపవలెను. బాలురకు 12 వ సం॥ న ఉపనయనము జరిపింపవలెను. బాలికలకు 12 సం॥ల వయస్సువచ్చుదనుకను, బాలురకు 16 సేండ్లప్రాయమునకు పూర్వము వివాహము చేయరాదు. బాల్యవివాహముగాని, అతివృద్ధవివాహములు గాని జరుపగూడదు. బాలికలకు పతిభక్తి, దైవభక్తి, సదాచారములు, సమ్రత మొదలగు సద్గుణము లలవడుటకుఁ దగినయేర్పాటులను చేయవలెను. బాలురకు తగినవాణిజ్యవిషయమైన విద్యనేర్పవలెను. బీదబాలురకు విద్యకొఱకు సహాయముచేయవలయును. వైశ్యులందఱును పరస్పర అన్యోన్యత, సంఘీభావమును కలిగి వృద్ధికివచ్చినచో, దేశము బాగుపడుటకు అనుకూలము కలిగించునట్లగును. ధనికులుగానుండు వైశ్యులు, తమయొక్క లాభక్షేమములకే కాలమునంతయు వ్యయపరుపక, బీద వర్తకులకు సాయముచేయుట యుక్తము.

ఉపసంఘము లొనర్చు పనులు:—

ప్రతిఖండము, పట్టణము, యితరగ్రామములందును ప్రత్యేక కమిటీలు నిర్మాణముచేయవలయును. అధ్యక్షుడు, కోశాధిపతి, కార్యదర్శి ముగ్వురు యితర మెంబర్లను ప్రతికమిటీయును కలిగియుండవలయును. వీరు సంవత్సరమున కొకపర్యాయము యెన్నుకొనబడుదురు. ప్రతిఖండముయొక్క కమిటీవారును తమవంతువచ్చినపుడు కాన్ఫరెన్సును జరుపుటకు రూ. 1000. లు సిద్ధపరుపవలయును. మహాసభకు 5 గురు సభ్యులను పంపవలయును. ప్రతిఖండముయొక్క కమిటీవారును వారికి కావలసిన నిబంధనలేర్పాటుచేసికొని మూడుమాసములకొకసారియైనను సమావేశము కావలయును. కాన్ఫరెన్సులోచేసిన తీర్మానముల ననుష్ఠానములోనికి తెచ్చుటకు పాటుపడవలయును.

వైశ్యశిఖామణులు:—

కీర్తిశేషులయిన, సుంకు నారాయణస్వామి శ్రేష్ఠిగారు. బి. ఏ. గుంటూరునందు "ఆర్యవైశ్యమహాసభ" అనుపేర నొకసభను 1906 సం॥న స్థాపించిరి. మ-రా-రా-శ్రీ, మాగ్లాపురము చెంగయ్యశ్రేష్ఠిగారు

బి. ఏ. 1911 లో జరిగిన ఐదవ ఆర్యవైశ్య కాన్ఫరెన్సుకు సభాధ్యక్షులుగనుండిరి. సభను జయప్రదముగానడిపించిరి. 1915 సం॥ న బళ్లారిలో జరిగిన యెనిమిదవ ఆర్యవైశ్య కాన్ఫరెన్సుకు మ-రా-రా-శ్రీ, మో. తే. గంగరాజుగారధ్యక్షులు. వీరు సభికులకానందముగ నుపన్యాసమిచ్చి వైశ్యసంఘము వృద్ధిగాంచుటకు తగినమార్గముఁజూపించిరి. విశాఖపట్టణమందు జరిగిన 11 వ ఆర్యవైశ్య కాన్ఫరెన్సుకు మ-రా-రా-శ్రీ, టి. ఆదినారాయణశ్రేష్ఠిగారధ్యక్షులు. వీరు తమగంభీరమగు ఉపన్యాసమున వైశ్యుల విధికృత్యములను తెలిపిరి. ఆహ్వానసంఘాధ్యక్షులయిన పసుమర్తి వీరభద్రస్వామిగారు స్వదేశవస్త్రములనుగురించియు, దేశీయ వృత్తులనుగూర్చియు ముచ్చటించిరి.

ఆశయముల నెటుల నెరవేర్ప జూచుచున్నారు?:—

విద్యనభివృద్ధిచేయుటకొరకు, బాలురకు తగినసహాయములు ధనికులచేత ధర్మకైంకర్యనిలయప్రతిష్ఠాపనములుచేయించుట బాలబాలికా పాఠశాలల స్థాపించుట విదేశములకు ధనమొసగిపంపుటచే విద్యార్థులు న్నతపరీక్షలయందు త్తీర్ణులగావించుట ఇందుముఖ్యములు. బీదవర్తకులకు జీవనము సులభముగా కాగలందులకు వర్తకపుబ్యాంకులు మొదలగునవి యుండిన బాగుండునని అనేకసభలయందు వక్కాణింపబడినది. విదేశములకు వెళ్లినవారిని మరల సంఘములో చేర్చుకొనుటయు, లింగధారి వైశ్యులను తమలో చేర్చుకొనుటయు, నావశ్యకమని వైశ్యులనేకులు సభలలో నంగీకరించిరి.

ప్రస్తుత పరిస్థితులు:—

కీర్తిశే॥ సుంకు నారాయణస్వామిశ్రేష్ఠిగారు 1906 సం॥ న వైశ్య మహాసభను స్థాపించినదిమొదలు, ఈ సభ ప్రతిసంవత్సరమును సమావేశము గావింపబడుచున్నది. వైశ్యశ్రేష్ఠులనేకులు విరాళములనొసంగియుఁ జందాలనిచ్చియు విద్యార్థులకు వలయుసౌకర్యములను గూర్చుచున్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానముయొక్కయు, అనేకవైశ్యులయొక్కయు ధర్మప్రతిష్ఠాపనలవలన ధర్మము విచ్చలవిడిగా జరుపబడుచున్నది. వైశ్యులకు యీ యుద్యమమందు పట్టుదలె యెక్కు

వగుచున్నది. బాలబాలికావిద్యాభివృద్ధికొఱకును, దేశీయమగు చేతిపనుల కొఱకును, సంఘసంస్కరణముకొఱకును, బీదవర్తకులకొఱకును, వైశ్యుల యందైకమత్యము కలిగించుటకొఱకును తగినయేర్పాటుల నెల్లెడలను జేయబడుచున్నవి. కాని యుపసంఘములింకను శ్రద్ధతోను, నిర్ణయమును పనిజేసి ఈ యుద్యమమును సఫలమగునట్లు జేయుట కవకాశ మున్నది.

సభలయందు తీర్మానముల గావించుటయు గృహముల కేగిన తదుపరి వాటిని ఆచరణయం దుంచకపోవుటయు, కేవలము ప్రతినిధుల వలననే గాక తుదకు నాయకులును, విశేషముగ పలుకుబడిగలవారును అగు మహాసభల అధ్యక్షులు, ఆహ్వానసంఘాధ్యక్షులు, కార్యదర్శులు మున్నగు కార్యనిర్వాహకులచే నయితము జరుగుచున్నది. అయినను సభలవల్లను యిప్పటివఱకు జఱిగిన ప్రబోధముయొక్క పరిమితి అపరిమితము. ఇప్పు డిప్పుడే ఆప్రబోధంపు మొలకలు చిగిరెత్తుచున్నవి. అనతికాలములోనే నయ్యది ఫలవృతమగుననుటకే సందియమును లేదు.

వైశ్యసంఘము.

ఆరవ అధ్యాయము.

సీ. "ఎచ్చోట సకల మహీజనౌఘంబుల
కత్యంత సంతోష మావహిల్లు
నెచ్చోట విద్యావిహీన మానవులకు
బోధింతు రేవేళ బుధవరేణ్యు
లెచ్చోటఁ గోవిదుల్ హెచ్చుగా నొకచోటఁ
జేరి సద్వార్తలు సెప్పుచుంద్రు
రెచ్చోట దుర్మార్గవృత్తులు దొలఁగుదు
రార్యులబోధచే నవని జనము

అట్టి సభనుస్థాపించిన యార్యవైశ్య
నరుల కిట్టి యీసభనున్న వైశ్యరత్న
ములకు భాగ్యాయురారోగ్యములనొసంగి
శ్రీ సదాశివమూర్తి రక్షించుఁగాత."

శ్రీ బచ్చు - కామకవిగారు.

(1911 సం. మదరాసునందు సమావేశమయిన 6 వ సభయందు జదివిరి.)

సభాప్రతిష్ఠ.

కీర్తిశేషులైన శ్రీ సుంకు నారాయణస్వామిశ్రేష్ఠిగారు "వైశ్యకులమునందలి లోపాలోపములఁ గమనించి, యింక వెనుదీసినఁ బ్రయోజనము లేదని గుంటూరుపురంబునఁ బ్రథమసభ స్థాపించినదాదిగ 1907 సం॥న బందరులో మ-రా-రా-శ్రీ చక్రపాణిశ్రేష్ఠిగారి యాజమాన్యమునను, 1908 సం-న కాకినాడపురంబున మ-రా-రా-శ్రీ పరుచూరు కృష్ణస్వామిశ్రేష్ఠిగారి యాధిపత్యమునను, 1910-న విజయనగరమున మ-రా-రా-శ్రీ వేమూరి తిరువేంగడత్తానుశ్రేష్ఠిగారి యాధిపత్యమునను 1911-న మదరాసునందు మ-రా-రా-శ్రీ మార్గాపురము చంగయ్యశ్రేష్ఠిగారియాధిపత్యమునను, 1912 సం॥ కుంభకోణమున కీర్తిశేషులయిన నాళం పద్మనాభముగారి యాధిపత్యమునను, 1914-న ఏలూరు పురమున మ-రా-రా-శ్రీ సల్లా గురుస్వామిశ్రేష్ఠిగారి యాజమాన్యమునను 1915 సం-న బళ్లారియందు మ-రా-రా-శ్రీ మోతే గంగరాజు జమీందారుగారి యాజమాన్యమునను, 1915-16 న నెల్లూరు పురంబున శ్రీ వైడా వెంకటచలపతిగారి యాధిపత్యమునను, 1918 సం-న కోయంబుత్తూరునందు ఎస్. వి. శెట్టిగారి అధిపత్యమునను, 1921 సం-న విశాఖపట్టణమున మ-రా-రా-శ్రీ టి. ఆదినారాయణశ్రేష్ఠిగారి యాధిపత్యమునను, 1924 సం॥న గుంటూరునందు పండిత గ్రంధి వేణుగోపాలగుప్త యాధిపత్యమునను, మహాసభలు జరుగుచు వచ్చుచున్నవి. గుంటూరు సభకు వేనకువేలు ప్రతినిధులు విచ్చేసి, అమితోత్సాహమును వెల్లడిబఱచిరి. 18వ మహాసభ చెన్నపట్టణమునందు సికింద్రాబాదు రావుసాహెబు ముత్యాల వెంకటక్రిష్ణయ్యగారి అధిపత్యమున సమావేశము కానున్నది.

ఆర్యవైశ్యమహాసభ ఆశయములు.

1910 సం॥ సభకు వేమూరి తిరువేంగడత్తాను శ్రేష్ఠిగారు అధ్యక్షులు. ఈసమావేశమున విషయనిర్ధారణసభవారిచే ఆర్యవైశ్యశాస్త్రరెన్నుయొక్క నిర్మాణమునకుఁ దగు నిబంధన లేర్పఱుపబడినది. మరియు నాలుగు ఖండములకును, మహాసభకును కమిటీలు ఏర్పఱుపబడినవి. వైశ్యబాలుర విద్యాపోషణమునకు ముఖ్యముగా వాణిజ్యము, శిల్పశాస్త్రము, ధర్మ ధన మార్జించు నుపాయములు, బాలికలకు విద్యాభివృద్ధికై ప్రోత్సాహము, అతిబాల్యవివాహముల నిరశించుట, బాలురకు యుక్తకాలమున నుపనయనంబొనర్చుట, వైశ్యులకు వేదచోదితకర్మల నభివృద్ధి పరచుట, వివాహములందు భోగము మేళము నిలిపివేయుట, వాణిజ్యసంఘములు, పంచాయతీసభలు, ఫ్యాక్టరీలు స్థాపించుట మొదలగునవి వారి యుపన్యాసమునందు చర్చింపబడినవి.

సభయందు శృంగగిరి జగద్గురు స్వాములవారి "వైశ్యవాద్యుక్త క్రియావిచారవ్యవస్థ—"పై మ-రా-రా-శ్రీ విన్నకోట వరహాలుశ్రేష్ఠిగారిఖండన మవలంభించుట తీర్మానింపఁబడెను. పరదేశమున కేగి తిరిగి వచ్చిన వారలను సంఘమునందు చేర్చుకొనుటయు, వైశ్యబాలురకు సంస్కృత భాష గరపుటయు నామోదింపఁబడినవాటియందు ముఖ్యములు,

మదరాసునందున జరిగిన 1911-వ ఆర్యవైశ్యమహాసభకు ఆహ్వానసభాధ్యక్షులు మ-రా-రా-శ్రీ పొత్తూరు అయ్యన్నశ్రేష్ఠిగారును, అధ్యక్షులు మ-రా-రా-శ్రీ, మార్గాపురం చెంగయ్యశ్రేష్ఠిగారుగా నుండిరి. ఇది చాల సుప్రసిద్ధముగ జరిగినసభ. పొత్తూరు అయ్యన్న శ్రేష్ఠిగారు వైశ్యకులోద్ధారణనుఁగూర్చి ప్రశంసించుచు, అందు విద్య, వ్యాపారము, వేదోక్తకర్మవిచారణ, వివాహములు, అతిబాల్య అతివృద్ధ వివాహములను (కన్యాశుల్క, వరశుల్కములు) మున్నగు విషయముల చర్చించిరి. శ్రీ చెంగయ్యశ్రేష్ఠిగారు "వైశ్యవేదోక్త క్రియావిచారవ్యవస్థ"ను వైశ్యుల యాధుని కౌన్నత్యమును, పూర్వకాలపు హిందువుల యున్నతస్థితియు, వైశ్యబాలురకు విద్యోపపత్తియును, విద్యార్థివసతిగృహముల యేర్పాట్లును, స్త్రీవిద్యయావశ్యకతయు, బాల వితంతువులకు

న్నతవిద్య నొసంగుటయు, విద్యార్థివేతనాది విషయములను, వివాహముల ప్రశంసను, పంచాయతీసభల యావశ్యకతను, తమ యుపన్యాసమున ముఖ్యముగా మాట్లాడి యున్నారు.

ఖండపు సభల కార్యనిర్వాహణమునకుఁ బురికొల్పుటయు, పురసంఘముల నేర్పరుపవలయు ననుటయు,విదేశయాత్రల నొప్పుకొనుటయు ఐకమత్యావశ్యకత, విద్యాభివృద్ధికితగు ప్రోత్సాహము, వైశ్యబాలికలకు విద్యాభివృద్ధిజేయు సన్మార్గప్రవర్తనమును, పాకశాస్త్రము, చిత్రలేఖనము, సంగీతము, మొదలగువాటిలో జ్ఞాన మభివృద్ధి సేయుటయు, బాలబాలికా వివాహ యుక్తవయస్సుల ప్రశంసలును, కన్యాశుల్క-వరశుల్క నిరుత్సాహతలును, యుక్తవయస్సున నుపనయనంబుసేయుటయు, స్వజాతి పంచాయతీసభల నేర్పరుచుటయు, వైశ్యబాలుర విద్యాభివృద్ధి,వ్యాపారవృద్ధికై పరదేశములకుం బంపుటయు,ప్రతి పట్టణమునందు వాణిజ్యసంఘముల నేర్పరుచుటయు, మున్నగుఆదర్శములుగల మెమోరాండము ఆఫ్ అసోసియేషన్ ప్రకారము రిజిస్టరుచేయుటకును తీర్మానింప బడెను.

నాల్గవ దివసంబున వైశ్యస్త్రీలసభకు అధ్యక్షురాలైన శ్రీమతి శిఖరం కమలాంబగారు సద్విద్య గూర్చియు, సంఘాభివృద్ధికి స్త్రీల సహాయముయొక్క యావశ్యకతయు, వివాహాదికార్యములందలి దురాచారముల మానుకొనుటయు, విశదముగ విమర్శించిరి. సౌభాగ్యవతి సల్లా సౌందర్యవల్లియమ్మగారు స్త్రీవిద్య, పాతివ్రత్యము, సత్యము, దైవభక్తి ధర్మ వితరణ, సదాచారారోగ్య గృహకృత్య కన్యాశుల్క వరశుల్క ప్రశంసల విమర్శించిరి.

శ్రీమతి వుడత్తు మంగరాజమ్మగారు స్త్రీల దుస్థితి, సౌ॥ సమర్థి స్వర్ణమ్మగారు విద్య, పాతివ్రత్య ప్రశంసలను సౌ॥ కరూరు మాణిక్యమ్మగారు సద్విద్యాభివృద్ధి శ్రీ కట్లా బాలవాసవాంబ గారు సంఘసమావేశపు యావశ్యకత, స్త్రీవిద్యాభివృద్ధి శ్రీమతి ఉడత్తు మంగరాజతాయారమ్మగారు పాతివ్రత్యమహిమ మున్నగువాటిని గూర్చియు, శ్రీమతులు దర్శా తిరువాయపాటి బాలరంగమ్మగారు, బి. సుబ్బ

మ్మగారు, దేను ఆండాళమ్మగారు, చక్కా సత్యవతి యమ్మగారును, సుంకు మీనాక్షమ్మగారును, యియ్యావద్విషయంబుల గూర్చియు ప్రశంసించిరి.

1914-వ సం॥ సమావేశమైన మహాసభ—ఇయ్యది యేలూరు పురంబున మ-రా-రా-శ్రీ, సల్లా గురుస్వామి శ్రేష్ఠిగారి యాధిపత్యమున సమావేశమయ్యెను. వారు సభాసమావేశ ఆవశ్యకతయు, రాజధాని ఖండముల ఆదర్శముల విశేషములను, మ-రా-రా-శ్రీ, కె. వీరభద్రస్వామి, పైడా రమణమూర్తి, బి. సూర్యనారాయణ శ్రేష్ఠిగార్లు విదేశగాములై యున్నతవిద్య నభ్యసించుచున్నందులకు వారిని ప్రశంసించుచు, అట్టి వార లనేకులు పరదేశములకు విద్యాన్వేషకులై వెడలవలయుననియు, విద్యాభివృద్ధి ప్రోత్సాహతయు, వైదికకర్మ సంఘ సంస్కరణము, వర్తకమునందలి రుసుములు, వైశ్యపత్రికప్రోత్సాహత మొదలుగాగల విషయముల విమర్శించిరి.

బళ్లారి పురమున 1915 సం॥ మే నెలలో మ-రా-రా-శ్రీ, మోతే గంగరాజుగారి యధ్యక్షతక్రింద సమావేశ మాయెను.

సీ. "భవ్యమై వెలసినఁ వైశ్య వృత్తము నేఁడు
పెనుపార సత్కృపఁ గనుపుఁడయ్య
వేదవేదాంతాదిఁ విద్యల బాలుర
ధన్యులఁగావింపఁ దలఁపుఁడయ్య
చిరకాల సత్కీర్తిఁ సరసమా మన వంశ
మభివృద్ధిగాంచగాఁ గనరయుఁడయ్య
వైశ్యులే విద్యా విశేషాఢ్యులే సజ్జనా
కాస్యులేయను కీర్తిఁ పెనుపుఁడయ్య
గీ. ఐకమత్యంబు మనలోనఁ గనరయుఁడయ్య
అపుడు మనకుల మభివృద్ధిఁ గనునయ్య
అపుడు త్రైవర్ణికత్వంబుఁ గలరునయ్య
అపుడు మాజన్మ సార్థకంబగు గదయ్య.

మ-రా-రా-శ్రీ, వి. కృష్ణమ శ్రేష్ఠిగారు.

ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత సుబ్బయ్య శ్రేష్ఠిగారు సభకు స్వాగత మొసంగుచు కులాభివృద్ధిఁ గూర్చియు, సభ యంగాంగములతో చక్కఁగ కుదుర్పాటు నొందలేదనియు, విద్యలేమి కొరంతయు, వాణిజ్య సంఘముల యావశ్యకతయు, షోడశ కర్మల వేదోక్తమార్గముల నభివృద్ధిపఱచుటయు, వివాహోద్యాచార విషయములలోపములు, స్వజాతి పంచాయతీ సభలు, వృత్తిసంఘములు, మొదలగు విషయముల చక్కఁగ విమర్శించిరి.

మ-రా-రా-శ్రీ, మోతే గంగరాజుగారు వేదోక్త కర్మానుష్ఠానము, విద్యాపోషణ, వర్తక సముద్ర యానము, వర్తకాభివృద్ధి, పరిశ్రమలు, వివాహకాలము, వివాహప్రయత్నములు, పంచాయతీసభలు, జాయంటుస్టాకు కంపెనీలు, వైశ్య పత్రిక యావశ్యకతయు, మొదలగు విషయంబులఁగూర్చి నొక్కి వక్కాణించుచు, హిందూమతోత్కృష్టతనుగూర్చి ప్రశంసించిరి.

ఆ సంవత్సరము కార్యదర్శియైన శ్రీ సుంకు సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారు రాజధాని ఖండముల పరిశ్రమల గూర్చియు, గ్రాడ్యుయేట్ల సంఘపు ఆవశ్యకతయు, వైశ్యపత్రిక పునర్జీవితమును గూర్చియు ప్రశంసించిరి. పైని ప్రస్తావింపబడిన విషయముల దీర్మానించుటయేగాక, వ్యాపారాభివృద్ధికిని అన్యదేశీయుల వ్యాపార మర్మములను వైశ్యబాలురకు నేర్పుటకు పారిశ్రామికశాలలు, యంత్రశాలలు సెంట్రల్ ఇండస్ట్రియల్ అండు కమర్షియల్ బ్యూరో మ్యూజియమ్ చెన్నపురిలో స్థాపింపవలయునని సభవారు తీర్మానించిరి.

నైజామ్ రాష్ట్రములోని సికంద్రాబాదువైశ్యులు ప్రత్యేక ఖండ నిర్మాణమునకు వ్రాసికొనిన అప్లికేషన్ అంగీకరింపబడెను. వైశ్య స్త్రీల సభకు అధ్యక్షురాలగు శ్రీమతి సౌందర్యవల్లియమ్మగారు స్త్రీవిద్య, యువతీజనధర్మములగూర్చియు సంస్కృత శ్లోకముల నిరూపణ మూలముగా విమర్శించిరి. శ్రీమతి సుంకు మీనాక్షమ్మగారు వివాహాది కార్యముల ధనవ్యయమును నిరోధించుచు వైశ్యసభలో పురుష శిఖామణులు స్త్రీల తొందరచేత ఖర్చు పెట్టుచున్నామని చెప్పినమాటను నిరసించిరి.

మూడు సంవత్సరములు సభలు జరుగ లేదు. తదుపరి 1924 సం॥ న 11-వ సమావేశము విశాఖపట్టణమున మ-రా-రా-శ్రీ, టి. ఆదినారాయణశ్రేష్ఠి బారిస్టరు, శాసనసభ సభ్యులు గారి యాధిపత్యమున జరిగినది.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీయుత పసుమర్తి వీరభద్రస్వామి గారు, మతసంబంధ విషయములగూర్చియు, స్వతంత్ర జీవనము, వ్యవసాయ పారిశ్రామిక విద్యయొక్క యావశ్యకతయు, కృషి వాణిజ్యములం బెంపొందించుటయు, వర్తక సంఘముల నభివృద్ధి గావించుట మున్నగు విషయములగూర్చియు ముచ్చటించిరి.

జాతీయ సమావేశముల యావశ్యకతయు, పూర్వపు వైశ్యజన యుచ్ఛస్థితియు, మతధర్మ పోషణమును, యితర దేశములందలి వర్తక సంఘమువారి పరిస్థితులును, విమర్శింపబడినవి. గోరక్షణసభల స్థాపించుటయు, స్వదేశవస్తు ప్రోత్సాహము, వైశ్యసేవాసమితులు ఆవశ్యకములనియు, అస్పృశ్యతనునిర్మూలనము గావింపవలయు ననియు, లింగధారి వైశ్యుల వైశ్యసంఘమునందు జేర్చుకొనుట, అక్షతయోని పునర్వివాహములు ఆక్షేపణీయములు కావనుట,రజస్వలానంతర వివాహములు ఆవశ్యకములు మొదలగువిషయములు తీర్మానింపబడినవి.రజస్వలానంతర వివాహముల నామోదించుచు కొందరు సంతకముల సయితము చేసిరి.

పై నుడివిన విషయంబుల జేసి 1921 సం॥ సంఘపు యాశయంబు లిట్టివి యని తెలియనగు.సంఘసంస్కరణ దక్షత ముఖ్యప్రశంసనై యున్నది. వైశ్యుల కందరికిని వేదోక్తవిచారణయు ముఖ్యమైన ప్రశంసనై యున్నది. వాణిజ్య ఔన్నత్యము నభిలషించుట ముఖ్యమగు యాశయంబులం దొక్కటి. అందుల కనుకూలముగ యుక్తవయస్సున ఉపనయనములు, సంస్కృత భాషాభివృద్ధియు ముఖ్యముగ వివరింపబడియున్నవి. ఆర్థిక విషయంబున వాణిజ్యాభివృద్ధి అనుకూలమగు నుపాయములు, సక్రమధనార్జనము, పారిశ్రామిక విద్యాభ్యాసము, విదేశగమనమును ఆమోదింపబడి యున్నవి.

12 వ సమావేశము 1924 సం॥ గుంటూరు పురమునందు శ్రీపండిత గ్రంధి వేంకట గోపాలగుప్తగారి అధ్యక్షతను సమావేశమైనది. ఈ సమావేశమునకు 1600 ప్రతినిధులు అధికమగు నుత్సాహముతోడ విచ్చేసి యుండిరి. విశాఖపురి యందు శ్రీ ఆదినారాయణశ్రేష్ఠిగారి యాధిపత్యమున సమావేశమయిన ఏకాదశమహాసభ యందు అక్షతయోని పునర్వివాహములు, రజస్వలానంతర వివాహములును ఆక్షేపణీయములు గావని తీర్మానితమయి యుండెను. అద్దాని ఖండింపవలయునని ప్రతినిధులం దధికసంఖ్యాకు లావేశపూరితులై యుండిరి. అధ్యక్షులు తమ యుపన్యాసమునందు తమ పాండిత్య గరిమను చూపిరి.

ఇతరసమావేశములందుకంటె పూర్వాచారపరాయణుల పట్టుదలలును, సంఘ సంస్కర్తల పట్టుదలలును విశేషముగ కాన్పించినవి. సంస్కర్తలెల్లఱును విద్యావంతులుగ నుండి నందున అనేక విధములగు ప్రతిష్ఠంభనముల జరుపుటకు యెత్తు పై యెత్తుల వేయుచుండిరి. పూర్వాచార పరాయణులు తమ పట్టుదలలను ఇనుమడించుచు, సిరోజంపుసిగ లత్యావశ్యకము లనియు, ఉపనయనాదులు కానివారికి పంక్తి భోజనము నిడరాదనియు, మున్నగు విషయముల ప్రాముఖ్యముగ చర్చించుచుండిరి.విషయనిర్ధారణ సభయందు యించుక సేపుఅధ్యక్షులుగ నుండిన శ్రీభగవంతంగుప్తగారు సంఘసంస్కర్తలపక్షమూని విశాఖపురి యందు కావింపబడిన రజస్వలానంతర, అక్షతయోని పునర్వివాహముల జరుపవచ్చునను తీర్మానముల రద్దుపఱచుచు తీర్మానముల గావించుట యశాస్త్రీయమని తన హుకుముచలాయించెను.ఈ చర్య అక్రమమనియు, ఆ యక్రమమును రూపుమాపవలయునని సంఘసంస్కర్తల యందొక్కడయ్యు శ్రీ గోనుగుంట్ల వేంకటసుబ్రహ్మణ్యం గారును తదితర పూర్వాచారపరాయణులును సదరు తీర్మానమునుబహిరంగ సభయందుపపాదింతుమని ప్రకటన సంపిరి. మూడవ దినమున నీ తీర్మానము చర్చకు రానుండినది. ఆనాడు అధ్యక్షు లస్వస్థులుగ నుండుటచే శ్రీ చల్లా గురుస్వామిశ్రేష్ఠిగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. ఖండన తీర్మానము చర్చకు వచ్చినపుడు శాస్త్రీయమా, కాదా యని తన హుకుం నొసంగక ఆలసించెను. అంత సభయందు కలకలారావములు మిన్నంటెను.

ఆ సందడిని, శ్రేష్ఠిగారు సభను విడిచి పోయిరి. అంత సభ ప్రతినిధులు శ్రీ గోనుగుంట్ల వేంకట సుబ్రహ్మణ్యంగారి నధ్యక్షులుగ నెన్నుకొనిరి. ఖండన తీర్మానముల చర్చింప వలయు నని యంపబడిన విన్నపమును చదివి, ఆ తీర్మానముల చర్చించుట హక్కు గలదనియు, వాటిని చర్చకు బెట్టుటకు హుకుం నొసంగిరి. గాని త్వరలోనే అసలు అధ్యక్షులు వచ్చిరి. శ్రీ వేంకట గోపాలగుప్త గారు అగ్రాసనాసీను లయ్యు అస్వస్థతగ నుండుటచే విశేషించిముచ్చటింప జాలకయీ ఖండన తీర్మానమును చర్చించు నిమిత్తము, వివిధ ప్రాంతమునందలి వైశ్యుల కెల్లఱకును విషయమును ముమ్ముందే యెఱుకజేసి, ప్రత్యేకముగ నొక అవసర సమావేశము జఱుపవలసినదిగ తన యభిప్రాయమును తీర్మానరూపముగనో లేక సభవారి యాలోచన నిమిత్తమో మరియొకరిచే చెప్పించెను. కాని అప్పటికే సంపూర్ణముగ నసంతృప్తులై, సంఘసంస్కర్తలు విద్యావంతులును అయి యుండిన ప్రతినిధులు వేదికపై నుండి అధ్యక్షులకు సలహా లొసంగుచు, ఎట్టి లేని యా తీర్మానమునందు చర్చింపనీయకుండ జేయవలయునను చేయుచుండిన మొండిపట్టుదలలను నిరసించుచు ఎంతరాత్రి యైనను సరియె, ఈ తీర్మానము నిచ్చో చర్చింప వలయుననుచు ఎవరికి వారు మాట్లాడ మొదలిడిరి. ఇంతద్రవ్యము వ్యయపఱచినది విధవలవివాహములకేనా యను వారును, విశాఖపట్టణమునం దేకొలదిమందియో సమావేశమై మీ మాటల సాగించుకొంటిరి, ఇచ్చట కానిండు చూతము అని చిటికలు వేయువారును, కఱ్ఱల నేలపై మోపువారును, సభాస్థలిని కానవాయె. జనబాహుళ్యము యొక్క యభిప్రాయానుగుణ్యముగ నా తీర్మానములచర్చకు బెట్టియుండిన సద్దు పీడియుండెడిది. కాని విద్యాబలముచే నుండిన సంస్కర్తలందులకియ్య కొనరైరి. అధ్యక్షులు తుదకు ఏమియు చెప్పక యింటికి వెడలిరి. అంత సభవారి ఎన్నికపై శ్రీ గోనుగుంట్ల సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారధ్యక్షత నహించిరి. అంతట సభను సానుకూలముగ నడిపించిరి. సభవారికి సంతృప్తికరముగ విశాఖ పట్టణమున జేసిన తీర్మానములు రెండును ఖండింపబడినవి. సంఘ సంస్కర్తలు మాత్రము తమ నియామకములు సాగి రానందులకు విచారము నొందిరి.

ఆ విషయములు విపులముగ చర్చ జఱిగించియు వైశ్యసంఘము అంతటి పట్టుదలను కనుపఱచి విచక్షణాజ్ఞానము చూపుటయు యెంతయు సంతసనీయములు. మఱియొక సభయందీ సమాచారమును నిగ్గించుటకు తగిన ప్రయత్నములతోడ ప్రబోధల గలిగించియే సభకు వచ్చెదమని, అందులకు తమ సంసిద్ధతను తమ తమ సంభాషణలయందు కనుబఱచుచుండిరి.

పూర్వమువలె వైశ్యులు ఉపేక్ష వహించువారై యుండువారు కారనియు, సమయము వచ్చినప్పుడెల్లను తమ యభిప్రాయముల కెంతమాత్రములోటురానీయక పట్టుదలను జూప గలుగుదురనియు, సంపూర్ణ విచక్షణ గలవారనియు గుంటూరు సభవల్ల గోచర మగుచున్నది.

ఆర్య వైశ్య యువజన మహాసభ.

చెన్న నగరమునందు సమావేశమైన యువజన మహాసభయే ఆర్య వైశ్య యువకుల యందును యువజనుల సంస్థలం దభిరుచియు, నుత్సాహమును కలిగించినది. ౧౩వ ఆర్య వైశ్య మహాసభ 1926 సం॥ జనవరి ౧, ౨, ౩ తారీఖులందు జఱుపనిశ్చయింపబడియు, మఱల కొలది దినముల తరువాత జఱుపవలయునని నిశ్చయించుట వారికి మఱింత ప్రోద్బలమొసంగినది. ఇందధికోత్సాహము కనబఱచినది చేత్పటునందలి ఆర్యవైశ్యవిద్యార్థి వసతిగృహమునందలి విద్యార్థులే. వారికి అండయై నిలచిన ప్రముఖులు శ్రీ తుంపూడి భగవంతంగుప్తగారు. వీరి అధ్యక్షతను వైశ్యయువకులు విశేషముగ విద్యార్థులే సౌందర్యమహలునందు సమావేశమై వైశ్యయువజన సంఘము నొకదాని నేర్పఱచిరి. తదుపరి ఏతత్సంఘాధ్యక్షులగు శ్రీగోనుగుంట్ల సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సమావేశమై చెన్ననగరమునందు ప్రథమ ఆర్య వైశ్యయువజన మహాసభను సమావేశ పఱుప నిశ్చయించి శ్రీతుంపూడి భగవంతం బి. ఏ., గారిని ఆహ్వాన సంఘాధ్యక్షులుగ నెన్నుకొనిరి.

అమెరికా ఉటాయందు వ్యవసాయశాస్త్రము నభ్యసించిన శ్రీదర్శి చంచయ్య శ్రేష్ఠి బి. యస్. సి, గారు మహాసభ కధ్యక్షతవహించిరి. మహాసభ ప్రారంభోత్సవము శ్రీ టి. ఆదినారాయణ శ్రేష్ఠి, బారిష్టరు గారిచే జరుపబడినది. ప్రదర్శనశాలను శ్రీ సామివేంకటాచలం శ్రేష్ఠి గారు, శాసననిర్మాణసంఘసభ్యులు, బహిర్గతముకావించిరి. వీరిరువురును ఉద్రేకపూరితమగు నుపన్యాసములొసంగుచు, యువజనులను దేశస్వాతంత్ర్యోద్యమములందు పాల్గొనవలసినదిగ ప్రబోధించిరి. శ్రీ వేంకటాచలం శ్రేష్ఠిగారు ఖద్దరు వస్త్రధారణావశ్యకతను నిరూపించుచు యువజనులెల్లరును భారతదేశసేవజేయ నభిలషించుచో, నద్దానికయ్యాది అవశ్యాచరణీయమును ముఖ్యావసరమనియు నుడివిరి.

శ్రీ దర్శి చెంచయ్యగారు తమ యుపన్యాసమునందు వైశ్యసంఘ మభివృద్ధిగాంచవలయునన్న, ప్రస్తుతము వైశ్యసంఘ మనుభవించుచున్న కష్టములను తొలగింపవలయునన్న సంఘసంస్కరణము సంపూర్ణముగ కావింపబడవలయుననియు, తాలింఖానాల స్థాపించి దేహదార్ఢ్యవిషయములందు పాటుపడవలయుననియు నుడివిరి. విద్యార్థులను విదేశములకంపుట చాలముఖ్యమనియు వైశ్య సంఘనాయకులను హెచ్చరించిరి. వైశ్యులయొద్ద ధనమును సేకరించియే బ్రాహ్మణులు ఇతరసంఘములవారిని పీడించుచున్నారనియు, అట్టిపీడన సమసిపోవలయుననియు, సంఘసంస్కారము విశేషముగ కావింపబడిన తమయధికారము తగ్గిపోవుననుభయముచేత బ్రాహ్మణులు సంఘసంస్కారముకన్న ముందుగనే రాజకీయ సంస్కారము కోరుచున్నారనియు వాక్రుచ్చిరి.

మహాసభయందు సంఘసంస్కరణాభిలాష విశేషముగా కానుపించినది. రజస్వలానంతర వివాహములు కావింపవచ్చునను తీర్మానము ఆమోదితమాయెను. మహాసభకువిచ్చేసిన ప్రతినిధులకు శ్రీ సామివేంకటాచలం శ్రేష్ఠి, శ్రీ గరుడా హనుమంతరావు, న్యాయాధిపతి శ్రీముత్తా వెంకటసుబ్బరావుగార్లు విందొనరించిరి. ఈ విందులందు సుమారు ౫౦౦ మంది స్త్రీ పునర్వివాహములు చేసికొనిన వారితోడ సపంక్తికిని చక్కనివిందుల నారగించి తీవ్రసంస్కరణముల నవలంబించిన వైశ్యుల

వెలివేయుట తప్పని నిరూపించిరి. సభానంతరము సంఘ సంస్కరణాభిలాషులెల్లరు సమావేశమై యుపన్యాసము లొసంగిరి. ఇట్టి సమావేశము జరుగుట నియ్యది యే ప్రథమము.

రాజకీయాభివృద్ధి కోరువారెల్లరును బళ్లారి పురపాలకసంఘోపాధ్యక్షులగు శ్రీ గుడుదూరు తిమ్మప్పగారి అధ్యక్షతను సమావేశమైరి. తిమ్మప్పగారు ఖద్దరు ధారణావశ్యకతను గూర్చి ముచ్చటించిరి. దర్శి చెంచయ్యగారు జస్టిసు పక్షమువారు ఖద్దరును నిషేధింపకున్న తామా పక్షమున జేరుట కెట్టి యభ్యంతరము లేదని చెప్పుచు, వైశ్యసంఘమువారు ప్రత్యేకముగ తమ వ్యక్తిత్వమును నిరూపింపవలయుననియు నుడివిరి. ఈ యభిప్రాయము లతితీవ్రముగ విమర్శనములకు గుఱియాయెను. జాతీయమహాసభ సభ్యులు పై యుపన్యాసమును ఖండించిరి. రాజకీయముగ ప్రత్యేక సంఘాభిమానముల జూపుచు, వైశ్య వ్యక్తిత్వమను మిషపై స్వకులమునకు అధికమగు లాభమును సంపాదింప నెంతురో ఆనాడే దేశము మహాకూపమున బడుననియు, మొదలైన హితవాక్యములు పలుకబడినవి. తదుపరి దేశస్వాతంత్ర్యమునకై వైశ్యులు రాజకీయములందు యిప్పటికన్న హెచ్చుగ కృషిచేయవలయునను తీర్మానము శ్రీ గోనుగుంట వెంకటసుబ్రహ్మణ్యంగారిచే నుపపాదింపబడి ఎల్లరచే నామోదితమయ్యెను.

పూర్వవ్యాపార పరిస్థితులు.

గుణకర్మ విభాగము ననుసరించి హిందువులందు వర్ణవిభాగము లేర్పడిన వనుటను గమనించితిమేని, ఆకాలమున హిందూదేశవాణిజ్యమంతయు వైశ్యుల హస్తగతమై యుండెనని గోచరమగుచున్నది. పూర్వకాలమున హిందూదేశమునందలి వాణిజ్యమును తమహస్తగ

తము కావించుకొనియుండిన వైశ్య సంఘ మీనాటివ్యాపారమునకు చాలినంతగ లేదని బోధపడుచున్నది. అందునంజేసియే వైశ్యేతరులనేకులు వణిక్పుంగవులై యుండుటం గాంచుచున్నాము. కాని వైశ్యులెల్లఱును వాణిజ్యమునందేయుండి, అప్పటికి ఆసంఘము చాలిరాకున్న వాణిజ్యము ఇతరుల హస్తగతమైయుండిన పరవాలేదు. కాని ప్రస్తుతము సంఘస్థితి గమనించితిమేని వైశ్యులందు విశేష సంఖ్యాకులు వాణిజ్యమునందున్నను, విద్యుక్త విధమున ఎల్లఱును వ్యాపారమునందు లేకుండుట శోచనీయము. నర్సారావుపేట రైలుస్టేషను నందు వైశ్యుడొకడు పోర్టరుగ కూలిపనిచేయుచున్నాడని గమనించితిమేని వాణిజ్యమే ప్రథమవృత్తిగను, ముఖ్యజీవనోపాధిగ నుంచుకొనిన వైశ్యసంఘ మీనాడెట్టి హీనస్థితినొందియున్నదో బోధపడగలదు.

పూర్వము విశేషముగ గ్రామములవారు తమకు కావలసిన వస్తువులనన్నింటిని తమ గ్రామముననే పండించుకొనుచు యితరులపై ఆధారభూతులుగాక యుండిరి. ఏవోకొన్ని పదార్థములు తమగ్రామమున పండించుటకు వీలులేని వాటినిమాత్రము తెప్పించుకొనుచుండిరి. రానురాను హిందూదేశమునకును ప్రపంచమునందితరస్థలములకును రాకపోకలు పెఱిగిన కొలందియు, ప్రపంచమున జనసంఖ్య పెరుగుచుండుటంజేసి ఆయా స్థలములందలి ప్రజలకు చాలినంత వస్తుసముదాయము స్థానికముగ లభింపకపోవుటంజేసియు వ్యాపారము హెచ్చుగావలసి వచ్చెను. ఆనాటికి ఐరోపీయనులు వసనముల జుట్టుకొనక వనవాసినులై ఆకు లలములం జుట్టుకొనుచు, పచ్చి మాంసముల దినుచుండిన స్థితియందుండుటంజేసి వారికివలయు వస్త్రములను, ఆహార పదార్థములను భారతదేశము అందజేయవలసిన స్థితియందుండెను. కాని అచ్చటచ్చట ప్రజలు మేల్కొని అఖండమగు విధమున తమశాస్త్రజ్ఞానము

నభివృద్ధిచేసికొని, ప్రకృతి నైజముల తమ సౌఖ్యములకు ద్రిప్పుకొన ప్రారంభించిరి. ఐరోపాదేశమునకుండిన భూతల మార్గములన్నియు పఠాణుల హస్తగతమగుటకు ప్రారంభమయిన కొలందియు హైందవుల హస్తములందుపడిన హిందూదేశపు ఎగుమతి వ్యాపారము అరబ్బులు మున్నగువారి పాలబడెను. అంతియగాక దేశస్థోపద్రవముల వల్లను, అప్పుడప్పుడే హిందూదేశముపైకి దండెత్తుచు వచ్చుచుండిన వారిని సంపూర్ణముగ నెదుర్కొని తమ రాజకీయ ప్రాభవమును కాపాడుకొనలేనంతటి స్థితి యందుండి, మత పేరిట లేనిపోని నిర్బంధముల నియమించుకొని, రానురాను ఉత్సాహ, ధైర్యములను సయితము కోలుపోయిరి. అందున బాహ్యప్రపంచమునందు ప్రజలెట్టివికాసమునొందుచు వచ్చుచుండిరో గమనింపక పోవుటంజేసి వారికన్న తక్కువ వారుగ వ్యాపారమునందు హీనదశ నొంద వలసిన ట్లేర్పడెను.

ఈస్టిండియాకంపెనివారు మున్నగుపాశ్చాత్యులు సముద్రమార్గముల హిందూదేశమున వ్యాపారముచేయ వచ్చియుండిరి. అలనాటిదినములందు వారి వ్యాపారము విశేషముగ వస్త్రములు, వాసనద్రవ్యములు, రత్నములు, ఆహారపదార్థములు మున్నగు వస్తుసముదాయముల నెగుమతిచేయుటయే యైయుండెను. అప్పుడు హిందూదేశమువారు వారివద్దనుండి కొనవలసిన వస్తువులు కొలదిగనుండుటచే ఆవస్తుసముదాయమునకు బదులు వెండి బంగారములనే కంపెనీవారు హిందూదేశమునకు చెల్లించుచు వచ్చుచుండిరి. అంతకు పూర్వము దక్షిణాఫ్రికా, అమెరికాలయందలి బంగరుగనులు మానవుల కెఱుక రాకపోవుటచే వెండిబంగారములకు విశేషమగు విలువయుండెను. అప్పుడప్పుడే అమెరికాయందు బంగరుతీయబడుచుండ పాశ్చాత్యుల హస్తములందు

వెండి బంగరులు విశేషముగనుండి నందున, ప్రపంచమునందన్నిచోట్ల నుండియు తమకు కావలసినవస్తువుల నన్నిటిని కొనగలుగుచుండిరి. హిందూదేశ వ్యాపారము వారి వశమగుట కయ్యదియే ముఖ్యకారణముగాని, భారతీయులబుద్ధిమాంద్యముగాని దేశపుటార్థిక రాజకీయ పరిస్థితులుకాని కారణములుకావు. తలవని తలంపుగ లభించిన వెండిబంగారములసహాయమున పాశ్చాత్యులు తమదేశములందును, తాము వలసపోయిన దేశములందును అచ్చటి పైరుపంటవృద్ధి నొందించుచు, తమకు కావలసిన వస్తుసముదాయముల తయారుచేసి కొనుచు హిందూదేశమునుండి తాము తెప్పించుకొను పదార్థముల తగ్గింపుచు వచ్చుచుండిరి. వెండి బంగారములయాసపై వేనవేలు ఐరోపియనులు అమెరికా మున్నగు దేశములకును, హిందూదేశము ఆఫ్రికాముున్నగు తూర్పు దిక్కునందలి ప్రదేశములకును పోమొదలిడిరి.

పాశ్చాత్య దేశీయు లిట్లు వలసపోయిన కొలందియు వారియందు పరిశోధనాశక్తి హెచ్చుపెరిగి మేధాసంపన్నుల గావించెను. ఒకరికన్న మిన్నగ నింకొకరు శాస్త్రి పరిశోధనల గావించియుండిరి. యంత్రములు మున్నగు వాటిని కనిపెట్టిరి. మానవశక్తికన్న వేలమడుంగులు బలముతోడ పనిచేయగలుగు యావిరి యంత్రముల ప్రాపకము హెచ్చిన కొలదియు, వస్తునిర్మాణమున కగు వ్యయము తగ్గుచు వచ్చుచుండెను. అందున వస్తువు లతిచౌకగ నమరుచుండినవి. అందునంజేసి ఇంగ్లాండు, హాలెండు, ఫరాసు దేశములందు తయారగుచుండిన వస్తు సముదాయములు భారతదేశపు వస్తువులకన్న చౌకగ నుండుటచే పాశ్చాత్యులు తమ వస్తువులను అమ్ముకొనుటకు తగు సంతలు దొఱకుచుండినవి. అంతట హైందవ దేశీయవృత్తులు నశించినవి. వ్యాపారముపేరిట నిచ్చట తమ విక్రయశాలల నేర్పఱచుకొని యుండిన ఈస్టిండియా కంపెనీ మున్న

గువారికి వ్యాపారము సుకరమాయెను. ఇచ్చటి ముడివస్తువులను కొనుటయు అందులకు బదులుగ వెండి బంగారముల నొసంగు పద్ధతి మారి తమవస్తువుల నొసంగుస్థితి యేర్పడెను. అంతటినుండియే భారతదేశ సౌభాగ్యలక్ష్మి కదలజొచ్చెను. వాణిజ్యము పరులహస్తగతమగుటయు, దేశీయవస్తు నిర్మాణము కవకాశము తగ్గిపోవుటయు సంభవించిన కొలందిగ నిరుత్సాహములు విశేషమయి రానురాను దేశమధోగతిపాలయ్యెను. బౌద్ధజైనమతములు శంకర రామానుజాదులచే నశింపు గావింపబడినందున హిందూమతము ప్రాపకమునం దుండెను. హిందూమత తత్వముపెచ్చుపెఱిగిన కొలందియు పూర్వము జన్మపరిపాకమునందును, విధికృతములందును విశేషముగ నమ్మకములు ముదురుచుండెను. మహమ్మదీయ మతమునందలి సర్వసమాదరణాది విషయములుహిందువుల నెచట కాకర్షించునో యని, వాటిపై యేవగింపు కలిగించుటయు తమమతమునుసంరక్షించుకొనవలయుననుఅంధకారయుత చింతనంబులును మతగురువుల నావేశించినవి. ఇటలీ యందు పోపుల పాలన యందెట్లు తుదకు రయిల్లు టెలిగ్రాములు సయితము కొన్ని దినములవఱకు ప్రాపకమునకురాకుండ నెట్లు నిషేధింపబడినవో అట్టులే హిందూమత గురువులు, పెద్దలు, ముసలమ్మలు, బాహ్య ప్రపంచమన్న నేమిటో యెఱుంగలేని వారలు స్వమత స్వజాతి సంరక్షణమను పిశాచము తమ్మావరించి యుండుటంజేసి, ప్రజలయందు నిరుత్సాహములు కలిపించి, ఆశకమునందలి బాహ్య ప్రపంచమునకును మనకును ఏలాటి సంబంధమును లేకుండ జేసిరి. విదేశయాత్రలు నిషేధింప బడినవి. వాణిజ్యము శూన్యమై, వృత్తులునశించి, కరవులు నేటేట మిక్కుటమగుచుండుటచే పేదఱికపు నికాస విహీనతలు అభివృద్ధికా జొచ్చినవి. మూఢభక్తి విశ్వాసములు జ్ఞానాభివృద్ధికి మాఱుగ

నభివృద్ధి యందుండినవి. ఇకను పాశ్చాత్యులతో సమీపసంపర్కము నందుండిన తురుష్కుల ఆటోమానురాజ్యము అల్లకల్లోలమగుచుండెను. అందున వారును పాశ్చాత్యవిజ్ఞానమును చవిగొనలేకపోయిరి. హిందువులనౌకలు చిన్ననాటి పేర్వేఅబొమ్మలాయెను. ఇట్టి సమయమున దక్షిణ హిందూదేశమునందలి విజయనగర సామ్రాజ్య మంతఱించియుంటచే తద్విచ్ఛిన్నఃముల వెంటనంటియుండు రాజ్యక్రాంతి సాంఘిక, ఆర్థిక, విప్లవములును అచ్చటి ప్రభువుల తగు శక్తియుతుల గావింపదాయె. ఇంటిపోరుతో బాటు లంజపోరు ఆయెనన్నట్లు, దేశస్థమగు అంతః కలహములందు పాశ్చాత్యదేశీయ వ్యాపారుల చెద్దిములును హెచ్చుగనుండెను. ఇంతటి రాజకీయ దౌర్బల్యమున నానాటికిని క్రుంగుచుండిన భారతదేశము ఎట్లు తనపుత్రుల విదేశముల కంపి శాస్త్రజ్ఞాన పరిచితుల గావింపనోపు! స్వరక్షణార్థమైనను దిగుమ ఎగుమతులపై సుంకముల పన్నుల విధించి యుండిరేని హైందవవ్యాపారమున కింతటి క్షీణదశ సంభవమయ్యెడిదికాదు. తుదకు చెంతనున్న ఆఫ్రికా, ఆస్ట్రేలియా, స్ట్రైటు సెటిలుమెంట్లు, గయానా మున్నగు నిర్జన ప్రదేశములందు వలసపోయి జీవించుటకైనను హైందవులు తగు శక్తియుతులు కాకపోయిరి. నిర్జన ప్రదేశముల నాక్రమించుకొనిన కొలందియు తమ దేశమునందలి ఉద్యోగవిహీనులైయున్న ప్రజలకు వృత్తులేర్పడును. అట్టిచోట్ల అప్పుడప్పుడే మానవ నివాసమున కనుకూలములుగావించుకొనవలసిన స్థితి యందుండుటచే హిందూదేశపువస్తుసముదాయములపై నాధారపడవలసియుండును. అంతియగాక సాధారణముగ తల్లి దేశమునందు, వలసపోవువారల కుండు గాఢాభిమానములును తల్లి దేశపు వాణిజ్యమును ఐశ్వర్యమును హెచ్చుపెఱుగుటకు దోహదములై పరిణమించును. వ్యాపారముతో బాటు దేశీయవృత్తు

లునువృద్ధినొందును. ఇవన్నియు భారతదేశమునకువట్టివాయెను. తుదకు విదేశవస్తువులపై సంపూర్ణముగ నాధారపడి యుండవలసిన స్థితియేర్పడెను. అందులకు విదేశరాజులపరిపాలనయుతోడ్పడెననుటకుసందియము లేదు. గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు, అధికలాభములులేకపోవుటయే అంతకుపూర్వ ముండిన వ్యాపారము నశించుటతోబాటు ఆంగ్లపాలనావిధానము వల్లను వారి సైనిక నీతి వల్లను, హిందూదేశమునుండి ధనము బారులగట్టి పోవుచుండినవి. ఇట్లు మొగలాయుల పూర్వము గాజనీవంటి ద్రవ్యాపహారుల వల్లను, పిమ్మట వాణిజ్యవిహీనతవల్లను, వృత్తుల నశింపువల్లను, విదేశస్థుల సంఖ్య పెఱుగుచుండ స్వతః సంఖ్యయందు పెఱుగుచుండిన జనులు వలసపోవుటకు వీలులేకపోవుటవల్లను సంభవమయిన జనాధిక్యతచే కలిగిన అర్థిక దుర్గుణముల వల్లను, రాజ్యాంగమునందును, సైన్యములందును, సామాన్యముగ జీవించుచుండిన వారు వృత్తివిహీనులై యుండుటచేతను, దేశమధోగతిపాలాయెను. దుర్భిక్షము సర్వసామాన్యమాయెను. ఇంతటి ఆర్థిక విప్లవమునుండి ఈనాటికిని భారతదేశము వెలువడదాయెను. అట్టి సంరక్షణ, స్వరాజ్యములయందే బహు సంవత్సరములకుగానిసిద్ధించుట దుర్లభమనిన ఆదరణ విహీనమును వాణిజ్యముపేరిట ద్రవ్యాపహరణమే ముఖ్యోద్దేశముగాగల పరరాజపాలనము నందయ్యాదియన్ని శతాబ్దములు పట్టునో ఊహానీయము.

END OF
TITLE